RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 17 Issue No. 4 Monthly April 2020 ISSN No. : 2456-4702 Rs. : 15/-



పాకాల యశోదారెడ్డి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 17 - Issue. 4 - April 2020 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   HOD & Research Guide, Dept. of Telugu
   PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
   HOD, Dept. of Telugu,
   Govt. Degree College, Puttur, Chittor Dist.

ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   Board of Studies Chairman,
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
   Dept. of Telugu & O.L.,
   Acharya Nagarjuna University,
   Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Kakatiya University, Warangal District.
   Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పాకాల యశోదారెడ్డి

తెలుగు మాండలిక పద సంపదకు, పరిరక్షణకు ఎనలేని సేవలందించిన విదూషీమణి పాకాల యశోదారెడ్డి, అధికార భాషా సంఘం అధ్యక్షురాలిగా పనిచేసిన ఏకైక మహిళ. 1955లో హైదరాబాద్ ఉమెన్స్ కళాశాలలో తెలుగు ఉపన్యాసకురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆమె సంస్కృతం, జర్మన్ భాషలను కూడా అధ్యయనం చేశారు. తెలుగులో 'హరివంశములు' అంశంపై పరిశోధన చేసి 1969లో డాక్టరేట్ పట్టాను పొందారు.

తన పన్నెండవ ఏట నుండి రచనలు ప్రారంభించిన ఆమె సుమారు వందకు పైగా కథలు వ్రాసినా 63 మాత్రమే పుస్తకరూపంలో వచ్చినవి. ఈమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో మావూరి ముచ్చట్లు (1973), కథా సంపుటి 1920-40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950 - 70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు. ధర్మశాల (2000) కథా సంపుటి 1980 - 90 నాటికి తెలంగాణాలో వచ్చిన మార్పులకు దర్పణం. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేశారు. 'మావూరి ముచ్చట్లు', 'ఎచ్చమ్మ కథలు' పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగులో వ్రాశారు.

నవల, కథ, కవిత, వ్యాసం తదితర ప్రక్రియల్లో సాగిన ఆమె రచనా వ్యాసాంగం తెలుగు సాహిత్య లోకంలో ఆమెకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టాయి. 'మూసీ', 'పరిశోధన', 'ఆంధ్రప్రదేశ్', 'జాగృతి', 'నా తెలంగాణ' వంటి పత్రికల్లో ఆమె రాసిన వందలాది పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురితమయ్యాయి.

1949 - 50 ప్రాంతంలో దక్కన్ రేడియోలో మాండలిక భాషలో మొట్టమొదటి కథలు, సంభాషణలు, పిల్లల నాటికలు ప్రారంభించిన ఘనత ఆమెకే దక్కింది. ఈమె గొప్ప రచయితే కాకుండా గొప్ప వక్తగా కూడా పండితులచే ప్రశంసలు అందుకున్నారు.

ప్రశంసలు, విమర్శలతోపాటు అనేక విశిష్ట పురస్కారాల్ని పొందిన ఈమె రాష్ట్ర సాహిత్య అకాడమి నుంచి 'ఉత్తమ రచయిత్రి' పురస్కారం కూడా అందుకున్నారు. ఆగ్రా విశ్వవిద్యాలయం నుంచి 'డి.లిట్' గౌరవ పట్టాను కూడా పొందారు.

వృత్తి, ప్రవృత్తి సాహితీ రచనలోనే సాగించి, గొప్ప వక్తగా, సాహితీవేత్తగా, విమర్శకురాలిగా ప్రత్యేకమైన శైలితో నిష్కర్షగా మాట్లాడే వ్యక్తిత్వం గల ధీర వనిత యశోదారెడ్డి. తెలంగాణ మాండలికాన్ని ఎలుగెత్తి చాటి, తెలంగాణ సామాజిక, సాంస్కృతికతను సజీవంగా తన రచనల్లో చిత్రించి, తెలుగుభాషను సజీవ భాషగా భావితరాలకు అందించిన విశిష్ట ప్రతిభావంతురాలు.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Contents (విషయ సూచిక)

1. అంతర్జాలంలో తెలుగు పుస్తకాల సమాచారం	- డా॥. వెంకటరామయ్య గంపా	5
2. జానసద సాహిత్యం - స్త్రీల హక్కులు	- డా॥. దాసర విజయకుమారి	10
3. రంగనాయకమ్మగారి జానకి విముక్తి నవల -స్వేచ్ఛ...	- డా॥. కె. జ్యోతిలక్ష్మి	15
4. పద్య కవిత్వం - వ్యక్తిత్వ వికాసం	- కె. ఉదయలక్ష్మి	20
5. శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి సంఘసంస్కరణా దృక్పథం	- బి. చంద్రశేఖర్	23
6. సీమాంధ్ర కవుల తెలంగానం	- జె. శంకర్	31
7. జానపద కథాగేయం - వర్గీకరణ	- గుర్జకుంట స్వరాజ్	35
8. దాశరథి రంగాచార్య - చిల్లర దేవుళ్ళు	- భూక్య నరేందర్	37
9. తెలుగు నాటక సాహిత్యం	- సూరేపల్లి పద్మావతి	41
10. గురజాడ డైరీలు - భాషా విశేషాలు	- డా॥. శిరీష ఈడ్పుగంటి	47
11. ప్రాచీన సాహిత్యంలో తెలుగు	- జి. శ్రీమతి	52
12. ప్రపంచీకరణ నేపథ్యంలో స్థానిక భాషలు	- డా॥. పి.ఎ. సత్యనారాయణ	55
13. గిరిజనుల సంస్కృతి - గిరిజనుల మూడనమ్మకాలు	- ఆవుల బాలస్వామి	58
14. రేచర్ల సర్వజ్ఞ సింగభూపాలుడు (ద్వితీయ) - సాహిత్య సేవ	- డా॥. ఇడికోజు శ్రీనివాసాచారి	61
15. కవితాలోకపు (కవి) విమర్శకుడు - ఎస్టీడీ	- కూకట్ల హనుమంతరావు	66
16. పాపసాబు మాట పైడిమూట - విశ్లేషణ	- డా॥. పఠాన్ ఖాసిం ఖాన్	69
17. జి.ఎస్.మోహన్ 'నిప్పుకణిక' కవితావిష్కరణ	- డా॥. కె. లక్ష్మణ	72
18. తెలుగు సాహిత్యవనంలో - భావకవిత్వ పరిమళం	- డా॥ వి. శివనాగార్జున రెడ్డి	79
19. భాషలో అన్యదేశ్యములు - ఆవశ్యకత	- కోట కామేశ్వరరావు	83
20. స్త్రీ విద్యవికాసంలో సవాళ్ళు మరియు పరిష్కారాలు	- డా॥. వై. లలిత కుమారి	88
21. చేతనావర్త కవిత్వం	- డా॥. పంతంగి వెంకటేశ్వర్లు	91
22. సినిమాకథ !	- ఆబోతుల శ్రీనివాసరావు	96
23. తెలుగులో శిష్ట, జానపద సాహిత్యాలు	- డా॥. కె.వి.యన్.డి. వరప్రసాద్	102
24. స్త్రీ జనాభ్యుదయం వీరేశలింగం కృషి	- ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు	106
25. భండారు అచ్చమాంబ కథలు : చారిత్రక నేపథ్యం	- డాక్టర్ షేఖ్ మహబూబ్ బాషా	109
26. నన్నెచోడుని కుమారసంభవము - కావ్య నిర్మాణదక్షత	- డా॥. ఏటూరు జ్యోతి	118
27. బంజారా సమాజం, వివాహ వ్యవస్థ - ఒక పరిశీలన	- డా॥. నెహ్రూనాయక్	121
28. అస్తిత్వాన్ని గొంతుక చేసుకున్న 'బల్దేర్‌బండి'	- డా॥. జరుపుల రమేష్	124
29. మైనాదేవి - కావ్య పరామర్శ	- డా॥. దోనెపూడి రామాంజనేయశర్మ	128
30. దర్శకుడి పరిణామక్రమం - ఒక పరిశీలన	- శివప్రసాద్ తూము	133
31. తెలంగాణ ప్రత్యేక కళారూపం 'బుఱ్ఱకథ'	- డా॥. ఎ. వెంకట్రామిరెడ్డి	138
32. సంజీవ్ దేవ్ కవితలు	- కొమ్ము లలిత కుమారి	141
33. ప్రాంచీల బూచి బుస్సీ' చారిత్రక నవల - సామాజిక పరిస్థితులు	- చిగురుపాటి మస్తాన్‌రావు	145
34. Artistic Influences on the Films of Srijit Mukherjee	- *Dr. Sudarshan Yadav &*	148
35. "Blurring Zones of Genres in Folk and Folk Theater of Andhra Pradesh and Telangana"	- Dr. Govindaraju Bharadwaza	155

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అంతర్జాలంలో తెలుగు పుస్తకాల సమాచారం

– డా॥ వెంకటరమయ్య గంపా, అసిస్టెంట్ ప్రొఫెసర్, భారతీయ భాషల అధ్యయన కేంద్రం, ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఢిల్లీ.

తెలుగు భాషలో ఎన్నో రచనలు వెలువడ్డాయి. సాహిత్య రచనలు, సాహిత్యేతర అంశాలు తెలుగు భాషను గురించి తెలియచేస్తున్నాయి. ముఖ్యంగా సాహిత్య గ్రంథాలు తెలుగు భాష ఔన్నత్యాన్ని, సంస్కృతిని వివరిస్తున్నాయి. సాహిత్య చరిత్రలో పలు రచనలపై భిన్న రకాల చర్చలు జరిగాయి. ప్రాచీన సాహిత్యంలో ఏ రచన ఎవరు రచించారో, వారి కాలం ఏదో, తెలుసుకోవటం కోసం అనేక విధాలైన చర్చలు, పరిశోధనలు జరిగాయి. చివరకు ఆధునిక కాలమని మనం భావించిన 19, 20 శతాబ్దాలలో వచ్చిన రచనల కాలం విషయంలో కూడా స్పష్టత లేదు. ఏ నవల ముందు? ఏది తరువాత? ఏది మొదటి కథానిక? అని ఇప్పుడు చర్చించుకుంటున్నాం. అందుకు గల కారణం లభించిన గ్రంథాలలో రచయిత గురించి/ రచన కాలాన్ని గురించి ఉన్న అస్పష్టత. అయితే నేడు కొన్ని వేల సంఖ్యలో సాహిత్య గ్రంథాలు, సాహిత్యేతర గ్రంథాలు తెలుగులో లభిస్తున్నాయి. ఆ రచనలతో పాటు రచనల కాలం, రచయితల వివరాలు లభిస్తున్నాయి. రచయితల గ్రంథాలను ముద్రణ రూపంతో పాటు ఇ - కాపీలుగా కూడా అందచేస్తున్నారు. గ్రంథాల ఇ-కాపీలు ఒకసారి ఇంటర్నెట్‌లోకి ప్రవేశిస్తే శాశ్వతంగా ఇంటర్నెట్‌లో ఉండిపోతాయి. అంటే ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం వలన మానవుని ఆలోచనలకు, సృజనాత్మకతకు శాశ్వత రూపాన్ని కల్పించే అవకాశం కలిగింది. కంప్యూటర్‌లోని సమాచారాన్ని ప్రపంచానికి అందిస్తున్నటువంటి సాధనం ఇంటర్నెట్.

ప్రస్తుత వ్యాసంలో ఇంటర్నెట్‌లో లభిస్తున్న తెలుగు పుస్తకాలతో పాటు తెలుగులో లభిస్తున్న ఇతర అంశాలను గురించి వివరించడం జరిగింది. ఈ వెబ్‌సైట్‌లకు సంబంధించిన సమాచారంతోపాటు ఆయా పుస్తకాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవలంబించవలసిన సులభమైన పద్ధతిని గురించి ఇందులో వివరించడం జరిగింది.

ఇంటర్నెట్‌లోని వెబ్‌సైట్‌లలో లభిస్తున్న పుస్తకాల సమాచారాన్ని బట్టి వాటిని కింది విధంగా విభజించుచు.

1. డిజిటల్ గ్రంథాలయాలు
2. తెలుగు సాహిత్యపు వెబ్‌సైట్‌లు/బ్లాగులు
3. ఇతర సమాచారం

1. డిజిటల్ గ్రంథాలయాలు :

ముద్రిత పుస్తకాలకు శాశ్వత రూపాన్ని కల్పిస్తున్నటు వంటివి ఈ డిజిటల్ గ్రంథాలయాలు. ఈ డిజిటల్ గ్రంథాలయాలలో తెలుగు పుస్తకాలతో పాటు ఇతర భాషల పుస్తకాలు కూడా లభిస్తున్నాయి.

అలా మొదటిగా పేర్కొనదగిన డిజిటల్ గ్రంథాలయం డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (Digital Library of India) (http://www.dli.ernet.in)

ఇందులో వివిధ భాషలకు సంబంధించిన పుస్తకాలు కొన్ని లక్షల సంఖ్యలో ఉన్నాయి. తెలుగు పుస్తకాలు 23,361 ఉన్నాయి. ఆంధ్రమహాభారతం నుంచి ఆధునిక సాహిత్యం వరకు అన్ని పుస్తకాలు ఇక్కడ లభిస్తున్నాయి. సాహిత్య పుస్తకాలతో పాటు సాహిత్యేతర తెలుగు పుస్తకాలు ఇందులో ఉంచారు. ఇది భారత ప్రభుత్వం నియమించిన Indian Institute of Science అనే సంస్థ మరో 25 సంస్థలతో కలిసి నిర్వహిస్తుంది. భారతదేశంలో అన్ని ముఖ్య గ్రంథాలయాల నుంచి సేకరించిన సమాచారం ఇందులో ఉంచారు. తెలుగు పుస్తకాలకు సంబంధించిన సమాచారాన్ని పరిశీలిస్తే దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలలోనూ, ముఖ్య గ్రంథాలయాలలోనూ లభిస్తున్న గ్రంథాలను ఈ డిజిటల్ గ్రంథాలయంలో ఉంచారు. ఈ గ్రంథాలయంలోని సమాచారాన్ని ఒక్కొక్క పుటగా మాత్రమే డౌన్‌లోడ్ చేసుకుని, సేవ్ చేసుకోవచ్చు. అనంతరం అన్ని పుటలను పిడియఫ్ ఫార్మాట్లలోకి ఒకే పుస్తకంగా మార్చుకోవచ్చు. ఈ గ్రంథాలయాన్ని google chrome వెబ్

బ్రౌజర్‌లో ఓపెన్ చేసినట్లయితే అన్ని పుటలు ఒకే ఫోల్డర్ లోకి డౌన్‌లోడ్ అవుతాయి. తరువాత ఈ పుటలన్నిటినీ అక్రొబాట్ ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ద్వారా లేదా పిడియఫ్ కన్వర్టర్ ద్వారా ఒకే పిడియఫ్ పుస్తకంగా మార్చుకోవచ్చు.

ఈ పద్ధతిలోనే ఉండే మరొక డిజిటల్ గ్రంథాలయం The Universal Digital Library (http://www.ulib.org). ఇక్కడ గమనించవలసిన అంశం పుస్తకం పేరు/ రచయిత పేరు పూర్తిగా టైప్ చేయటం కంటే కొన్ని అక్షరాలను మాత్రమే టైప్ చేయటం ఉపయోగం. దీని వలన ఆ పేరు మీద ఉన్న పుస్తకాలన్నీ లభిస్తాయి. అందులో మనకు కావలసిన పుస్తకం ఉండేది లేనిది తెలుస్తుంది. లభించిన పుస్తకం మీద క్లిక్ చేయటం ద్వారా చదవటానికి లేదా డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలవుతుంది.

పుస్తకం పూర్తిగా పిడియఫ్ విధానంలో లభించే వెబ్‌సైట్ http://www.archive.org. ఇందులో కొన్ని వేల సంఖ్యలో తెలుగు పుస్తకాలు లభిస్తున్నాయి. ఈ వెబ్ సైట్‌లో తెలుగు పుస్తకాల పేర్లు ఆంగ్లంలో టైప్ చేయటం ద్వారా పుస్తకాలను గుర్తించవచ్చు. అయితే ఈ వెబ్‌సైట్‌ను ఉపయోగించే ముందు ఒక చిన్నపాటి అవగాహనతో పరిశీలిస్తే ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియాలో లభించే పలు పుస్తకాలు ఈ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. అంటే డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియాలో లభించే ఒక్కొక్క పుట స్థానంలో మొత్తం పుస్తకాన్ని ఒకేసారి పిడియఫ్ విధానంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందుకోసం డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లో పుస్తకం పేరు/రచయిత పేరును ఎంటర్ చేయాలి. అక్కడ లభించిన పుస్తకం పేరు/రచయిత పేరును కాపీ చేసుకుని www.archive.org లో search చేయాలి. దీని ద్వారా పుస్తకం మొత్తాన్ని పిడియఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియాలో ఉండే చాలా పుస్తకాలు ఇక్కడ లభిస్తాయి. ఈ వెబ్‌సైట్‌లోకి మన పుస్తకాలను కూడా అప్‌లోడ్ చేయవచ్చు.

పరిమిత సంఖ్యలో ఇప్పుడిప్పుడే తెలుగు పుస్తకాలను అందిస్తున్న వెబ్‌సైట్‌లు కొన్ని ఉన్నాయి. అవి డాక్‌స్టాక్.కాం, స్క్రిబ్డ్.కాం లు. ఈ వెబ్‌సైట్‌లలో పరిమిత సంఖ్యలో తెలుగు పుస్తకాలు లభిస్తున్నాయి. అయితే ఈ వెబ్‌సైట్‌లు పూర్తిగా వ్యాపారమైనవి. పుస్తకాలను ఉచితంగా అందిస్తున్న మరొక వెబ్‌సైట్ వికాసధాత్రి.కాం. ఈ వెబ్‌సైట్‌లో లభిస్తున్న పుస్తకాలను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

పరిశోధక గ్రంథాలు లభించే వెబ్‌సైట్‌లు :

విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులు సమర్పించిన సిద్ధాంత గ్రంథాలను అధ్యాయాలవారిగా పిడియఫ్ విధానంలో అందచేస్తున్న వెబ్‌సైట్ http://shodhganga.inflibnet.ac.in/ ఇందులో వివిధ విశ్వ విద్యాలయాల పరిశోధనా గ్రంథాలు లభిస్తాయి. ముద్రిత సిద్ధాంత గ్రంథాలను, తెలుగు పుస్తకాలను అందించే మరొక వెబ్‌సైట్ తెలుగు థీసీస్ వెబ్‌సైట్. (http://teluguthesis.com). ఇందులో తెలుగు భాషకు సంబంధించిన పుస్తకాలతో పాటు తెలుగు లిపిలో ఉండే సంస్కృత పుస్తకాలు కూడా లభిస్తాయి. ఇందులో పుస్తకాలన్నీ కూడా డిజిటల్ లైబ్రరీ, ఆర్కైవ్స్.కాం లలో లభించేవే. ఆయా పుస్తకాలకు సంబంధించిన లింకులు ఇక్కడ ఇచ్చారు.

వార పత్రికలను అన్నింటినీ అందించే మరొక వెబ్‌సైట్ రేర్ ఇబుక్స్.కాం. http://www.rareebooks.tk/ ఇందులో స్వాతివంటి సాహిత్య పత్రికలు లభిస్తున్నాయి.

2. తెలుగు సాహిత్యపు వెబ్‌సైట్‌లు/వెబ్‌బ్లాగులు:

కేవలం తెలుగు సాహిత్యానికి సంబంధించిన వెబ్‌సైట్ / వెబ్‌బ్లాగులు కూడా ఉన్నాయి. తెలుగు సాహిత్యపు వెబ్‌సైట్/వెబ్‌బ్లాగుల్లో ఎక్కువ కనిపించేవి సాహిత్య పత్రికలే అని చెప్పవచ్చు. వెబ్‌సాహిత్య పత్రికల్లో పేర్కొన దగినటువంటివి

భూమిక (http://bhumika.org).

ప్రస్థానం (http://www.prasthanam.com/)

రచన (http://www.rachana.net)

విపుల (http://www.eenadu.net/vipnew3/main1.asp)

చతుర http://www.eenadu.net/cha-pdf/chaturamain.asp),

చందమామ http://www.chandamama.com/lang/

ఈ పత్రికలు ముద్రిత రూపంతోపాటు/వెబ్‌బ్లాగును కూడా నిర్వహిస్తున్నాయి.

వెబ్‌మ్యాగజైన్‌గా చెప్పుకునే వెబ్‌సైట్‌లు/బ్లాగులు కూడా కొన్ని ఉన్నాయి. అందులో పేర్కొనదగినటువంటివి

పొద్దు (http://poddu.net)

ప్రజాకళ (http://prajakala.org)

ప్రాణహిత (http://www.pranahita.org)

ఈమాట (http://eemaata.com)

కౌముది (http://www.koumudi.net)

సుజనరంజని (http://www.siliconandhra.org/nextgen/ sujanaranjani/july11),ndex.php?lng=TEL

కూడలి (http://koodali.org)

తేటగీతి (http://tetageeti.wordpress.com)

సాహితి (http://saahitee.blogspot.com)

సారంగ (http://magazine.saarangabooks.com/

పుస్తకం (http://pustakam.net) మొదలైన వెబ్ సైట్‌లు, బ్లాగులు తెలుగులో నడుస్తున్నాయి.

తెలుగు వెబ్‌సైట్/బ్లాగుల్లో కనిపించే విషయాలు:

1. ఈ పత్రికలు పూర్వం ముద్రిత మాస పత్రికలు అనుసరిస్తున్న విధానాన్ని అనుసరించి కథ, వ్యాసం, కవిత్వం అనే పద్ధతిలో వెబ్‌పత్రికను రూపొందిస్తున్నారు. కొన్ని పత్రికల్లో నవలల్ని వివిధ భాగాలుగా విభజించి నెలవారిగా ప్రచురిస్తున్నారు.
2. మరికొన్ని వెబ్‌బ్లాగులు తెలుగు సాహిత్యానికి సంబంధించిన సమాచారంతో పాటు ఇతర సమాచారాన్ని కూడా తెలియచేస్తున్నాయి.
3. వీటితో పాటు రచనలపైన సాహిత్య చర్చ కొన సాగిస్తున్నారు. ప్రముఖ విమర్శకులు కూడా ఈ బ్లాగులో తమ రచనలను పెడుతున్నారు. ఇక్కడ పుటల పరిమితి లేకపోవటం వలన రచయిత తన అభిప్రాయాలను పూర్తిగా వ్యక్తం చేయగలుగుతున్నారు. వీటితో పాటు ఆ రచనపై వచ్చే ఇతర విమర్శలను కూడా అక్కడే ఉంచడం వలన ఎప్పుడైనా ఆ అంశంపై చర్చ జరిపే వీలుంది. మరికొన్ని వెబ్‌సైట్‌లలో ఇతర భాషలతో పాటు తెలుగు భాషకు సంబంధించిన సమాచారంతో పాటు తెలుగు సాహిత్య పుస్తకాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు భారతదేశం.కాం (www.bharatadesam.com) వెబ్‌సైట్‌లో తెలుగు నవలలు, కవిత్వ పుస్తకాలు లభిస్తున్నాయి. అలాగే http://www.mallepuvvulu.blogspot.com/, http://www.telugubooks.info/

http://www.andhraebooks.com వెబ్‌సైట్‌లలో ముఖ్యమైన వారపత్రికలు, తెలుగు నవలలు లభిస్తున్నాయి.

పుస్తకాలను దిగుమతి చేసుకునే సాఫ్ట్‌వేర్ గూరీడర్ :

గూగుల్ వెబ్ సర్చ్ ఇంజన్‌లో బుక్స్ అనే లింక్ మీద క్లిక్ చేస్తే పలు పుస్తకాలు కనిపిస్తాయి. ఇందులో తెలుగు అని టైప్ చేస్తే తెలుగు పుస్తకాలు కూడా కనిపిస్తాయి. అయితే గూగుల్‌లో కనిపించే ఈ పుస్తకాలను పూర్తిగా చదవటానికిగానీ లేదా దిగుమతి చేసుకోవడానికి గానీ అవకాశం లేదు. అందుకోసం గూరీడర్ అనే ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఇంటర్నెట్‌లో ఉచితంగా లభిస్తుంది. దీని ద్వారా పూర్తి పుస్తకం చదవచ్చు. పెయిడ్ వర్షన్ ద్వారా పుస్తకాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పుస్తకం అందుబాటు ధరలోనే లభిస్తుంది.

తెలుగు పుస్తక విక్రేతల వెబ్‌సైట్‌లు :

తెలుగు పుస్తకాల సమాచారాన్ని అందించే వెబ్‌సైట్‌లు కూడా ఉన్నాయి. హైదరాబాద్ బుక్ ట్రస్ట్ (http://hyderabadbooktrust.blogspot.com) వారు

ప్రచురించిన పుస్తకాలను వారి బ్లాగులో ఉంచడమే కాకుండా ఆయా పుస్తకాల విషయాన్ని క్లుప్తంగా వివరించడంతో పాటు సాహితీవేత్తల చర్చను కూడా ఉంచుతున్నారు. ఈ విధానం వల్ల వారు ప్రచురించిన పుస్తకాలు, తాజా పుస్తక ముద్రణల సమాచారం తెలుస్తుంది. వీటితో పాటు అజో-విభో కందాళం ఫౌండేషన్ వారి వద్ద లభిస్తున్న తెలుగు పుస్తకాలను http://www.avkf.org అనే వెబ్‌సైట్‌లో ఉంచారు.

వీటితో పాటు ప్రముఖ తెలుగు దినపత్రికలన్నీ ఇంటర్నెట్ ఎడిషన్‌లను నెట్‌లో ఉంచుతున్నాయి. అన్ని పత్రికలు పిడియఫ్ పద్ధతిలో సమాచారాన్ని అందిస్తున్నాయి. ప్రతి సోమవారం సాహితీ పరమైన అంశాల చర్చ జరుగుతూ ఉంది. వీటితో పాటు పత్రికల్లో వచ్చే ఆదివారం అనుబంధంలో సాహిత్య విషయాల కోసం ప్రత్యేక పుటలను అన్ని పత్రికలు కేటాయిస్తున్నాయి. ఈ సమాచారం కూడా ఇంటర్నెట్‌లో లభిస్తూంది.

పుస్తక రచయితలు ఇంటర్నెట్ ద్వారా ఇతర పాఠకులకు చేయవలసిన సహాయం :

ప్రతివారం పత్రికల్లో తెలుగులో వెలువడిన కొత్త పుస్తకాల పరిచయం వస్తుంది. ప్రతి పత్రిక సగటున ఆరు పుస్తకాలను పరిచయం చేస్తూ ఉంది. అన్ని పత్రికల్లో వస్తున్న కొత్త పుస్తకాల పరిచయాన్ని బట్టి సగటున వారానికి 50 పుస్తకాలు పరిచయం అవుతున్నాయి. పత్రికల్లో పరిచయం కాని పుస్తకాలు మరెన్నో ఉన్నాయి. చాలామంది సాహితీవేత్తలు లాభాపేక్ష లేకుండా తమ పుస్తకాలను ముద్రిస్తున్నారు. కొంతకాలం తరువాత కొన్ని పుస్తకాలు పుస్తక విక్రేతల దగ్గర కూడా లభించడం లేదు. ఒకవేళ ఎక్కడన్నా గ్రంథాలయంలో ఉన్నా అవి కూడా కనిపించవు. చివరికి ఏదైనా ముఖ్యమైన పుస్తకం అవసరమైతే అది దొరకడం లేదు. ఈ సమస్యలన్నింటికీ ఇంటర్నెట్ పరిష్కారం చూపుతుంది. పుస్తకాలను ముద్రించాలనుకునే వారు చాలా మంది ఉన్నారు. వారి పుస్తకాలను వారే టైప్ చేయకపోవచ్చు. ఇతరులు టైప్ చేసిన తరువాతే ముద్రిస్తారు. టైప్ చేసిన వారు టైప్ చేసిన సమాచారాన్ని అంతాకూడా పిడియఫ్ పద్ధతిలో సిడిలోకి పుస్తక యజమానికి ఇస్తారు. ఆ పుస్తకపు సాఫ్ట్‌కాపీని ఇంటర్నెట్‌లోకి అప్‌లోడ్ చేయడం చాలా సులభం. ముఖ్యంగా ఆర్కైవ్స్‌డాట్‌కాం (WWW.ARCHIVE.ORG) అనే వెబ్‌సైట్‌లోకి పుస్తకాన్ని చాలా సులభంగా అప్‌లోడ్ చేయవచ్చు. ఈ ఆర్కైవ్స్‌డాట్‌కాం లో పుస్తకాన్ని అప్‌లోడ్ చేయడానికి లేదా డౌన్‌లోడ్ చేయడానికి ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదు. కొన్ని వేల తెలుగు పుస్తకాలు ఈ వెబ్‌సైట్‌లో లభిస్తున్నాయి. పుస్తకం సాఫ్ట్‌కాపీని ఇంటర్నెట్‌లోకి అప్‌లోడ్ చేయడం చాలా సులభమైన విషయం. అందుకోసం ఆర్కైవ్స్‌డాట్‌కాం లో రిజిష్టర్ చేసుకోవాలి. ఇది కూడా ఇమెయిల్ ఐడిని సృష్టించినంత సులభంగా రిజిష్టర్ చేసుకోవచ్చు. తరువాత అందులో ఉన్న సూచనలను అనుసరిస్తూ పుస్తకాన్ని అప్‌లోడ్ చేయాలి. చాలామంది వ్యక్తిగతంగా కొన్ని వెబ్‌సైట్‌లు నడుపుతున్నారు. వారి వెబ్‌సైట్‌లలో ఇతరుల పుస్తకాలను ఉంచడానికి సుముఖత కూడా వ్యక్తం చేస్తున్నారు.

http://www.telugubhavitha.org,
http://teluguthesis.com,
http://vikasadhatri.org మొదలైన వెబ్‌సైట్‌లలో ఇతరుల పుస్తకాలను ఉంచడానికి వెబ్‌సైట్ నిర్వాహకులు ఆసక్తిగా ఉన్నారు.

మనం రాసిన పుస్తకం ఇతరులు చదివినప్పుడే ఆ పుస్తకానికి విలువ, సార్థకత. పుస్తకాలను ఇ-మెయిల్ ద్వారా తెలిసినవారికి, ఇతరులకు పంపవచ్చు. పాఠకులు సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లలో పుస్తకాల సమాచారాన్ని ఇతరులకు తెలియచేయవచ్చు. చాలామంది రచయితలు మంచి రచనలు చేసినప్పటికీ ప్రచురించడానికి తగిన ఆర్థిక వనరులు లేక రచనలు అలాగే ఉంచుకుంటున్నారు. ఒక వేళ ఏవో కొన్ని కాపీలు ముద్రించినా కొంత మందికి ఉచితంగా ఇచ్చి మరికొన్ని పుస్తక విక్రేతలకు ఇచ్చి తమ చేతులు దులుపుకుంటున్నారు. ఒక వేళ ఎవరైనా ఒక మంచి పుస్తకం చదువుదామని పుస్తక విక్రేత దగ్గరకు వెళ్ళినా ఆ పుస్తకాలు వారి దగ్గర లభించవు.

చివరికి ఆ పుస్తకం కోసం ఎక్కడెక్కడో వెతకవలసి వస్తుంది.

ప్రస్తుత కాలంలో వ్యాపార దృష్టితో రచనలు చేసిన వారు కూడా తమ రచనలను పలు వెబ్‌సైట్‌లలో ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకునేలా ఏర్పాటు చేస్తున్నారు. వ్యాపార రచయితలను ద్వేషించి, తాము సీరియస్ రచయితలమని చెప్పుకునే కొంత మంది గొప్ప సాహితీ సేవకులు మాత్రం తమ పుస్తకాలను ఇంటర్నెట్‌లో ఉంచడానికి ఆసక్తి చూపడం లేదు.

ప్రతి సంవత్సరం విశ్వవిద్యాలయాలలో తెలుగులో పరిశోధనా గ్రంథాలు వెలువడుతున్నాయి. అందులో చాలా తక్కువ గ్రంథాలు మాత్రమే ముద్రణకు నోచుకుంటున్నాయి. ముద్రణకు నోచుకోకపోవడానికి గల కారణాలలో ఆర్థికపరమైన కారణం కూడా ఒకటి. కొన్ని సందర్భాల్లో ముద్రణకు విశ్వవిద్యాలయం అనుమతి కూడా అవసరం. ముద్రణకు నోచుకోకపోయినప్పటికీ కనీసం ఇంటర్నెట్లో పెట్టుకోవడానికి విశ్వవిద్యాలయాలు అనుమతినివ్వాలి. ఈ విధానం వలన పరిశోధనా గ్రంథాలు ఇతరులకు తెలియటంతో పాటు అదే అంశం మీద మరొక వ్యక్తి పరిశోధన చేయకుండా ఉంటాడు.

ఎంతోమంది రచయితలు తమ పుస్తకావిష్కరణ సందర్భంలో ఎంతో ఖర్చుపెట్టి సభలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సమయంలో పుస్తకావిష్కరణతో పాటు పుస్తకాన్ని ఇంటర్నెట్‌లోకి అప్‌లోడ్ చేయటం వలన ఎంతోమంది పాఠకులు ఆ పుస్తకాన్ని చదువుతారు. ఈ వ్యాసంలో పుస్తక అభిమానులకు తెలియచేసే విన్నపం ఒక్కటే. మీ పుస్తకాలను గానీ, మీకు తెలిసినవారి పుస్తకాలను గానీ ఇంటర్నెట్‌లో ఉంచగలరు.



BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానసద సాహిత్యం - స్త్రీల హక్కులు

- డా॥ దొనర విజయకుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, కేంద్రీయవిశ్వవిద్యాలయం, హైదరాబాదు.

జనపదాలలో జీవించేవారు జానపదులు. వారు పాడే పాటలు, కథలు, కథాగేయాలు, సామెతలు, పొడుపు కథలు, కళారూపాలు మొదలైనవి జానపద సాహిత్యంగా చెప్పబడుతుంది. ఈ సాహిత్యంలో వారి జీవన విధానం ప్రతిబింబిస్తుంది. ప్రకృతి పరిణామ క్రమాన్ని, వారి జీవన గమనాన్ని ఆకళింపు చేసుకోవడానికి వారు పాడేపాటలలో ఆడే ఆటలలో వారి ఆచారాలు, నమ్మకాలు, అలవాట్లు అణువణువుగా ప్రకటితమవుతాయి. ఈ సమాజంలో స్త్రీకి స్వేచ్ఛ ఎక్కువ. ఆమె నిర్భయంగా తన అభిప్రాయాలను వ్యక్తీకరించ గలదు. వ్యవసాయం జానపదుల జీవితంలో ఒక భాగం. అందువల్ల స్త్రీ పురుషుడితో సమానంగా శ్రమ చేస్తుంది. జానపదకళల్లోను, సాహిత్యంలో స్త్రీ తన ప్రాముఖ్యతను చాటుకునే ప్రయత్నం చేస్తుంది. అందు వల్ల శిష్ట సాహిత్యం కంటే జానపద సాహిత్యంలో స్త్రీ తన హక్కులను కాపాడుకునే ప్రయత్నం చేస్తుంది. ఆమె తన మనోభావాలను రామాయణ, మహాభారతగేయాలలో పొందుపరచి పాడుకుంటుంది.

పురుషాధిక్య భావజాలం గల సమాజంలో స్త్రీలు తమ హక్కులను ఏవిధంగా సాధించుకున్నారో పరిశీలించ వలసిన ఆవశ్యకత ఉంది. జానపద సాహిత్యంలోని స్త్రీ తన హక్కులను ఏవిధంగా పరిరక్షించుకుందో ఈ వ్యాసం ద్వారా వెల్లడి అవుతుంది.

సంతాన హక్కు :

కాటమ రాజు కథలు అనే కథా గేయంలో ఆవుల వలురాజు వల్లమ్మలకు కొమరక్క అనే కూతురు, పెద్దిరాజు, సింహాద్రిరాజు, యారనూకరాజు, నలనూక రాజు, పోలురాజు అనే అయిదుగురు కుమారులు ఉన్నారు. పెద్దిరాజు భార్య పెద్దమ్మ. సింహాద్రిరాజు భార్య సింహాద్రి సీత. యరనూకరాజు భార్య యరనూకసీత, నలనూకరాజు భార్య నలనూకసీత. పోలురాజు భార్య సింహాద్రిరాజు సీత. ఈ కథలో యాదవకాంతలందరు బసవన్నను పూజిస్తారు. అపుడు బసవన్న పెద్దమ్మకు సంతానం లేదన్న కారణం చేత ఆమె పూజను తిరస్క రిస్తాడు. ఆ తరువాత పెద్దమ్మ దుఃఖించి నిద్రిస్తుంది. అపుడు కల్యాణ సోమేశ్వరుడు కలలో కనిపించి కల్యాణ నగరానికి వస్తే సంతానాన్ని ఇస్తానని చెబుతాడు. అపుడు పెద్దమ్మ పెద్దిరాజును, కుటుంబంలోని వ్యక్తులను ఒప్పించి కల్యాణ నగరానికి వెళ్ళి సంతానాన్ని పొందు తుంది.

ఓకాట్రాయుడా! కాటకోటేశ్వరా!
కాంతి సోమప్ప తమ గర్భంబు నందు
పరగంగబాలలు జన్మించితేను
నీ పేరు పెట్టుదుము నిఖిలంచు ఎరుగ
భక్తితో ప్రాణాచారము పడియుండగాను
కాటకోటేశ్వరుడు అపుడు తామెచ్చి
కాయను పండును దోసిట రాల్చెను
కాయ పండేమి యని కలలోన అడిగితే
కాయే కాటమరాజు పండే పాపనూక అని
శలవిచ్చినపుడు శంకరుడు దయతో

- సుబ్బారావు, టి.వి.1976 :157

పై గేయంలో పెద్దమ్మ భర్తతో కలిసి కల్యాణ నగరానికి వెళ్ళి అక్కడ కల్యాణ సోమేశ్వరుణ్ణి పూజించి, కాటమ రాజును సంతానంగా పొందుతుంది.

ఆ తరువాత అంతటితో తిరిగిరాకుండ, ఆడపిల్లను సంతానంగా పొందాలనే కోరికతో పాప సంహారి దేవా లయానికి వెళ్ళి, ఆమెను తన గర్భములో జన్మించమని పూజిస్తుంది.

ఈశ్వరి! పరమేశ్వరి అన్నపూర్ణేశ్వరి
ఓయమ్మ! ఓతల్లి! పాప సంహారి
పాపసంహారి! ఓ పరమేశ్వరి! నీవు

తన గర్భమందున తనయవైపుట్టు

- సుబ్బారావు, టి.వి. 1976 :158

అని పెద్దమ్మ పాపసంహారి దేవతను పూజిస్తుంది. అపుడు పాప సంహారి దేవత ఎక్కువ నవ్వి

నీ గర్భమందున నేను జన్మిస్తే
నీ వంశము పెద్దిరాజు నిర్మూలమగును

- సుబ్బారావు, టి.వి. 1976 : 158

నీ గర్భంలో నేను జన్మిస్తే నీ వంశము నిర్మూల మవుతుంది. నీ భర్త మరణిస్తాడని చెబుతుంది. అయి నప్పటికి పెద్దమ్మ పాప సంహారి దేవతను తన గర్భంలో జన్మించమని కోరుతుంది. ఆడపిల్లను సంతానంగా పొందుతుంది.

'కాటమరాజు కథ'లోని పెద్దమ్మ అనే స్త్రీ సంతానాన్ని పొందడమే తన హక్కుగా భావించింది కుటుంబంలోని వ్యక్తులందరిని ఒప్పించి కల్యాణ నగరానికి వెళ్ళి సంతా నాన్ని పొందింది. అంతేగాక ఆడపిల్ల సంతానంగా కావా లని కోరుకుంటుంది. ఆడపిల్ల జన్మిస్తే తన భర్త మరణిస్తా డని, వంశం నిర్మూలమవుతుందని తెలిసి కూడ ఆమె పాప సంహారిదేవతను తనకు కుమార్తెగా జన్మించమని అడుగుతుంది. ఆధునిక స్త్రీకి ధీటుగా ఆనాటి జానపద స్త్రీ తన హక్కులను సాధించుకుందని చెప్పవచ్చు. దానికి ఎంతటి కష్టాన్నైనా ఎదిరించడానికి సిద్ధపడింది.

ఆస్తి హక్కు :

పెద్దిరాజు తన భార్య అయిన పెద్దమ్మతో కలిసి కల్యాణ నగరానికి వెళ్లే సమయంలో ధనాన్ని ఆభరణా లను ఆరు పెట్టెలలో నింపి చెల్లెలయిన కొమరక్కను పిలిచి ఆమెకిష్టమైన పెట్టెను తీసుకోమంటారు. అపుడు కొమరక్క ఐదు పెట్టెలను ఎత్తి చూచి పెద్దదైన ఆరవపెట్టె తీసుకుంటుంది. ఆ తరువాత దానిని తెరచి చూస్తుంది. అపుడా పెట్టెలో ఆదిమహాశక్తి విగ్రహం ఉంటుంది. ఆ విషయం ఆమె తన సోదరులతో చెబుతుంది. అపుడు వారు

అయిదు పెట్టెల ధనము అపుడు తీసి
ఆరోపెట్టె నెండా అమరకము చేసి
ఆరో పెట్టె చెల్లెలికి అందించినారు

- సుబ్బారావు, టి.వి. 1976 : 154

జానపద సాహిత్యంలో స్త్రీకి ఆస్తి హక్కు ఉందనే విషయం వెల్లడి అవుతుంది. అనాటి సమాజంలో స్త్రీకి ఆస్తిలో సమాన వాటా ఇచ్చే ఆనవాయితీ ఉందని, అందువల్లే ఆ విషయం జానపద సాహిత్యంలో ప్రతిబిం బించిందని చెప్పవచ్చు. కొమరక్క పెట్టెలో అమ్మవారి విగ్రహం వస్తుంది. అంతటితో ఆమె తృప్తిపడలేదు. ఆ విషయం తన సోదరులకు చెప్పి, ఆస్తిలో తన భాగాన్ని సంపాదించుకుంటుంది.

స్త్రీ-పురుష సమాన హక్కు :

ధర్మరాజు దుర్యోధనుడితో జూదమాడి సర్వస్వాన్ని కోల్పోయిన సంగతి అందరికి విదితమే. ధర్మరాజు జూదం అనే స్త్రీల గేయంలో ద్రౌపది దుర్యోధనునితో జూదమాడి, ధర్మరాజు ఓడిపోయిన వస్తువులనన్నింటిని ఆమె గెలు స్తుంది. చివరకు తన రాజ్యాన్ని పతులను కూడ గెలు స్తుంది.

అంతలోనే ఆ మాయాశకుని
ఆడవారితో జూడమాడితివి నీవు
అటుగాక పాంచాలి తోడనాడితివా
ఆడవారేకార అతివలేకార
ఆడవారికి యగ్ని సహాయమే గదా!
ఉడికేటి అన్నములు తాకిజూచేను
మండేటి మంటకు మారు మసలేరు
కాలేటి కొరువులు కాలదన్నేరు
ఇటుగాన పాంచాలితోడ యాడితివా
ఆడవారేగార అసురులేగారా
అటుగాక పాంచాలి పతివ్రత కాదా!
అని ఇట్లు యాశకుని ఆడుమాటలకు
ఆట జాలించెను రాజెల్లిరాజు

- ధర్మరాజు జూదం 1970-21, 22

పై గేయంలో ద్రౌపది దుర్యోధనునితో జూడమాడి రాజ్యసంపదలను గెలుపొందినట్లు వ్యక్తమవుతుంది.

ద్రౌపదితో జూదమాడడం చాలా ప్రమాదకరమని, అందు లోను ఆమె ప్రతివ్రత అని, రగులుతున్న అగ్ని లాంటిదని దుర్యోధనుణ్ణి శకుని హెచ్చరించి జూడమాడడం ఆపి స్తాడు. దీని వలన స్త్రీ గెలుపును హర్షించలేని పురుష మనస్తత్వం వ్యక్తమవుతుంది. స్త్రీ పురుషులు సమానమనే భావన జానపదులలో ఉందనడానికి పై గేయమే నిదర్శనమని చెప్పవచ్చు. భర్తకోల్పోయిన సంపదలను భార్య తన నైపుణ్యంతో గెలుచుకోవచ్చని ఈ సాహిత్యం ద్వారా వ్యక్తమవుతుంది. సమాజంలో స్త్రీ పురుషులకు సమానహక్కులున్నాయని జానపద స్త్రీలు నిరూపించే ప్రయత్నం చేసి కృతకృత్యులయ్యారు.

శ్రమకు తగిన వేతనపు హక్కు

ఒక భూస్వామి స్త్రీలు పైరు నాటడానికి వచ్చినపుడు తూమెడు జొన్నలు, చీరలు, రైకలు ఇస్తానని ఆశచూపు తాడు. అపుడా స్త్రీలు ఈ క్రింది విధంగా జవాబు చెబు తారు.

భూస్వామి : తూమడ తూమడ జొన్నాలిస్తము
జొన్నా పువ్వుల సేరాలిస్తము
వస్తారే మమ్మ పైరు నాటికి నాయక్కల్లార
వస్తారేమమ్మ పైరు నాటికి

స్త్రీలు : తూమడ తూమడ వడ్లూ ఇచ్చి
సాలికి తగినే పైరే ఇస్తే
వస్తామన్నా పైరు నాటికి నాయన్నలారా
వస్తామన్నా పైరు నాటికి

- సీతారాం, 1998-40,41

పై గేయంలో జానపద స్త్రీలు కూలీచేసైనా కడుపు నిండా తిండి తినాలని భావిస్తారు. చీరల కంటే తూమెడు వడ్లు ఇచ్చి సాలుకి తగిన ధనాన్ని ఇమ్మని అడుగుతారు. వారి జీవితం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాగా లని భావిస్తారు. శ్రమకు తగిన కూలి తీసుకోవాలనే చైతన్యం స్త్రీలకి ఉన్నట్లు ప్రస్ఫుటమవుతుంది. శ్రమకు తగిన వేతనాన్ని పొందే హక్కును కాపాడుకున్న స్త్రీలు.

శీలాన్ని కాపాడుకునే హక్కు :

ఒక ఎరుకల స్త్రీ వెదురుతో బుట్టలు గంపలు తయారు చేసి అమ్మడానికి వీధుల వెంట వెళుతుంది. అపుడు ఒక ధనవంతుడు ఆమెను మోహించి పిలుస్తాడు. ఆ సందర్భంలో ఆ స్త్రీ అతన్ని ఎదిరించిన వైనం ఈ క్రింది గేయం వల్ల తెలుస్తుంది..

ఏటిమీన బొయ్యేటి యెరకల్లసానీ
యీన దీసల్లింది యిసనకర్రలు
గొడిదబ్బ నల్లింది గుండుపుటకలు
సరిదబ్బ నల్లింది శాటగంపల్లు
గుండు పుటకలన్ని గుమ్మికేసింది
శాటగంటలన్ని జల్లకేసింది
జలగుమ్మి దీసి నెత్తీన బెట్టీ
మలిగేలి పట్నాన మేదారివచ్చే
మలిగేలి రెడ్డి కొడుకు మేడనున్నాడు
యీదీన బొయ్యేటి పోయెరుకసానీ
.....
.....
మెచ్చితినిమే దారి మేడెక్కిరావే
మేడకన్న చక్కనిది మేదారి గుడిసే
నీకన్న చక్కనోడు నా మేనమామ

- రామరాజు బి., 1960: 141

ఒక యెరుకల స్త్రీ విసనకర్రలు, గంపలు, చేటలు అల్లి అవన్నీ తీసుకుని అమ్ముకోడానికి పట్నానికి వస్తుంది. ఒక రెడ్డి కొడుకు ఆమె తెచ్చిన వస్తువుల వెల అడుగుతాడు చివరకు ఆమెను అతని మేడకు పిలుస్తాడు. అపుడామె నీ మేడకన్నా నా మేదర గుడిసె చక్కనైనది. నీకన్న అంద గాడు నాభర్త అని సమాధానం చెబుతుంది.

ఇక్కడ స్త్రీ ధనం కంటే భర్తకి, శీలానికి ఎక్కువ విలువ నిస్తుంది. సాధారణంగా పురుషులు ధనాశ చూపించి పేద స్త్రీలను లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తారు అయినప్పటికి ఈ గేయంలో స్త్రీ ధనానికి ప్రలోభ పడకుండా అతడి ఎత్తుని చిత్తు చేస్తుంది. ప్రతి స్త్రీకి తనకు నచ్చిన వ్యక్తితో జీవించే హక్కు ఉంటుంది. పై గేయంలో స్త్రీ తన

హక్కును కాపాడుకుందని చెప్పవచ్చు. జానపదులలో స్త్రీ పురుషులిద్దరు సమాన హక్కులను కలిగి ఉంటారని చెప్పవచ్చు.

వైవాహిక జీవితపు హక్కు :

సమాజంలోని కొన్ని కుటుంబాలలో వివాహం జరిగే టప్పుడు వధువు తండ్రి వరుడు దగ్గర కొంత ధనాన్ని తీసుకుంటాడు. దానినే 'ఓలి' అంటారు. దీన్ని కన్యాశు ల్కం అని కూడ పిలుస్తారు. ఆ ఓలిని తిరిగి ఇచ్చివేసి భర్త నుండి విడిపోవాలని ఒక స్త్రీ కోరుకుంటున్న వైనం ఈ క్రింది గేయంలో ఉంటుంది.

అమ్మాడి అక్కాడి మమ్మేలకంటివే-జాజిపూరేకుల పూలమ్మా
మమ్మేల కంటివీ కన్నో నీకిస్తివీ-జాజి పూరేకుల పూలమ్మా
కన్నోణ్ణి నమ్మలేను కసికసిగా కొడతాడు-జాజిపూరేకుల పూలమ్మా
.....
మాయమ్మాను రమ్మాను సూసేసి పొమ్మాను - జాజి పూరేకుల పూలమ్మా
మా నాయనానురమ్మాను వాళ్ళ సొత్తూ తెమ్మాను
మాయాన్నాను రమ్మాను పద పొమ్మాను - జాజి పూరేకుల పూలమ్మా

- మునిరత్నం-1992 : 82

పై గేయంలో వివాహమైన దగ్గర నుండి భార్యను హింసిస్తూ ఉంటాడు. అది చూచి చుట్టు పక్కలవాళ్ళు నవ్వుతారు. అపుడామె తన తండ్రి వచ్చి తన అత్తింటివారికి ఇవ్వవలసిన సొమ్మును తిరిగి ఇచ్చివేస్తే బావుండును అని భావిస్తుంది. తన భర్త నుండి విడిపోయి స్వతంత్రంగా జీవించాలని కోరుకుంటుంది. వైవాహిక జీవితంలో స్త్రీ హింసకు గురి అవుతున్నపుడు, ఆ జీవితం నుండి బయటకు తన హక్కులను కాపాడుకోవాలని భావిస్తుంది. అదేవిధంగా పై గేయంలో స్త్రీ కోరుకుంటుంది.

వాక్స్వాతంత్ర్యపు హక్కు :

ఒక స్త్రీకి మెట్టినింట్లో అత్త, భర్త, మరుదుల వలన అనేక బాధలుంటాయి. ఆమె వాటిని ఈకింది గేయం ద్వారా వ్యక్తం చేస్తుంది.

గోపాలకృష్ణ ముద్దులిచ్చే మోము చూపర
అత్తగారి పోరు యందిర గోపాలకృష్ణ
మడుగులిచ్చి దారి చూపరా
.....
బావగారి పోరు యందిర గోపాలకృష్ణ
మడుగులిచ్చి దారి చూపరా!

- వెంకటేశ్వర్లు, బిట్టు.-1998:214

జానపద కుటుంబాలలో కొంత మంది స్త్రీలకు విద్య లేకపోవడం, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం వల్ల ఆడ పిల్ల అత్తవారింటికి వెళ్ళడం, బిడ్డలను పెంచడం, ఇంటిపని చేయడం వంటివే కనబడతాయి. ఈవిధంగా ఆడపిల్ల కష్టాలు సమాజంపై చెరగని మచ్చగా నిలిచిపోతాయి. వాటిని పై గేయంలో స్త్రీ తన మనోభావా లను ప్రకటిస్తూ గేయంగా పాడుకుంటుంది. ఆమె పాటద్వారా భావప్రకటన హక్కును వ్యక్తం చేస్తుంది.

జానపద సాహిత్యంలో స్త్రీలు సమాజంలో తమకు గల హక్కులను కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఒక స్త్రీ తల్లిగా సంతానాన్ని పొందే హక్కును ఆ కుటుం బంలోని వ్యక్తులను ఎదిరించి సాధించుకుంటుంది. మరొక స్త్రీ ఆస్తి హక్కును పొందుతుంది. వేరొక స్త్రీ పురుషులు సమానమని నిరూపిస్తుంది. స్త్రీ తలచుకుంటే ఏదైనా సాధించగలదని చాటిచెబుతుంది. ఒక శ్రామిక స్త్రీ శ్రమకు తగిన వేతనం కోసం పోరాడుతుంది. ఒక వనిత శీలవతిగా గణనకెక్కుతుంది. తనకు నచ్చిన వ్యక్తితో జీవితాన్ని పంచుకునే హక్కు సమాజంలో స్త్రీలకు ఉం దని, ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా తనని తాను శీలవతిగా నిరూపించుకుంటుంది. ఒక భార్య భర్త పెట్టే హింసను భరించలేక అతడు ఇచ్చిన 'ఓలి'ని తిరిగి ఇచ్చివేసి స్వతంత్రంగా జీవించాలని భావిస్తుంది. మరొక

మగువ మెట్టినింట్లో తాను పడుతున్న కష్టాలను గేయంగా పాడుతూ తన వాక్స్వాతంత్ర్యపు హక్కును ప్రకటించింది.

ఈ విధంగా జానపద సాహిత్యంలో స్త్రీని వివిధ కోణాలలో అధ్యయనం చేయవచ్చు.

ఉపయుక్త గ్రంథాలు :

1. మునిరత్నం, నాయుడు. 1992 : చిత్తూరుజిల్లా జానపదగేయాలు సాంఘీక - సాంస్కృతిక పరిశీలన, సాహితీ ప్రచురణ, తిరుపతి.
2. రామరాజు, బి. 1958. తెలుగు జానపద గేయ సాహిత్యం, ఆంధ్రరచయితల సంఘం, హైదరాబాదు.
3. సీతారాం. 1998. తెలుగు జానపద కవిత్వం, కోలారు జల్లా-కర్ణాటక
4. సుబ్బారావు, టి.వి. 1976. కాటమరాజు కథలు. నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు.
5. స్త్రీల పాటలు. లీలీ1970. ధర్మారాజు జూదం. వావిళ్ళ అండ్ సన్స్ పబ్లికేషన్స్.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రంగనాయకమ్మగారి జానకి విముక్తి నవల - స్వేచ్ఛ, సమానత్వం, ఒక పరిశీలన

- డా॥. కె. జ్యోతిలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ మహిళా కళాశాల, శ్రీకాకుళం.

1989లో ఫ్రెంచి విప్లవం ద్వారా స్వేచ్ఛ -- సమానత్వం - సోదరత్వం అనే నినాదాలు ప్రచారంలోకి వచ్చాయి. ఆనాటికే ఫ్రాన్స్ లో మహిళలు తమ స్వేచ్ఛ -- సమానత్వాల పోరాటం ప్రారంభించారు. 1889లో పారిస్ లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో స్త్రీ పురుషుల సమాన హక్కుల ప్రస్తావన వచ్చింది. 1911 నాటి చైనా విప్లవంలో స్త్రీలు కార్మిక పోరాటాల్లో పాల్గొన్నారు. అమెరికాలో 1841లోనే ఫ్యాక్టరీలో పనిచేసే స్త్రీలు తాము సామూహికంగా కార్యక్రమాలు చేపట్టాలని గుర్తించారు. 1966 తరువాత స్త్రీల విముక్తి బృందాలు ఏర్పడ్డాయి. ఇంటి చాకిరీకి జీతం ఉండాలనే నినాదం కూడా 1970 తరువాత అమెరికాలో ఉద్యమ రూపం దాల్చింది.

"ఓటు హక్కు, విద్యాహక్కు, ఎన్నికల్లో పోటీ చేసే హక్కు, గర్భస్రావం హక్కు - వీటన్నింటినీ ప్రపంచ స్త్రీలు పోరాటాల ద్వారానే సాధించారు"

అదే విధంగా నేటి సమాజంలోని స్త్రీలు కుటుంబంలో, సమాజంలో వ్యక్తిగత స్వేచ్ఛ - సమానత్వాల కోసం పురాణ కాలం నుండి నేటి వరకు పోరాటం చేస్తూనే ఉన్నారన్నది చారిత్రక సత్యం.

స్త్రీల గురించి స్త్రీలే రాసిన దానిలో, స్త్రీల అనుభవ కోణం ఉంటుంది. స్త్రీల సమస్యల గురించి పురుషులు రాసిన దాని కన్నా స్త్రీ కోణం సహజ వాస్తవికతకు దగ్గరగా ఉంటుంది. వ్యక్తిగతమనే నెపం మీదనో, కుటుంబ మర్యాద, సామాజిక గౌరవం అనే పరిధులకు లోబడో స్త్రీలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా తమ అనుభవాలను తోటి వారితో పంచుకునే అవకాశం ఇన్నాళ్ళుగా లేదు. 1975 తరువాత ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలకు స్వీయ అనుభవాల ఆలోచనలకు అనుకూలమైన వాతావరణం రూపొందింది. ఆ నేపథ్యంలోనే రంగనాయకమ్మ "జానకి విముక్తి" నవలను రాసారు. తెలుగులో స్త్రీల గురించి సైద్ధాంతిక నైశిత్యంతో స్త్రీ స్వేచ్ఛ - సమానత్వం గురించి వ్రాయబడిన నవలలో ఇది ప్రముఖమైనదనవచ్చు.

స్త్రీల శ్రమను, లైంగికత్వాన్ని, పునరుత్పత్తి శక్తినీ పద్ధతి ప్రకారం నియంత్రిస్తున్న పిత్రుస్వామ్య ధోరణి పరిశీలించే కోణంలోని రచన ఇది.

చెల్లెలు 'జానకి' సంసారం అత్తపోరుతో, భర్త పీడింపుతో దుర్భరంగా ఉందన్న విషయం ఆమె అన్న సత్యన్నారాయణకు తెలియడంతో ఈ నవల ప్రారంభమౌతుంది. అప్పుడు సత్యం చెల్లెల్ని ఆ కాపురం వదిలేసి తనతో వచ్చేయమంటాడు. కానీ, ఆమె అందుకు ఒప్పుకోదు. ఈ విషయాన్ని అతడు తన స్నేహితుడైన మూర్తితో చెప్పి బాధ పడతాడు. అప్పుడు మూర్తి భర్తను వదలి రావడానికి ఆమె మానసికంగా సిద్ధపడాలని, అందుకు కావలసిన చైతన్యం ఆమెలో పెంచాలనీ, అంతేకాక ఆమె కోసం ఇతరులు కాక ఆమె ఆలోచించుకోవాలని, ఆ నిర్ణయాలు ఆమె తీసుకోవాలని చెపుతాడు. కానీ, సత్యం - మూర్తి చెప్పినా వినకుండా జానకిని ఇంటికి తీసుకుని వెళ్తాడు. తల్లి విమర్శించినా పట్టించుకోడు. జానకిని చదువుకోమని ప్రోత్సహిస్తాడు. మూడు నెలలు గడిచేటప్పటికి వెంకట్రావు (జానకి భర్త) వచ్చి తాను మారిపోయానని చెపుతాడుబీ ఆమె తిరిగి రాకుంటే తాను మళ్ళీ పెళ్ళి చేసుకుంటానని బెదిరిస్తాడు. అప్పుడు జానకి, అన్న సత్యం అంగీకరించక పోయినా వెంకట్రావుతో వెళ్ళి పోతుంది. ఈ దశలో జానకి స్వేచ్ఛ కంటే సమాజానికి, దాని కట్టుబాట్లకు విలువ ఇవ్వడం మనం గమనించవచ్చు.

"సామాజిక శాస్త్రవేత్తలు, సంఘం వీటి మధ్య ఏర్పడే ఘర్షణ గురించి అనేక విధాలుగా పరిశీలించారు. వ్యక్తులు

అనేక పరిణామాల అనంతరం ఉమ్మడి లాభాల కోసం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ సమాజం. ఇది వ్యక్తిగతం గాను, సమిష్టిగాను అనేక రకాలుగా వెసులుబాటును కల్పిస్తుంది. సమాజంలో అనేక వ్యవస్థలున్నాయి. ఇందులో ముఖ్యమైనది వివాహ వ్యవస్థ. ఈ వ్యవస్థ లేదా కుటుంబ వ్యవస్థ సామాజిక, ఆర్థిక, శారీరక, మానసిక అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపకరిస్తుంది. వ్యవస్థ ద్వారా ఈ అవసరాలను తీర్చుకుని ఆనందం పొందడానికి వ్యక్తి 'తనది' అనుకున్న దానిని స్వేచ్ఛగా వదలుకుని బదులుగా ఘర్షణ లేకుండా అది అందించే వాటిని అనుభవించ వచ్చు'' . మనం ఈ వ్యవస్థలో భాగం. అందుకే సంఘం -- ఆమోదించని అంశాలు, మన జీవితాన్ని దుర్భరం చేసినా వెనకడుగు వేస్తాం. ఓర్చుకుంటాం. ప్రస్తుతం జానకి పరిస్థితి అదే! వ్యక్తి స్వేచ్ఛను సమాజం ఎంతో కొంత నియంత్రించడం అవసరం, అనివార్యం కూడా. కానీ ఒక దశ దాటిన నియంత్రణ వ్యక్తిని తన స్వేచ్ఛను తిరిగి నిర్వచించేలాగ ప్రేరేపిస్తుంది. ఇదే సామాజిక మార్పునకు మూలం. ''జానకి విముక్తి'' ముగింపు ఇదే!

కానీ తిరిగి వచ్చిన జానకికి, వెంకట్రావు ఏమీ మారలేదని తెలిసి పోతుంది. తన ప్రవర్తనలోని వంచన లక్షణాన్ని కప్పిపుచ్చుకుని, జానకి మీద దోషారోపణ చేసిన అతని తీరు ఆమెను దిగ్భ్రాంతురాలని చేస్తుంది. వివాహం, దాంపత్యం అనే పదాలకున్న ఊహాజనితమైన, ఆదర్శప్రాయమైన అర్థాలు, దాని చుట్టూ అల్లుకున్న మిథ్యావరణం వాస్తవ జీవితంలో ఎక్కడా కనపడదు. ప్రస్తుతం జానకి పరిస్థితి అదే! జానకి సమస్య భర్త ప్రేమ. కాస్తంత మెప్పు. ఇంటి కోసం ఎంతైనా చేస్తుంది. ఎంత చాకిరీ అయినా చేయగలదు. కానీ ఆమె ఆశించినదేమీ లభించవు. తన అందం, పరిశుభ్రత అతన్ని ఆకర్షించవు. తననెపుడూ అదుపులో పెట్టి, తన మీద అధికారం చలాయించి, అవమానపరచి, దుఃఖపరిస్తే కానీ అతనికి భర్త పదవి సక్రమంగా నిర్వర్తించానన్న సంతృప్తి లేదు. ఈ విషయాలు తిరిగి వచ్చాక గ్రహించింది జానకి.

పక్కింటి స్నేహితురాలు విశాలాక్షితో జానకి ఆడవాళ్ళ అగచాట్ల గురించి మాట్లాడుతుంది. భార్యాభర్తల మధ్య సంబంధం పోషణకు సంబంధించిందేనా! అన్న ప్రశ్న ఆడవాళ్ళ సమస్య ఆర్థిక స్వాతంత్ర్యంతో పరిష్కార మౌతుందా! అన్న విచికిత్స ఆమెలో కలుగుతాయి. వైవాహిక జీవితంలో 'ఆర్థికం' ఎంతో కీలకమైన పాత్ర వహిస్తుంది. 'గృహిణి' అయితే భర్త భరించేవాడిలా దూషిస్తాడు. 'Working Woman' అయితే యజమానిలా జీతందోచుకుంటాడు. మరి పరిష్కారమేది ఈ సమస్యకు!

ఈ సందర్భంలో మందవరపు హైమవతి అనే రచయిత్రి ఆర్థికం గురించి చిత్రించిన తీరు మనకు గుర్తుకు రాకమానదు -

''ఈ లోకాన్ని మరచిపోయిన అమృత ఘడియలలో
అక్షర తూణీరం నుంచి
ఒక ప్రశ్నా బాణం సంధిస్తావు
జీతమెపుడిస్తారు'' (సర్వ పరిష్వంగం కవిత నుండి)

కనుక సమస్య ఆర్థిక స్వాతంత్ర్యం అనేది ప్రధానాంశమే అని తెలుస్తుంది. అలా అని మగవాళ్ళంతా ఇంతేనని చెప్పడం లేదు. స్త్రీల సమస్యల్ని కవిత్వీకరించడం కవయిత్రుల సొత్తేమీ కాదు. ఆ మాటకొస్తే చరిత్రను పరిశీలిస్తే స్త్రీ అభ్యుదయం కోసం ఉద్యమించిన పురుషులున్నారు. ఈ సందర్భంలో ఎండ్లూరి సుధాకర్ పలుకుల్ని ఒక్కసారి స్ఫురణకు తెచ్చుకోవడం చాలా అవసరం, -

''నువ్వు నాలో సగభాగమేమిటి
నేనే నీ అర్ధాన్ని
నువ్వొకతివే పూర్ణాకాశానివి
నేను నీ ఛాయాచిత్రాన్ని మాత్రమే''

ఈ రెండు రకాల పురుషులు ''జానకి విముక్తి'' నవల్లో ఉన్నారు. ఆర్థికానికి జానకి భర్త వెంకట్రావు, 'నేనే నీ అర్ధాన్ని' అన్న దానికి జానకి అన్న సత్యం ఉదాహరణ.

జానకి భర్త ధోరణిని అర్థం చేసుకుంటుంది. కొంచం కొంచం ప్రశ్నించడం, కొంచం కొంచం ధిక్కరించడం

ప్రారంభిస్తుంది. అప్పటి నుండి ఆమె తన్నొదిలిపెట్టి పోతుందేమోనని భయం వెంకట్రావుకి. అత్త ఇంట్లో లేదని అబద్ధం చెప్పి తన్ను పుట్టింటి నుండి తిరిగి తీసుకొచ్చాడన్న కోపంతో దుఃఖంలో ఉండి ఉత్సాహమే లేని మానసిక స్థితిలో జానకి అతనితో సంబంధానికి ఇష్టపడదు. కానీ అతని కోరికను తాను తిరస్కరించడం గురించి అపరాధ భావంతో బాధ పడుతుంది. రెండవసారి అతని ఆహ్వానానికి ఏ అభ్యంతరం లేకుండా లొంగిపోతుంది. అంటే కుటుంబంలో స్త్రీ లైంగికత, స్త్రీ ఇష్టానికి సంబంధించినది కాదు. భర్త హక్కు అది అన్న భావన ఎంత బలంగా వేళ్ళూనుకున్నదో ఈ సందర్భంగా అర్థం చేసుకోవచ్చు. జానకి గర్భవతి అని తెలియడంతో అతనికి ఆమె తన్నొదిలి పోతుందన్న భయం పోయింది. ఇది గ్రహించ గలిగిన తెలివితేటలు జానకిలో వికసించడం మొదలైంది. కనుకనే ఆ గర్భం ఆమెకు ఏ మాత్రం ఆనందం కలిగించ లేదు.

అబద్ధాలాడటం, అవమానపడటం, కొట్టడం, అవసరాల కోసం ప్రేమ నటించడం స్త్రీల పట్ల తేలికతనం పరస్త్రీలతో సంబంధాలు, ఇన్ని దుర్గుణాలున్న భర్తతో కలిసి బ్రతకడమే ఒక సమస్య అయి అతని నుండి విడిపోయి రావడమే దానికి సరియైన పరిష్కారంగా జానకి భావించింది. అన్న చెప్పాడని కాదు, ఆమె భర్తను వదిలేసింది వదిలేయవలసినంత దుర్మార్గుడతడు అని అనేక అనుభవాల తరువాత ధృవపరచుకున్నాకే జానకి స్వేచ్ఛా - స్వాతంత్ర్యాల కోసం అతన్ని వదిలేసింది.

"సర్వ భర్తల సర్వ అవలక్షణాలకు వెంకట్రావు ప్రతీక అని 'భర్త' అనే భావం ఎంత అసహ్యం కలగటానికి వీలుందో అంత అసహ్యం వెంకట్రావు మీద కలుగుతుందని, ఆ విధంగా రంగనాయకమ్మగారు 'వెంకట్రావు' పాత్రను చిత్రీకరించారు. నిజమే క్యారికేచరుగా చిత్రించారు అని 'చేరా' అన్నారు"

ఇది ఆధునిక సాహిత్య లక్షణాలలో ఒకటి. ప్రాచీన సాహిత్యం వైయక్తిక గుణాలను ప్రస్తుతీకరించడం, ఆధునిక పరిభాషలో చెప్పాలంటే వర్గాలుగా విడివిడిగా ఉన్న సమాజంలో మనుషుల స్వభావాలు సమిష్టి లక్షణాల మీద చూడవలసినవిగా ఉంటాయి. భార్యాభర్తలంటే భార్యల గుంపు మనస్తత్వం ఒకటిగానూ, భర్తల గుంపు మనస్తత్వం ఒకటిగాను చూడగలిగితేనే మనం వాళ్ళ వాళ్ళ సగటు సామాజిక చైతన్య స్థాయిని గ్రహించ గలం. భర్తలలోను, భార్యలలోను కూడా వ్యక్తులుగా విలక్షణమైన వాళ్ళు ఉండవచ్చు. ఆ వైలక్షణ్యం వాళ్ళ వరకే పరిమితంగా ఉంటుంది. అలా విలక్షణమైన వాళ్ళలో కూడా భార్యాభర్తల గుంపు మనస్తత్వంలో గల సాధారణ లక్షణాలు చోటు చేసుకోవచ్చు. మనం సాధారణ లక్షణాలను చూడడానికి రచయిత్రి ఆయా దేశ కాలాలను అనుసరించి ఆయా భార్యాభర్తలైన స్త్రీ పురుషులలో 'నేను భార్యను' 'నేను భర్తను' అని అనుకునే స్పృహ గల వారి ప్రవర్తను చిత్రించారు ఈ నవలలో.

జానకి భర్తను వదిలేసి, తన స్నేహితుడు మూర్తి సహాయంతో ఇంటికి వచ్చిన జానకిని ఎంతో బాధ్యతగా, ప్రేమగా చూసుకుంటాడు సత్యం. కట్టుబట్టలతో వచ్చిన జానకికి చీరలు కొనడానికి ఆమెతో పాటు బజారుకు బయలుదేరితే, ఖర్చులకు ఉంటుందని మంగళ సూత్రాలు ఇస్తుంది అమ్మేయమని. ఈ సంఘటన వల్ల వెంకట్రావు పట్ల ఆమెకు గల తిరస్కారం మనకు అర్థమౌతుంది. అదే విధంగా ఇక ఆమె వెంకట్రావు వద్దకు వెళ్ళదని స్పష్టమౌతుంది సత్యానికి. వ్యక్తిగత విషయాలు, సొంత విషయాలు అనుకున్న వాటిని కాదని బైటకు తీసి సాంఘిక, సామాజిక విషయాలుగా నిరూపించి తగిన పరిష్కారం వెతికే ప్రయత్నం కనిపిస్తుంది ఈ నవలలో.

ఒక సందర్భంలో జానకి తల్లి సుందరమ్మ "ఇల్లు వాకిలీ చూసుకుంటూ ఆడాళ్ళు సుఖంగా బ్రతక లేదా ఇన్నాళ్ళూ" అంటుంది. "ఎక్కడికక్కడ నోరుమూసుకుంటే అంతా సుఖమే. చేసుకున్న వాడు దయదలచి పడేస్తే ఉన్నట్లు, లేకపోతే లేనట్లూ! అదే ఆడాళ్ళ సుఖమ"ని తల్లికి జవాబిస్తుంది జానకి. భర్త, అత్త ఏమన్నా భయంతో బాధతో ఏడ్చే జానకి, తల్లితో ఈ విధంగా స్వేచ్ఛగా మాట్లాడిన తీరు అన్న సత్యానికే కాక, పాఠకులకు కూడా

ముచ్చటేస్తుంది. "రచయిత ఒక విషయాన్ని వ్రాసాడు అంటే అది మాట్లాడ్డమే, No speak , to act అంటాడు సార్త్ర్. ఏం మాట్లాడినా సరే బాహ్య పరిస్థితి మార్చడమే దాని ఉద్దేశ్యం. ఇక్కడ మనకు అనిపిస్తుంది ఇంత ధైర్యంగా జానకి వెంకట్రావుతో ఎందుకు మాట్లాడ లేదని. కానీ మనం గమనిస్తే ఆమె అనేక సందర్భాలలో తనకు చేతనైన విధంగా అతనికి తన అభిప్రాయం చెప్పింది. ఒక నడవడి గురించి, నువ్వొక మాట అంటే అతని నడవడి గురించి అతనికి తెలియపరచడమే. అంతే కాక అది ఇతరులకు కూడా తెలుస్తుంది. తత్ఫలితంగా ఆ వ్యక్తి తన్నుతాను చూసుకునే క్రమంలో ఇతరులు కూడా తన్ను చూస్తూ ఉంటారని గ్రహిస్తాడు. తరువాత అతడు పూర్వంలాగ ప్రవర్తించడం అసాధ్యం. తన నడవడిని మొండిగా తనలా ప్రవర్తిస్తున్నానని తెలిసి కూడా మార్చుకోకుండా కొనసాగిస్తాడు లేదా మార్చుకుంటాడు. అంటే మాట్లాడడం ద్వారా ఆ పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో ప్రయత్నం చేస్తారు. దీనికే Action by discloser అని సార్త్ర్ దీనికి పేరు పెట్టారు. రచయిత చేసే పనే ఇది, కానీ ఇది గ్రహించే తత్వం లేని మూర్ఖుడు వెంకట్రావు.

స్నేహితురాలు విశాలాక్షికి తన మంగళసూత్రాన్ని అమ్మి ఆర్థిక సహాయం చెయ్యాలనుకుంటుంది జానకి. దీనికి సత్యం అభినందిస్తాడు. పుట్టిన తరువాత స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఒక నిర్ణయం తీసుకుని అమలు చేయగలిగి నందుకు జానకి ఎంతో సంతోషిస్తుంది.

"జానకి విముక్తి" నవలలో స్వేచ్ఛ కోసం జానకి పోరాటం చేస్తే సమానత్వం కోసం ప్రయత్నం చేసిన పాత్ర శాంత. ఈమె జానకి అన్న సత్యాన్ని మనసారా ఇష్టపడు తుంది. శాంత దృష్టికోణం అభివృద్ధికరమైన ప్రజాస్వామిక హక్కుల చైతన్యం గల నూతన మానవ సంబంధాలకు, సమాజ నిర్మాణానికి నేలను చదును చేసుకుంటూ, రహదారిని నిర్మించుకుంటూ ముందుకు పోయే ఆచరణ శీలి. "Law" చదువు, న్యాయవాద వృత్తి నిర్వహణ ఆమెలో హక్కుల చైతన్యాన్ని, సమానత్వపు జీవనాభి లాషను అభివృద్ధి చేసాయనవచ్చు. మంచి సాహిత్యాన్ని చదవడము, ప్రజాస్వామిక భావాలు గల సీనియర్ వద్దపని చేయడం, ఉష స్నేహం, సత్యంతో చర్చలు అన్నీ ఆమెలో కొత్త జీవితాన్ని నిర్మించుకునే చొరవను పెంచాయి. అందు కోసమే ఆమె పాత సమాజంతో గొడవ పడవలసి వచ్చింది. కానీ పాత సమాజం పట్ల ఆమెకు ఎలాంటి భ్రమలు లేవు.

భర్త అధికారానికి లోబడి అస్వతంత్రంగా జీవించే కాలంలో విశాలాక్షితో పాటు జానకికి కూడా ఉద్యోగం చేసుకుంటూ స్వతంత్రంగా ప్రవర్తించగలిగిన ప్రమీల ఆదర్శ నమూనా అయితేబీ స్వతంత్రం, స్వేచ్ఛాయుత మైన జీవితాన్ని నిర్మించుకునేందుకు చేస్తున్న ప్రస్థానంలో జానకికి శాంత "ఆదర్శ నమూనా" అయింది.

తన ఆత్మగౌరవాన్ని హీన పరచుకునే స్థాయికి తల్లి దిగజారడానికి కారణం పిల్లలే అవుతున్నప్పుడు, ఆ పిల్లలను కనకుండా ఉండడానికి స్త్రీకి సంపూర్ణమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉండాలని శాంత భావించింది. తనకు పిల్లలు వద్దని సత్యంతో చెబితే ఆ నిర్ణయంలో న్యాయాన్ని గుర్తించిన సత్యం శాంత అభిప్రాయాన్ని గౌరవిస్తాడు.

ఈ నవలలోని జానకి అన్న సత్యం గురించి చెప్పకపోతే ఈ వ్యాసం అసంపూర్ణమే. సత్యం ప్రారంభం నుండి చెల్లెలు జానకి కోసం ఎంతో చేసాడు. ఇంకా చేయాలని తపన, బాధ పడ్డాడు. చెల్లి స్వేచ్ఛ, సమానత్వాల కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడ్డ వ్యక్తి సత్యం.

తల్లి, చెల్లి దగ్గర బాగున్న పురుషులందరూ భర్తలుగా భార్యలతో అదే స్థాయి స్నేహ సంబంధాలతో ఉండాలన్న నియమం లేదు. కానీ సత్యం భార్య శాంతతో కూడా అదే పద్ధతిలో ప్రవర్తించడం అభ్యాసం చేసాడు. తనను తాను సంప్రదాయ భర్త నమూనా నుండి విముక్తం చేసుకునే ప్రయత్నం ప్రారంభించాడు. జానకి కొడుక్కి నీళ్ళు పోయడం, దొడ్డికి వెళితే కడగడం వరకు అన్ని పనులు చేయడానికి సిద్ధంగా ఉంటాడు సత్యం. పురుషుడిగా తనకు పితృస్వామిక సమాజం ఇచ్చిన

సర్వాధికారాలను వదలుకునే క్రమంలో అధికారానికి చిహ్నమైన మగాడన్న మాటను కూడా ఒక వెక్కిరింతగానే స్వీకరించాడు సత్యం. ఈ విధంగా ఎంతో ఉన్నత వ్యక్తిత్వం గల వ్యక్తి సత్యం. వంట ఆడాళ్ళే చేయాలా? అన్న ప్రశ్నను స్టడీ సర్కిల్ మిత్రుల మధ్య చర్చకు తేవడం, ఆడపని, మగపనిగా విభక్తమైన శ్రమవిభజన క్రమంలోని అంతరాన్ని ఎలా తగ్గించవచ్చో సత్యం, ప్రభాకర్ మొదలగు వారి ఆచరణ ద్వారా చూపించడం, శాంత ద్వారా స్త్రీల గర్భంపై స్త్రీ హక్కును ప్రతిపాదించడం, ఆ హక్కును గౌరవించే స్థాయికి పురుషులు ఎదగడాన్ని సత్యం పాత్ర ద్వారా చూపించడం, సంతానంపై తల్లి హక్కును జానకి ద్వారా స్థిరీకరించడం - ఇవన్ని పితృస్వామ్య భావజాలాన్ని రద్దుచేసే స్త్రీ, పురుష సమానత సంస్కృతి నిర్మాణానికి సంబంధించినవి.

రాజకీయాలు, సాహిత్యం, సామాజిక విజ్ఞానం మొదలైనవన్నీ స్త్రీలకు సంబంధించినవి కావన్న స్థితి నుండి అవి స్త్రీ, పురుషులిద్దరూ పంచుకోవలసినవేనన్న సంస్కారాన్ని అభివృద్ధి చేసుకోవడం వరకు మనుషులు ఎదగడాన్ని ఆశించి సత్యం ఇంట్లో అటువంటి వాతావరణాన్ని సృష్టించి చూపింది ఈ నవల. అందువల్లనే "జానకి విముక్తి" "స్వేచ్ఛా - సమానత్వాలకు" పట్టం కట్టిన నవల అని చెప్పవచ్చు.

ఉపయుక్త గ్రంధసూచి :

1. 'తెలుగులో కవితా దృక్పథాలు' తెలుగు అకాడమీ, హైదరాబాద్.
2. 'తెలుగు సాహితీ వ్యాసాలు'- మండగొండి నరేష్.
3. 'తెలుగులో కవితా దృక్పథాలు' తెలుగు అకాడమీ, హైదరాబాద్.
4. 'స్త్రీవాద వివాదాలు' - సం. ఎన్. సూర్యప్రకాశ్.
5. 'నవలాలోకనం' - కేతవరపు రామకోటి శాస్త్రి.
6. 'తెలుగులో కవితా విప్లవాల స్వరూపం' - వేల్చేరు నారాయణరావు.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పద్య కవిత్వం - వ్యక్తిత్వ వికాసం

- కె. ఉదయలక్ష్మి, సహాయాచార్యులు, తెలుగు విభాగం, ఆర్.జి.యు.కె.టి., శ్రీకాకుళం.

అలనాటి నన్నయకు ముందరి శాసన కాలంనుండి రోజుకో కొత్తరూపు సంతరించుకుంటూ, వచనకవిత విస్తృతి పొందుతున్న నేటిరోజులలో కూడా ఈ రోజువరకు దేశ, కాల పరిస్థితులకు అనూకూలంగా, అతీతంగా, అవిశ్రాంతంగా ప్రవహిస్తున్న ధార పద్యకవిత్వం. ఆశు కవిత్వరూపంలో, అవధాన రూపంలో నేడు మన పద్య విద్య ఖండాంతరర ఖ్యాతని ఆర్జించి దేశదేశాల విజయబావుటాలను ఎగరవేస్తూనే ఉంది. అటువంట పద్య కవిత్వం ఆధారంగా వ్యక్తిత్వ వికాసపు అంశాలను ప్రస్తావించడం ప్రస్తుత వ్యాసాంశం.

పద్యకవితా వినీలాకాశంలో ఒక ధ్రువతార 'ఆంధ్ర మహా భారతం'. ఏ విషయాన్ని మనం ప్రసావించదలచినా అది మహాభారత ఉటంకింపుతోనే సాధ్యపడుతుంది. ఎందుకంటే 'యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి నతత్క్వ చిత్' కనుక. మన భూమి వేదభూమి, సనాతన ధర్మ భూమి, కర్మభూమి. ఈ కర్మభూమిలో పుట్టినవారు ధర్మానుసరణ అంతస్సూత్రంగాగల కర్మబద్ధులై ఉంటారు. అయితే అసలు ధర్మమంటే ఏమిటి? అన్నది నేటికాలంలో ఎందరికో అర్థంకాని పదం. ధర్మరాజంతటి వాడికే తెలియక అంపశయ్యపై ఉన్న భీష్మున్ని అడిగాడు....

"సౌమ్యులసౌమ్యుల భంగి న
సౌమ్యులు సౌమ్యుల విధమున జనవర! చిత్తా
గమ్యత దోతురు వారిని
సమ్యజ్ఞిశ్చయత గాంచు చందము సెపుమా!"

అని లోతులకు వెళ్ళి ఆలోచించినా, ఎరైనా చెప్పినా అర్థంకాని స్థితికి నవతరం చేరింది. మన సామాన్య పరిజ్ఞానంతో ఆలోచిస్తే 'పదుగురాడు మాట పాడియై ధరచెల్లు' అని పెద్దలమాట. పదిమంది ఏది మంచి అని అంగీకరిస్తారో అదే ధర్మం అని మనం చెప్పుకోవచ్చు.

"ఒరులేయవి యెనరించిన
నరవర! అప్రయము తన మనంబునకగు దా
నొరులకు నవి చేయకునికి
పరాయణము పరధర్మ పథములకెల్లన్"

నిత్యం జీవితంలో ఎదురయ్యే సంఘటనలవల్ల ఏర్పడు అనుభవ సంపదే మనకు ఇది ధర్మం, ఇది అధర్మం అని అవగాహనను కల్గించ గలుగుతుంది. ఇతరులు ఏం చేయడంవల్ల నీకు బాధ కలుగుతుందో నువ్వు అది ఇతరులకు చేయకుండా ఉండగలిగితే అది అన్ని ధర్మాలకన్నా ఉత్తమమైన ధర్మంగా చెప్పబడింది. అన్ని స్థాయిలవారు అనుసరించదగిన ధర్మమార్గమిది. ఇట్టి ధర్మాన్ని ఆచరించడం వల్ల లోకళ్యాణం జరుగుతుంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటివి వెల్లివిరుస్తాయి. ఇది వ్యక్తిగత ధర్మంగా చెప్పబడింది.

"వెలది, జూదంబు, పానంబు, వేట, పలుకు
ప్రల్లదంబును, దండంబు పరుసదనము
సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ముసేత
యనెడు సప్తవ్యసనముల జనదు తగుల"

తనది కాని స్త్రీని కోరుకోవడంవల్ల అతిశక్తివంతుడైనా కీచకుడు మరణించాడు. జూదం ఆడడంవల్ల ధర్మరాజంతటివాడు భార్యను, రాజ్యాన్ని పోగొట్టుకుని అవమానాలపాలై అడవులలో బ్రతికాడు. సురాపానంవల్ల మొత్తం యదువంశమే నాశనమైంది. వేట కారణంగా శాపంపొందిన దశరథుడు పుత్రశోకంతో మరణించాడు. అదే వేట కారణంగా రాముడు సీతను కోల్పోయాడు. జీవితంలో ఒక్క అబద్ధమాడిన కారణంగా ధర్మరాజు నరకంనుండి ప్రయాణించవలసి వచ్చింది. అలాగే దండనలో కాఠిన్యం ఉడకూడదు. తప్పుచేయడం మానవ సహజం. కనుక శిక్షలు తప్పును సరిచేసేవిగా ఉండాలిగాని, మానవత్వాన్ని నశింపచేసేవిగా ఉండకూడదు.

యయాతి కథ ఇందుకు మంచి ఉదాహరణగా నిలు స్తుంది. ఇదే విధంగా సొమ్ము వృధాగా ఖర్చుపెట్టకూడదు. ఈ రోజు అవసరాన్ని మించి ఖర్చు పెడితే రేపటిరోజు అవసరానికి డబ్బు అందుబాటులో ఉండదు. అదుకే మహాభారతం ఇవి వ్యక్తిత్వ హీనత్వానికి హేతువులుగా నెంచి మానవుడు వీటికి దూరంగా వుండాలని సూచిం చింది.

భూమిపై నేటి మానవజాతి అభివృద్ధి, మనుగడకు కారణం విజ్ఞానం. అటువంటి విజ్ఞానం పొందాలంటే అధ్యయనం చేయాలి. విజ్ఞానానికి మూలం శాస్త్రం. శాస్త్రఅధ్యయనం వల్లనే మనిషి తన అజ్ఞానాంధకారాన్ని పోగొట్టుకోగలుగుతున్నాడు. అందుకే చిన్నయసూరి తన నీతిచంద్రికలో

"పలు సందియముల దొలచును
వెలయించు నగోచరార్థ విజ్ఞానము లో
కుల కక్షి, శాస్త్రమయ్యది
యలవడ దెవ్వనికి వాడె యంధుడు జగతిన్"

అని నిర్దాక్షిణ్యంగా తెలియచేశాడు. ఈ భూమిపై నిజమైన అంధుడు ఎవడు అంటే ఎవడైతే శాస్త్ర అధ్య యనంచేసి జ్ఞానాన్ని సంపాదించుకోలేడో వాడే. మనిషి మంచి వ్యక్తిత్వాన్ని పొంది సమాజంలో ఉన్నతుడుగా ఎదగాలంటే విజ్ఞానార్జన చేయాలి. 'అందుకే విద్యనెరుగని వాడు మర్త్యుడే' అనగలిగాడు భర్తృహరి.

మారన వెంకయ్య తన భాస్కర శతకంలో నాయకత్వ లక్షణాలు గురించి చక్కగా తెలియచేశాడు.

"అవని విభుండు నేరుపరియై చరియించిన, గొర్చువారలె
ట్లవ గుణులైన నేమి పనులన్నియు జేకురు వారి చేతనే
ప్రవిమల నీతిశాలియగు రాముని కార్యము మర్కటంబులే
తవిలి యెనర్పవే జలధిదాటి సురారుల ద్రుంచి భాస్కరా!"

'యధారాజా తధా ప్రజా' అన్నది ఆరోక్తి. రాజు ఎలా ఉంటాడో ప్రజలు రాజును అలాగే అనుసరిస్తారు. నాయ కుడు నీతిమంతుడు, సమర్థుడు అతని అనుచరులు ఎలాంటి వారయినా పరవాలేదు. వారే ఆ నాయకుని పనులను సమర్థవంతంగా పూర్తిచేస్తారు. అందుకు ఉదాహరణ శ్రీరామచంద్రుడు. రామచంద్రుడు సమర్థు డైన నాయకుడు కనుకనే చపలత్వం కలిగిన కోతులచేత వారధినిర్మింపజేసి లంకనిచేరి రాక్షససంహారం చేయగలి గాడు. కనుక అనుచరులు ఎలా ఉన్నా నాయ కుడు సమర్థుడు, నీతివంతుడు అయితేచాలు. గొప్పగొప్ప కార్యాలు అవే జరిగిపోతాయి. అలాగే మంచి వ్యక్తిత్వానికి ఉండే కొన్ని సహజ గుణాలను భర్తృహరి తెలియచేశారు.

"ఆపదలందు ధైర్యగుణ మంచిత సంపదలందు దాల్మియున్
భూప సభాంతరాళమున బుష్కల వాక్చతురత్వ మాజి బా
హాపటుశక్తియున్, యశమునందనురక్తియు, విద్యయందు వాం
ఛా పరివృద్ధియున్, ప్రకృతి జన్య గుణంబులు సజ్జనాళికిన్"

ప్రతి మనిషికి జీవితంలో కష్టాలు ఎదురవుతాయి. కాని ఆ కష్టాలకు భయపడకుండా, వెనుకంజ వేయ కుండా జీవితంలో ముందుకుపోయేవాడే ధైర్యవంతుడు. అద ృష్టం, కష్టం కలిసివచ్చి సంపదలు కూరినప్పుడు పొంగిపోవడం, అహం తలకెక్కడం సహజం. కాని ఎవ్వ డైతే వాటిని దరిచేరనీయకుండా ఎవ్వడైతే ఓర్పతో, దాయ గుణంతో ఉంటాడో వాడు గుణవంతుడు. రాజసభలలో వాక్చాతుర్యాన్ని, యుద్ధంలో బాహుబలాన్ని, కీర్తయందు కాంక్షను, విద్యయందు ఇంకా నేర్చుకోవాలనే తపనను నిరంతరం కలిగివుండడం వంటి గుణాలన్నీ సజ్జనులకు సహజంగానే ఉంటాయి. ఇవవ్వీ వారి వ్యక్తిత్వాన్ని లోకంలో ఇనుమడింపచేసి మనిషి గుర్తింపుకు కారణమవు తాయి.

ఉత్తములు వ్యక్తిత్వం కలిగిన వారు ఎలా ఉంటారో వేమన తన పద్యాలలో వివరంగా చెప్పారు.

"అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
"గంగపారుచుండు కదలని గతి తోడు
సజ్జనుండు బల్కు చల్లగాను
మురికి వాగు పారు మ్రోత తోడ
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?
అధికుడోర్చునట్టు అధము డోర్వగలేడు
విశ్వదాభి రామ వినుర వేమ"
విశ్వదాభి రామ వినుర వేమ"

"అల్పుడెన్ని పల్కులలయక పల్కిన
నధికు డూరకుండు నదిరిపడక
చెట్టుమీద కాకి రెట్ట వేసినయట్లు
విశ్వదాభి రామ వినుర వేమ"

ఔన్నత్యం, వ్యక్తిత్వం కలిగిన మనుషులు దేనికీ తొందరపడరు. ఓర్పు, సహనం, ఔదార్యం వంటి గుణాలు వారికి ఆభరణాలుగా ఉంటాయి. అల్పుడు ఆడంబరంగా, అలసిపోక నిరంతరం మురికికాల్వ ధ్వని చేస్తూ పారినట్లు మాట్లాడుతూనే ఉండాటు. మంచివారిని నిందిస్తూనే ఉంటాడు. కాని ఉత్తముడు ప్రశాంతంగా, మితంగా మాట్లాడుతూ వేగిరపాటు లేక ప్రశాంతమయిన గంగా ప్రవాహంలా కనిపిస్తారు. ఉన్నత వ్యక్తిత్వానికి ఇవి ప్రతీకలు.

"దగ్గర కొండెము చెప్పెడు
ప్రెగ్గడ పలుకులకు రాజు ప్రియుడై మరితా
నెగ్గు బ్రజకాచరించుట
బొగ్గులకై కల్పతరువు బొడుచుడ సుమతీ"

ఇతరులు చెప్పిన మాటలు విని వాటి ఆధారంగా నిర్ణయాలు తీసుకోకూడదు. అందుకే ఇదే సుమతీ శతక కర్త బద్దెన 'వినదగునెవ్వరు చెప్పిన' అన్న పద్యాన్ని కూడా చెప్పారు. ఎవరిమాటలలైనా ముందు పూర్తిగా వినాలి. విన్నతరువాత మనదైన మనస్సుతో ఆలోచించి, బుద్ధితో వివేచించి నిర్ణయాలు తీసుకుని అమలు చేసుకోవాలి. అలాగే మనకు బలం, బలగం, డబ్బు ఉన్నాయని సాటివారిపట్ల దర్పాన్ని, అహంకారాన్ని చూపేవారు ఏదో ఒకరోడు నష్టపోతారు. అందుకు మహాభారతం మంచి ఉదాహరణగా నిలుస్తుంది. దుర్యోధనుడు వందమంది సోదరులున్నా, రాజ్యసంపద ఉన్నా, అధికారం ఉన్నా, కర్ణద్రోణభీష్మ కృపాచార్యులవంటి వారి అండవున్నా అయిదు పాండవులచేతిలో ఓడిపోయాడు.

"బలము గలవాని బలువురు బలవిహీను
లొక్కటై గూడి నిర్జింతురుత్సహించి
మధువు గొన నుత్సహించిన మనుజుబట్టి
కుట్టి నిర్జించు మధుకర కులమునట్లు"

అరణ్యవాసంలో భీముడు ధర్మరాజుతో చెప్పేన మాటలే ఈ పద్యం. కనుక బలగర్వం మనిషిని వినాశనం వైపు నడిపిస్తుంది. బలం, డబ్బు, అధికారం ఎవరికీ ఎప్పుడూ శాస్వతాలు కావు. కాలానుగుణంగా మారి పోతుంటాయి. కాని చివరివరకు తోడు సాటి మనిషే. ఈ విధంగా ఆనాటినుండీ నేటివరకు పద్యకవిత మనిషికి ఆనందంతోపాటు ఉపదేశాన్ని అందిస్తూ కాలంతో ప్రయాణంలో తన గుణగణాలను మార్చుకున్నా తన ప్రయోజనాన్ని మార్చుకోకుండా స్థిరంగా ప్రయాణం చేస్తూ ఉంది.

ఆధార గ్రంథాలు :

1. ఆంధ్ర మహాభారతం - తిరుమలతిరుపతి దేవస్థానం ప్రచురణలు
2. సుమతీ శతకం - బద్దె భూపాలుడు
3. భాస్కర శతకం - మారన వెంకయ్య
4. వేమన శతకం - వేమన
5. నీతి చంద్రిక - పరవస్తు చిన్నయసూరి

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి సంఘసంస్కరణా దృక్పథం

– ఐ. చంద్రశేఖర్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు.

ఆచార్య సి. నారాయణ రెడ్డి గారు చెప్పినట్లు "బ్రహ్మం గారు పద్యాలైనా, కీర్తనలైనా ఆషామాషీగా రాయలేదు. కవితాబల ప్రదర్శన చేయడం కూడా ఆయన ఉద్దేశం కాదు. కవిత్వానికి సాంఘిక ప్రయోజనముండాలని దృఢంగా నమ్మినవారు కాబట్టే తీవ్రమైన కవిత గండ్ర గొడ్డలిలాగా ప్రయోగించారు. స్వార్థమతులను, మృషా మతులను గడగడ లాడించారని" అన్నాడు.

కులమనేటి తెగులు కొంపలు గూల్చును..... మతము మత్తుగూర్చు మార్గమ్ము కారాదు....అంటూ కులమత భేదాలు నశిస్తే గాని నీరసించిన భారతజాతి సంస్కరింప బడదని తలచి, దేశం నాలుగు చెఱుగుల తిరిగి ధర్మబోధన గావించారు బ్రహ్మంగారు. ఆయనకు బ్రాహ్మణులు మొదలు అన్ని కులాల వారు శిష్యులుండే వారు. వీరి శిష్యుల్లో అందరికంటే దూదేకుల కులానికి చెందిన సిద్ధయ్యే ప్రసిద్ధుడు. అందుకే "బ్రహ్మమంతటి గురువు సిద్ధయ్య వంటి శిష్యుడు లేడని" లోక ప్రతీతి. వీరు గాక బ్రాహ్మణుడైన అన్నాజయ్య, మాదిగ కులస్థుడైన కక్కయ్య, మొదలైన వారిని శిష్యులుగా చేర్చుకొని కుల మతాల కతీతుడై సంఘోద్ధరణ జేశారు. బ్రహ్మంగారి రచనలో కులమతాల నిరసనతో పాటు మూఢ విశ్వాసాల ఖండన, విగ్రహారాధనపట్ల నిరసన, స్త్రీల పట్ల మాతృ భావం, ఆర్థిక అసమానతల తొలగింపు, సత్యాహింసావ లంబన, దానగుణాచిత్యం, సర్వభూతదయ, కష్టజీవుల పైన అపార కరుణ మొదలైన సామాజిక స్పృహ కల్గిన అంశాలెన్నో మనకు దర్శనమిస్తాయి. దీనితో పాటు వేద విద్యా రహస్యాలెన్నింటినో సామాన్య ప్రజానీకాని కర్థ మయ్యే వాడుక భాషలో చెప్పారు. ఆయన చెప్పిన విషయాలను ఆచరించి చూపారు. వారు తమ రచనలను సమాజ సంస్కరణకు ఒక సాధనంగా ఉపయెగించు కొన్నారు.

కాళికాంబా సప్తశతి పీఠికలో డా॥ టి. గౌరీశంకర్ గారు "సాంఘిక పరంగా కందుకూరి, సాహిత్యపరంగా గురజాడ కంటే రెండు వందల ఏళ్ల ముందుగానే బ్రహ్మంగారు సంస్కరణ వాదాన్ని ప్రకటించారు. ఈనాడు పదును, పసగల ప్రతి ఉద్యమానికి మూడు వందల సంవత్సరాల క్రితమే బ్రహ్మంగారు శ్రీకారం చుట్టారు. నేటికంటే వీటికి అనాడే బలీయమైన పునాదులు వేశారు. తమ రచనల్లో భావతీవ్ర పదజాలంతో సాంఘికోద్యమాన్ని కదం త్రొక్కిం చారు" అన్నారు.

అనాటి దోపిడి వ్యవస్థను వేలెత్తి జూపుతూ బ్రహ్మం గారు, "స్వీయ సౌఖ్యములకు వెంపర లాడుచు క్రూరముగను పరుల కొల్ల గొట్టు మానవుండు ముందు మార్గమ్ము గానడు" కాళికాంబా సప్తశతి : ప : 19. అంటూ స్వార్థాన్ని విడనాడాలని నీతిబోధ జేశారు. మరోక సందర్భంలో విగ్రహారాధనను ఖండిస్తూ, "నిగ్రహమ్ము లేని నిర్భాగ్యులెల్లరు విగ్రహముల కెల్ల విందు జేసి భోగభాగ్యములను బొంద కాంక్షింతురు" కాళికాంబా సప్తశతి : ప : 16 దానం, సత్యం అనబడు మహోన్నత గుణాలు కలిగిన మానవుడు మహనీయుడై వెలుగొంది, శాశ్వతకీర్తి నార్జిస్తాడని బోధిస్తూ స్వామివారు, "దానమిచ్చు వాడు ధన్యాత్ముడిలలోన' అంటూ, "బావిలోని జలలు పైకి చిమ్మెడి రీతి హెచ్చుగాను దానమీయ వలెను ఇచ్చినొచ్చు కొన హేయంబు నరకంబు" కాళికాంబా సప్తశతి : ప : 39 అని దాన గుణౌచిత్యాన్ని కొనియాడారు. "నా నాలుక కత్తిరించినను అసత్య మాడనయ్యా" అన్న నాటి హరిశ్చంద్రుని మాట శ్లాఘనీయం. అనితర సాధ్య మైన ఈ సత్య ప్రభావం వల్లనే ఈ జగమంతా నడుస్తుం దని స్వామివారు ప్రగాఢ విశ్వాసం. అందుకే అన్నారు, "నిజము మీద భూమి నిలబడి యుండును సత్యవాక్కు వలన జగతి నడుచు సత్యమొకటె పాప సంహార

ముంజేయు'' కాళికాంబా సప్తశతి : ప : 170 స్త్రీలకు జరిగిన అన్యాయాన్ని బ్రహ్మంగారు ఎత్తిచూపారు. అయన స్త్రీ స్వాతంత్ర్యాన్ని, ఔన్నత్యాన్ని అనేక విధాలుగా చాటారు. ''తల్లిదండ్రి గురుడు దైవమ్ము లందున తల్లిపూజ ముఖ్య మెల్లరకును సృష్టికంతటికిని స్త్రీ ప్రధానము గదా!'' కాళికాంబా సప్తశతి : ప : 24

బాల్యవివాహాలు - నిరసన :

మొదట మన దేశంలో రజస్వలానంతరమే స్త్రీలకు వివాహాలు జరుగుతుండేవి. తరువాత మహమ్మదీయుల పరిపాలనలో మార్పు సంభవించింది. వారు హిందువులతో సంబంధాలు కలుపుకుంటే మతవైరాలు కొంతవరకు సమసిపోగలవని భావించారు. హిందువులందుకు ససేమిరా అంగీకరించలేదు. ఆ సమయంలో మహమ్మదీయులు హిందూస్త్రీల మెడలో తాళిబొట్టు కనిపించక పోతే వారు పెండ్లికానివారని భావించి బలవంతంగా ఎత్తుకొనిపోయి నిఖా చేసుకొనేవారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి హిందువులు తమ కుమార్తెలకు 8 సంవత్సరాలు పూర్తికాకముందే వివాహం చేసేవారు. మహమ్మదీయుల దురాగతాలు తగ్గినప్పటికీ బాల్య వివాహాలు చేయడం మానలేదు. ఆ తర్వాత కాలంలో కూడా ఈ మూఢాచారాన్ని కప్పిపుచ్చడానికి అనేక శాస్త్రాలు తయారయ్యాయి. ఆ తర్వాత స్వర్గ, నరకాలతో ముడి పెట్టారు. అందువల్ల స్త్రీ రజస్వల కాక పూర్వమే వివాహం చేయాలి. వివాహం కాకుండానే ఆమె రజస్వల అయితే ఆమె బాధ్యతను తల్లిగాని, తండ్రిగాని, సోదరుడు గానీ చూస్తే నరకాన బడతారని సూచించారు. అటువంటి వాడికి సమాజంలో పరువు, మర్యాద లనేవి ఉండేవి కావు. స్త్రీ స్వతంత్రించినిర్ణయాలు తీసుకునే అధికారం లేదు. అంటే ఆమె పుట్టినప్పటి నుండి చనిపోయే వరకూ ఎట్టి పరిస్థితులలోనూ తనకు స్వతంత్రం కావాలని గాని, సుఖ సౌఖ్యాలను పొందాలను కోవడం గాని నిర్ణయించుకునే అధికారం లేదు.

సరిగ్గా బ్రహ్మంగారి కాలంలో కూడా ఇటువంటి అరాచకాలు విచ్చలవిడిగా జరుగుతుండేవి. రజస్వలానంతర వివాహాల నిషిద్ధ కాలమందే గోవిందమ్మ గారు రజస్వలయింది. తండ్రియైన శివకోటయ్య కుమార్తె రజస్వల కాక పూర్వమే వివాహం చేయాలని శతవిధాల ప్రయత్నించినప్పటికీ ఫలించలేదు. తల్లిదండ్రులు తీవ్రంగా దు:ఖించారు. బ్రహ్మంగారి జీవితాన్ని గురించి వ్రాసిన చరిత్ర కారులందరు కూడా గోవిందమ్మగారిని ఒక ఉన్నత భావాలు కల్గిన స్త్రీమూర్తిగనే చెప్పినారు. ఆమె తల్లి దండ్రులకు ధైర్యవచనాలు చెప్పి ఇది ప్రకృతి సిద్ధమేగాని విరుద్ధమైనది కాదని అందులోను తాను తలవంచవలసిన అవసరం లేదని ఆనాడే ఆమె వాదించినట్లు మనకు తెలుస్తున్నది. పురుషులకు లేని నిబంధనలు స్త్రీలకెందుకని చాటింది. ఇది ఒక మూఢవిశ్వాసమేనని కొట్టిపారేసింది.

ఆనాడు బ్రహ్మంగారు గోవిందమ్మను వివాహమాడటానికి అంగీకరించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమే! ఆ ఊరి విశ్వబ్రహ్మణులెవరూ ఆ వివాహాన్ని అంగీకరించ లేదు. పైగా బ్రహ్మంగారిని అనేక విధాల తూలనాడారు. మా అనుమతి లేకుండా, మాతో కలువకుండా, మా సహాయం పొందకుండా మా విశ్వబ్రాహ్మణ వంశం నుండి వెలివేసిన కులభ్రష్టుడైన శివకోటయ్య కుమార్తెను గోవిందమ్మను వివాహమాడుట మంచిది కాదని శాసించారు. ఆనాడు బ్రహ్మంగారు విపరీత పరిస్థితులను ఎదుర్కొన్నారు. కులధర్మాన్ని పాటించలేదని వెలివేసిన కుటుంబాన్ని ఆదుకుని తన ఆశయాలకు ప్రతిరూపమిచ్చి సాంఘిక విప్లవానికి నాంది పల్కారు. రజస్వల అనేది ప్రకృతి సహజమని అది స్త్రీ తప్పుగాదని నిరపరాధులైన స్త్రీలకు శిక్షించే హక్కు మీకెవరిచ్చారని, విచక్షణాజ్ఞానం లేక అభం శుభం ఎరుగని ఋతుమతియైన నిర్దోషి వనితపై పగతీర్చుకోవాలనుకోవడం అన్యాయమని చెప్పి ఆనాటి మూఢాచార పరాయణులను తీవ్రస్థాయిలో ద్వేషించారు. కన్య తన ఇచ్ఛానుసారంగా తనకను కూలమైన భర్తను వరించేటందుకు ప్రాయం రాక మునుపే బాల్య వివాహం చేయడమనే దురాచారం పాపహేతువని ఆనాటి సమాజాన్ని బ్రహ్మంగారు నిరసించారు. ఇవి ఎంతటి అత్యాచారాలకు, అనాచారాలకు

కారణమవుతాయో తెలియజెప్పారు. "విభావసు ప్రభాకార శర్మ"గారు, "శ్రీ వీరబ్రహ్మ గురు భారతం"లో పెదకొమెర్ల విశ్వబ్రాహ్మణులకు బ్రహ్మంగారు క్రింది విధంగా బోధించి నట్లు వ్రాశారు.

శ్లో॥ "త్రీణివర్షాణ్యు దీక్షేత కుమార్యృతుమతీ! సతీ!
ఊర్ధ్వంతు కాలాదే తస్మాద్విందేత సదృశం పతిం!
అదీయమానా భర్తార మధిగచ్ఛే ద్యదిన్వయం నైన్న
కించి దవా ప్నోతి నచయం సాధి గచ్ఛతి" ॥

- మను స్మృతి : 9 : 90 : 91

'కన్య ఋతుమతియైన తర్వాత తండ్రి మొదలగు పెద్దలు తనకు తగిన వరుని వెదకి పెండ్లి చేయకున్న మూడు సంవత్సరాలు వేచియుండి తదుపరి తాను స్వయంగా భర్త నెన్నుకొని వరింపవచ్చును. ఆవిధంగా వరించిన స్త్రీగాని ఆమె భర్తగాని యెటువంటిపాపము పొందరు - అని మనువు చెప్పాడుఈ ప్రకారమే "బోధాయనులు"ను వివరించి ఉన్నారు.

శ్లో॥ "త్రీణి వర్షాణ్యృతుమతీకాంక్షే త పితృ శాసనమ్ ।
తతశ్చతుర్థే వర్షేతు విదంతే సదృశం పతిమ్" ॥

బోధాయనులు ఋతుమతియైన కన్య తన తండ్రి అనుమతి కొరకు మూడేండ్లపాటు వేచియండి, నాల్గవ యేట తన భర్తను తానెన్నుకొను స్వేచ్ఛ బొందవచ్చునని బోధాయనులు స్త్రీకి సంప్రాప్తం చేసినారు. "ఋతుత్రయ ముప్పాస్తైన కన్యా కుర్యాత్స్వయుం వరమ్" విష్ణు స్మృతి మూడు ఋతువుల గడిచిన మీదట ఋతుమతియైన కన్య తన భర్తను తానే ఎన్నుకొని వరించవచ్చు".

పై విషయాన్ని బట్టి ఆలోచిస్తే ప్రాచీన కాలం నాటి స్త్రీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మధ్యయుగ కాలంనాటికి కోల్పోయిందని చెప్పవచ్చును. స్త్రీ ఇష్టానిష్టాలతో పని లేకుండా ఆమెను ఒక వస్తువుగా మాత్రమే చూచారని అర్థమవుతుంది. స్త్రీల విషయంలో సాంఘికంగా మార్పులు తేవడానికి బ్రహ్మంగారు చేసిన కృషి ఘనమైనదే! అనాటి బాల్య వివాహాలు అరికట్టేటందుకే బ్రహ్మంగారు రజస్వలా నంతరమే గోవిందమ్మను వివాహమాడి తరువాతి కాలా నికి మార్గదర్శకుడయ్యాడని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

సర్వమత సమాదరణ :

"మతమన్నది నీకంటికి మనకైతే మతమన్నది నీ మనసుకు మచ్చైతే మతంవద్దు, గితంవద్దు - మాయా మర్మం వద్దు" అన్న దేవుల పల్లి కృష్ణశాస్త్రి గారి పలుకులు మానవాళికి శిరోధార్యములు. మతాలు వేరైనా సర్వ మతాల సారమొక్కటేయని గ్రహించి మైత్రీభావంతో మెల గాలి. మానవ సంఘంలో శాంతి నెలకొల్పుటకు, స్నేహ భావాన్ని పెంపొందించుటకు మతసామరస్యం అవసరం. ఒకే మతం కంటే వేరొక మతం గొప్పదని వాదించుట అవివేకం. పరమత సహనం లేని మానవుడు పశు వుతోసమానం.

గాంధీగారు చెప్పినట్లు సర్వమతాలకు ప్రాణమైన బ్రహ్మసాక్షాత్కరం కల్గించు అనుభూతియే మతం. ప్రతి మతానికి వెనుక దైవ విశ్వాసం పునాది. ఆ దైవం పేరుతో మతం మనిషిని మనిషిగా తీర్చిదిద్దాలి. కాని దురదృష్ట వశాత్తు స్వార్థ సంకుచిత స్వభావాలు గల మూర్ఖుల మూలంగా అనేక మారణ హోమాలకు మతమే కారణ మైంది. ఒక్కొక్కప్పుడు ఈ మతం వ్యక్తుల జీవితాల్లో అధికారం వహించుట మాత్రమే గాక రాజ్యపాలన విషయంలో కూడా నిరంకుశమైన పెత్తనాన్ని కూడా చెలాయిస్తుంది. ప్రపంచంలో మతాల పేరిట అనేక యుద్ధాలు జరిగాయి. ఒక్కొక్క దేశంలో ఒక్కొక్క మత మారాధింపబడుతూ వచ్చింది. రాజ్యాన్ని పాలించువాడు ఒక మతాన్ని అవలంబించి ఆ మత వ్యాప్తికే కృషి చేశాడు.

భారతదేశంలో అనేక యుద్ధాలు జరగడానికి కారణం హిందూ మహమ్మదీయ మతాలుండటయే! మహమ్మ దీయుల దండయాత్రల ఫలితంతో దేశంలో మరీ ఘోరమైన పరిస్థితులు కల్పించబడ్డాయి. అంత:కలహాలతో నీరసించిన భారతదేశం మహమ్మదీయుల దండయాత్రల నరికట్టడంలో విఫలమైంది. మహమ్మదీయుల పరిపాలనా వ్యవహారం మరీ అమానుషంగా తయారైంది. దేశంలో ఏ ప్రాంతంలో చూచిన శాంతి కరువైంది. ఈ మతో

న్మాదంతో సైనికులుకసాయి చర్యలకు పాలుపడ్డారు. విజయనగర సామ్రాజ్యం అస్తమించిన నాటినుండి సామంతులు, పాలెగాళ్ళు పరిపాలకులై ఎదురులేని మొనగాళ్లయ్యారు. వారు చేసే అరాచకాలకు అంతేలేదు. పరిపాలకులైన నవాబు లెవ్వరు శాంతిస్థాపనకు కృషి చేయలేక పోయారు. ఇదంతా 17వ శతాబ్దపు చారిత్ర కాంశం.

ఆ సమయంలో సర్వసమతా భావనకు, సర్వ మానవాళి చీకటి తెరలను తొలగించడానికి బ్రహ్మంగారు చేసిన కృషి మహోత్తరమైనది. ''కుల మతాల జాడ్యము లలోన దపియించు దీన జనుల సేద తీర్చు వాడ.....'' కాళికాంబా సప్తశతి - ప : 700 అంటూ కులమతాల కుమ్ములాటలో కూరుకుపోయి దిక్కు తెలియని స్థితిలో మూర్ఖత్వంతో తపించిపోయే జనులకు, ''మతము మత్తుగూర్చు మార్గమ్ము కాదు హితము గూర్చవలయ నెల్లరకును హితము గూర్చలేని మతము మానగవలె'' కాళికాంబా సప్తశతి - ప : 694 అని ప్రబోధించారు. బ్రహ్మంగారి జీవితంలో చెప్పదగిన ఘట్టాలలో మహమ్మ దీయ మతానికి చెందిన సిద్ధయ్యను ప్రియశిష్యునిగా చేసుకోవడం. బ్రహ్మంగారి కుమారులు సిద్ధయ్య శిష్యత్వాన్ని ప్రతిఘటించినా స్వామివారు వారి అభిప్రాయా లతో ఏకీభవించలేదు. మానవుని గుణాలకే ప్రాధాన్యత నివ్వవలెగాని మతమేదైతేనేమని వారి మాటలను కొట్టిపారేశారు. ''సర్వమతములందు సారమ్ము గ్రహి యించి ఐక్యమత్య మార్గమనుసరించి క్రించుదనము మాని ప్రేమించుకొనమేలు'' కాళికాంబా సప్తశతి - ప : 379 సర్వమతాల సారమొక్కటే నని, ఐకమత్యంతో సత్యమార్గంలో ప్రయాణించమని జనావళిని జాగృత పరిచారు. బ్రహ్మంగారు శిష్యుడగు సిద్ధయ్యతో కలసి హిందూమహమ్మదీయ సఖ్యతకోసం, సర్వ మత సమా నత్వాన్ని చెప్పేటందుకు నవాబుల ఆస్థానాలను సంద ర్శించి వారికి అనేక జ్ఞానబోధలు చేశారు. సిద్ధయ్యను హిందువుగా మార్చి మత విప్లవాన్ని తెచ్చారని బ్రహ్మంగారి పై ఈర్షపడిన మహమ్మదీయులే ఆయన బోధలకు ఆకర్షితులైనారు. ఈ గురుశిష్యులు మహాపురుషులని, కారణజన్ములని కొనియాడారు. ఈ గురుశిష్యుల సర్వమత సామరస్యంలోని ప్రబోధాలకు వీరిని ద్వేషించువారు సైతం అనుకూలురయ్యారు.

''ఆత్మ చింతచేయు 'మల్ల అల్లా'' యని ఉల్లమందె తప్ప కొల్లబోవు కొల్వబోవు గురుని కొనియాడ వచ్చునా?'' వీర కాళికాంబా శతకం - ప : 338 అన్ని మతాలలో గురుబోధతో పాటు ఆత్మ తత్వాన్ని కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యమని బ్రహ్మంగారు ఉపదేశిస్తున్నారు. మహ మ్మదీయ దైవమైనను ఆత్మతత్వ విచారణతో ఆయనను స్మరియిస్తే సంపూర్ణమైన ఫలితముంటుందని బ్రహ్మం గారు వచించారు. ఆ భావనతో తనను గురించి తాను విచారిస్తే తాను చేసిన తప్పులు తొలగిపోతాయి. పై పద్యంలో అల్లా అయిన ఆదినారాయణుడైనా ఒక్కడేనని బ్రహ్మంగారు సమభావాన్ని ప్రదర్శించారు. మరొక పద్యంలో, ''మనుజులంద ఱేకమతమంచు తలచు మీ హితములౌ నకృత్యతతు లవెల్ల మతము తత్వమెఱు గుమా చావులేకుండు'' వీర కాళికాంబా శతకం - ప : 397మానవులందరూ ఒకే అభిప్రాయంతో ఉంటే తాము చేసి పాపపు పనులన్నీ నశిస్తాయి. మతం యొక్క స్వభా వాన్ని తెలుసుకొంటే మృత్యువును జయించినట్టే యని స్వామివారు ఉద్ఘాటించారు.

''ఎన్ని మతముల గన నేమి కనంబడు కంటి పాప లోనె కలదు మచ్చ మనసునందు లేక మతమునందు దేముండు?'' వీర కాళికాంబా శతకం - ప : 404 అని చెబుతూ బ్రహ్మంగారు లోకంలోనున్న మతాలన్నీ తిరగేసి చూచినా ప్రయోజన ముండదు. మనకంటి పాపలో మచ్చకలదనే దురభిప్రాయం మనకు కలిగినట్లుం టుందని. కనుక అన్నింటికి పరిశుద్ధమైన మనస్సే ప్రధానం. మనసు లేనిది మతంలో ఏముంటుందని బ్రహ్మం గారు సూచిస్తున్నారు. సజ్జనుడైనవాడు మంచి మనసుతో ఆలో చించాలని చెప్తూ, ''సర్వ దేవతలను సర్వమతాలను సమముగా నెఱుంగు సజ్జనుండు దుర్జనుండు లాతి దోషమ్ములను నెంచు'' కాళికాంబా సప్తశతి - ప :

487దుర్జనువాడైన వాడు అన్యమత మందలి దోషముల నెన్నుటకే పూనుకొంటాడని, ఉత్తముడైన వాడు సర్వ మతాలను సమంగా ప్రేమించి కృతార్థుడవుతాడని బ్రహ్మంగారు చెప్పారు.

"సర్వ మానవులను సమముగా ప్రేమించు కుల మతాల నెంచి కోపపడకు....." అని సర్వమత సమతా మమతలను స్థాపించుటలో కృతకృత్యుడయ్యారు. బ్రహ్మంగారు చేసిన ఘన కార్యాలలో హిందూ, మహమ్మదీయ మతసామరస్యాన్ని గూర్చి ప్రథమంగా చెప్పవచ్చు. దీనివల్ల విశ్వమత సామరస్యానికి బ్రహ్మంగారు జన్మించారా యని మన కన్పిస్తుంది. అన్ని మతాలు చివరకు దేవుని చేరుటకేయని ఆనాటి మహమ్మదీయ ప్రభువులలో విశ్వాసాన్ని గల్గించి వారిచే పూజించబడి తానొక అవతార పురుషుడయ్యారు. నాటి మహమ్మదీయ పాలకులను స్వార్థం వీడి నిస్వార్థంగా జీవించండని, సర్వమత సమానత్వం సర్వభూతదయ గలిగి సత్య ధర్మాలను పాటించండని ఆదేశించారు.

అంటరానితనం - నిరసన :

భారతదేశంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్ర వర్ణాలతో పాటు ఐదవ వర్ణం కూడా ఏర్పడింది. సమాజంలో వెనుకబడిన ఆదిమజాతి ప్రజలను ప్రారంభంలో పంచములని, అస్పృశ్యులని వ్యవహరించే వారు. కాలక్రమేణా శూద్రుల్లోని క్రింది తరగతుల వారు కూడా ఈ అస్పృశ్యుల్లో చేరారు. శూద్రులు, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాల బానిసలైతే వీరు పై నాలుగు వర్ణాల వారికీ బానిసలుగా ఉండి సాంఘికంగా, ఆర్థికంగా పీడింపబడుతుండే వారు. అనాదినుండి మనదేశంలో మాల, మాదిగలు అంటరానివారుగా చూడబడినారు. సృష్టికర్తయైన ఆ భగవంతుని బిడ్డలను, మానవులను ఈ విధంగా చూడడానికి మూఢ విశ్వాసమే కారణమని చెప్పవచ్చు. ప్రపంచ దేశాలలో ఇలాంటి మూఢ విశ్వాసాలు క్రమంగా క్షీణిస్తూ వచ్చినప్పటికీ భారతదేశంలో ఒక తరగతి ప్రజలను మాత్రం అస్పృశ్యులుగా కొనసాగించడం జరుగుతూనే ఉంది. తరతరాలుగా అస్పృశ్యులనే పేరుతో పరిగణింపబడేవారిని అగ్రవర్ణాలవారు సాంఘికంగా, ఆర్థికంగా పీడిస్తూ వచ్చారు. మానవులందరూ సమానులే అయినపుడు మాల, మాదిగలను హీన కులజులని అస్పృశ్యులని చెప్పడం మానవజాతికే తీరని కళంకం. పూర్వం వీరశైవులు వర్ణవ్యవస్థలోని ఈ లోపాలను సవరించడానికి సకల మానవ సమానత్వాన్ని చాటి చెప్పడానికి పంచములను తమలో కలుపుకొన్నారు. బసవేశ్వరుడు అంటరానితనాన్ని తీవ్రంగా నిరసించాడు. బ్రహ్మసమాజం అస్పృశ్యతను ఖండించింది. వివేకానందులు అసలు అస్పృశ్యులే లేరని వాదించారు. గాంధీగారు మాల, మాదిగ కులాలలను ప్రేమించి వారిని హరిజనులనే పేరుతో పిలిచాడు. ఆయన అస్పృశ్యులనడం హిందూమతానికి, భారతదేశానికి, మానవజాతికి గూడా తలవంపులని హెచ్చరించి, హరిజనాభ్యుదయానికై అహోరాత్రులు కృషిచేశారు.

"ఆంధ్రుల సాంఘిక చరిత్ర"లో 'సురవరం ప్రతాపరెడ్డి' గారు చెప్పినట్లు 17వ శతాబ్దంలో ప్రజలను రక్షించింది రాజులు కారు. తమ జ్ఞాన ప్రబోధం ద్వారా ప్రజల్లో ఐక్యతను నెలకొల్పడానికి కృషిచేసింది వేమన, వీర బ్రహ్మం వంటి వారే! వారు జాతి, కుల, మత, విభేదాలు లేని, ధనిక, దారిద్ర్య వ్యత్యాసాలు లేని సమాజాన్ని కాంక్షించారు. "మాలమాలకాడు మహీమీదనే ప్రొద్దు మాట తిరుగు వాడె మాలగాక వాడె మాయున్న వాడెపో పెనుమాల" వేమన పద్యరత్నాకరం : ప : 2445 అంటూ వేమన జాతివల్ల మాలయైన వాడు మాల కాదని మాట తప్పిన వాడే మాలని నిగ్గదీసి ప్రశ్నించాడు.

బ్రహ్మంగారు మాదిగవాడైన కక్కయ్యకు సదుపదేశం చేసి పంచమజాతి సముద్ధరణ కోసం నిరంతర కృషి చేశారు. అంటరానివారని పిలువబడే మాల మాదిగలను సంస్కరించి నాలుగు వందల సంవత్సరాలనాడే వీర బ్రహ్మం గారు హరిజనోద్ధరణకు నాంది పలికారు. ఆనాటి సంస్కార బీజాలే తర్వాత కాలానికి ఫలిస్తాయని చెబుతూ "మాలలు ప్రభుత్వ మొనర్థురు" అని కాలజ్ఞానంలోను, గోవింద వాక్యాలలోను చెప్పియున్నారు. అంతేకాకుండా

కల్పితాలైన ఈ కులబేధాలెంతో కాలముండవని బ్రహ్మంగారు, "అయిదు వేల మీద బహుధాన్య లోపల అన్ని జాతము లొక్కలయ్యానిమా!" కాలజ్ఞానం గోవింద వాక్యాలు 20 అని గోవింద వాక్యాలలో చెప్పినారు. కులమతాలు మానవులు కల్పించినవేయని మొదట ఏ కులం లేదని చెబుతూ బ్రహ్మంగారు, "ఇలకు దిగెడు వేళ కులమెవ్వరికి లేదు మొదలు శూద్రుడుగను పుట్ట వందు శ్రుతులు చదువు వెనుక శూద్రుండె విప్రుడా" కాళికాంబా సప్తశతి - ప : 116 అంటూ పై పద్యంలో సర్వమానవ సమానత్వాన్ని సాక్షాత్కరింప చేశాడు. కుల, మత, భేద నిర్మూలనలో వేమన, బ్రహ్మంగారు తర్వాతి కవులకు కూడా మార్గదర్శకులయ్యారు. వేమన పురాణాల ఆధారంగానే అగ్రకులాల వారి కండ్లు తెరిపించారు. "మాదిగ యనగాను మరి తక్కువందురు మాదిగ ఇల సురల మామగాదె? మాదిగకును బిడ్డమన యరుంధతి గదా!" వేమన పద్యరత్నాకరం - ప : 1969 అంటూ మానవ కులం సకల కులాలకు అతీతమైందని, కులం యొక్క హెచ్చుతగ్గులవసరం లేదని చెప్పాడు. "జన్మకాల మందు సర్వులు శూద్రులు మంద్ర తంత్రములను మాఱె కులము....." కాళికాంబా సప్తశతి - ప : 213 అని బ్రహ్మంగారు పంచమ సంఘోద్ధరణకు అంకురార్పణం చేశారు. "బ్రహ్మజ్ఞానం తు బ్రాహ్మణ" అని గీతలో బోధించినట్లు బ్రహ్మంగారు, "మాల మాదిగలును మంచి సన్యాసులే కోర్కులుడుగు వారు గొప్ప యోగు లాత్మ నిబ్బరించ నందఱు బ్రాహ్మణుల్" వీర కాళికాంబా శతకం - ప : 110 మాల, మాదిగలు కూడా మోక్షగాములనే అభిప్రాయంతోనే బ్రహ్మంగారు కక్కయ్యను శిష్యునిగా స్వీకరించారు. కోర్కెలను జయించగలిగిన వారే గొప్ప యోగులుగాని కులమతాల ప్రసక్తి లేదు. ఆత్మను అదుపులో పెట్టగలిగిన వారే నిజమైన బ్రాహ్మణులని బ్రహ్మంగారు ప్రబోధించారు. ఈ విధంగా జాతిభేదం లేకుండా అందరికీ జ్ఞానాన్ని అందించిన వీరగురుడు తన మార్గమేదో వచిస్తూ, "సకల జాతులకును సాధనమ్ములు గూర్చు జాతివాడ వేదనీతి యుతుడ శిష్యగణముతోడ సేవింపబడువాడ కాళికాంబ! హంస! కాళికాంబ! కాళి కాంబా సప్తశతి ప : 699 అని స్వామి మృదువుగా తన విధానాన్ని గురించి పై పద్యంలో ప్రస్తావించారు.

శూద్ర కులంలో జన్మించినప్పటికీ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యుల వంటి స్వభావం కల్గిన యెడల వారు బ్రహ్మణ, క్షత్రియ, వైశ్యులుగానే పరిగణింపబడతారు. అదే విధంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యకులాల యందు పుట్టినప్పటికి శూద్ర స్వభావం గల్గిన వారు శూద్రులుగనే పరిగణింప బడతారు. ఇదే విషయాన్ని బ్రహ్మంగారు, "శూద్రుడనగ జ్ఞానశూన్యుండు బ్రాహ్మణుం డనగ జ్ఞాని : మతము యజ్ఞసూత్ర మెఱిగినట్టి మనుజు డెవడైన బ్రాహ్మడే" వీర కాళికాంబా శతకం ప : 266 జ్ఞానరహితుడే శూద్రుడు. జ్ఞాన సహితుడే బ్రాహ్మణుడు. ఇవి పుట్టుకచే నిర్ణయింప బడేవి కావు. వారి జ్ఞానాన్ని బట్టి నిర్ణయించబడతాయి. "బ్రహ్మ జ్ఞానంతు బ్రాహ్మణ" అన్నట్లు ఉత్తమ సంస్కారం వలనే బ్రాహ్మణుడవుతున్నాడు అంటూ బ్రహ్మంగారు ఉపదేశించారు.

బ్రహ్మంగారు పుష్పగిరి బ్రాహ్మణులతో, "విశ్వ కర్మ నేను విప్రులు మీరయా రొప్పి యెక్కువనుట రోతగాదె ఎక్కు తక్కువలకు నెవరయా కర్తలు" కాళికాంబా సప్తశతి ప : 560 అని విశదపరిచారు. అగ్రవర్ణాల వారమని విర్రవీగే బ్రాహ్మణాధిక్యతను బ్రహ్మంగారు తీవ్రంగా నిరసించారు. బ్రహ్మవిద్య అందరి సొమ్మని హెచ్చరించారు. ఇలా బ్రహ్మంగారు వర్ణవిభాగాలలోని పరమార్థాన్ని గురించి, వేదాధ్యయన అధికారాన్ని గురించి కుల, మతసామరస్యాన్ని గురించి, మఠాధిపతుల కర్తవ్యాన్ని గురించి దేశం నలుచెఱగుల తిరిగి ప్రజలకు తన బోధనలను వినిపింప జేశారు.

జంతుబలులు - నిరసన :

గ్రామీణ ప్రజలు గ్రామ సంరక్షణార్థం గ్రామదేవతలను ఆరాధించడం అనాదిగా వస్తున్న ఆచారం. తమ పంటలు, పశువులు ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షించు కొనుటకు, అంటు వ్యాధుల బారి నుండి కాపాడుకొనుటకు జానపదులు గ్రామదేవతలను ఆరాధించసాగారు.

గ్రామదేవతలకు జాతర్లు చేయడం ఆ జాతర్లలో ఎనుబోతులు, గొఱ్ఱెలు, మేకలు, కోళ్లను బలి ఇవ్వడం ఆనాటి నుండి ఈనాటి వరకు జరుగుతూనేఉంది. గంగమ్మ, అంకాళమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మా అంటూ చెప్పుకుంటూపోతే వందలాది గ్రామదేవతలు మనకున్నారు. జంతువులను బలిబెట్టడం వల్ల మాత్రమే ఈ గ్రామదేవతలు సంతృప్తిచెంది కోరుకొన్న కోరికలు తీరుస్తారనే విశ్వాసం గ్రామీణ ప్రజల్లో ఈనాటికీ ఉంది. ఇది ఒక మూఢాచారమే.

యజ్ఞయాగాదులలోని జంతు బలులను. శ్రాద్ధాలు మొదలైన వైదికాచారాన్ని ఖండించి, ''అహింసా పరమోధర్మ:'' అని ఘోషించి ప్రాణిహింసయైన యజ్ఞయాగాది కర్మలను వినాశంజేసి జీవహింసాయుత మతాలను నిరసించి సర్వజనులను సహోదర భావంగా ఉండేటట్లు ప్రత్యక్షంగా అనుష్ఠించి శాశ్వతానంద నిర్వాణ సుఖాన్ని బోధించాడు బుద్ధదేవుడు. మనో వాక్కాయ కర్మలచేత సర్వకాల సర్వావస్థలయందు ఏ ప్రాణికైనా బాధను కలుగ జేయ కుండునది అహింసయని మన మహర్షులచేత చెప్పబడింది. అహింసకు సమమైన ధర్మంలేదు. అహింసకు సమమైన తపస్సులేదు, అహింసకు సమమైన దానం లేదని మన ఋషులు చెప్పియున్నారు.

శ్లో॥ ''ఆత్మౌపమ్యేన సర్వత్రా సమం పశ్యతి యోర్జున।
సుఖం వాయది వా దు:ఖం స యోగీ పరమోమత:॥''
- భగవద్గీత - అ : 6 - శ్లో : 32

అర్జునా! ఏ పుణ్యాత్ముడు సమస్త భుతాల యొక్క సుఖదు:ఖాలను తన సుఖ దు:ఖాలుగా చూచునో అట్టియోగి అందరికంటే నాకెక్కువ ఇష్టుడగుచున్నాడు. ఇది నా నిశ్చితాభిప్రాయం. అనగా తన శరీరానికి బాధ ఎట్లు కష్టంగా యుండునో అలాగే సమస్త జీవరాశుల యొక్క బాధ కష్టంగా ఉండునని తెలియవలయునని శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. అదే విధంగా,

శ్లో॥ ''అహంకారం బలం దర్పం - కామం క్రోధం చ సంశ్రితా:।
మామాత్మ పరదేహేషు - ప్రద్విషంతోభ్యసూయకా:॥''
- భగవద్గీత అ : 16 - శ్లో : 18

అహంకారం, బలం, గర్వం, కామం, కోపములకు వశులై ఉండక, తమ దేహాలందు, పర జీవుల యందు ఒకే ప్రకారంగా ఉండాలి. తమ ఆహారం కొరకు జంతువులను బలాత్కారంగా హింసించువారు అహంకారులని చెప్పూ...

శ్లో॥ ''తా నహం ద్విషత : క్రూరాన్ - సంసారేషు నరాధమాన్।
క్షిపామ్యజ స్రమశుభాన్ - ఆసురీష్వేవయోనిషు॥''
- భగవద్గీత - అ : 16 - శ్లో : 19

సర్వ జీవుల హృదయాలలో ఉన్న నన్ను హింసించు క్రూరులైన దుష్టులనూ, జనన మరణ దు:ఖకరమైన ఘోర సంసార సాగరమందు బుట్టించెదనని శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో హింస చేయువారు పొందే అధోగతిని చెప్పియున్నారు. తర్వాత కాలంలో జంతుబలిని నిరసిస్తూ మహనీయులెంతమందో తమ బోధనల ద్వారా ఉప దేశించారు.

''పేరు సోమయాజి పెనుసింహబలుడాయె మేకపోతు బట్టి మెడను విరువ గాక క్రతువు వలన కలుగునా మోక్షంబు'' వేమన పద్య రత్నాకరం - ప : 147 అంటూ వేమన, సోమయాజినని పేరు బెట్టుకొని మేక మెడ విరిచి మహాబలవంతుడగును. ఇట్టి యాగం వల్ల ముక్తి కలుగదు. జీవహింస మాత్రం మిగులుతుందని స్పష్టంగా చెప్పారు. బ్రహ్మంగారు, ''కొండపైన ''పొలి'' ఉండ జాచిన మేలు పోలి కొఱకు కోడికూల వలెనె? అట్లు తీరగలదె అంది బలాదూరు? కాళికాంబ! వీర కాళికాంబ!'' వీర కాళికాంబా శతకరా ప : 43 పై పద్యం ద్వారా బ్రహ్మంగారు క్షుద్ర దేవతలకు ఇచ్చే బలులను తీవ్రంగా నిరసించారు. ఇక్కడ ''పోలి'' అంటే పోలేరమ్మనే గ్రామదేవత. కంది మల్లయ్యపల్లెలో పోలేరమ్మ జాతర జరిగింది. ఆ సమయంలో బ్రహ్మంగారు ప్రజలనుద్దేశించి దేవతలు బలులు కోరరని,అహింసకన్నా మించిన ధర్మం

లేదని, తనవలె ఇతర ప్రాణులను ప్రేమించిన వారు మాత్రమే పరమేశ్వరానుగ్రహానికి పాత్రులు కాగలరని బోధించాడు. జంతుబలుల వలన మాత్రమే దేవతలు సంతోషించి మిమ్మల్ని కాపాడుతారని అనుకోవడం భ్రమ. కలరా మొదలైన వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించేది మీకు తెలియకుండానే ఆచారమనే మూఢభక్తితో మీరు పాటించే ఆరోగ్య సూత్రాలే గాని ఈ పోలేరమ్మ గాదు. వేప గొప్ప ఓషధి. ఆ వేప మండలను పోలేరమ్మకు పూజ నెపంతో తెచ్చి ఇంటిలో ఉంచుకొన్నందున వ్యాధిక్రిములు నశించి ఆరోగ్యం కలుగుచున్నది. పూజలో మీరు ఉప యోగించే పసుపు కూడా గొప్ప క్రిమి సంహారిణి. పై కారణాల చేతనే మీరు వ్యాధి విముక్తులవుతున్నారు గాని ఈ మట్టి బొమ్మవల్ల కాదని బ్రహ్మంగారు కందిమల్లయ్యపల్లె గ్రామ ప్రజలకు అహింసా ప్రబోధం చేశారు. "నఱక వలసినదియె నఱకుండు నఱకుండు ఆత్మ మందిరమున అరసి అరసి తిరిగి చూడకుండ నఱకు డహంకృతి" వీర కాళికాంబా శతకం - ప : 44 నరక వలసింది అహంకారాన్నే గాని క్షుద్ర దేవతల్ని తృప్తిపరిచే నెపంతో నోరు లేని అమాయక జంతువుల్ని మాత్రం కాదని బ్రహ్మంగారు ఎలుగెత్తి చాటారు. "ఆకు దిన్నవాడు అడవి దాటగగల్గె మేకదిన్న వాడు మిడుక దొడగె మేక కన్న ఆకు మేలైనదౌ గదా!" వీర కాళికాంబా శతకం - ప : 49 శాకాహారం మాత్రమే తినగలవాడు దేహబలంతో అడవినైనా దాటగలడట! మేక మాంసం తిన్న వాడు నడవలేక కాళ్లీడ్చుకొంటూ నడిచాడట! దీనిని బట్టి మేకనుదిన్న వానికంటే ఆకులు దిన్న వానికి శక్తిసామర్థ్యాలెక్కువుంటాయనిపిస్తుంది. జీవహింస చేసి మాంసాహారం తీసుకొంటేనే మానవుడు శక్తిమంతుడవు తాడని అనుకోవడం అవివేకం. సాత్వికాహారం ముందు రాజసాహారం దుర్భలమై పోతుంది. రజోగుణం కంటే సత్వ గుణమే గొప్పది. అందువలన బ్రహ్మంగారు సాత్వికాహారం భుజించి సత్వగుణాన్ని వృద్ధిచేసుకోవాలని బోధించారు. జీవహింస యనేది సంఘంలో ఒక దూరాచారమే గాని మరొకటి గాదు. మూఢ విశ్వాసాలు వదిలి జీవ కారుణ్యంతో జీవించండని స్వామి ఉద్బోధించారు.

"గాఢతమములైన మూఢ విశ్వాసాల జలధిలోన మునుగు జనులకెల్ల స్వేచ్ఛగోరు వాడె సిద్ధుండు బద్ధుండు" కాళికాంబా సప్తశతి ప : 299

అంటూ బ్రహ్మంగారు మూఢ విశ్వాసాలను నిర్ద్వం ద్వంగా ఖండించారు.

నాటి కందిమల్లయ్యపల్లెలోని ప్రజలకు అమ్మవారికి సాత్వికాహారాన్నే నైవేధ్యంగా పెట్టమన్నారు. అన్యజీవులకు అపకారాన్ని తలపెట్టే పద్ధతికి స్వస్తిచెప్పి సమాజంలోని అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యమైన భక్తి మార్గాన్ని, శాస్త్రీయమైన పద్ధతిలో చెప్పి అనాడు భక్తిపైన ఏర్పడిన అపోహలను తొలగించారు. ఏ జీవిని హింసించక వాటి యందు ప్రేమానురాగాలను పెంపొందించుకోవాలని బోధించారు.

ఆధార గ్రంధాలు :

1. శ్రీ కాళికాంబా సప్తశతి, పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి (పరిష్కర్త, కొండవీటి వెంకటకవి), పీఠిక, పుట : 7
2. శ్రీ కాళికాంబా సప్తశతి, పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి (పరిష్కర్త, కొండవీటి వెంకటకవి) పీఠిక పుట : 27
3. భారత మహిళ, జంబుల రామచంద్రారెడ్డి. పుట : 20
4. భారత మహిళ, జంబుల రామచంద్రారెడ్డి పుట : 21
5. శ్రీ వీర బ్రహ్మ గురుభాతరం, ఫణిదపు ప్రభాకర శర్మ, పుట : 227
6. శ్రీ వీర బ్రహ్మ గురుభాతరం, ఫణిదపు ప్రభాకర శర్మ, పుట : 228

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సీమాంధ్ర కవుల తెలంగానం

– జె. శంకర్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

1946 నుంచి ఎనిమిదేళ్ళు ప్రత్యేక రాష్ట్రంగా భారత యూనియన్‌లో కొనసాగిన హైదరాబాద్ 90 కోట్ల మిగులు బడ్జెట్‌తో సుభిక్షంగా ఉంది.28 కోట్ల లోటు బడ్జెట్‌తో కర్నూల్ రాజధానిగా కొనసాగే ఆంధ్రాను దీనిలో విలీనం చేశారు.ఆంధ్రుల కపటం వల్ల, తెలంగాణ నాయకుల అమాయకత్వం వల్ల ఇది జరిగిపోయింది.ఈ పరిణామం వల్ల తెలంగాణ రెవిన్యూ ఆంధ్రా పెత్తందార్ల చేతికి వెళ్ళింది.ఇక్కడి ప్రజలకు 60 ఏళ్ళుగా తీరని అన్యాయం జరిగింది.

మాట్లాడాల్సిన చారిత్రక సందర్భంలో కవి మౌనం పాటించడం ప్రజా ద్రోహం. సమకాలీన ఉద్యమాల స్వరూప స్వభావాలను ప్రజాస్వామ్యస్ఫూర్తితో అర్థం చేసుకొని సమ్యక్ దృష్టితో వాఖ్యానించడం కవి నిరంతర కర్తవ్యం. మనిషి ఆరోగ్య సంరక్షణకు వైద్యుడు మార్గ దర్శకత్వం వహించినట్లు ఉద్యమ విజయ సాధనకు కవి దిశా నిర్దేశంచేయాలి.సామాజిక ఉద్యమ గమనానికి కవి సాంస్కృతిక రహదారిగా మారాలి. ప్రజా పోరాటానికి తలలో నాలుకలా భాషించాలి. కాబట్టి 1 నవంబర్ 2007 న హాలియ పట్టణంలో సీమాంధ్రుల సంఘీభావ సదస్సు జరిగింది. తెలంగాణ ఉద్యమంలో ఇది చారిత్రాత్మక సదస్సు. రెఫరెండం సర్వంచ్‌గా అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన వేనేపల్లి రంగారావు నేతృత్వంలో "తెలంగాణ మట్టి మనుషుల" సారధ్యంలో 'సీమాంధ్రుల తెలంగానం' అనే పేరుతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ నదస్సు సామాజికోద్యమాల చరిత్రలో మరో మలుపుగా పేర్కొనవచ్చు. సీమాంధ్ర కవులు, కళాకారులు, రచయితలు, కార్యకర్తలు ఈ సదస్సులో పాల్గొని "అన్నదమ్ముల్లా విడిపోదాం ఆత్మీయుల్లా కలిసుందాం" అని పిలుపు నిచ్చారు. తమ తమ ప్రాంతాల వెనకబాటు తనాన్ని ప్రస్తావిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనకు మద్దతు పలికారు. ఈ సందర్భంలోనే సంఘీభావ "కవిత్వం" వెలువరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సీమాంధ్ర కవులు తెలంగాణ ఉద్యమానికి సంఘీభావం ప్రకటించి తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా కావడికుండలు,మునుం మరియు తెలంగాణకు జై కొట్టే సామాజిక ఆంధ్ర వంటి మొ॥న సంకలనాలు తీసుకు వచ్చారు. ఈ సంకలనాల్లో అభ్యుదయ, విప్లవ, దళిత, ముస్లిం, స్త్రీ వాదాలకు చెందిన సీమాంధ్ర కవులు భేషరతుగా తెలంగాణ రాష్ట్రసాధనకు సంఘీభావం తెలియజేశారు.

ఆరు దశాబ్దాల నమ్మక ద్రోహం నుండి వివక్షతల విచ్చుకత్తుల నుండి మొలక మండెలో విత్తులకు బాధ్యతల పాలు తాగిస్తూ ఆర్తితో వెలువరిస్తున్న కవిత్వం 'కావడి కుండలు', 'మునుం' మొ॥న ఈ ఉద్యమ పుష్ప సంకలనాలు.ఊపిరినిచ్చే నెల విముక్తి,ఉనికి బ్రతుకు విముక్తి, తెలంగాణ తల్లికి వలసవాద ఆధిపత్య పీడ నుంచి విముకై కవుల గుండె నుంచి పెల్లుబికిన కవితా క్షిపణులే మహోగ్రమ తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ. తెలంగాణను కన్న తల్లిగా ఆరాధిస్తూ, విరోచిత పోరాట వారసత్వాన్ని తనివి తీరా గానం చేశారు. 'జిలుగు వెలుగుల తెలుగు జాబిల్లి'గా, 'విప్లవాల మల్లి'గా,'ప్రజా పోరులో పునీతమైన పుడమి'గా, 'సామ్యవాదగుండె కాయ'గా, 'వెలాది అమరత్వాలను పెనవెనుకున్న యోధ'గా, 'చరిత్రలో పోరుకేతనాల విత్తనాలు నాటుకొని త్యాగాల పంటల్ని సంచులకెత్తిన వీర మాగాణం'గా, 'ఉద్యమాల్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర సాధన కోసం పరితపిస్తున్న పచ్చి బాలంతరాలు' గా తెలంగాణాను అభిర్ణిస్తూ తమ కవిత్వం ద్వారా సంఘీభావాన్ని ప్రకటించారు.(కోయి కోటేశ్వరావు, కావడి కుండలు, 2010, పుట.9)

'కావడి కుండలు' కవితలో "అన్నదమ్ముల్లా విడిపోయి ఆత్మీయుల్లా కలిసుందాం" అని

"ఏక పక్ష దోపిడికి ఏకైక సూత్రం
కలిసి వుంటే కలదు సుఖం
దగాపడ్డ బిడ్డలకు తారక మంత్రం
వేరు పడితే ప్రగతి సులభం" (పైదే, పుట. 19)

అని పైడి రితేష్ బాబు ఐక్యతకు విభజనకు మధ్య ఉన్న తేడాను తెలియజేసి, దోపిడి వ్యూహాల్ని, రాజకీయ రహస్యాల్ని బట్ట బయలు చేస్తూ...

"కుట్రదారుడి భుజాల మీంచి
ఉన్నపళంగా దూకడమే యిప్పుడు ఉద్యమం
కలిసి ఉండే కావడి బద్దను బలోపెతం చేద్దాం!
కుండల్లా విడిపోదాం!
కావడిలా కలిసుందాం!" (పైదే, పుట. 22)

అంటూ క్రీయాశీల సంఘీభావం ప్రకటించి తెలంగాణా మార్గంలో అడుగెసి నడిచారు.

'నువ్వే నేను' కవితలో

"ఆ వామనుడి (ఆంధ్ర) మూడో పాదం మోపింది
నీ శిరస్సు పైనే
నంగి మాటలు లేవు
.....
నీ రణ క్షేత్రానికి
నా శ్వాసను కాపాలా పెడుతున్నాను" (పైదే,పుట.73)

అని కాలేకూరి ప్రసాద్ తెలంగాణ ప్రజల చేతిలో చేయివేసి ఒట్టు పెట్టారు ఈ కవులు. తెలంగాణ ప్రజల పట్ల సృజనాత్మక ఔదార్యాన్ని ప్రకటించారు.

ఉద్యమ వాస్తవికతను,చిన్న రాష్ట్రాల ఆవశ్యకతను గుర్తెరిగి 'ముసుగు' కవితలో

"ఎవడి రాజ్యాన్ని
వారు ఎలడంలోనే
జీవన సౌందర్య ముంది" (పైదే, పుట. 106)

అని అరసవిల్లి కృష్ణ తాత్విక ఎరుకతో ఈ కవులు ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను బలపరిచారు. ప్రాంతాలు విడిపోవడం అనేది కేవలం భావనకాదు దాని వెనక ఉన్న ఆర్థిక అసమానతలు.ఈ అసమానతలు కొన్ని సామాజిక వర్గాల అస్తిత్వాన్ని తుంచి వెయ్యడం దీర్ఘ కాలంగా జరుగుతున్నప్పుడు సామ్రాజ్యాల నుంచి దేశాలు, దేశాల నుంచి రాష్ట్రాలు,రాష్ట్రాల నుంచి ప్రాంతాలు విడిపోవడం అస్తిత్వం కోసమే.దాని ద్వారా తమ ప్రాంత వనరులపై తమకు స్వయం నిర్ణయాధికారం ఉండాలని చెప్పడమే ప్రపంచమంతా ఇది అనివార్య పరిస్థితి.

మేడిపండు వంటి సమైక్య వాదానికి తాత్విక పునాది లేదని,దశాబ్దాల తరబడి నిర్మించుకున్న పెట్టుబడుల స్వర్గ సౌధాలు పేకమేడల్లా కూలిపోతున్నాయనే భయంతో కొందరు పెద్దమనుషులు కుహనా ఐక్యతను వల్లిస్తున్నారని సీమాంధ్ర కవులు తమ కవిత్వం ద్వారా నిరూపించారు.

'ప్రజాస్వామ్య సూత్రం' అను కవితలో

"సమైక్యం అన్నది ఒక కుట్ర
సమైక్యాంధ్ర అన్నది మరో కుతంత్రం
ఐక్యత అనేది కుట్ర
విభజన అనేది ఒ ప్రజాస్వామిక సూత్రం"
(పైదే,పుట.52, 53)

అని డా॥జి.వి.రత్నాకర్ సమత్వం లేని ఐక్యతకు అర్థం లేదంటూ తెలంగాణ ఉద్యమం ప్రజాస్వామ్యబద్ధమైందని కవి తన సమ్మతిని తెలియజేస్తున్నారు. సమైక్యవాదం ఒక శుష్క నినాదమని,"కన్నీళ్ళను హైజాక్ చేసే పేరడి ఉద్యమం"అని ఈ కవులు తీర్పు చెప్పినారు. 'పుష్య మిత్రులు'అను కవితలో

"ఏ జండా పట్టినా
మన జండా ఒక్కటే అన్నావు
ఎంత ముద్దోస్తున్నావురా అబ్బీ!
తెలంగాణ మన పరగంగా
తెలుగు వాళ్ళంతా మన పాలేర్లు" (పైదే, పుట. 63)

అంటూ చల్లపల్లి స్వరూపా రాణి చెబుతూ బౌద్ధాన్ని అణచివేయడానికి 'పుష్యమిత్ర శుంగుడు' ప్రతీఘాత ఉద్యమం చేపట్టినట్టుగా తెలంగాణ ఆత్మగౌరవ అంతానికి సమైక్యాంధ్ర వాదం తెస్తున్నారని పై కవితను చారిత్రిక అవగాహనతో వాఖ్యానించింది. సమైక్యాంధ్ర

ఉద్యమంలోని 'లోగుట్టు' ను ఎంతో సాహసోపేతంగా తెట తెల్లం చేసిన సీమాంధ్ర కవులు విభనలోని ఆంత ర్యాన్ని శాస్త్రీయంగా విశ్లేషించారు.

'ప్రజా తెలంగాణ' కవిత్వంలో

"తెలంగాణ మట్టి మనుషుల్ని చూసినప్పుడల్లా
నీటి ఒడ్డున తచ్చాడుతున్న
సోమాలియాలు గుర్తొస్తాయి" (పైదే,పుట.124)

అని వలస వాద ఆధిపత్యం వల్ల ముక్కలైన తెలం గాణ బతుకుల్ని, అమరవీరుల త్యాగాల్ని స్మరిస్తూ...

"నన్ను చుట్టు ముట్టినట్టే ఉంటుంది
ఆ మట్టిలో అడుగు పెట్టినప్పుడల్లా
అడుగడుగునా రక్తం చిందించిన అడవి గుర్తుకొచ్చి
త్యాగాల భూమికి
తల ఆనించి నమస్కరించాలనుంటుంది"
(పైదే, పుట. 125)

అని మంచి కంటి పిడుగుల వలె చ్చిర పిడుగులవలె సీమాంధ్ర పెట్టుబడి దారులను తరిమిన ఈ తెలంగాణ గడ్డ గొప్పతనానికి, పోరాటసూర్తికి, త్యాగ నిరతికి నమ స్కరిస్తూ తన మద్దతు పలికాడు.

రాష్ట్ర విభజనను అనునిత్యం అడ్డుకుంటూనే 'ఇచ్చేది', 'తేచ్చేది' మేమేనని రాజకీయ ప్రగల్భాలు పలుకుతున్న నాయకోత్తముల మాయ నాటకాలకు తెరదించారు ఈ కవులు.

'తెలంగాణ ఒట్టి నినాదం కాదు' అనే కవితలో

"ఊరపెట్టనీకి ఊర కాయ కాదు
మాగపెట్టనీకి అది పచ్చి పండు కాదు"
(పైదే, పుట. 54, 55)

అంటూ సజ్జా వేంకటేశ్వర్లు రాజ్యం చెంప చెళ్ళు మనిపిస్తూ, పాలక వర్గాల కుటిల నీతిపై కొరడా ఝళి పిస్తున్నాడు. స్వార్థం అనే గోడపై ఊగీసలాడుతున్న రాజకీయ మార్జాలాపై నిప్పులు చెరినాడు.

'మోదుపూలు' కవితలో....

"నువ్వు పురిటి బల్ల ఇవ్వనంత మాత్రాన
పురిటి నొప్పులు ఆగవు
వాలుతనం లేదని దూకే జలపాతం నిమ్మలించదు"
(పైదే, పుట. 80)

షేక్ కరీముల్లా తెలంగాణ ఉద్యమ పరాకాష్టను తెలియజేస్తూ, ప్రాధేయపడే దశ నుంచి ప్రతిఘటానాత్మక దశకు చేరుకున్న ఉద్యమ తీవ్రతను,తెలంగాణ సాధనకు ఎవరి దయా దాక్షణ్యాలు అవసరం లేదని సంకల్ప బలం ఉంటే చాలని భరోసా ఇచ్చాడు.

'జననం ఒక జన్మ హక్కు' కవితలో...

"పువ్వు పుష్పించడానికి కొమ్మను ప్రాధేయపడినట్లు
బిడ్డ జన్మించడానికి అమ్మనైనా సరే అడగనట్లు
తెలంగాణ ఉదయించడానికి
ఏ ఆంధ్రుడి అనుమతి అవసరం లేదు"
(పైదే, పుట. 88)

అని అసాధారణ సాదృశ్యంతో తిరిగులేని విధాన గరిమతో గర్జించిన నేతల ప్రతాప్ కుమార్ ప్రత్యేక రాష్ట్ర సాధనకు చెయ్యెత్తి జై కొట్టాడు.

ఎండిపోతున్న చేరువుల గూర్చి , అణగారిపోతున్న వృత్తులను గూర్చి,రైతు దీన స్థితి గూర్చి, వలస వేదన గూర్చి 'ఇప్పడొక పాటు కావలి' కవితలో

"సింహాలు తమ చరిత్రను తాము చెప్పుకోకపోతే
వేటగాళ్ళు చెప్పేపిట్ట కతలు కట్టుకతలే చరిత్రగా
చలామణీ అవుతాయి
ఇప్పుడు నీగొంతుక నుంచి ఒక కొత్తపాట కావలి"
(వేముగంటి మురళీ కృష్ణ మరియు ఇతరు కవులు,
మునుం, 2012 పుట.157)

అని కాలేకూరి ప్రసాద్ సమైక్యాంధ్రకు వ్యతిరేకంగా తన కలాన్ని పరుగెత్తించాడు.

'విభాజ్యం' కవితలో...

"స్వయం వ్యక్తిత్వ ప్రకాశానికి
అవిభక్త కవలలకు శస్త్ర చికిత్స చేసి
శిరస్సులను వేరు చేయాల్సిందే"
(కోయి కోటేశ్వరావు, కావడి కుండలు, 2010,పుట.26)

అని దాట్ల దేవరాజు తన కవితలోని అక్షరాల్ని కరవాలాలుగా చేసి ముమ్మాటికి రాష్ట్ర విభజన జరగాల్సిందే అని ముక్త కంఠంతో చెప్పాడు.

'తెలుగు భాషా సమైక్యతా రాగంగా సాగిపోదాం' అను కవితలో

"గాయాలను కెలుకుంటూ ఎగిరెగిరి పడుటం కంటే
తీయని జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ
సోదర భావనా రేఖ కింద
చెరో సంతకంగా విడిపోదాం" (పైదే,పుట.67)

అని కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి సుహృద్భావ మద్దతు తెలిపాడు.

'విడిది' కవితలో

"నగర హృదయపు ఔదార్యం ఎంత గొప్పదైనా
అనుబంధం ఎంతగా పెనవేసుకున్నా
అతిథికి ఎప్పుడూ.....
విడిది సొంతం కాదు" (పైదే, పుట. 136)

అని దేశ రాజు రాష్ట్ర విభజనలోని ఔచిత్యాన్ని న్యాయ బద్ధతను ఈ కవులు నిజాయితిగా చిత్రిస్తున్నారు.

'తెలంగాణ విముక్తి గీతం' కవితలో

"వీర తెలంగాణ వర్ధిల్లుతుంది
అమరుల ఆశయం సిద్ధిస్తుంది" (పైదే, పుట. 123)

అని డా॥బుద్ధిపూడి జయరావు దగ్ధమౌతున్న తెలంగాణ బతుకుల్ని,అమర వీరుల త్యాగాల్ని స్మరిస్తూ, తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడాలని స్వాగతించాడు.

వీర తెలంగాణ పోరాట బాటలోకి ఆంధ్రా ప్రాంత కవులు, నాయకులు మేము సైతం అంటూ కదలి వచ్చిన ముచ్చట చరిత్ర ఎప్పటికి మరిచిపోదు.తెలంగాణ ప్రాశస్త్యాన్ని కావడి కుండలు, మునుం, తెలంగాణకు జై కొట్టే సామాజిక ఆంధ్ర మొదలైన సంకలనాలలో సీమాంధ్ర కవులు ఎంతో ఆప్యాయంగా కొనియాడారు.

తెలంగాణ భౌగోళిక సౌందర్యాన్ని, సాంస్కృతిక ఔన్నత్యాన్ని, చారిత్రక వైభవాన్ని వాస్తవిక దృష్టితో అక్షరీకరించి, ప్రపంచీకరణ పడమటి గాలులకు వసివాడిపోతున్న తెలంగాణ పల్లె నిసర్గ సౌందర్యాన్ని దృశ్యమానం చేశారీ కవులు. ఇలాంటి సదవగాహణతో, లోకజ్ఞతతో, సృజనాత్మకత బాధ్యతతో ప్రత్యేక తెలంగాణ వాదానికి సీమాంధ్ర కవులు మనసార మద్దతు పలికారు.

ప్రత్యేక వాదం అనేక రకాల ఆటుపోట్లకు గురైనప్పుడల్లా తెలంగాణ,ఆంధ్రా కవులు,రచయితలు ఉద్యమానికి పెన్ను దున్నుగా నిలిచి, వీరందించిన సిరాచుక్కల చైతన్యం కోట్లాది హృదయాలను కదిలించి కొడిగట్టిపోతున్న ఆంక్షలకు కొత్త ఊపిరి పోసింది. కోటి రతణాల వీణ మీటి సీమాంధ్ర కవులు నవజీవన విముక్తి గీతాలను ఆలాపిస్తూ "విడి కలిసుందాం,కలి'విడి'పోదాం" అంటూ హృదయ పూర్వకంగా నినదించారు.

ఆధార గ్రంథాలు :

1. కోయి కోటేశ్వర్ రావు కావడి కుండలు (సీమాంధ్ర కవుల తెలంగాణం), ప్రచురణల్లుమట్టి ముద్రణలు, అల గడప, హైదరాబాద్. ఆగస్టు, 2010.
2. వేముగంటి మురళీ కృష్ణ, కాంచన పల్లి, వఝుల శివ కుమార్, అందేశ్రీ, దాసరాజు రామారావు - మునుం ప్రచురణలు తెలంగాణ సాహిత్య సమాఖ్య. ఏప్రిల్, 2012.
3. సామాజిక ఆంధ్రా తెలంగాణ సమన్వయ కమిటి - తెలంగాణకు జై కొట్టే సామాజిక ఆంధ్ర.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపద కథాగేయం - వర్గీకరణ

- గుర్జకుంట స్వరాజ్, నిజాం కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

కథాగేయాల ఛందస్సును బట్టి, కాల ప్రమాణాన్ని బట్టి, గాయకులను బట్టి, వాద్యాలను బట్టి వాటిని అనేక విధాలుగా విభజించవచ్చు. కొన్ని కథాగేయాలు పది, పదిహేను నిమిషాలలో ముగిసిపోతాయి. వీటిని లఘుకథాగేయాలు అనవచ్చు. మామూలు కథాగేయాలు అనతి దీర్ఘలు. కొన్ని బృహత్పరిణామం కలవి. వీటిని గేయకథా చక్రాలని పిలుస్తారు. వీటినే జానపద మహా కావ్యాలని కూడా వ్యవహరించటం జరుగుతుంది. వస్తువును బట్టి పౌరాణికాలు, చారిత్రకాలు, మత సంబంధాలు, సాంఘికాలు మొదలైన భేదాలను గుర్తించారు. రసానుగుణంగా శృంగార గేయాలు, అద్భుత గేయాలు, కరుణ రస గేయాలు మొ॥ ఏర్పడతాయి.

కథాగేయాలు - వర్గీకరణ :

1) పౌరాణికాలు 2) చారిత్రకాలు 3) మత సంబంధ గేయాలు 4) పార మార్థిక గేయాలు 5) శృంగార గేయాలు 6) అద్భుత రసగేయాలు 7) కరుణ రస గేయాలు 8) హాస్య రస గేయాలు

గేయానికున్న సర్వలక్షణాలు కథాగేయానికుంటాయి. జానపదుని వర్ణనాత్మక శక్తి కారణంగానే కథాగేయం ఆవిర్భవించింది. హృదయాన్ని కదిలించే సన్నివేశాన్ని రాగ తాళ లయబద్ధమైన రీతిలో పలకడంలో ఆది గేయమైనది. ఈ గేయాలు అజ్ఞాత కర్తృత్వంగా సామూహిక ప్రచారం పొందాయి.

1. పౌరాణిక గేయాలు :

తెలుగులో పురాణాలు (Myths) గద్య రూపంలో వున్నాయి. తెలుగు వారికి సంబంధించినంత వరకు పురాణాలనగానే రామాయణ, భారత భాగవతాలు గుర్తుకు వస్తాయి. పురాణం అన్నదాన్ని ఇలాంటి పరిమితార్థంలో కాక, ఒక సమాజంలోని నమ్మకాలకు సంబంధించిన ఒక శాస్త్ర విషయంగా తీసుకుంటే అప్పుడు శైవ వైష్ణవ సంబంధమైన గేయాలను కూడా ఇక్కడ చేర్చవల్సి వుంటుంది.

వాల్మీకి రామాయణంలో లేని ఎన్నో అంశాలు జానపద రామాయణంలో కనిపిస్తాయి. అలాగే సీతాకళ్యాణం, శ్రీరామ జననం, సుగ్రీవ విజయం, లక్ష్మణ దేవర నవ్వు, శాంతాకళ్యాణం, అంగద రాయభారం, సుభద్రకల, దేవయాని చరిత్ర మొ॥

భాగవతానికి సంబంధించిన శ్రీకృష్ణ జననమనే పాటను ఒక్కసారైనా వినిన తెలుగు వారుండరు. కస్తూరి రంగరంగా నాయన్న కావేటి రంగరంగా శ్రీరంగ రంగా నినుబసి యెట్లు నేనుందురా...

వసుదేవ పుత్రుడమ్మా ఈ బిడ్డ వైకుంఠ వాసుడమ్మా
నవనీత చోరుడమ్మా ఈ బిడ్డ నంద గోపాలుడమ్మా
.....
.....

2. చారిత్రక గేయాలు :

జానపద గేయ వాఙ్మయంలో చారిత్రక గేయాలకు విశిష్ట స్థానం వుంది. వీటిలో వీరరసం ప్రధానంగా వుంటుంది. వీర రస ప్రధానమైన సంఘటన జరిగిన వెంటనే చారిత్రక లేదా వీరగీతం ఉద్భవిస్తుంది. వీర గీతాలధ్యేయం వేరు. ఇతర జానపద గేయాల ధ్యేయం వేరు. తెలుగునాడు తొలి నుండి వీరసీమగా వాసికెక్కింది. ఈ సీమలో ఎందరో వీరాధివీరులు జన్మించారు. ఇచ్చట పుట్టిన చిరుగు కొమ్మైనా చేవగలదే.

మియాసాబ్ కథ, సోమనాద్రి కథ, రామేశ్వర రావు కథ, రాణి శంకరమ్మ కథ, సదాశివరెడ్డి కథ, సర్వాయి పావని కథ, బిల్లూరి కొండల్రాయుని కథ, కుమార రాముని కథ మొ॥

3. పారమార్థిక గేయాలు :

భారత దేశం ఆధ్యాత్మిక విద్యకు ఆధారం అనే

అభిప్రాయం ఉంది. ఈ దేశంలో ఎందరో వేదాంతులు భక్తులు, యోగులు, మహా పురుషులు జన్మించారు. పరమాత్మ తత్వాన్ని, ప్రకృతి తత్వాన్ని, జీవుని తత్వాన్ని తమ దర్శనం ద్వారా ప్రపంచాని కందించారు. ఈ కారణంగా సాధారణ ప్రజానీకంలో కూడా పారమార్థిక చింతన ప్రవేశించింది. కర్మ, భక్తి, జ్ఞానం, యోగ, మార్గాల్లో మానవుని నిజతత్వాన్ని తెల్పే జ్ఞాన మార్గమే అన్నింటికంటే ఉత్కృష్ఠమైనదని భారతీయులు భావిస్తారు.

వరలక్ష్మీ పాట, శ్రావణ శుక్రవారపు పాట, తులసి పాట, లక్షవత్తుల పాట, తులసి పాట, కామేశ్వరీ పాట, నోముల పాట, బొడ్డెమ్మ పాట, బతుకమ్మ పాట తెలంగాణలో బహుళ ప్రచారం పొందినట్టివి.

"గనపతయ్య గనపతయ్య
ఉండ్రాళ్ళు నీకు పోతురా ! ఓ గణపతయ్య
మందకోడిగ ఉండబోకురా ! ఓ గణపతయ్య
మనసునిండా పూజసేసెదా ! ఓ గణపతయ్య"

4. శృంగార గేయాలు :

ప్రాచీనాలంకారికులు రస దర్శనాన్ని ఒక శాస్త్రంగా సన్మానించి కథాగేయాలకు సమన్వయింపవచ్చు. జానపద సాహిత్యంలో ముఖ్యంగా కథా రహిత గేయాల్లో రసాన్ని ఒక భావంగా, ఒక ఛాయ చిత్రంగా ఒక సంఘటనగా, ఒక సన్నివేశంగా, ఒక స్ఫురత్ రేఖగా పరిశీలించినపుడు సత్యావిష్కరణానికి ఆస్కారమేర్పడుతుంది. జానపద సాహిత్యంలో కథారహిత జానపద శృంగార గేయాలే అధికంగా కనిపిస్తున్నాయి.

ఓ చిన్నదానా ఓ చిన్నదానా
గురిజాల చిన్నదానా - గురుగు మట్టెల దానా
గురుగు మట్టెల మీద - గొలుసులుంటే సోకే
॥ ఓ చిన్నదానా ॥
నల్లా నల్లాటి దాన నడుము సన్నాటి దాన
నడుము సన్నాటి మీదా నగలుంటే సోకే
॥ ఓ చిన్నదానా ॥

5. కరుణ రసా గేయాలు :

జానపదులు శృంగార రసం తరువాత కరుణాద్భుతాలకు సమాధ ప్రాధాన్యతనిచ్చారు. వీటినే కన్నీటి పాటలని (కరుణ పాటలు) అంటారు. ఆధునిక కవిత్వంలో "ఎలీజ" (స్మృతి గీతం)ల వంటివి వీటిలో ఎక్కువగా స్థానిక చరిత్రకి సంఘటనలకి సంబంధించినవి కనిపిస్తాయి.

చెల్లెలు : కానపు లేదని కలత పడినేనుంటె
కాళ్ళల్లో నీ పిల్లి - కల పలుకు నన్నేమో
పిల్లి నెఎవ్వరు? కొట్టేరూ - చిన్నన్నో - పిల్లి
నెవ్వరు కొట్టెరు

అన్న : పిల్లి పోతే పిల్లి - యవన పిల్లి తెస్తాను
సుఖభోజి ప్రాణానికి వెడ్వబోకే చెల్లీ
ఎగశ్వాస - దిగస్వాసేమీ చెల్లి...

అంటూ పాడుకుంటారు. అన్నా చెల్లెళ్ళ మధ్య సాగే పాట ఈ విధంగా వుంటుంది.

6. అద్భుత రస గేయాలు :

సాధారణ విషయాన్ని అద్భుతంగా కల్పనలు చేసి పెద్దగా చెప్పడం వీరి ప్రత్యేకత. మంత్రాలు తంత్రాలు, భూతల మాయలు ఇందులో వుంటాయి. కాశీ మజిలీ కథలు, బట్టి విక్రమార్కుని కథల వంటివి. ధర్మాంగద పాము పాట, కాంభోజ రాజు కథ, చాకలి తిప్పడు, బతుకమ్మ పాటలు, మాయల మరాఠి, మాణిక్యాల దేవి మొ॥

7. శ్రామిక గేయాలు :

స్త్రీ, పురుషులు కాయకష్టం చేస్తున్నపుడు శ్రమ కనపడకుండా ఉండేందుకు అలసట చెందకుండా ఉండేందుకు అప్రయత్నంగా వారి నోటి నుండి కూని రాగాలు వెలువడుతాయి. పిండి విసురుతున్నపుడు, ఇల్లు అలుకుతున్నపుడు, ధాన్యం దంచుతున్నపుడు, నాగలి దున్నుతున్నపుడు, వంట నూర్చినపుడు, బరువులు మోస్తున్నపుడు, ఈ పాటలు పాడుతారు. ఇలా చేయడం ద్వారా శారీరక శ్రమ కూడా తెలియదు. శ్రామికుల శరీర భాగాల కదలికలో ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో ఈ గీతాలకు తాళలయలు సమకూరుతాయి.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దాశరథి రంగాచార్య -చిల్లర దేవుళ్ళు

- భూక్య నరేందర్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

దాశరథి రంగాచార్యులు గారి గురించి పరిశీలించే ముందు, దాశరథి రంగాచార్యులు గారి కుటుంబానికి వీరి వంశానికి 'దాశరథి' అన్న పేరు రావడానికి గల కారణం గురించి చెప్పుకోవాలి.

భారతదేశం 11వ శతాబ్దానికి చెందిన విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవక్తలైన శ్రీమద్రామానుజచార్యుల వారి శిష్యులలో ప్రముఖుడు దాశరథి శిష్యుడైన దాశరథి శ్రీమద్రామాయునచార్యుల వారి మేనల్లుడు ఇతడు మహా పండితుడు అయితే రామానుజాచార్యుల వారితో వచ్చిన ఇద్దరు శిష్యులలో దాశరథి అన్న పేరుగల 'దాశరథి'ని తెలంగాణ ప్రాంతంలో వైష్ణవ మత ప్రచారానికి వినియోగించి రామానుజాచార్యుల వారు వెళ్ళి పోవడం జరుగుతుంది. అలా రామానుజుల వారి శిష్యుడైన దాశరథి తెలంగాణా ప్రాంతంలోనే స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. క్రమక్రమంగా వారి సంతతి వారి అందరికి ''దాశరథి'' అన్న నామమే వంశనామంగా స్థిరపడిపోయింది.

ఈ విధంగా దాశరథి అన్న పేరు వ్యక్తి నామధేయంగా ఉండి క్రమంగా తర్వాత సంతతి వారికి వంశనామమంగా మారిపోయింది. వంశనామం నుండి వచ్చిన దాశరథి వారి కుటుంబంలో అనాటి నుండి ఈ నాటి వరకు ఎవ్వరూ ఒక్కరైన పండిత స్థానాన్ని ప్రముఖుల ప్రక్కనే చేర్చగల ప్రాధాన్యాన్ని సంపాదించుకుంటూనే ఉన్నారు. అలాగే మరోవాదం'' దాశరథి శతకకర్త రామభక్తుడైన కంచెర్ల గోపన్నకు దాశరథి వంశానికి సంబంధం వున్నట్లు దాశరథి పేర్కొన్నట్లు కొందరు సాహిత్యకారులు పేర్కొనడం జరిగింది.

ఈ విధంగా దాశరథి రంగచార్య గారి వంశనామములో ఇంత పెద్ద చరిత్ర ప్రాధాన్యత ఉంది అలా దాశరథి వంశం నుండి వచ్చిన రంగాచార్య గారి తాత ముత్తాతలు కూడా గొప్పవారే.

దాశరథి వేంకటాచార్యులు, వెంకటమ్మ దంపతులకు దాశరథి కృష్ణమాచార్య రంగాచార్య ఇద్దరు సంతానం ఈ దంపతులకు మొదటి సంతానం అయిన కృష్ణమాచార్యులు 22జులై 1925 సంవత్సరంలో జన్మించాడు. గొప్ప సాహిత్య ఉద్యమకారుడు కృష్ణమాచార్యులు. కృష్ణమాచార్యులు గారి తమ్ముడే రంగాచార్యులు. ఇతను 24 ఆగస్టు 1928లో మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో జన్మించారు. వీరి తండ్రి వేంకటాచార్యులు వీరు తర్కంలో మంచి పండితులు విద్యాంసులుగా పేర్కొంటారు సాహిత్య చరిత్రకారులు

రంగాచార్య గారి తాతగారి పేరు లక్ష్మణాచార్యులు వీరు వైద్యంలో నిష్ణాతులు, విద్యాంసులు, మహా పండితులు తార్కికులు. రంగాచార్య గారి తండ్రి వేంకటాచార్యులు గారికి "సంస్కృతము భాషలో గొప్ప ప్రావీణ్యం సంపాదించారు. తన తండ్రికి సంస్కృతం భాష పట్ల వారికి అభిమానం ఉంది. వీరు ఒక్క సంస్కృతం లోకి కాకుండా ద్రవిడ భాషల్లోను కూడా వీరు మంచి పండితులు రామాయణ, భారత, భాగవత గ్రంథాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఈ పండిత ప్రభావం రంగాచార్య గారిపై ఎంతో ఉంది.

రంగాచార్య గారి - బాల్యం - చదువు :

దాశరథి రంగాచార్య గారి విద్య ఒక చోట సాఫీగ సాగలేదు. అనేచెప్పాలి. వీరు రంగాచార్యగారికి 12 ఏళ్ళ వయస్సున్నపుడే చిన గూడూరు వదలి ఖమ్మం పోయారు అప్పటికి రంగాచార్యులు గారి చిన్న గూడూరులో ఐదవ తరగతి మాత్రమే చదివి ఉన్నందున ఖమ్మంలో 6వ తరగతిలో చేరడం జరిగింది. చదువుతున్న రోజుల్లో స్కూలు యూనిఫారం విషయంలో స్ట్రైక్‌చేసినందుకు సస్పెండు అయ్యారు. అలా అంతటితో అప్పుడు చదువకు స్వస్తి చెప్పి తరువాత కొంతకాలానికి కాని అప్పటికే

పాఠశాల కెళ్ళి చదువుకునే వయస్సు మించిపోవడం, తానే స్వతహాగ తెలుగు, ఇంగ్లీషు డిక్షనరీలు దగ్గర పట్టుకొని చదువుకునేవారు. డిక్షనరీలే గురువులుగా ఉపయోగపడ్డాయి. ఈ విధంగా రంగాచార్యగారు స్వయంగా చదువుకొని మెట్రిక్యులేషన్ పూర్తి చేసారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి బి.ఏ. పట్టా అందు కున్నాడు. ఆ తరువాత ఎల్.ఎల్.బి పూర్తి చేశారు.

రంగాచార్య గారికి తన 12ఏళ్ళ వయస్సునాటికి పెళ్ళి అవడం వల్ల ఇల్లాలిగా కాపురానికి వచ్చిన తన భార్య కమలను చూసి కుటుంబ ఖర్చులకు పెరగబోయే సంసారాన్ని ఊహించుకుని ఉద్యోగ అవసరాన్ని గుర్తించి రెండు ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్నాడు. 1) టీచర్ 2) రెవెన్యూ ఇన్స్పెక్టర్. టీచర్ ఉద్యోగంలో చేరి ఉద్యోగ చేసుకుంటు చాలా చోట్ల బదిలి అవుతూ వచ్చారు. ఆ తరువాత కొంత కాలానికి మున్సిపల్ కార్పో రేషన్‌కి రంగాచార్య గారికి ప్రమోషన్ పై బదిలి చేయడం జరిగింది. హైద్రాబాద్ లో స్థిర నివాసం ఏర్పరుచుకొని అక్కడికి పలు సాహితీ సభల్లో పాల్గొంటూ నవలా రచన చేపట్టి ద్విగ్విజయంగా కొనసాగుతూ సాహిత్య ప్రక్రియలో ఆంధ్రలోకానికి తన సేవలనందిస్తూ వచ్చారు.

దాశరథి రంగాచార్య రచనలు- పరిచయం :

దాశరథి రంగాచార్య సాహిత్య సృష్టిలో వారి కలం నుండి ఆధ్యాత్మికత పరమైన పురాణాలు, ఇతిహాసాలు శ్లోకాలు వాటి అర్థాలు వ్యాఖ్యానాలు అదే కాలంతో తెలంగాణ పోరాట కాలం నాటి స్థితిగతులు వాతావరణం నిజాం రాజులు పరిపాలన అందులో ప్రజలు అనుభ వించిన అష్టకష్టాలు చిత్రించబడినాయి. తెలంగాణ ప్రాంతంలో ఒక చేత కత్తి పట్టి మరోచేత కలం పట్టి యుద్ధభూముల్లోకి దునికి పోరాటం చేసిన మహా యోధుడు దాశరథి రంగాచార్య "అభినవ వ్యాసుడు"గా బిరుదు పొందిన దాశరథి రంగాచార్య చిల్లర దేవుళ్ళు, మోదుగుపూలు, జనపథం, రానున్నది ఏది నిజం? అమృతంగమయ, శరతల్పం మొదలైన నవలలు రచన చేయటం జరిగింది. అలాగేనాలుగు వేదాల అనువాదం ఉమ్రాన్‌జూన్ వంటి అనువాదాలతో పాటు శ్రీమద్రా మానుజాచార్యులు, బుద్ధుని కథ, జీవిత చరిత్రలు శ్రీమద్రామాయణం, శ్రీమహాభారతం, వేదం - జీవనాదం మొదలైన రచనలు చెసారు. దాశరథి రంగాచార్యులు గారు తను "జీవనయానం". అన్న పేరుతో తను తన ఆత్మకథ వ్రాశారు. ఈ విధంగా అనేక రచనలు చేశారు దాశరథి. తాను అనేక సాహిత్య ప్రక్రియల్ని చేపట్టిన దాశరథి రంగాచార్య నవలా మొదలైన రచనలలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. అయితే మిగత సాహిత్య ప్రక్రియలుకంటే నవల రచనలలోనే ఎక్కువ పేరు వచ్చింది.

తెలంగాణ పోరాటకాలాన్ని వాతావరణాన్ని నవలా రూపంలో సమగ్రంగా అందించిన తెలంగాణ రచయిత ఒక దాశరథి రంగాచార్యగారే అని చెప్పకతప్పదు.

చిల్లర దేవుళ్ళు :

నవల కాలక్రమం అందులో సంఘటనలు పరిశీలించి నట్లైయితే ఆ కాలంనాటి తెలంగాణ రాజకీయ ప్రజా జీవన విధానం అవగతమవుతుంది. దాశరథి రంగాచార్య గారి నవలా క్రమంలో చిల్లరదేవుళ్ళు మొట్టమొదటి నవల నవల 1964 సవత్సరంలో వ్రాయబడింది. అయితే ఈ నవలకు రంగాచార్యగారి స్నేహితుడు నార్ల చిరంజీవిగారు నామకరణం చేసారు. ఈ నవల 1971 సవవత్సరానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వచ్చింది. అలాగే ఈ నవల టి. మధుసూదనరావు గారి దర్శకత్వంలో కాకతీయ పిక్చర్ వారు సినిమాగా నిర్మించి ఘనవిజయం సాదిం చారు. తరువాత ప్రగతి పత్రిక వారు సీరియల్‌గా ప్రచు రించారు. హింది పక్షపత్రికలో మధుసుదనరావుగారి దర్శకత్వంలో "ఘాట్‌కా దేవతా"పేరా దారావాహికంగా వెలువరించారు. అలాగే 1971 సంవత్సరంలో రేడియో నాటకంగా నవలా స్రవంతి కార్యక్రమములో ప్రసారం చేశారు.

చిల్లర దేవుళ్ళు నవల తెలంగాణలోని ఒక గ్రామం ఆనాటి ప్రజల స్థితిగతులు ఆకాలం నాటి రాజకీయ పరిస్థితులు జమీందార్లు, పటేల్‌లు, పట్వారీలు నిజాం

ప్రభుత్వ వారి దోపిడీ దుర్మార్గాలే నవలలోని ప్రధాన ఇతివృత్తం

రామారెడ్డి నవలలోని గ్రామానికి దేశ్‌ముఖ్ దొర వెంకట్రావును గ్రామానిక పట్వారీ వీరిద్దరిలో అభిప్రాయ భేదమున్న ప్రజలను దోచుకోవడంలో వీరద్దరు ఒక్కటవుతారు. వారికి సహాయం పోలీసు అధికారి అమీన్ మరియు తాసిల్దార్ కూడా వారితో చేతులు కలుపుకొని ప్రజలను దోచుకొని తినేవారు. ఒకనాడు గ్రామానికి వలస వచ్చిన సారంగపాణి అతను సంగిత కళాకారుడు అతని అంటి సారంపాణి రాయరెడ్డి దొర అతని నివాసంలో ఆశ్రమం కల్పిస్తారు. సారంగపాణి దొరసానికి తోడుగా ఆడబాప వనజ వీరు ఉంటారు. సారాంగపాణి దొర కూతురుకి వేంకటరెడ్డి కూతురికి అలాగే నారయ్య కూతురు తయారుకు మంజూరికి సీతకు ముగ్గురికి సంగీత పాఠాలు చెప్పుకోవడానికి కుదరించుకొని బ్రతుకు తుంటాడు. దొరగారి దగ్గర ఉంటు దొర సన్నిహితుడిగా మెలుగుతుంటాడు

అలాగే నవల కాల క్రమంలో గ్రంథాలయోధ్యమంలో భాగస్వామ్యం కావడం వివేషం. మాడపాట హను మంతరావు. సారంగపాణి పట్నంలో కలిసి మాట్లాడిన సంఘటనలు నవలలోవాస్తవికతను -చరిత్రకతను తెచ్చి పెట్టినది. అలాగే నిజాం నవాబు కాంలో హరిజనులను బిదవారిని నిజాం నవాబు ప్రభుత్వం భయపెట్టి వారిని ప్రభావాలను గురి చేసి హరిజనులను ముస్లీం మతంలోకి మార్చుకునేవారు. దానికి ఒక సంస్థను కూడా వారు ఏర్పాటు చేసుకున్నారు. ముస్లీ వాదులు ఏర్పాటు చేసు కున్న సంస్థపేరు "ఇఏత్తహాదు పత్రిక" సంస్థ హిందువు లకు నిజాం పరిపాలన కాలంలో మత స్వాతంత్ర్యం అంతంత మాత్రంగానే ఉండేది. ఇలా మత మార్పిడికి గురి అయిన ప్రజలకు తిరిగి "ఆర్య సమాజ్"వారు తిరిగి హిందు మతంలో తిసుకోవడం జరిగిన సంఘటన ఈ నవలలో వాస్తవితక-చారిత్రకత సంఘటనలు ఈ నవలలో కనిపిస్తాయి. ఆ కాలంలో నాటి తెలంగాణ ప్రాంత దొరల దౌర్జన్యానికి నిరంకుశత్వానికి నిదర్శనంగా నవలలో కొన్ని సంఘటనలు చూడవచ్చును. అలాంటి సంఘటనలో ఒకటి దొర అధినంలో గల చింతకాలయ దొగతనం చేయడం దొర అతన్ని పట్టుకోవడానికి పోతే అతను పారిపోతాడు. కొంతకాలానికి దొర చింతకాయ దొంగతనం చేసిన అతనిని వెతికిపట్టుకొని అతన్ని కొట్టి చంపుతాడు.

చిల్లర దేవుళ్ళు నవలలో వెట్టి చాకిరి భూమి సమస్యలు మొదలైనవి మనకు కనిపిస్తుంది. ఈ నవలలో వెట్టి చాకిరికి నిదర్శనంగా మనకు ఆడబాష వనజ కనబడుతుంది. వనజ దొరకు విలాస వస్తువు ఈమె బండ చాకిరీ చేయాలి పశువులకు గడ్డి పెడితే తిన్నట్టు ఇంత ముద్ద పెడితే తినాలి. లేకుంటే అక్కడే అ గాడిలోనే పడిఉండాలి.

చిల్లర దేవుళ్ళు నవలలో మనకు కన్నిస్తున్న మరో రకం వెట్టిచాకిరి దొరగారి బండి మందు మనిషి పరు గెత్తడం. దేశ్‌ముఖ్ రాయరెడ్డి అతని భార్యతో బండిలో వెళ్తున్నపుడు చాకలి ఐలిగాడు బండి ముందు పరుగెత్తే ఘెరమైన, దుర్మార్గమైన సంఘటనని మనం చూడవచ్చు. అతని వేగంగా పరుగెత్తమనడం కాని అతడు కడుపు నొప్పితో బాధ పడ్తుండటం వల్ల పగుగెత్తలేక అక్కడే పడిపోవడం ఒకేసారి జరిగాయి. ఆగ్రహించిన దొర కర్రతో చాకలి ఐలిగాడిని చావబాదడంతో వాడు అక్కడనే కుప్పకూలి పోవడం జరుగుతుంది. దొర కొట్టిన దెబ్బలు ప్రాణం మీదికివస్తాయి. దెబ్బలకు తాళలేక చాకలివాడు అక్కడే పడిపోవటం వలస దొరబండి ముందుకు పోలేక వెనక్కే పోతుంది. ముందు పరుగెత్తే మనిషి లేకపోతే దొర ఎంటి పని అయినా మానుకుంటాడు. అది వారి అధికార లాంచనంగా భావించడమే ఆకాలంనాటి దొరలు.

వారికి మనిషి ప్రాణంతో, మనిషితో పనిలేదు. వారికి కావాల్సిదల్లా వారి అధికారం దొరతనం దర్బం నెల్పు కోవడం మాత్రమే. ఎదుటివారి ఎంతటి ఇబ్బందులు పడినా వారికి అవసరం లేదు.

నవలలో - లంబాడీల తిరుగుబాటు :

నవలలో లంబాడీల భూమి సమస్య కీలకపాత్ర

వహిస్తుంది. లంబాడీలను మోసం చేసి కరణం వెంకట్రావు వారికి విచ్చల్సిన డబ్బులియ్యక దానికి తోడు భూమి కూడ ఈయకుండా వారిని తిప్పిస్తూ ఉంటాడు.

ఈ నవలలో ప్రధాన సమస్య భూమి సమస్య. పట్వారి కరణం, వెంకట్రావు లంబడీల దగ్గర డబ్బు తీసుకొని భూమి ఇస్తానని ఆశ జూపి ఎంతకాలం అయినా ఇవ్వక పోగా లంబాడీలు భూమి ఇవ్వమని లేక తమ డబ్బు తమరికియమని పదే పదే అడగడంతో నవలలో కని పిస్తుంది. కరణం వెంకట్రావుని లంబాడీలు భూమిని అడిగి అడిగీ విసిగిపోయి ఒక రోజు వెంకట్రావు ఇంటి ముందు లంబాడీలు గుంపులు కూర్చుని ఆ రోజు తమ సమస్యనెలాగైనా పరిష్కరించుకోవాలిని కరణం ఇంటి ముందు కూర్చుంటారు. కాని కరణం ఇంటి నుండి బయటకు రాడు. రాకపోగ కరణం దొర తరువాత దొరని నేను నాపైన ఎదరు తిరుగబోతారా అన్న అహంకారంతో తనకు సాయంగా పోలీసులను పిలిపించుకుంటాడు. పాలీసులు కరణం ఇంటి చుట్టూ కాపల కాస్తు అక్కడ ఉన్న లంబాడీలతో ఘర్షణలకు దిగుతారు. లంబాడీలు పోలీసులతో తలపడుతారు. ఈ సంఘటనతో బీక్యా భార్య లక్ష్మీను పోలీసులు మనభంగం చేయబోగా లక్ష్మి ప్రతి ఘటించడం అందుకు పోలీసులు లక్ష్మిని కాల్చిచంపడం జరుగుతుంది. ఇలాంటి క్రూరమైన అమానుషమైన చర్యల్ని చూసి సహించలేక పోతారు లంబాడీలు లక్ష్మిని అకారణంగా చంపటంతో కరణం, అమీన్ ఇద్దరి మధ్య ఘర్షణ మొదలవుతుంది. కాని బయటకు పొక్కనీయ కుండా జాగ్రత్త పడ్డరిద్దరు. కరణం లంబాడీల మీద గెలిచామని అనుకున్నారు. కాని అది ఎంతో కాలం నిలువ లేదు. అక్కడి నుండి వెళ్ళిపోయిన లంబాడీలు ఒక తండా అండగా అన్ని తండాలు కదిలి దాడికి దిగారు అది చూసి బయపడి పారిపోతాడు. కరణాన్ని లంబాడీలు నరికి చంపుతారు. ఇలాంటి ఘటనే మొండ్రాయి గ్రామంలో మరియు జనగమ తాల్కాలోని దర్మాపురం అనే చిన్న గ్రామంలో జరుగుతుంది.

ఇలాంటి భూమి సమస్యలంతో ఉన్న సంఘటనలు చాలా ఉన్నాయి. ఆ కాలంలో తెలంగాణ ప్రాంతంలో ఎన్నో జరిగినవి. దొరల దౌర్జన్యానికి అహంకారానికి మనం చిల్లరదేవుళ్ళు నవలలో చూస్తాం. మనం నవలలో రామి రెడ్డి దొరను అహంకారానికి తన అధికారం అప్రతి హతంగా సాగాలనుకునే నిరంకుశ మనస్తత్వానికి ఒక ప్రతీకగా చెప్పుకోవచ్చును ఇలాంటి దొరలు తెలంగాణ ప్రాంతంలో ఆకాలంలో ఎంతో మంది ఉన్నారు. ఆకాలం నాటి దొరల పెత్తందారి తనానికి నిరంకుశత్వాన్ని దాశరథి గారి చిల్లరదేవుళ్ళు నవలలో మనం గమనించవచ్చును.

ఉపయుక్త గ్రంథాలు :

1. దాశరథి రంగాచార్యులు - చిల్లర దేవుళ్ళు నవల
2. దాశరథి రంగాచార్యులు - డా. వి. జయప్రకాశ్ (మోనోగ్రాఫ్)
3. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వానా శాస్త్రి

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు నాటక సాహిత్యం

- సూరేపల్లి పద్మావతి, సూపరింటెండెంట్, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

పాశ్చాత్య విద్యా సంపర్కం వల్ల అవతరించిన నవల, కథానిక, వ్యాసం వంటి ప్రక్రియల్లాగే నాటక ప్రక్రియ కూడా తెలుగులో అవతరించింది. స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన తెలుగు రచయితలకు ఒక ఆయుధంగా నిలిచింది. "ఈ నాటక ప్రక్రియ ప్రధానంగా మూడురకాలయిన ఇతివృత్తాలతో ఆంధ్రదేశంలో నలుదిశలా ప్రసరించింది. ఆ విధంగా పౌరాణిక, చారిత్రక, సాంఘిక కథనాలతో కూడిన ఈ దృశ్యకావ్య ప్రక్రియ బహుళ ప్రదర్శనల ద్వారా ప్రేక్షక లోకాన్ని చైతన్యవంతం చేసింది"

సాహిత్యంలో నాటక ప్రక్రియకు ఒక విశిష్టస్థానం ఉన్నది. అందుకే "కావ్యేషు నాటకం రమ్యమ్ నాట కాంతం హి సాహిత్యమ్ నాటకాంతం హి కవిత్వమ్" వంటి ఆభాణకాలు ఏర్పడినాయి. ఇవన్నీ సాహిత్యంలో నాటకా నికి ఉన్న పరమోత్కృష్ట స్థానాన్ని తెలియజేస్తాయి.

" దు:ఖార్తాణాం శ్రమార్తాణాం శోకార్తాణం తపస్వినాం
విశ్రాంతి జననం కాలే నాట్యమేత ద్భవిష్యతి" అని భరతుడు నాట్యశాస్త్రంలో చెప్పినట్లు దు:ఖార్తులైన వారికి, శ్రమార్తులైన వారికి, తపస్వులకు విశ్రాంతిని ప్రసాదించి మనోల్లాసాన్ని కల్గించటానికి ప్రభవించిన నాటక కళ, ఆ తరువాతి కాలంలో పండితులకు, పామరులకు, శ్రమార్తు లకు, సుఖాభిలాషులకు, విజ్ఞానానికి - వినోదానికి, చివరకు కాలక్షేపానికి ఆనందాన్ని పంచి ఇచ్చే సాధనంగా మారింది. అందుకే కాళిదాసు మహాకవి దానిని "నాట్యం భిన్నరుచేర్జనస్య బహుధాప్యేకం సమారాధనమ్" అని ప్రశంసించాడు.

చరిత్రకు అందినంత వరకు తెలంగాణ ప్రాంత చరిత్ర కాకతీయులతోనే ఆరంభమైందని చెప్పవచ్చును. అంతకు పూర్వం జరిగిన అభివృద్ధికి మనకు సరియైన ఆధారాలు కనిపించవు. అట్లాగే తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాహిత్య కృషి కూడా మనకు కాకతీయుల కాలం నుంచే కన్పిస్తుంది. కాకతీయ రాజులు స్వయంగా కవులై, కవిజన పోషకులై, చరిత్రలోను-సాహిత్య చరిత్రలోను స్థిరస్థానం సంపాదించుకొన్నారు. అట్లాగే తెలంగాణ ప్రాంతంలో జరిగిన నాటక ప్రక్రియాభివృద్ధి కూడా మనకు కాకతీయుల కాలం నుంచే కన్పిస్తుంది.

పౌరాణిక నాటకాలు :

కాకతీయులలో కడపటి మహారాజు ప్రతాపరుద్రుడు ఆయన స్వయంగా కవి. కవి పండిత పోషకుడు ఆయన సంస్కృతంలో 'యయాతి చరిత్ర' అనే ఒక నాటకాన్ని వ్రాశాడు. అది కాకతీయుల కాలపు సామజిక స్థితి గతు లను కొన్నింటిని తెలుపుతున్నది. ఓరుగల్లులో ప్రభవించి జీవించివున్న మొట్టమొదటి నాటకం ఇదే. అంతేకాక - దానికి ఆచార్య కేతవరపు - వెంకట రామకోటి శాస్త్రిగారు 1972 లో వెలయించిన అనువాదం కూడా ఇక్కడే రావటం విశేషము. అందులో కుందచతుర్థశి నాడు స్త్రీలు సభర్తృకలై శ్రీ గౌరీసనాధ త్రిలోచన వ్రతం చేసే వారని, గౌరీపూజ చేసి వాయనాలిచ్చేవారని, అబద్ధం చెప్పేవారిని దేశ బహిష్కార శిక్ష చేసేవారని కన్పిస్తుంది.

ప్రతాపరుద్రుని ఆస్థానంలో ఉండిన విద్యానాధుడు "ప్రతాప రుద్రీయమ్" అనే గొప్ప అలంకార శాస్త్ర గ్రంథాన్ని వ్రాశాడు. అందులోని 3వ ప్రకరణంలో నాటక లక్షణాలను సాకల్యంగా వివరించాడు. ఆ లక్షణాలకు లక్ష్యంగా "ప్రతాపరుద్ర కళ్యాణమ్" అనే 5 అంకాల ఒక చిన్న నాటకాన్ని కూడా వ్రాశాడు విద్యానాధుడు. అది కూడా కాకతీయుల కాలపు కొన్ని సామాజిక పరిస్థితులకు అద్దం పడుతున్నది. అంతేకాక కాకతీయుల కులదైవము శ్రీ స్వయంభూదేవుడని, ప్రతాపరుద్రునికి "చలమర్తి గండ" అనే బిరుదు ఉండేదని, కాకతీయుల అభిమాన దేవత దుర్గాదేవి అనీ, ఓరుగల్లును నాడు " ఆంధ్ర నగరము " అనేవారని, ప్రతాపరుద్రుడు తన వక్షస్థలమున

రాజలాంచనమైన వరాహ ముద్రను ధరించేవాడని, కాకతీయ సామ్రాజ్యపు ఇరుగు పొరుగుదేశాలు, ఆనాటి శిక్షలు వంటి అనేక సామజిక విషయాలు చెప్పబడినాయి.

14 వ శతాబ్ధి పూర్వార్ధంలో కాకతీయ సామ్రాజ్యం పతనమైన తరువాత, తెలంగాణలో చెప్పుకోదగిన సాహిత్య, సాంస్కృతిక పరిణామాలు ఏవీ జరగలేదనే చెప్పవచ్చును. దాదాపు 600 సంవత్సరాల తరువాత అంటే 20వ శతాబ్ధి ప్రారంభం నుంచే తెలంగాణలో సాహిత్య చైతన్యం కలిగింది.

వనపర్తి సంస్థానాధీశుల్లో ఒకరైన శ్రీ అష్టభాషా బహిరీ గోపాలరావు గారు 17వ శతాబ్ధంలో ''రామ చంద్రోదయం'' అనే సాంస్కృతిక నాటకాన్ని తొలిగా రచించారు. సంస్కృతంలో ప్రౌఢశైలిలో రచించడమే కాక సుభోదకంగా వ్యాల్యను కూడా రచించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక మంది సంస్కృత విధ్వాంసులుండే వారు వారిలో ప్రౌఢ సరస్వతి అనబడే బుక్క పట్టణం, శ్రీనివాసాచార్యులు, వనపర్తిలో శ్రీహసదుర్గం-కృష్ణమాచార్యులు మొదలైననవారు అనేక గ్రంథాలను, నాటకాలను రచించారు.

శ్రీ కోరాడ రామచంద్రశాస్త్రి కొక్కొండ వేంకటరత్నం పంతులు, పరవస్తు వేంకట రంగాచార్యులు వంటివారు ప్రసిద్ధ సంస్కృత రూపకాలకు ఆంధ్రానువాదకులుగా కీర్తిగాంచారు. శ్రీరామచంద్ర శాస్త్రిగారి ''మంజరీ మధుకరీయము'' తెలుగులో తొలి నాటకం. కానీ శ్రీ కొండుభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి గారి ''ప్రహ్లాద నాటకం'' (1881-84), హరిశ్చంద్రోపాఖ్యానం (1881-84) తెలుగులో తొలి పౌరాణిక నాటకాలు.

19వ శతాబ్దంలో కీర్తి శేషులు మాదిరాజు విశ్వనాథ రావు గారు కాళిదాసు శాకుంతలాన్ని తెనిగించారు. విశ్వనాథరావు గారు, కప్పగంతుల లక్షణశాస్త్రి గారు కలిసి, బిల్హణుని 'కర్ణ సుందరి' అను నాటికను తెనిగించారు. ఏమైనా ఆంధ్రదేశంలో నాటక కళాభివృద్ధి జరిగినంత తెలంగాణలో జరుగలేదు. ఈ శతాబ్ధంలో మాత్రం కొన్ని ఉత్తమ నాటకాలు వెలువడ్డాయి. వాటిలో కీ॥శే॥ మాదిరాజు విశ్వనాధరావు గారి ''ఉచ్చల నాటకము'', కీ॥శే॥ సురవరం ప్రతాపరెడ్డి గారి ''భక్త తుకారం'' ఉత్తమశ్రేణికి చెందిననాటకాలు.

ఆంధ్రదేశంలో ''హరిశ్చంద్రనాటకం'' అంటే బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన నాటకంగా ఇప్పటికీ ఆ నాటకం జనాదరణ పొందింది. అయితే తెలంగాణా ప్రాంతంలో ఈ హరిశ్చంద్ర నాటకాన్ని విశ్వనాథ కవి రచించారు. భారతాంతర్గతమైన హరిశ్చంద్ర కథను చక్కని సందేశాత్మకంగా సత్యం యొక్క పూర్వ స్వరూపాన్ని హరిశ్చంద్రునికి అన్వయిస్తూ నాయకునిగా, ప్రేమికునిగా, ధర్మబద్ధునిగా, లక్ష్యసాధకునిగా అనేక కోణాల్లో హరిశ్చంద్ర పాత్రను అద్భుతంగా తీర్చిదిద్ది నాటకాన్ని రక్తి కట్టించారు. 1912వ సంవత్సరంలో ''అర్జున పరాభవం'' అన్న నాటకాన్ని రచించారు. మహారాష్ట్ర వాఙ్మయంలో గల చిత్రకథను అనుసరించి ఈ నాటకాన్ని మనోహరంగా రచించారు. పాండవుల గర్వ విజృంభణం, శ్రీ కృష్ణుని కార్యకౌశలం, రాక్షసుల మాయా నటనా చాతుర్యం, భారత సంగ్రామానంతరం సంభవించిన పరిణామాలనేవి ఇందులో ప్రధానాంశాలు. ఒద్దిరాజు కవులుగా ప్రసిద్ధికెక్కిన శ్రీ ఒద్దిరాజు సీతారామచంద్రరావు, రాఘవ రంగారావు గార్లు మోహినీ విలాసము (1912) అనే నాటకాన్ని వ్రాసారు. శేషాద్రి రమణ కవులు రచించిన మరో నాటకం ఉత్తర గోగ్రహణం ఈ నాటకం కూడా భారతాంశమే. తిక్కన భారతంలోని విరాటపర్వంలోని భాగం. తెలుగు నుడికారంతో చక్కగా ఈ నాటకాన్ని రచించారు. 1926లో ''ప్రచండ భార్గవం'', 1929లో ''దమయంతీ సంవరణం'' 1929 లో ''పాదుకా పట్టాభిషేకం'' అనే నాటకాలను రచించాడు. ''ప్రచండ భార్గవం'' భవభూతి కృత ''మహావీర చరితం'' నకు ఛాయాను వాదమని పాద సూచికలో కవులు పేర్కొన్నారు. ''ఉత్తముడు'' ''ఆంధ్రసామ్రాజ్యం'' అన్న ఈ కవుల నాటకాలు అముద్రితం.

''గయోపాఖ్యానం'' అనగానే సామాన్యంగా ఆంధ్ర దేశంలో చిలకమర్తి వారి నాటకం అనే ముద్ర ప్రచారంలో ఉంది. అయితే తెలంగాణ ప్రాంతంలో పుట్టిన

శ్రీ పుల్లయ్య కొట్రిక్ గారు తమదైన భావజాలంతో చిలక మర్తి వారి నాటకానికి తీసిపోని విధంగా గయోపాఖ్యాన నాట కాన్ని చక్కగా, రసవత్తరంగా తీర్చిదిద్దారు.

"తులాభారం" నాటకాన్ని తెలంగాణ ప్రాంతంలో ప్రఖ్యాతమైన రచయిత చందాల కేశవదాసు గారు (నల్లగొండ జిల్లా జిక్కేపల్లి) ముందుగా రచిస్తే తరువాత ఇదే ప్రాంతంలో వట్టెంపాపకవి "తులాభారం" నాటకాన్ని రచించడం విశేషం ఆంధ్రదేశంలో చందాల కేశవదాసు రచించిన " తులాభారం" నాటకం అనేక ప్రదర్శనలకు నొచుకుని అజరామరమైన కీర్తిని సంపాదించింది. ఈ నాటకంలో "భలే మంచి చౌక బేరము" అనే పాట ఆంధ్రదేశంలో ప్రతి వారి హృదయాన్ని దోచుకున్నదవడం విశేషం. అయితే తెలుగు నాటకాలకు, ప్రదర్శనలకు పెద్దపీటగా ఆంధ్ర ప్రాంతాన్ని అభివర్ణిస్తూ తెలియజేసిన అనేక మంది విధ్వాంసులకు ధీటైన సమాధానంగా చందాల కేశవదాసు గారి " కృష్ణ తులాభారం" తెలంగాణ ప్రాంత విశిష్టతను శాశ్వతం చేసిందని చెప్పవచ్చు. అలాగే వట్టేంపాపకవి గారి తులాభారం నాటకం మధర భావము లకు నెలవై శాశ్వత ధర్మాన్ని అందించేదిగా స్థిరపడిందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

ఆధునిక తెలుగు సాంఘిక నాటకంపై ప్రామాణిక పరిశోధన చేసి పలు నిక్కచ్చి ప్రతిపాదనల్ని ముందుంచిన డాక్టర్ పి.వి. రమణ తెలంగాణ వారు ఆయనకే కాదు ఇక్కడి నటకులందరికీ గురుస్థానాన్ని వహించే జాయప సేనాని వరంగల్ వాసి, కొల్లాపురం కవి, ఎలకూచి బాల సరస్వతి రచించినట్లుగా చెబుతున్న " రంగకౌముది" నాటకం ప్రస్తుతం అలభ్యం. దేశి నాటక వైభవాన్ని వర్ణించిన కావ్యాల్లో ఒకటైన "క్రీడాభిరామం" కాకతీయుల ఓరుగంటిని క్రీగంట పరిచయం చేసింది. వరంగల్ జిల్లా మడికొండ వాస్తవ్యులు 'అభినవ పోతన' శ్రీ వానమామలై వరదాచార్యులు గారు 1972లో 'వైశాలిని' అనే 9 అంకాల నాటకాన్ని వ్రాశారు. మార్కండేయ పురాణంలోని ఒక చిన్న కథ దీనికి మూలం. వైశాలినీ -అవీక్షితుల ప్రేమగాధను అభివర్ణంచేది ఈ నాటకం. శ్రీ ఠంయ్యాల లక్ష్మీ నరసింహా చార్యులు గారు "శ్రీరామ పాదుకా పట్టాభిషేకము" అనే నాటకాన్ని వ్రాశారు. పౌరాణిక నాటక కర్తలు వారి చాతుర్యం ద్వారా ఎప్పుడో ఐతిహాసికంలో జరిగిన అంశా లను ఇతివృత్తంగా ఉటంకిస్తూ గడిచిపోయిన కాలాన్ని, మనుషులను పాత్ర, సంఘటనలుగా మలచి ప్రదర్శనకు అందించారు. ముఖ్యంగా పౌరాణిక నాటకాలు కవుల శిల్ప తత్వానికి, ప్రతిభకు నిదర్శనంగా పాత్రోచిత సంభాషణ లతో, సంఘటనలతో మలచబడి ప్రజాభిమానాన్ని నాడే గాక నేటికీ చూరగొనడం మనం గమనించవచ్చు.

చారిత్రక నాటకాలు :

తెలంగాణాలో వెలసిన మొదటి చారిత్రక నాటకము 13వ శతాబ్దంలో వెలసిన విద్యానాధుని ప్రతాపరుద్ర కళ్యాణమే. ఆ తరావాత 20వ శతాబ్దం వరకూ లేవనే చెప్పవచ్చు 1929 ఏప్రియల్ 'సుజాత' పత్రికలో ప్రచు రింపబడిన 'పాదుకాపట్టాభిషేకము' శేషాద్రి రమణకవులు వ్రాసినది. ఛత్రపతి శివాజీ గురువైన సమర్ధ రామదాసు జీవిత చరిత్రను 'దాసబోధ' అనే గ్రంధంగా వెలయిం చారు శేషాద్రి రమణకవులు. పాదుకా పట్టాభిషేకం నాటకానికి మూలం దాసబోధయే. శివాజీ సతారా ప్రభువుగా ఉన్న రోజులలో, ఆయన గురువైన సమర్ధ రామదాసు మాత్రం సన్యాస జీవనమే గడుపసాగాడు. ఒకరోజు ఆయన శిష్యులు భిక్షాటన చేస్తూ శివాజీ వద్దకు వెళ్తారు. శివాజీ తన రాజ్యాన్నంతటినీ దానం చేస్తున్నట్లు ఒక చీటి మీద వ్రాసి వారి జోలెలో వేస్తాడు. సర్వసంగ పరిత్యాగం చేసిన తమకు రాజ్యమెందుకని చెప్పి తిరిగి శివాజీనే దానికి అధికారిగా నియమిస్తాడు సమర్ధరామ దాసు. శివాజీ మహారాజు గురుభక్తిని, సమర్ధ రామదాసు శిష్యవాత్సల్యాన్ని చాటి చెప్పేది ఈ పాదుకా పట్టాభిషేక నాటకము. బొబ్బిలిసింహం అయిన తాండ్రపాపారాయని ఇతవృత్తంగా చేసికొని శేషాద్రి రమణకవులు వ్రాసిన "పాపారాయ నిర్యాణం" నాటకం 1915 లోనే వచ్చింది.

దాశరధి కృష్ణమాచార్యులు రచించిన మరొక చారిత్రక నాటకము "ఏకశిల" ఏకశిలా నగరం రాజధానిగా సువిశాల మైన ఆంధ్ర సామ్రాజ్యాన్ని పాలించిన కాకతీయులలో

రుద్రమదేవి ప్రసిద్ధురాలు. ఆమె భర్త వీరభద్రదేవుడు. స్త్రీ పరిపాలన నచ్చని వీరభద్రదేవుడు ఆమె పాలనను ధిక్కరించి, మాదవరాజులతో కలిసి ఓరుగల్లు మీద దండెత్తుతాడు. రుద్రమదేవి తన పరాక్రమాన్ని ప్రదర్శించి, దేవకళ్యాణం కోసం తన భర్తనే సంహరించడం ఇందలి ఇతివృత్తం. ధాశరధి వ్రాసిన మరొక నాటకం "మహాబోధి" 1956 లో స్రవంతి పత్రికలో ప్రచురింపబడింది. విశ్వశాంతి కోసం బుద్ధుడు అనుభవించిన ఆవేదన ఇందులోని ఇతివృత్తం. దాశరధి రచించిన మరొక నాటకము "గోలుకొండ" తాను ప్రేమించిన సామాన్య స్త్రీ సాంత కోసం రాజ్యత్యాగమే చేసిన నుల్తాన్ అమరగాధ ఇందులోని ఇతివృత్తము. ఈ తెలంగాణా ప్రాంతంలో వ్రాయబడక పోయినా, ఈ ప్రాంతపు వీరుని చరిత్రను ఇతివృత్తంగా తీసుకొని డా॥ పంపన సూర్యనారయణగారు వ్రాసిన "సర్దార్ పాపన్న" నాటకం 1988 లో వచ్చింది. వరంగల్ జిల్లాలోని ఖిలాషాపురంలో దుర్గాన్ని నిర్మించు కొని, గోలుకొండ నవాబును జయించి, ఏడు ఘడియలు గోలుకొండ సింహాసనమధిష్టించిన సర్వాయి పాపన్న జీవితచరిత్ర ఇందులోని ఇతివృత్తము.

సాంఘిక నాటకాలు :

సంఘంలోని వ్యక్తులను గురించి, సమస్యలను గురించి, హక్కులు, బాధ్యతలను గురించి ఒకటని కాకుండా సంఘానికి చెందిన అన్ని విషయాలను తనలో ఇముడ్చుకున్న పదం సాంఘికం. ఒక వర్గానికి చెందిన కొన్ని జీవులతో ఏర్పడేది సంఘం. ముఖ్యంగా మానవజాతి జీవితం మొత్తం సంఘంతోనే ముడిపడి ఉంది. మానవ సంఘం కొన్ని నిర్దిష్టమైన విలువలనూ, సంస్కృతినీ కలిగి వుంది. పశు పక్ష్యాదులకు లేని సాంఘిక పరమైన ఎన్నో బాధ్యతలను మనం విధగా నిర్వహించి దాని వల్ల సంఘం ద్వారా లభించే కీర్తి ప్రతిష్టలను, సాంఘిక పరమైన భద్రతను పొందుతున్నాం.

ఒద్దిరాజు సోదర కవులు " నవనాగరిక భార్య" అనే ఒక నాటకం వ్రాశారు. అందులో మహాదేవరావు అనే నాయకుడు తన భార్య శారదను తీసుకొని మద్రాసు వెళతాడు. వారిద్దరూ అక్కడ హోటల్‌కు వెళ్ళి తినటానికి ఏమున్నాయి అని అడిగినప్పుడు అక్కడి సర్వరు 150 రకాల పదార్థాల పేర్లు చెబుతాడు. ఆ రోజులలో భార్యా భార్తలు కలిసి హోటలుకు విళ్ళటమే ఒక వింత అందు వలననే కావచ్చు - దీనికి "నవనాగరిక భార్య" అని పేరు పెట్టి ఉంటారు. అదీకాక - ఒద్దిరాజు సోదరులకు చోరవిద్య తప్ప మిగిలిన చతుష్షష్టి కళలలోనూ మంచి ప్రావీణ్యం ఉన్నదట. అందువలన ఈ నాటకంలో తమ పాకశాస్త్ర పాండిత్యాన్ని ప్రదర్శించారు ఆ కవి సోదరులు ఇది కాక " మోహినీ విలాసము" (1912), "ప్రేమ వివా హము" అనే మరి రెండు నాటకాలను కూడా వ్రాశారు.

పౌరాణిక, చారిత్రక నాటక రచనలనే గాక, సమకాలీన సమస్యలను ప్రస్తావించే సాంఘిక నాటక రచనను కూడా శేషాద్రిరమణ కవులు చేపట్టారు. "సమాజం కొత్త ధోరణిలో రూపం దిద్దుకొన్నప్పుడు రంగస్థలమూ, అందుకనుగుణ మైన పరిణామం చెందాలి" అంటాడు ఫ్రాంకోయిస్ రోయిస్ అంటే సమకాలీన జన జీవనాన్ని, మానవ గమ నాన్ని నాటకం తేట తెల్లం చేయగలగాలి.

"విచిత్ర వివాహం" అనే నాటకాన్ని 1935లో శేషాద్రి రమణ కవులు రచించారు. ఆనాటి సంక్షుబిత సమాజం లోని అనేక భయానక సమస్యల ప్రాతిపదికగా ఈ నాటక రచన చేశారు పాత విలువలు హరించుకొని పోయి నాగరికత పేర కమ్ముకొచ్చిన డాంబిక కుహనా పోకడలు సమాజాన్ని ఎంతగా నిర్జీవం చేస్తాయో, మానవుల్ని ఎంతగా దిగజార్చి వేస్తాయో తెలియజెప్తుందీ నాటకం. ఒక అబ్బాయికి అమ్మాయి వేషం వేయంచి, వివాహం జరిపి, తద్వారా వేశాలు మార్చే ఒక నిత్య పెళ్ళి కొడుకును పోలీసులకు అప్పగిస్తారు. ఆ తరువాత ఆ అమ్మాయిని ఆమె ప్రేమించిన ఆ అబ్బాయికే ఇచ్చి వివాహం చేస్తారు. వితంతు వివాహాలను సమర్థిస్తూ "సుశీల", "చంద్రరేఖ" అనే మరొక రెండు నాటకాలు కూడా వ్రాశారు శేషాద్రి రమణ కవులు.

తెలంగాణ ఆధునిక మార్గ నాటకానికి నారు పోసి, నీరు పోసి, పెంచిన జిల్లా నల్లగొండ. కోదాటి లక్ష్మీనరసింహా

చార్యులును తెలంగాణ మార్గ నాటక రంగ సారధిగా, మరో ఆత్రేయగా పేర్కొనవచ్చు. నల్లగొండ జిల్లా మొత్తం మీద సముచిత స్థాయి నాటక వాతావరణాన్ని విస్పార జేసిన కళాజీవి కె.ఎల్. నరసింహారావు. వివిధ కాలమాన పరిస్థితులు, సామాజిక పరిణామాల్ని మదింపు చేస్తు తనదైన రీతిలో ఆయన రచించిన "ఆదర్శ లోకాలు, అడుగు జాడలు, కొత్తగుడి, క్రీనీడలు" నాటకాలు కొత్తతరానికి ప్రోత్సాహాన్ని అందించాయి.

చిల్లర భావ నారాయణగారు "కళాభిమాని" "దేశ ద్రోహం", "ఉప్పెన", "కామందు", "పరిణామం", "కొత్తమనిషి", "పదవులు-పెదవులు", అనే నాటకాలను వ్రాశారు ఎ.ఆర్.కృష్ణ "అరగంటలో అదృష్టం", ఎక్కడికి, కల్లోలం, దేశం కోసం చేసిన నేరం నాటకాలను వ్రాశారు. భాగి, నారణయమూర్తిగారు పరీక్ష చదువు, డాక్టరు యజ్ఞం అనే రెండు ఉత్తమ నాటకాలు రచించారు.

సాహిత్య ప్రక్రియలన్నింటిలోను నాటకానికి ప్రముఖ స్థానం ఉంది. అది దృశ్య కావ్యం. దేశ జనాభాలో అధిక శాతం నిరక్షరాస్యులుగా ఉన్న మన భారతదేశంలో నాటకం ప్రజాజీవితాన్ని ఎక్కువగా ప్రభావితం చేయ గలదు. ప్రజా చైతన్యాన్ని కలిగించగలదు. ఒక వైపు గాంధీజీ స్వాతంత్రోద్యమం, మరోవైపు ఆంధ్ర రాష్ట్ర ఉ ద్యమం, ఇంకోవైపు తెలంగాణా పొరాటం వీటి నేపధ్యంతో నాటి నాటకాలు వచ్చాయి. తెలంగాణ పోరాటం గొప్ప స్ఫూర్తి గల ఉద్యమం. ఆ ప్రజా ఉద్యమం నాటకాన్ని అనేక రాకాలుగా చైతన్యవంతం చేసి ప్రజావాహినిని ముందుకు నడిపింది.

1943లో ప్రజానాట్య మండలి స్థాపించబడింది. మండలి అభ్యుదయకర పోకడలను బలపరుస్తుంది. ఈ మండలియే ప్రజా నాట్య మండలిగా అవతరించింది. సమాజ స్వరూపాన్ని మార్చగల ప్రజాకళా రూపాలను ప్రజా నాట్య మండలి, ప్రజలకు అందించింది.

ప్రజా నాట్యమండలి ప్రదర్శించిన మూడవ నాటకం "మా భూమి" . "మాభూమి" నాటక రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి, భాస్కరరావు. ఈ నాటకాన్ని 128 దళాలు, 980 ప్రదర్శనలు ఇచ్చాయి.ప్రజా నాట్య మండలి వారు "మాభూమి" నాటకాన్ని బొంబాయి, పూనా, షోలాపూర్ మొదలైన పెద్ద పెద్ద పట్టణాలతోపాటు పల్లెల్లో కూడా ప్రదర్శించారు. 1947 లో ఇది రచింపబడి నది. తెలంగాణ పోరాటానికి సంబంధించిన వెట్టి, అక్రమ వసూళ్ళు, లెవీ, స్త్రీలపై పీడన మొదలైన అన్ని సమస్యలు దీనిలో చర్చింపబడ్డాయి. తెలంగాణ ప్రజల జీవన సమస్య అయిన భూమి సమస్యను ఈ మాభూమి నాటకం సమగ్రంగా చిత్రించింది. వైజ్ఞానిక ఉద్యమంగా ప్రారంభ మైన ఈ తెలంగాణ విమోచనోద్యమం, పోరాటంగా పర్యవసించింది. జనం సంఘటితమవుతూ ఉద్యమాన్ని ముందుకు నడిపారు. తొలిదశలో ఇది సంస్కరణోద్యమం గానే నడిచింది. తెలంగాణ ఆర్థిక, సాంఘిక, రాజకీయ వ్యవస్థను ప్రతి ఫలిస్తూ తెలంగాణ పోరాట చరిత్రకు సాహిత్య కళారూపాలుగా వచ్చిన ఈ నాటకాలు, నాటిక లలో నాటకాలను

1) తెలంగాణ పోరాట ప్రతినిధి నాటకం (మా భూమి)
2) తెలంగాణ దేశీయ వాతావరణం లోపించిన నాటకం (పోతు గడ్డ)
3) పోరాట ఆశయాల్ని ఉజ్వలంగా చిత్రిస్తూ వచ్చిన నాటకం (గెరిల్లా) గా వర్గీకరించవచ్చు

తిరునగరి రామంజనేయులు గారు తెలంగాణ ఉద్యమాన్ని గురించి తెలంగాణ, వీర తెలంగాణ నాటకాలు రచించారు. అయితే వీరు తెలంగాణేతరులు అయినప్పటికీ తెలంగాణతో మమేకమై తెలంగాణ సామాజిక జీవితాన్ని ప్రతిబింబించిన నాటకాలు వ్రాసిన తెలంగాణా రచయితలుగానే భావించాలి.

చొల్లేటి నృసింహారామశర్మ "భిషగ్విజయం" నాటకం శర్మగారికి విశేషఖ్యాతిని తెచ్చిపెట్టింది దానితో ఉత్తే జితుడై "చ్యవన ప్రాశ" అనే నాటకాన్ని వ్రాశారు. ఈ నాటకం కూడా వైద్య శాస్త్రానికి సంబందించినదే. జటిల మైన ఆయుర్వేద తాత్విక విషయాలు శర్మగారి భావనలో విశిష్టమైన పాత్రలుగా మలచబడ్డాయి. "భిషగ్విజయం" నాటకమయినప్పటికీ ఈ నాటకంలోని పాత్రలన్నీ మాన వుని పీడించే విభిన్న వ్యాధులు. అంతేకాక ఆయుర్వేద శాస్త్రంలోని అష్టాంగాల విషయాలనేకములు ఈ

నాటకంలో వివరించాలనే రచయిత ప్రధాన ఉద్దేశ్యం. ఈ నాటకంలో వ్యాధులపై వైద్యడు సాధించిన విజయాన్ని సహేతుకంగా రూపకల్పన చేసి రచయిత ఈ నాటకానికి భిషగ్విజయమనెడి సార్థకమైన నామకరణం చేశారు. వ్యాధుల్ని పాత్రలుగా రూపొందించగమే కాక, వైద్య శాస్త్రంలోని ఎన్నో నిగూఢ విషయాల్ని కూడ ఇందులో ఉటంకించడం జరిగింది. భిషక్కు అంటే వారణాసి నివాసి ధన్వంతరి స్వరూపుడైన చికిత్సకుడు అని అర్థం. చికిత్సాచార్యుడు ఈ నాటకంలో మానవ కళ్యాణార్థమై, వ్యాధుల్ని రూపుమాపి తన ఆచార్యత్వాన్ని సార్థకం చేసుకుంటాడు. కాబట్టి ఈ నాటకానికి భిషగ్విజయము అని పేరు పెట్టడం ఔచిత్యంగా ఉంది. వ్యాధుల్ని పాత్రలుగా ప్రయోగించడం వినూత్నమైన ప్రయోగం అనే చెప్పాలి. "ఒక రూపాయి" అనే నాటకాన్ని రచయిత వనం మదుసూదన్ డబ్బు విలువను, ఆర్థిక భద్రతను వ్యక్తి, సమాజ పరంగా తెలియజేస్తూ సామాజిక ఇతివృత్తం నేపద్యంతో రసవత్తరంగా తీర్చిదిద్దారు. సమాజంలో "డబ్బులేని వాడు డుబ్బుకు కొరగాడు" అన్ని మాటను రచయిత ఈ నాటకం ద్వారా బుజువు చేసినట్లు మనకనిపిస్తుంది.

శ్రమనేది చేయకపోతే మనిషి జీవితం చెల్లని రూపాయే అవుతుందని రచయిత తెలియచేశారు. రూపాయి సంపాదించాలంటే ఎంతగా కష్టపడాలి, ఆ కష్టపడిన రూపాయి ఎందుకంత తృప్తినిస్తుంది. మరే విధంగా సంపాదించినా అదే రూపాయి మానసికంగా వ్యధకు గురిచేస్తుంది అనే విషయాలను ప్రధానంగా తీసుకుని సన్నివేశాలను రూప కల్పన చేసి దాని కనుగుణంగా పాత్రలను ప్రవేశపెట్టి రచయిత ఈ నాటకానికి పరిపూర్ణత్వాన్ని తీసుకొచ్చారు. కేవలం ఆర్థికాభివృద్ధి, మానసిక వికాసానికి, మానవజాతి అభ్యుదయానికి పరిపూర్ణ విజయం కాదని, కేవలం మానవ జీవిత గమనంలో ఒక పార్శ్వమని రచయిత ఈ నాటకం ద్వారా తెలియజేసినట్లు అనిపిస్తుంది.

దేశ ఆర్థిక పురోభివృద్ధికి దేశంలో ఉండే వాళ్ళందరూ కష్టపడాలని, కష్టపడి, చెమటొడ్చి సంపాదించిన రూపాయే తృప్తిని, ఆనందాన్ని ఇస్తుందనే సందేశాన్ని రచయిత ఈ నాటకంలో ప్రధాన సందేశంగా తెలియజేసినట్లు స్పష్టమవుతుంది.

మనిషి అంతరాంతరాల్లో ఉన్న భయం దాన్ని అంటి పెట్టుకుని ఉన్న లోభం ఏ విధంగా అతని జీవితంపై ప్రభావం చూపుతుందో తెలియజేస్తూ అరిషడ్వర్గాలే మనిషిని వెంటాడే నీడలని, వాటిని తప్పించుకుంటే మనిషి మహా మనిషి అవుతాడని "వెంటాడే నీడలు" ద్వారా రచయిత డా॥ పి.వి.రమణ బుజువు చేశారు. "అకురాలిన వసంతం" రమణగారు రచించిన మరో ఉత్తమ నాటకం.

ఉపయుక్త గ్రంథాలు :

1) తెలుగులో చారిత్రక నాటకాలు (మొదటి భాగం)- డా॥ పి. వెంకట రామశాస్త్రి, జాతీయ సాహిత్య పరిషత్ ప్రచురణ-నారాయణగూడ, హైదరాబాద్-జులై, 2005.
2) తెలుగు సాంఘిక నాటకం - పరిణామ వికాసం- డా॥ పి.వి. రమణ వెంకట రమణ బ్రదర్స్-పబ్లిషర్స్ బుక్ సెల్లర్స్-హైదరాబాద్, తెనాలి, వరంగల్ -1995.
3) తెలంగాణ-తెలుగు మాగాణం-డా॥ గుమ్మనగారి బాలశ్రీనివాస మూర్తి జీడిమెట్ల (గ్రామం) సికింద్రాబాద్ - 55
4) తెలంగాణ పోరాటం - నాటక చైతన్యం (వ్యాసం) డా॥ బి.ఎన్. కామేశ్వరి "సత్కృతి" గన్నమరాజు గిరిజా మనోహర్ బాబుషష్ఠిపూర్తి అభినందన సంచిక, షష్ఠిపూర్తి అభినందన సమితి-హనుమకొండ-జనవరి, 2012.
5) ఆంధ్ర వాఙ్మయ చరిత్రము డా॥ దివాకర్ల వేంకటావధాని.
6) తెలుగు నాటక వికాసము - డా॥ పి.యస్.ఆర్. అప్పారావు.
7) ఆంధ్ర నాటక రంగ వికాసం- మిక్కిలినేని రాధకృష్ణమూర్తి.
8) వ్యాసలహరి - ఆచార్య హరి శివకుమార్ - శ్రీకృష్ణ ప్రచురణలు వరంగల్ -2001.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గురజాడ డైరీలు - భాషా విశేషాలు

- డా॥. శిల్ప ఈడ్పుగంటి, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ.

తెలుగు సాహిత్యంలో వ్యావహారిక భాషకు పట్టం కట్టిన మహనీయుడు గురజాడ వేంకట అప్పారావుగారు. ఈయన 1862 సెప్టెంబర్ 21 తేదీన విశాఖజిల్లా యల మంచిలి తాలుకాలోని రాయవరం గ్రామంలో జన్మించారు. చీపురపల్లిలో ప్రాథమిక విద్యను అభ్యసించారు. విజయనగరం కళాశాలలో పట్టభద్రుడై అనంతరం అదే కళాశాలలో కొంతకాలం ఉపన్యాసకుడుగా పనిచేశారు. ఆ సమయంలో విజయనగర సామ్రాజ్య ప్రభువైన ఆనంద గజపతి సంస్థానంలో ప్రాచీన లిపి పరిశీలకుడిగా వ్యవహరిస్తూ తెలుగు భాషా స్వరూపాన్ని బహుముఖంగా పరిశీలించి పరిశోధించి తన రచనా పద్ధతికి అనుకూలంగా తెలుగు పలుకుబడిని మలుచుకున్నారు. ఇతర భాషలకు తీసిపోని శక్తివంతమైన సంభాషణలు తెలుగు వాడుక భాషలో కూడా రచించడం సాధ్యమని నిరూపించిన వారిలో అగ్రగణ్యులు.

డైరీ అనే పదం డయారియం అనే లాటిన్ శబ్దం నుండి పుట్టిన ఆంగ్లపదం. ఈ పదాన్నే తెలుగులో కూడా పిలుస్తున్నాం. దినచర్యను తెలిపేది అనే అర్థంలో వాడుతున్నాం. రోజువారీ కార్యక్రమాల సమూహం అని చెప్పవచ్చు. ప్రతిరోజు చూసిన, చేసిన, వినిన, అనుభవించిన సంఘటనల సమాహారాన్ని లిఖిత రూపంగా చేయడం. ఇది రోజునే కానవసరం లేదు. అప్పుడప్పుడు కూడా కావచ్చు. ఈ డైరీల వలన డైరీ రాసిన వ్యక్తి సంపూర్ణ జీవితాన్ని మనం తెలుసుకోవచ్చు. అది ఏకాలంలో అయినా సరే. అంతేగాకుండా ఆనాటి సాంఘిక, రాజకీయ, ఆర్థికపరమైన విషయాలను కూడా తెలుసుకోవచ్చు. ఇటువంటి విషయాలు ఒక వ్యక్తి రచనల ద్వారా కేవలం కొంతవరకు మాత్రమే తెలుసుకోగలుగుతాం. కానీ వారి సంపూర్ణ జీవితాన్ని తెలుసుకోలేము. అందుచే గురజాడ వారి వ్యక్తిగత జీవితం, ఆనాటి పరిస్థితులు, సాహిత్యం భాష పై వారు చేసిన కృషి మొదలైన విషయాల గూర్చి తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో వారి డైరీల పరిశీలన గూర్చి ప్రస్తావిస్తున్నాను. అందులోని భాషావిశేషాలను ఈ వ్యాసంలో పేర్కొంటున్నాను.

డైరీలలోని ముఖ్యాంశాలు :

1889 - 1915 వరకు గురజాడవారు రాసుకున్న డైరీలు సాహిత్యం పట్ల, భాష పట్ల సమకాలీన సమాజం పట్ల వారి అభిప్రాయాల్ని, వ్యక్తిత్వ వికాసాన్ని వ్యక్తం చేస్తున్నాయి. సాహిత్యం సామాజిక ప్రయోజనాలకు ఉపయోగపడాలనేవారు. జనవ్యవహారంలో రచనలు ఉండాలనేవారు. సామాన్యులు మాట్లాడుకునే భాషలోనే రచనలు రాయాలని కోరినవారు. ఎప్పటికప్పుడు నవీనతను అశించేవారు.

వ్యావహారిక భాషోద్యమం :

"నాది ప్రజల ఉద్యమం దానిని ఎవరిని సంతోషపెట్టడానికైనా వదులుకోలేను" అని గురజాడవారు డైరీలలో రాసుకున్నట్లుగా తెలుస్తుంది. (సూర్యారావు, అవసరాల. 1954 : 223) వ్యావహారిక భాషా వ్యాప్తి కై ఆంధ్ర సారస్వత పరిషత్ స్థాపన జరిగింది. దానికి మూలస్తంబంగా నిలిచారు. ఉన్నత పాఠశాల బోధనా సంస్కరణలకు స్థాపించిన సంస్థలలో ప్రధాన సభ్యులుగా ఉన్నారు. వ్యావహారిక భాషలో రచనలు చేయడం తప్పుగానూ, చేతగానితనంగానూ భావించే ఆ రోజులలో ఆయన ప్రజలందరికీ అర్థమయ్యే జీవభాషలో రచనలు చేశారు. తెలుగు సాహిత్యంలో వాడుక భాషా ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యులు. గిడుగు రామమూర్తి పంతులు గారితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు.

భాష అనేకనేక కారణాల వల్ల వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా మార్పులకు లోనవుతూ ఉంటుంది. మార్పులకు లోనుగాని రూపాలు కొన్ని ప్రాంతాలలో

అలాగే మిగిలి ఉంటాయి. ఒకే అర్థాన్నిచ్చే వేర్వేరు పదాలు వివిధ ప్రాంతాలలో ప్రాచుర్యంలో ఉంటాయి. అందు వల్ల ఏ పదం వాడినా వారినీ మనం సంస్కారహీనులనీ వారి భాషని వెక్కిరించాల్సిన పనిలేదు. నాటక ప్రక్రియ లోనూ, కవితా వ్యాసంగంలోనూ వ్యావహారిక భాషకు పునాది వేసిన వ్యక్తి. ఆ రోజులలో ఉండే దురాచారాలు కన్యాశుల్కం, బాల్య వివాహాలు, కులమత వర్గాల రూపుమాపు నిరక్ష్యరాస్యత మొదలైన వాటిపై తన రచనల ద్వారా పోరాటం సాగించారు. తన రచనల ప్రయోజనాన్ని సామాన్య ప్రజలు సైతం అర్థం చేసుకోవాలని వాడుక భాషను ఉపయోగించారు. తానేకాదు అందరు రచ యితలు వాడుకభాషలో రచించాలని కోరుకున్నవారు. వాడుకభాషను వ్యావహారిక ప్రమాణభాషగా చేసి ఉద్యమం నెలకొల్పారు. అయితే ఈ ప్రభావం సమ కాలీనుల పైన తక్కువగాను తర్వాత తరాల మీద ఎక్కువ గాను కనిపిస్తుంది. గురజాడవారు తన సమకాలీనులతో పాటుగా రచనలు చేశారు. మొదట్లో ఆనాటి పాత పద్ధతులు, విలువలతోనే రచనలు చేశారు. కొంతకాలం తర్వాత రచనా పద్ధతిలో పరిపూర్ణత సాధించి పాత పద్ధతులకు స్వస్తి చెప్పి కొత్త విలువలతో నవతరానికి ఉపయోగపడే ఆలోచనలతో రచనలు చేయడం మొదలు పెట్టారు. రచనలలో నవ్యతను కోరుకున్నారు. ఆధునిక తెలుగు సాహిత్యానికి నూతన ఒరవడులు దిద్దారు. గుర జాడ ఆధునికత భావంలో హేతువాద దృక్పథం, మానవతావాద దృక్పథం, శాస్త్రీయ దృక్పథం మూడు కనిపిస్తాయి. అయితే ఆ రోజులలో ఇంతటి ఆధునిక భావాలను చెప్పిన వ్యక్తి మాత్రం గురజాడే. మానవతా వాదం అనేది ఒక జీవన దృక్పథం. నిత్యనూతనంగా ఉండేది. స్వేచ్ఛను కలిగి ఉండటం. సత్యం, జ్ఞానం, నీతిగా ఉండటం, సహనంతో ఉండటం, మంచిచెడులను విశ్లేషించగలడం, స్వార్థం లేని ప్రేమ, మొదలైన వాటిని గురజాడ తన రచనలలో మానవతావాదపు విలువలుగా చిత్రీకరించారు.

రచనలలో ఆధునికత :

నవ్యాంధ్ర సాహిత్యం గురజాడ రచనలలో స్పష్టంగా కనిపిస్తుంది. సాహిత్య ప్రక్రియలలో ముందుగా నాటక రచనను చేపట్టడమేగాక సమకాలీన నాటక ప్రదర్శన రీతులను కూడా సునిశితంగా విమర్శించారు. పటిష్టమైన నాటకీయ సంభాషణలతో ఆంధ్రనాటక పురోగమనానికి దారితీసిన నాటకం కన్యాశుల్కం. ఈ నాటకంలో చూపిం చిన సంభాషణలు నేడు నిత్య జీవితంలో కనిపిస్తున్నాయి. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆధునిక రీతిలో ఆనాడే రచనలు చేశారు. ఆ రోజులలో బాల్య వితంతువులు, వేశ్యలు, సంఘ దురాచారాల వల్ల ఎంతో బాధపడేవారు. వారి జీవితాల్నే నాటకంగా చిత్రించారు. అంతేగాకుండా వ్యావహారిక భాషా ప్రయోజనం, సంఘసంస్కరణ, సమ కాలీన పండితుల ధోరణుల గూర్చి *కన్యాశుల్కం* ద్వితీయ ముద్రణ పీఠికలో 1909 మే నెలలో కూలంకషంగా చర్చిం చారు. వాస్తవికతకు, సాంఘిక జీవన చిత్రణకు, మాన వీయ విలువలకు, అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారు. సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపడానికి రచించిన నాటకం కన్యాశుల్కం. ఇందులోని ప్రతిపాత్ర ఈనాటికి సజీవంగా సమాజంలోని వ్యక్తులకు యదా ర్థాలుగా నిలిచిఉన్నాయి. అలాగే గురజాడ వారు రాసిన కథానికలు దిద్దుబాటు, మాటామంతి, పెద్దమసీదు, నీపేరేమిటి? సంస్కర్త హృదయం, మెటిల్డా మొదలైనవి ఆనాటి సామాజిక వాస్తవ పరిస్థితులకు ప్రతిబింబంగా ఉండి సజీవంగా నేటికీ దర్శనమిస్తాయి. కన్యక, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, ముత్యాలసరాలు వంటి దేశభక్తి గేయాలు, సారంగధర మొదలైన కవితా ఖండికలు, కొండుభట్టీయం రచనలు ఆయనలోని దేశభక్తిని, సంఘసేవా దృష్టిని, సాహిత్య ప్రతిభని, ఆధునిక ధోరణిని కనబరుస్తున్నాయి.

భాషా విశేషాలు :

గురజాడ వారు ప్రత్యేకంగా భాషపై రచనలు చేయక పోవచ్చుగానీ భాషపై వారు చేసిన కృషి మాత్రం చెప్పుకో దగినది. గొప్ప భాషా పరిశోధకుడు. వీరు భాష పై చేసిన

కృషి రచన రూపం దాల్చితే భాషాశాస్త్రంలో ఒక మంచి రచనను మనం చూసి ఉండేవాళ్ళం. ఇందుకు ఉదాహరణగా గురజాడవారు వారి డైరీలలో రాసుకున్న భాషాంశాలను కొన్నింటిని ఇక్కడ ప్రస్తావిస్తున్నాను.

1. భాషా పరిశోధనలో భాగంగా ఉచ్చారణ లేఖనాల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచినట్లు తెలుస్తుంది. తెలుగులో మాట్లాడుతున్నప్పుడు తమిళుల ఉచ్చారణ పదాలలో కలిగే మార్పును గుర్తించారు.

   ఉదాహరణ - ఉండాది, పూడుస్తాడు, బెసి అయింది, వెధవ కొడుకు, తీస్తిని Bought, అద (అదిగా), యక్కడనో (కో), సామి (అయ్యా).

2. ఉచ్చరించేటప్పుడు పదంలోని మొదటి అక్షరం మీద ఊనిక హెచ్చుగా ఉంటుంది.

   ఉదాహరణ - రెండు మనిషి, బిల్లు యత్తు, చేస్తిని, వెనుకుంటమూ, ఏమిదండుగ, కత్తిదార పోసినాడు (Last mislaid)

3. తమిళదేశం సంగీతంలో తెలుగుదేశం కంటే మిన్న అయినప్పటికీ తమిళులు పాడే పాటలన్నీ తెలుగు కృతులే అయి ఉండనేల? దీనికి కారణమేమిటో అని గురజాడవారు ప్రశ్నించుకున్నారు? చాలా మందిని అడిగారు.

   తమిళభాష కంటే తెలుగుభాష ఎక్కువ సంగీతమయంగానూ, మధురంగానూ ఉండటమే ఇందుకు కారణమని మిత్రులు అన్నారు. కాని గురజాడవారు దీన్ని అంగీకరించలేకపోయారు. దీనికి బలవత్తరమైన కారణాలేవో ఉండి తీరాలి. ఒకదేశం తన రహదారిని వదిలి మాతృభాషను త్యజించి అన్యభషను ఎందుకు స్వీకరిస్తుందో సరియైన సమాధానం గ్రహించాలి అని అనుకున్నారు.

   ఎన్నెన్నో పుస్తకాలు చదివారు. గ్రంథాలయాలకు తిరిగారు. చివరకు సమాధానం తెలుసుకున్నారు. ఆనాటి దక్షిణ దేశ స్థితిగతులే ఇందుకు కారణం అని గ్రహించారు. అప్పుడు దక్షిణ దేశాన్ని పరిపాలించిన పాలకులు తెలుగువారు (మధుర నాయక రాజులు) కంచిని ప్రధాన నగరంగా చేసుకున్న చోళ చాళుక్యులు, విజయనగర రాజులు మొదలైనవారు.

4. తెలుగు అజంత భాష, అచ్చుల ఉచ్చారణము హెచ్చు. ఎటువంటి పరిమితులు లేకుండా తెలుగు సంస్కృత భాషాపదాలను స్వీకరిస్తుంది. తమిళ భాషలో కంఠ్యములు మిక్కుటము 'ర' తరచూ వినిపిస్తూ ఉంటుంది. 'ర,ళ,డ' లకు ప్రాచుర్యం అధికం. సంయుక్తాక్షరములు కూడా తరచు వినిపిస్తూనే ఉంటాయి. చాలా శబ్దాలు హలంతములు.

5. ఆంగ్లంలో ఎన్నో లాటిను భాషాపదాలు ప్రయుక్తమవుతుండేవి. లాటిను క్రియా విభక్తులను విడిచిపెట్టి ఆ పదాలను ఆంగ్లంలో వాడుతూ ఉండడం కనిపిస్తుంది. ఆంగ్ల క్రియా విభక్తులు అవసరం కాదనుకునేవారు. క్వారల్ - లాటిన్ పదం. డెబైల్ అనే పదం వాడుకలో లేదు. డెబిలిటీ అనే శబ్దం ఉంది. డెబిలిటేట్ క్రియాపదం.

6. 'ద్రవిడ భాషా శబ్దశాస్త్రమును గూర్చి గురజాడవారి వద్ద తెలుసుకోమని కెల్లెటుగారు ఒక విద్యార్థితో అన్నట్లుగా డైరీలలో ఉంది. భాషలు ఏవిధంగా మార్పు చెందుతున్నవి, దూరదూరంగా నున్న ప్రదేశాలలో భాషలు ఏకకాలమున మారుటకున్నూ కొన్ని కొన్ని ప్రాంతాలలో ఒకేరీతిని మారుటకున్నూ, మరికొన్ని చోట్ల ఈ మార్పు అనేది వేరువేరుగా ఉండుటకున్నూ కారణమేమయి ఉండును?' మూలద్రావిడ భాష దక్షిణాన తమిళంగాను ఉత్తరాన తెలుగుగాను ఏవిధంగా మారింది? తమిళ భాష మూలద్రావిడ భాషకు చాలా సన్నిహితంగా ఉన్నదనీ, అందు గొప్ప సాహిత్యం కలదనీ బర్నలు దొర అన్నట్లుగా పేర్కొన్నారు. తమిళభాషలో గొప్ప సాహిత్యం కలదని చెప్పినంత మాత్రాన అది అతి ప్రాచీన భాష అని చెప్పడానికి వీలులేదు. అర్వాచీన సోదర సాహిత్యం కంటే ప్రాచీన సాహిత్యం పాత

భాషారూపాలను, పదాలను ఎక్కువగా నిక్షేపించు కుంటుందనడంలో సందేహం లేదు. కానీ తమిళ సాహిత్యం కంటే అత్యంత ప్రాచీనమైనదని గట్టిగా చెప్పలేము అని గురజాడవారు ఆయన మాటలలో రాసుకున్నారు.

7. భాషలు మారు విధానాన్ని గూర్చి కిందివిధంగా రాసుకున్నారు. 'కొన్ని కొన్ని ప్రదేశాలలోని ప్రజలు కొన్ని కొన్ని ధ్వనులు పలికేటప్పుడు వారి ఉచ్చార ణాంగాలైన తాల్వాద్యవయవాలను బట్టి భాషా పదాలు మారుతూ ఉంటాయి'. అలాగే ప్రజల అలవాట్లు, ఆచార వ్యవహారాలు, మతం, వారి పాటలు, సంగీతం, సాహిత్యం మొదలైనవి భాష లపై తమ ప్రభావాన్ని స్పష్టంగా చూపుతున్నాయి. ఈవిధంగానే ఇరుగు పొరుగు ప్రదేశాలలో ఉన్న భాషలు కూడా.
8. ఒక భాషా కుటుంబంలో అనేక రూపాంతరిత పదాలు, ఒకే జాతిభాషలో పలు రూపాంతరములు కనిపిస్తాయి. బోసందు అనే పదం యలమంచిల ప్రాంతంలో వాడుకలో ఉంది. అంటే భూసంధి కాబోలు అని రాసుకున్నారు.
9. ఒక గ్రంథంలో వాక్య సమూశ్చయం గూర్చి ఏర్పడిన వివాదం గూర్చి రాశారు. దానిమీద రాజావారు గంటల తరబడి వ్యాకరణ విశేషాలను గూర్చి ప్రసం గించారు. మహారాజావారి వ్యాకరణ పరిజ్ఞానం అపారం అని డైరీలలో పేర్కొన్నారు. వీరిమధ్య సాహిత్యపరమైన చర్చలు నిత్యం జరుగుతుండేవి.
10. క్లాసికల్ కృతులు, పాపులర్ కృతులు (సామాన్య కావ్యాలు) గూర్చి రాశారు. క్లాసికల్ కృతులు సాధా రణంగా పద్యాలలో రాయబడినవి. వీటికి శబ్దాడం బరం ఎక్కువ. కానీ పద్యపాదాలలో అభిరుచి కలిగించే గుణ, సౌకుమార్యం ఉందనడానికి సందేహం లేదు. పాపులర్ కృతులు పాశ్చాత్య సాహిత్యంలోని కథాగేయాల వలె ఇవి జన బాహు ళ్యానికి పరిచితమన శైలిలో రాయబడినవి.
11. చాలా పద్యాలలో ముఖ్యంగా ఒకే ఒక భావం పదేపదే మూడు నాలుగు సార్లు ఆవృతమవుతూ ఉంటుంది. భావం ఒకటే. కొద్దిగా పదాలు మాత్రం తేడా. ఇవి తెలుగు భాష నేర్చుకుందామనుకునే విదేశీయుడికైతే బాగా ఉపయోగపడతాయి. అతనికి అమరకోశం అక్కరలేదని పేర్కొన్నారు.
12. పదాడంబరం లేని ద్విపదకావ్యాలు విదేశీయుని అభిరుచులకు సరితూగగలవు. ఇవి సహజంగానూ, లలితంగానూ ఉంటాయి. ఇవి పండితుల దృష్టిలో చాలా తక్కువ. 13. జానపద గేయాలలో శబ్దసౌష్టవం లేకపోయినా, కవితాశిల్పం లేకపోలేదు. విదేశీయు లను ఆకర్షిస్తాయి.
14. ప్రత్యేకమైన ఒక విధమగు సంగీతం వీరకథలలో సహజం. బొబ్బిలికథ (రంగారావు చరిత్ర), నాగమ్మ కథ మొదలైనవి. ఆ నోటా ఆనోటా ప్రచారంలోనికి వచ్చి జనుల వల్ల పదిలపరచబడ్డాయి. కథలు దేశం నలుమూలల బహుళవ్యాప్తి చెందాయి.
15. సంధి వ్యావహారిక భాషలో గల ఉచ్చారణకు సన్ని హితంగా ఉండేటట్లు చేద్దామనే ప్రయత్నం కనిపించదు. సంధికార్యములు భాషలో స్వత స్సిద్ధంగా ఏర్పడినవే తప్ప, అవి కృతకమైనవి మాత్రం కాదు. సంధికి సంబంధించిన చర్చలు చాలామందితో చేశారు. వారివారి అభిప్రాయాలను రాశారు.
16. భాషా పరిశోధనలో చారిత్రక దృష్టి యొక్క ఆవశ్య కతను గుర్తించారు. భాషా పరిణామం పైన ఆధారా లతో తర్కబద్ధంగా వివరించిన వ్యాసాలు సంద ర్భాలు అనేకం ఉన్నాయి. ద్రావిడ భాషలను, తెలుగు భాషా పరిణామాన్ని, వచన రచన పరిణా మాన్ని, వాడుకభాషల ప్రాశస్త్యాన్ని చారిత్రక దృష్టితో పరిశీలించారు. మూలభాష స్వరూప స్వభావాలు, దాని పరిణామం వంటి వాటిని కూడా చారిత్రక దృష్టితో పరిశీలించి వాస్తవ పరిస్థితులను కనుగొనా లని అశించిన వ్యక్తి.

17. ప్రపంచ సాహిత్య, విజ్ఞానాలను తెలుసుకోవడానికి, భారతీయ భాషా, సాహిత్య సంస్కృతులను ప్రపంచానికి అందజేయడానికి ఇంగ్లీషు ఒక మాధ్యమంగా రూపొందుతున్న విషయాన్ని గుర్తించమంటారు. ఇంగ్లీషులో రచన చేసే ప్రయత్నం హర్షణీయం కాకపోయినా అభ్యంతరకరం కాదని అంటారు. భారతదేశం పట్ల ఆసక్తి ఉన్న పాశ్చాత్యులకు మనదేశ గతానికి, వర్తమానానికీ సంబంధించిన జాతీయ జీవితాన్ని తెలుసుకోవాలనే కోరిక ఉంటుందని, మన జీవితంలోని గొప్ప సంఘటనలను అన్యదేశీయులకు చూపుతూ ఆంగ్లభాషలో రచనలు సాగించే భారతీయులు తమ మాతృదేశానికి అపారమైన సేవ చేసినవారవుతారని గురజాడవారి అభిప్రాయం. భిన్న భాషా సాహిత్యాల తులనాత్మక పరిశీలన వలన ఆయనకు నిర్దిష్టమైన నమకాలిక సాహిత్య దృక్పథం అలవడిందని చెప్పవచ్చు.

ముగింపు :

తెలుగు భాషా సాహిత్యంలో దాదాపు అర్ధశతాబ్దం పాటు కృషి చేశారు. తను నిత్య జీవితంలో చూసినవి, విన్నవి, అనుభవించినవి ఇలా ఎన్నెన్నో విషయాలను రచనలలో కనబరిచారు. ఈ రచనలు సహజత్వానికి, వాస్తవికతకు అద్దం పట్టాయి. ఈనాటికీ ప్రజల మన్ననలు పొందుతున్నాయి. ఈయన సాహిత్య కృషిలో కొన్ని దేశభక్తి గేయాలుగానూ, కవితా ఖండికలుగానూ, కథానికలుగానూ, నాటకాలుగానూ పుస్తకరూపం దాల్చినవి.

కానీ పుస్తకరూపం లేని భాషాపరిశోధనలు, విమర్శనా దృష్టి, చారిత్రక పరిశోధనలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. కావున సాహిత్యంలో గురజాడవారి స్థానం అన్ని కోణాల లోనూ కనిపిస్తుంది. కవిగానూ, నాటక కర్తగానూ, విమర్శ కుడుగానూ, భాషా పరిశోధకుడుగానూ, చరిత్రకారుడు గానూ, దేశభక్తుడుగానూ చెప్పుకోదగిన గొప్ప రచయిత.

ఉపయుక్త గ్రంథసూచి :

1. సూర్యారావు, అవసరాల. నవంబరు, 1954. మహాకవి డైరీలు (ఆంగ్లమునకు తెలుగు). విశాలాంధ్ర ప్రచురణలు : విజయవాడ.



BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రాచీన సాహిత్యంలో తెలుగు

– జి. శ్రీమతి, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ (ఓరియంటల్), ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

"నిఆంధ్రక్ణా : కృష్ణాగోదావర్యో : మధ్యే విద్యమానో దేశ :" అని వ్యాసుడు మహాభారతంలో చెప్పాడు. సభా పర్వంలో సహాదేవుని దిగ్విజయ యాత్రా సందర్భంలో చెప్పిన మాట ఇది. అంటే సంస్కృత మహాభారత కాలం నాటికి కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలను మినహాయిస్తే నేటి తెలంగాణే అనాడు ఆంధ్ర దేశంగా పిలువబడిందని తెలుస్తుంది.

తెలుగు ప్రజలు నర్మదా నది నుంచి వైన్ గంగా వరకు గల ప్రాంతంలో నివసించేవారు. చాలావరకు అటవికు లని మహాభారత సభా పర్వంలో, అశ్మక రాజ్యాన్ని ఆదిపర్వం పేర్కొన్నాయి.ఇక్కడ పేర్కొన్న ప్రాంతాల్లో తెలంగాణ ప్రాంతం ఉన్నది. అస్మక రాజ్యం తెలంగాణ ప్రాంతమే.

ఈ తెలంగాణ పదం ఎప్పుడు, ఎక్కడి నుండి వచ్చింది. ఎలా మార్పు చెంది. తెలంగాణ ఎలా అయ్యింది. కొందరి పరిశోధనల వలన మనకు తెలు స్తుంది. శాసనాల శాస్త్రిగా పిలువబడే బి.ఎన్. శాస్త్రిగారు ఎన్నో శాలనాలను పరిశోధించి పరిష్కరించి మనకు మన చరిత్రను తెలియజేశారు. రమణ శేషాద్రి కవులు కూడా ప్రాంత : స్మరణీయులు.

"తెలంగాణ" :

వాయుపురాణంలో మధ్యదేశంలోని జానపదాలలో ఒకదానిగా "తిలింగుల" జనపదం చెప్పబడింది.

"అర్ధపాశ్చ తిలింగాశ్చ మగధాశ్చ వృకైసహ
మధ్యదేశా జనపదా : ప్రాయశోమీ ప్రకీర్తిత్ణా :"
అని చెప్పబడింది.

తిలింగ శబ్దాన్ని పరబ్రహ్మ శాస్త్రిగారు తెలింగగా పేర్కొన్నారు. తెలింగులు పాలించిన ప్రాంతాన్ని తెలం గాణగా పిలిచారని ప్రస్తుత తెలంగాణ తొలి ఆంధ్ర దేశం అన్నారు. తిలింగ అంటే గోదావరికి, తెలివాహ నదికి, తిలింగ పదానికి సంబంధం ఉందని సంగన భట్ల నరసయ్య అన్నారు.

తెలివాహ నది గమించే ప్రాంతం తెలంగాణ > తెలం గాణ శబ్ద తెలుగు తెలంగాణలో పుట్టి ఇతర ప్రాంతాలకు విస్తరించింది.

తెలుగుం > తెలుగు > తెలుగు

తెలుగు దేశాన్ని భాషను ఉద్దేశించే పదంగా అంటే జాతి, దేశ, భాషా ఉన్నాయి. మోడి, అత్త, పాడి, పిల్ల, పొట్ట మొదలైనవి. ఈ పదాలు ఇప్పటికి తెలంగాణ ప్రాతంలో వాడుకలో ఉన్నాయి.

పిలఆ > పిలహా > పిలగా > పిల్లగా > పిల్లగాడు

టాలెమీ (క్రీ.శ.130) త్రిలింగాన్, త్రిలిప్తాన్ అని వాడినాడు, గంగ వంశపు ఇంద్రవర్మ వేయించిన పుర్లి శాసనంలో కనిపించే "తిరిలింగ" టాలెమీ వాడిన త్రిలింగాన్‌కు సరిపోతుంది.తమిళ వ్యాకరణ గ్రంథం అగత్తియం (5.వ.శ॥)లో తెలుంగం అని భాషా పరంగా ఉంది.

ప్రాచీన తమిళ వ్యాకరణ గ్రంధమైన తొలికాప్పియం (క్రీ.శ.1.వ.)లో తెయ్‌పచ్చియార్ రచించిన వ్యాఖ్యానంలో "తెలింగం" దేశవాచకంగా ప్రయోగించబడింది. క్రీ.శ. 9 వ.శ॥ నాటికి శైవ విజృంభణం వల్ల శైవపరంగా సంస్కృతీ కరించబడి తిలింగ త్రిలింగగా మారింది.

క్రీ.శ.880 - 920 ప్రాంతం వాడైన రాజశేఖరుడు త్రిలింగాధిపతి అని ప్రయోగించాడు. విద్యానాథుడు తిలింగ పదాన్ని సంస్కృతీకరించి త్రిలింగ అన్నాడు.

మెదక్ జిల్లా సంగారెడ్డిలోని తెల్లాపూర్‌లో లభించిన శాలనములో తెలంగాణ పురం అనే పదం తెలంగాణ శబ్దానికి ప్రాచీన రూపంగా చెప్పవచ్చు.

ఆణెము, దేశము అనేవి పర్యాయ పదాలు జన వ్యవహారంలో ఆణెము, ఆణమై తిలింగాణమైనది.

తిలింగాణనే కాలక్రమమున తిలింగాణ, తెలంగాణ మారింది. గౌతమీపుత్ర శాతకర్ణి నుండి కాకతీయుల వరకు మొత్తం దేశాన్ని సూచించే పదంగా ఉన్న తిలింగపదం కాకతీయులకాలంలో క్రమంగా తెలింగ, తెలుంగణ, తెలుంగాణగా మారి తెలంగాణ అయ్యింది.

కాకతీయుల సమకాలికులైన యాదవ మంత్రి హేమమాద్రి తన 'వ్రతఖండం' అనే గ్రంథంలో తిల్లింగాధిపతి త్రైలింగ క్షితిపాల అని ప్రయోగించాడు.

క్రీ. పూ 3.వ శ॥వ నాటికి నాణాల మీదున్న గోబద నారన పేర్లతో గోభద్రుడు గోబదగా నారాయణ నారన వృత్తుల పేర్లు లిఖిత రూపంలో లభించాయి. ఇవి తెలుగు ఉచ్చారణకు దగ్గరగా ఉన్నాయి. ఇప్పటికీ నారన, నారయ పేర్లు తెలుగువారిలో ఉన్నాయి.

ఈ విధంగా తెలింగు, తెనుంగు, తెలంగాణ అనే పదం జాతి వాచకంగా, దేశ, భాషాపరంగా ప్రయోగించారు. ఇక శాసనాల పరంగా పరిశీలిద్దాం.

శాసనాలు తెలుగు పదాలు :

శాసనాల్లో కూడా తెలుగు ఊళ్ళపేర్లు, వ్యక్తుపేర్లు కన్పిస్తున్నాయి. శాంతవాహన రాజు వాశిష్టీపుత్ర పులుమావి వేయించిన జంగిలిగుండు ప్రాకృత శాసనంలో వేపురక అనే పేరు ఉంది. వేము,ఊరుకు క ప్రత్యయం చేరటంలో వేపురక శబ్దం ఏర్పడింది. వేపూరుతో ఉన్న ఊళ్ళు తెలంగాణ ప్రాంతంలో కనిపిస్తాయి.ఈ శాసన కర్త అయిన పులుమావి కూడా అచ్చ తెలుగు పదమే.

పల్లవరాజు శివస్కంధవర్మ మైదవోలు శాసనంలో క్రీ.శ.234 విజీపఱం (విజీపుళ్ళు) కొండమూడి జయవర్మ శాసనంలో క్రీ.శ.235 పాండూర (రు), కూడూర (రు) గ్రామాలున్నాయి.ఇందులోనిదే అయిన మహా తగవరి (తగువు తీర్చే వాడు) నాటి పదవిని తెల్పే తెలుగు పదం, వీర పురుష దత్తుని నాగార్జునకొండ శాసనం క్రీ.శ.237లోని మహా తలవరి కూడా పదవిని తెల్పుతుంది.

హైదరాబాద్ కీసరగుట్టలో బయల్పడిన విష్ణు కుండినుల శాసనంలో వానివాన్ను వ్రాసివాండ్రు అని సమాసరూపంలో ఉంది.పులుమావి నాణాల మీద ప్రాకృతంతో పాటు తెలుగు భాషా పదాలు కూడా అరసు, రాజు ఉన్నాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.

కొరవి గద్యశాసనం కావ్య భాష (10 వ.శ॥) :

వరంగల్ జిల్లా మానుకోట సమీపంలో కొరవిలో చాళుక్య భీముడు క్రీ.శ. 892 - 922లో వేయించిన గద్య శాసనం తెలుగు వచన రచనా శైలి క్రమపరిణామం.

సుఖంబుణ్ణి(ండి) ఒక్క నాణ్ను(ండ్రు)
నా ప్రాణస మానుణ్ణ(ండ) వేణ్ణి (డి)

నన్నయకు నూటయాభై సంవత్సరాల ముందే సంస్కృత పద బాహుళ్యమైన తత్సమ వాక్యశైలి నెలకొని ఉందనటాన్ని ఇది సూచిస్తున్నది. బిందు డకారం(ండ) స్థానంలో డ ఒత్తుతో కూడిన ణ కారం(ణ్డ) ఉంది.

తొలి కంద పద్య శాసనం :

కందం రాసిన వాడే కవి అన్నట్లు అటువంటి కంద పద్య రచన తెలుగులో వేయి సంవత్సరాలకు ముందే తెలంగాణలో ప్రారంభమైంది. పంపకవి సోదరుడైన జినవల్లభుడు కుర్క్యాల బొమ్మలగుట్ట (కరీంనగర్‌జిల్లా) శాసనంలో 3 కంద పద్యాలు ఉన్నాయి.

ఆరుంబాకలో వేయించిన సంస్కృత తామ్రశాసనంలో (కీ.శ॥ 980) యతి ప్రాసలతో కూడిన ఒక కంద పద్య శ్లోకం ఉంది. ఇది తెలుగు ఛందో ప్రభావమే.

తొలి వృత్త పద్య శాసనం (11 వ.శ॥) :

వరంగల్ జిల్లా జనగామ తాలూకాలోని గూడూరులో విరియాల మల్లభూపతి వేయించిన శాసనంలో మూడు చంపకమాల పద్యాలు రెండు ఉత్పలమాల పద్యాలు విరచితమైనాయి.తెలుగులో లభించిన తొలి వృత్త పద్య శాసనం ఇది. దీనికే కామసాని శాసనం అన్న పేరు కూడ వుంది.

పైన పేర్కొన్న అంశాలను బట్టి క్రీ.శ.1.వ.శతాబ్ది నుంచే తెలుగు దేశ భాషగా వ్యవహారంలో ఉన్నదని 6.వ శతాబ్ది నుంచి గద్యశాసనాలు, 9.వ.శ॥ నుంచి పద్య శాసనాలు విరచితమైనాయని స్పష్టమవుతున్నది.

ముగింపు :

తెలుగు అనేది ప్రాచీనమైనది. ఆంధ్రం అనేది సంస్కృత జన్యమైనది. తెలుగు (తెలంగాణ) శాత వాహనులకన్నా పూర్వమైనది. అందకు ఆధారం టాలెమీ గ్రంథమే కావచ్చు, శాసనాలు, నాణేలు కావచ్చు. తెలివాహనది (గోదావరి నది) పరివాహక ప్రాంతంలోని ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, పేర్లు ఇప్పటికి మాదిరిగా జనవ్యవహారంలో మనకు కన్పిస్తున్నాయి. గుణాఢ్యుడు వాడిన పదాలు కాని శాసనాలలోని సమాన పదాలు తెలంగాణలో వాడుకలో ఉన్నాయి.

వీటిని ఆధారంగా చేసుకొని మన పరిశోధకులు చాలా పరిశోధనలు చేసి తెలంగాణ ఆంధ్రంకన్న పూర్వమైనదని, మన చరిత్ర కూడా ప్రఖ్యాతిమైనదని నిరూపించారు. అందులో ముఖ్యమైనవారు శేషాద్రి రమణ కవులు, బి.ఎన్ శాస్త్రీగారు ప్రాంత : స్మరణీయులు, ఆంధ్ర పాలకుల వలన మన చరిత్ర మరుగున పడింది.

తెలంగాణాలో కవులు లేరు అన్నందుకు మన సుర వరం ప్రతాపరెడ్డిగారు గోల్కొండ కవుల చరిత్రతో సమా ధానం చెప్పారు. తొలి తెలుగు శాసనాలు కొరవి శాసనం, మిరియాల కామసాని శాలనాలలోని చక్కని తెలుగు వచనం అలంకారశైలిలోని వృత్త పద్యాల వలన మనకు నన్నయ్య కన్నా ముందే కవులు వున్నారని తెలుస్తుంది.

తెలంగాణ సుదీర్ఘమైన అస్థిత్వాన్ని కలిగి ఉందని తెలుస్తుంది. తెలంగాణ ప్రజలు 200 సంవత్సరాలు తెలుగు భాషను, సంస్కృతిని కాపాడారు. తెలుగుకు ప్రాచీన హోదా కోసం తెలుగు నేలంతా తిరిగితే ఆన వాళ్ళు ఎక్కడా కనబడలేదు. కరీంనగర్ జిల్లా॥ కోటి లింగాలలో శాతవాహనుల కాలం నాటి ఆనవాళ్లు లభిం చటమే తెలుగు ప్రాచీన హోదా లభించడానికి కారణ భూతాలయ్యాయి.

తెలంగాణలోని సాహిత్య సంపద ఆంధ్రులవలన మరుగున పడింది. మన చరిత్రను కూడా మనం మర్చి పోయేలా చేసారు. తిరిగి మనకు మన చరిత్ర సాహిత్య సంపదను అందిస్తున్న సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, ఆచార్య యస్.వి.రామారావు మొదలైన వారు తెలంగాణ చరిత్రకు ముఖ్యులు.

ఆధార గ్రంథాలు :

1) తెలంగాణ సాహిత్య వైశిష్ట్యం, ఆచార్య యస్.వి.రామారావు.
2) తెలంగాణ ప్రాచీన సాహిత్య చరిత్ర, డా॥సుంకిరెడ్డి నారాయణరెడ్డి.
3) ఆంధ్రుల చరిత్ర, డా॥ బి.ఎస్.యల్ హనుమంత రావు.



BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రపంచీకరణ నేపథ్యంలో స్థానిక భాషలు

– డా॥ పి.ఎ. సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం.

శాస్త్రసాంకేతిక విప్లవ పర్యవసానంగా వస్తుసేవలు చవగ్గా ముంగిట్లోకి వచ్చి తలుపు తట్టడం తద్వారా పోటీకి తట్టుకోలేక స్థానిక సంస్కృతి నాగరికతలు బక్క చిక్కి పోవడాన్ని మనం ప్రపంచీకరణ వ్యతిరేక ప్రభావంగా అర్థం చేసుకోవచ్చు.

కొత్త వస్తువులు, కొత్త అవసరాలు, కొత్త సౌకర్యాలు మనిషిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఫలితంగా కొత్త ఆహార్యం, కొత్త ఆహారం, కొత్త ఆలోచన కొత్త అలవాట్లు మన మూలాలో మసకబారిపోయేలా చేస్తున్నాయి.

సంస్కృతి అంటే ఆచారాలు అలవాట్లు అని, నాగరికత అంటే భౌతిక సౌకర్యాలనిచ్చే వస్తు జాలం అని స్థూలంగా అర్థం చేసుకోవచ్చు.

ఎడ్లబండి మానేసి విమానం ఎక్కిడంలో మనిషికి అభ్యంతరం ఉండదు. పైగా దాన్ని భౌతిక దృక్కోణంలో ప్రగతి అని నిర్వచిస్తాడు. కాని స్థానిక ఆచారాల స్థానంలో పరాయి ఆచారాలు వచ్చి చేరటాన్ని త్వరగా జీర్ణం చేసు కోలేడు.

అంటే నాగరికత జట్ విమానవేగంతో పయనిస్తే; సంస్కృతి మాత్రం నత్తనడకనడుస్తుంది. కుంటి ఎద్దుకి మంచి ఎద్దుకి కాడికట్టి బండిలాగ మంటే బండిగమనంలో అపసవ్యత చోటు చేసుకుంటుంది. సమాజంలో సంఘ ర్షణలకు కారణం సంస్కృతి నాగరికతతోపాటు గమనించక పోవడమే.

సంస్కృతి నాగరికతల పరిణామవేగాన్ని భిన్నంగా చూస్తాం సంస్కృతి పరిణామ గమనాన్ని తిరోగమనంగా, నాగరికత గమనాన్ని పురోగమనంగా భావిస్తాం.

కొత్త వస్తువులు కొత్త అవసరాలను సృష్టిస్తాయి, తద్వారా స్థానిక వస్తువులు వృత్తులు అటకెక్కుతాయి. ఫలితంగా స్థానిక జీవనం కుంటుపడుతుంది. జీవన ప్రమాణాలు మెరుగుపరచుకునేక్రమంలో కొత్త సవాళ్ళు ఎదురవుతాయి. ట్రెండుకు అనుగుణంగా నైపుణ్యాలు పదునుపెట్టుకోవలసిన అగత్యం ఏర్పడుతుంది.

మరోపక్క కొత్తవస్తువులు, కొత్త సేవలు కొత్త అవస రాలు, కలసి కొత్త అలవాట్లు కొత్త ఆలోచనలు కొత్త ఆచారాలకు దారితీస్తాయి. సరిగ్గా ఇక్కడే కొత్త వస్తువులకు పాత వస్తువులకు పోటీ వచ్చినట్టుగా, కొత్త అలవాట్లు, ఆలోచనలవల్ల సంభవించిన కొత్త ఆచారాలకు; స్థానిక ఆచారాలకు ఘర్షణ చెలరేగుతుంది.

మార్పును త్వరగా జీర్ణించుకోలేక సంప్రదాయం పెనుగులాడుతుంది. గర్జిస్తుంది. పరిణామశీలత ప్రకృతి సహజ స్వభావం. పరిణామం వల్ల ప్రయోగాలు పాత సంప్రదాయాన్ని తుడిచిపెట్టి సంప్రదాయంగా తిష్ట వేస్తాయి. మళ్ళీ ఇదేవరస! ప్రయోగం సంప్రదాయం కావడం పునరావృత్తం అవుతూనే ఉంటుంది. ఇది అవి చ్ఛిన్నం, అనివార్యం.

ఈ కొత్త పాతల కలయికలోంచి పుట్టిన సంఘర్షణలు స్థానిక భాషా సాహిత్యాలలో చోటుచేసుకుంటాయి. సాహిత్యం సమాజాన్ని అద్దం పడుతూనే పరోక్ష శాసనం అయ్యి ప్రగతి పథానికి దివిటీలు వెలిగిస్తుంది.

శీర్ణ పత్రాలు ప్రకృతిలో జీర్ణమయిపోతాయి. పోటీలో బలమైనదే భూమ్మీద మన్నుతుంది. మనుగడసాగిస్తుంది. బలమేగెలుస్తుంది. ప్రకృతి బలమైన దాన్నేబలోపేతం చేస్తుంది. మార్పు, ఘర్షణ ప్రకృతి సహజ స్వభావం. ఈ నేపథ్యంలోంచి మనం భాష పరిణామశీలతను అర్థం చేసు కోవాల్సి ఉంటుంది. కొత్త వస్తువులకు కొత్త పేర్లు, సంబంధిత వస్తువుకున్న అసలు పేర్లు స్థానిక భాషలోకి

వచ్చిచేరతాయి. అంటే స్థానిక భాషీయులు దిగుమతి చేసుకున్న కొత్తవస్తువులతో పాటు వాటి పేర్లు, వాటి విధి విధానాల పేర్లు కూడా దిగుమతవుతాయన్నమాట. అంతేకాదు ఆవస్తు ఉపయోగం దృష్ట్యా వాటికి కొత్తపేర్లు కల్పించబడతాయి కూడా.

ఈ విధంగా భాషలోకి కొత్త సామాగ్రి కొత్త అలవాట్ల తోపాటు కొత్త పదజాలం వచ్చిచేరుతుంది. తెలుగుభాష స్వీకృత భాషకాబట్టి ఎన్నో ఇతర భాషపదాలను తనలోకి కలుపుకుంటుంది. తద్వారా పరిపుష్టం అవుతుంది.

భాషా పరిణామశీలత మీద సమగ్ర అవగాహనలోపం, వల్లమాలిన భాషాభిమానం లాంటి కారణాలవల్ల భాష భ్రష్టు పట్టపోతుందని; బెంబేలు పడటం సహజం ఈ ఘర్షణవల్ల భాషకు కలిగిన ప్రయోజనాల్ని అంచనావేద్దాం.

గ్రామ్యభాష, ప్రమాణ భాషల మధ్య విభజన రేఖలు చెరిగిపోవడం, ప్రమాణభాషలోకి మాండలికాలు చేరి స్థిరీకృతంకావడం, ప్రాంతీయ మాండలికంలో సాహిత్యం సృజించబడటం, ఒక ప్రత్యేక ప్రాంతానికే చెందిన కళలు వెలుగులోకిరావడం తద్వారా ఆ ప్రాంతానికి ఆకళకు మాత్రమే చెందిన పదజాలం పరిచితంకావడం, స్థానిక ఆటలు వాటికి సంబంధించిన పదజాలం ఉనికిలోకి రావడం, లాంటి భాషాపరమైన ప్రయోజనాలు ఒనగూడు తాయి.

అంటే భాష పరిపుష్టం కావటంతో పాటు మరుగున పడిపోయిన విస్మృత జాతుల సంస్కృతులు వేదిక మీదకొస్తాయి. తద్వారా జాతి సాంస్కృతిక వైవిధ్యం గౌరవంపొందుతుంది.

ఒకపక్క స్థానిక సంస్క ృతులు, వృత్తుల వారికే ప్రత్యేకమైన పదజాలం అంతరించిపోతున్నప్పటికీ పాలనారంగం, శాసనవిభాగం, న్యాయశాఖ, మాధ్య మాలు స్థానిక భాషా మూలాల దిశగా అడుగులు వేయటం కూడా కనిపిస్తుంది.

అంతేకాదు భాష అంతరించిపోతుందేమో అన్న భయంవల్ల భాషాభిమానం పెల్లుబకడం వల్ల ప్రవాసాంధ్రు లలో కూడా భాషా చైతన్యం వచ్చింది. తద్వారా స్థానిక భాషా సంస్కృతులు అంతర్జాతీయంగా గుర్తించబడు తున్నాయి. అంటే కొత్త వస్తువులు, కొత్త పదజాలం, కొత్త అలవాట్లు పరోక్షంగా మరుగునపడ్డ స్థానిక మూలాలను వెలికితీయడానికి దోహదం చేస్తున్నాయన్నమాట. కొత్త; పాతను మేల్కొలుపుతుంది. కొత్త; పాతతో సహజీవనం చేస్తుంది. కొత్త, పాత కలసి సమ్మిశ్రణం అవుతాయి. ఒక సమ్మిళిత శక్తిని సృష్టిస్తాయి.

కాబట్టి కొత్త పాతకు వ్యతిరేకం కాదు; పరిపురకం, ప్రయోగం సంప్రదాయాన్ని పురిపుష్టం చేస్తుంది దిద్దు బాట్లతో దాన్ని పరిపూర్ణం వైపుకు నడిపిస్తుంది. కొత్త వింతయినా వేల; వెర్రయినా పాతకేవలం రోతకాదు.

కాబట్టి ప్రయోగం ధిక్కారం కాదు పరిణామం. పద జాలం పోయినంతమాత్రాన భాష పోయినట్టుకాదు, పద జాలం మారుతుంది. వ్యాకరణం మారుతుంది. భాష మారితే భాష అంతరించిపోయినట్టు కాదు. దానిరూపాన్ని మార్చుకుంటుందంతే!

తొమ్మిది నెలల రూపానికి తొంభై ఏళ్ళ రూపానికి తేడా ఉంటుందంటాంకాని వేరువేరు రూపాలు అని చెప్ప జాలం. వేరు అన్నంతగా రూపం మారిందికాని వేరుకాదు. భాషకూడా అంతే!

భాషీయులున్నంతకాలం భాష ఉంటుంది భాషీయుల ఆహార్యం మారినట్టు భాషదాని పదజాలాన్ని మార్చు కుంటుంది. మన పూర్వికులు గోచీలు, గొంగళ్ళు ధరించారని అవి ఇప్పుడు మనకు శిరోధార్యం కాదు.

పాతవి గతిస్తాయి కొత్తపాత ప్రాతిపదికగా ఉద్భ విస్తుంది. ఆమాటకొస్తే పాత "కొత్త"గా పునరుద్భవిస్తుంది. పాత దాని రూపాన్ని 'కొత్త'లో సరిదిద్దుకుంటుందంతే! భాషలోకూడా ఇంతే! కొత్త వస్తువులు, కొత్త పదజాలం,

కొత్త ఆహార్యం, కొత్త మనుషులు అని అనిపించినప్పటికీ 'పాత' మూలాలుగా, ప్రాగ్రూపంగా, సంకేతంగా, 'కొత్త'లో ప్రస్ఫుటమవుతూనే ఉంటుంది. అమ్మమ్మ ముక్కు అమ్మడికి వచ్చినట్టు. భాషలో కూడా పాత, కొత్త పద జాలం కలగలసి ఉంటుంది. అయితే భాషలోని 'పాత' భాషలోని 'కొత్త'కు అంతస్స్రోతస్సు.

ఆధార గ్రంథాలు :

1) తెలుగు భాషా చరిత్ర - ఆచార్య భద్రి రాజు కృష్ణమూర్తి
2) భాషా శాస్త్ర వ్యాసాలు - ఆచార్య బూదరాజు రాధాకృష్ణ



BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గిరిజనుల సంస్కృతి - గిరిజనుల మూడనమ్మకాలు

- ఆర్ల బాలస్వామి, స్నాత్తకోత్తర విద్యార్థి, తెలుగు విభాగం, పాలమూరు విశ్వవిద్యాలయం, పాలమూరు.

ప్రతి దేశానికి తన నైసర్గిక,చారిత్రక, సామాజిక ప్రత్యే కతలు కొన్ని ఉంటాయి. భారతదేశానికి గల ప్రత్యేకతలలో 'గిరిజనులు అనేది ఒకటి. ఇతర దేశాలలో గిరిజనులు లేరని కాదు గాని, మనదేశంలో గిరిజనులకు ఒక ప్రత్యేక మయిన స్థానం ఉంది. సంఖ్యరీత్యా జనాభాలో 7 శాతమే అయినా గిరిజనులు దేశంలోని అన్ని రాష్ట్రాలలోను నివసిస్తున్నారు. బ్రిటిష్ వాళ్ళ కాలం నుండి ఇప్పటి దాకా మన దేశం సాధించిన అభివృద్ధి వల్ల అత్యధికంగా నష్టపోయింది గిరిజనులే అత్యధికంగా ఈ 150 సంవత్స రాలలో తిరుగుబాట్లు చేసింది కూడా గిరిజనులే.

గిరిజనులు అనగానే తలలో ఈకల, మొలలో గజ్జెలు ఉండే విచిత్ర జీవులని సామాన్య నాగరికులు భావిస్తారు. ఎక్కడో అడవులలో నివసిస్తూ తెల్లబట్టలు కనబడగానే పారిపోయే భయస్తులు అని కొంత చదువుకున్న వాళ్ళు భావిస్తారు. గిరిజనుల భావనలో చెప్పాలంటే వాళ్ళు తమను తాము కొండ మనుషులు గాను అడవి మను షులు గాను భావించుకుంటారు. ఈ రకంగా చూస్తే వాళ్ళకు మనం పెట్టుకున్న గిరిజనులు, ఆటవికులు అనే పేర్లు వాళ్ల చైతన్యం యొక్క సంస్కృతీకరణే.

భౌతికంగా గిరిజనులలో మూడు రకాల తెగలుం టాయి. వేట మీద, ఆహార సేకరణమీద ఆధారపడి జీవించేవాళ్ళు పశుపోషణకులు ఆహారాన్ని ఉత్పత్తి చేసేవాళ్ళు మొదటి రకానికి చెందిన తెగలు ఇప్పుడు చాలా తక్కువ ఉన్న కొద్ది మంది బ్రిటీష్ వలస పాలన తాకిడికి తట్టుకోలేక వృత్తి దొంగల గానో లేక అతి చకవగా పని చేసే కూలీలగానో మారిపోయారు. వడ్డెర, ఎరుకల, యానాది తెగలు దీనికి మంచి ఉదాహరణ. పశుపోష కులలో చెప్పుకోదగ్గ తెగ నీలగిరి కొండలలోని తోడ తెగ. ఆహారాన్ని ఉత్పత్తి చేసే వ్యవసాయదారులయిన తెగలు మాత్రమే ఇప్పటికీ ఏదో ఒక మేరకు నిలిచి ఉన్నాయి.

ఆర్థిక, జీవితం ఏదయినా, సామాజిక సంబంధాలలో మాత్రం గిరిజనులో సమగ్రమయిన ఐక్యత ఉంటుంది. దీనికి మూలం గిరిజనులలో భూమి. తదితర ఉత్పత్తి సాధనాలలో స్వంత ఆస్తి అనేది లేకపోవడం. బ్రిటిష్ పాలకులు దేశంలో ప్రతి గుంట భూమికీ ఒక యజ మానిని గుర్తించాలని ఎంత ప్రయత్నం చేసినప్పటికీ ఈ సమిష్టి ఆస్తి సంబంధాల ఛాయలు గిరిజనులను ఇప్పటికీ వదలలేదు. ఎవరి వ్యవసాయం వాళ్ళదే అయినా సమిష్టి పద్ధతిలో చేసినట్లు అనిపిస్తుంది. అందరూ వ్యవసాయం ఒకేసారి మొదలు పెడతారు. దానికి చేయవలసిన పూజలు తంతు గ్రామం అంతా కలిసి సమిష్టిగా చేస్తారు. పంట ఒకేసారి కోస్తారు. అంగడికి గ్రామం అంతా కలిసి పోతారు. పెళ్ళయినా చావయినా సమిష్టిగానే జరుపు కుంటారు. నిర్ణీత కాలంలో పండుగలూ వేడుకలూ కూడా ఉమ్మడిగా జరుపుకుంటారు. పంట వేనేటప్పుడు పండుగ, కోతలప్పుడు పండుగ, విప్పచెట్టు పూత వేసేటప్పుడు పండుగ, వేసవి తరువాత మొదటి వర్షం కురిసేటప్పుడు పండుగ, ఇట్లా వాళ్ళ భౌతిక జీవితంలో ఒక్కొక్క ప్రముఖ సందర్భంలోనూ ఒక్కొక్క పండుగ గ్రామం. అంతా కలిసి జరుపుకుంటారు. కొన్ని పండుగల విషయంలో వాటి భౌతిక ప్రాముఖ్యతను స్పష్టంగా గుర్తించగా, కొన్నిటిని భీమదేవర పెళ్ళిగానో మరొక పురాణ పురుషుడి పుట్టకగానో జరుపుకుంటారు.

గిరిజనుల జీవితంలోని ఈ కట్టడి చాలామందిని ఆకర్షి స్తుంది. ఎందుకంటే సామ్రాజ్యవాద బూర్జువా సంస్కృతి నాగరిక సమాజాన్ని ముక్కలు ముక్కలు చేసింది. పక్క వాడు మన కళ్ళముందు చనిపోయినా మనం పట్టించు కోనంత ఒంటరి వాళ్ళను చేసింది మనల్ని. అందుకే ఈ సామ్రాజ్యవాద యుగంలో భావుకులు చాలా మంది గిరిజన సంస్కృతిలోని సమిష్టితత్వానికి ఆకర్షితులవు తున్నారు. కాని గిరిజన సంస్కృతి ఇక్కడితో ఆగిపోదు.

వాళ్ళ భౌతిక జీవితానికి ఉండే పరిమితులన్నీ అందులో ప్రతిఫలిస్తాయి. వాళ్ళకు ప్రకృతి గురించి ఉండే పరిజ్ఞానం చాలా పరిమితమయినది. కాబట్టి చాలా విచిత్రమయిన భ్రమలు ఏర్పరచుకుంటారు. కదిలే ప్రతి వస్తువులోనూ (కొన్ని కదలని వస్తువులలో కూడా) తనుకున్నట్టే ప్రాణం ఉందని భావిస్తారు. గాలిలో చెట్లలో నదులలో భూమిలో పైరులో ఉన్న ఈ జీవితో మంచిగా ఉండడం అవసరం అనుకుంటారు. దానికి తిండి పెడతారు. దానికి ఏ తిండి ఇష్టం అనుకుంటారో ఆ తిండి వెతుక్కొచ్చి పెడతారు. ఇదే క్రమంగా బలులకు (నరబలులలకు సహితం) దారి తీస్తుంది. ఆ జీవిని ప్రసన్న చేసుకోవడం కోసం నృత్యాలు చేసి పాటలుపాడతారు. గిరిజనుల నృత్యాలూ పాటలూ చాలావరకు ఈ రకంగా చిల్లర దేవతలను ప్రసన్నం చేసుకోవడమే కోనమే లౌకికమైన (సెక్యూలర్) నృత్యంగాని, పాటగాని, కళగాని గిరిజనులలో అరుదు. అందుకే కొన్ని నృత్యాలు ఎప్పుడుబడితే అప్పుడు చేయ మంటే చేయరు. నిర్ణీత సమయంలోనే నిర్ణీత పద్ధతిలోనే చేస్తారు.

ఒక నృత్యం మాత్రమే కాదు. అన్నీ నిర్ణీతమయిన పద్ధతిలోనే జరుగుతాయి. భయంతో బిగుసుకుపోవడం అనే నుడికారం ఉంది. గిరిజనుల జీవితం అట్లా బిగుసుకుపోయి ఉంటుంది. భయంతో కాకపోవచ్చుగాని, తమకే అర్థంకాని విశ్వాసాలతో బిగుసుకుపోయి ఉం టుంది. పుట్టుక, పెళ్ళి చావు, ఆట, పాట, వ్యవసాయం అన్ని కూడా కచ్చితమయిన, నిర్ణీతమయిన పద్ధతిలోనే జరగాలి. ఏ మాత్రం తప్పినా ఉపద్రవం ముంచుకొస్తుంది. ఈ ప్రపంచాన్ని శాసించే అదృశ్యశక్తులను ప్రసన్నం చేసుకోవడం కోసం తామే ఏర్పరచుకున్న నియమాలు తమ నుండి పరాయీకరణ చెంది ఈ ప్రపంచాన్ని నిలబెట్టే ఒక మానవాతీతమయి చట్రంగా మారిపోతాయి. ఆ చట్రాన్ని కదిపితే ప్రపంచమే కూలిపోతుంది. ఈ మానసిక స్థితిని అర్థం చేసుకోవాలంటే ఒక విషయాన్ని గుర్తించు కోవాలి. మనలో ఆస్తికులైన వాళ్ళు కూడా తమ చుట్టూ ఎల్లప్పుడూ అదృశ్యశక్తులు మూగి ఉంటాయని నమ్మరు (రాత్రిపూట తప్ప) గిరిజనులు అట్లా కాదు. వాళ్ళ దృష్టిలో ఈ ప్రపంచమంతా అద్భుతమయిన అదృశ్యశక్తులతో నిండి ఉంటుంది. చివరికి తాము కూడా చనిపోయిన తరువాత ఎక్కడో దూరంగా ఉండే కైలాసానికో వైకుం ఠానికో పోరు. వివిధ పేర్లతో పిలుచుకునే వారి మరణా నంతర నివాసస్థలం దగ్గరిలోనే ఉంటుంది. (సాధారణంగా నేలకింద పాతాళంలో ఉంటుంది) చనిపోయినవాళ్ళు అక్కడ జీవిస్తూ ఇక్కడి నిత్య జీవితంలో కలగజేసు కుంటూ ఉంటారు. (అందుకే భోజనం చేసేటప్పుడు ముఖ్యంగా పండగలప్పుడు -చనిపోయిన పూర్వీకులకు రెండు ముద్దలు పిండం తీసి పక్కకు పెడతారు.) ఈ అసంఖ్యాకమైన అదృశ్యశక్తులను ఎప్పటికప్పుడు మంచి చేసుకుంటూ ఉండాలి. వాటికి కోపం తెప్పించకూడదు. తమకు ఏదయినా మంచి జరిగినా అది ఈ అదృశ్యశక్తుల ఈర్ష్యకు గురికాకుండా (దృష్టి తగలకుండా) చూసుకోవాలి. కొన్ని తెగలలో పంట బాగా పండినా సరే ఆ విషయం బయటికి తెలిస్తే అదృశ్యశక్తులకు దృష్టి తగులుతుందేమో నని ఒక పూటంతా రోదిస్తూ పంట నాశనమయిపోయిందని పాట పాడుతూ నృత్యం చేస్తారు.

సవర తెగ గిరిజనులు పెళ్ళి చేసే ముందు అమ్మాయికి మొదట విల్లంబుతో పెళ్ళి చేసి, దానిని నదిలోకి పారేసి, ఆ విధంగా అమ్మాయి. విధవ అయిన తరువాతే పెళ్ళి చేస్తారు. ఈ ఆటవిక ఆచారాలు ప్యూడల్ దశలో కూడా చాలా వరకు కొనసాగాయి కాబట్టి ఇవన్నీ ఏదో ఒక రూపంలో మనకు కూడా పరిచయమే (చిన్న పిల్లలను అందరూ ముద్దు చేస్తే 'దృష్టి' తగులుతుందని భయపడి చీపురుకట్ట కాల్చి బూడిదతో బొట్టు పెట్టి వీలయినంత అందవిహీనంగా తయారు చేస్తాము). ఈ దృష్టి భయం ఎంతగా ఉంటుందంటే గిరిజనులు ఏ వ్యవహారాన్ని సూటిగా ప్రస్తావించరు. సూటిగా ప్రస్తా వించడం అహంకారాన్ని సూచిస్తుంది. అది అదృశ్యశక్తుల ఆగ్రహానికి గురయి వ్యవహారం బెడిసి కొడుతుంది. (ఇది కూడా మన ప్యూడల్ సంస్కృతిలో ఇప్పటికీ ఉన్న వైఖరే సూటిగా. బిజినెస్ లైక్‌గా వ్యవహరించడం బూర్జువా

అలవాటు). ఉదాహరణకు పెళ్ళి సంబంధం కుదుర్చు కోవడానికి అబ్బాయి తల్లిదండ్రులు అమ్మాయి ఇంటికి వస్తే ఇరుపక్షాలు అసలు పెళ్ళిమాట ఎత్తురు. పక్షుల మీద, పశువుల మీద పెట్టి మాట్లాడతారు.

కళ విషయం కూడా అంతే. గిరిజనుల జీవితం చాలా కళాత్మకంగా ఉండే మాట వాస్తవమే పాట, నృత్యం, అలంకరణ వాళ్ళ జీవితాలను పెనవేసుకొని ఉంటాయి. వాళ్ళ కళకూ శ్రమకూ మధ్య ఉండే సన్నిహితమయిన సంబంధాన్ని జార్జిథామ్సన్ లాంటి వాళ్ళు గుర్తించారు.కళ వాళ్ళు శ్రమలో పొందే ఆనందాన్ని వ్యక్తం చేస్తుంది. అలసటలను మరిపిస్తుంది. శ్రమ చేయడానికి కావలసిన ఉత్తేజాన్ని ఇస్తుంది. వారి కళలలో ఉండే లయ వారి శారీరక శ్రమలోని లయనుండి పుట్టిందేనని థామ్సన్ అంటారు. ఈ కారణం చేతనే బూర్జువా సమాజంలో కళ శ్రమ నుండి పూర్తిగా వేరుపడి మార్కెట్‌లో సరుకుగా మారడంతో అసంతృప్తి చెందిన భావకులు చాలా మంది ఆటవిక జీవితాన్ని ప్రశంసిస్తారు. కాని ఇక్కడ కూడా గుర్తించుకోవలసిన విషయం ఒకటి ఉంది. గిరిజనుల నృత్యం, పాట, చిత్రలేఖనం, అలంకరణ మొదలైన కళలకు శ్రమ సంబంధమయిన ఆనందంతోను ఆల సటలతోను, ఉత్తేజంతోను ఉండే సంబంధం అవ్యక్త మయినది కళ యొక్క వ్యక్తమయిన పాత్ర, అంటే దాని సామాజిక పాత్ర, గిరిజనుల జీవితంలో దాని ప్రాముఖ్యత వేరే ఉంది. అదేమిటంటే వాళ్ళు నమ్మిన దేవతలను ప్రసన్నం చేసుకోవడం ద్వారా గానీ మంత్రం ద్వారా గానీ శ్రమ ఫలాన్ని ఇనుమడింపజేయడం.

వేటాడే గిరిజనులు తమ ఇళ్ళ గోడల మీద జంతువు లను వేటాడి చంపుతున్నట్లు బొమ్మలు వేస్తారు. వ్యవ సాయం చేసేవాళ్ళు పంట చేతికొచ్చే సమయం ఆసన్న మయితే పంట కోస్తున్నట్లు అభినయిస్తూ నృత్యం చేస్తారు. ఇందులో తమ శ్రమకు కళాత్మకరూపం ఇచ్చు కోవడం అనే మానవీయ ప్రక్రియ ఆవ్యక్తమయినది. దాని వల్ల వాళ్లు పొందే ఉత్తేజం కూడా అవ్యక్తమయిన ఫలమే వీటి వ్యక్తమయిన ప్రయోజనం గిరిజనుల మూడ నమ్మకాలతో ముడిపడి ఉంటుంది. వేట జంతువులను చంపుతున్నట్లు బొమ్మ వేస్తే నిజంగానే ఆ ఫలితం దక్కు తుందన్న నమ్మకం గిరిజనులలోఉంటుంది. పంట కోస్తు న్నట్లు అభినయిస్తే పంట నిజంగానే పుష్కలంగా పండు తుందని ఆశిస్తారు. ఆదిమ మానవ మనస్తత్వం ఒక వస్తువుకూ ఆ వస్తువు యొక్క ప్రతి రూపానికి (అది చిత్రపటం గాని, నృత్యం అభినయంలోని దృశ్యమే గాని, చివరకి కృత్రిమంగా తాము ఏర్పారచుకున్న సంకేతా లయినా గాని) తేడా చూడదు. ప్రతి రూపానికి ఏం జరిగితే వస్తువుకూ అదే జరుగుతుందని నమ్ముతుంది. ఇది చాలా అదిమమయిన మంత్రం అంటారు. (చేతబడి దీని అవశేషం). తరువాతి కాలంలో చిలవలు వలవలై అభివృద్ధి చెందిన మంత్రతంత్రాలన్నిటికీ మూలం.

గిరిజనుల కళా జీవితమంతా కూడా ఇంతే. ముగ్గులు పెట్టడంలో ఉన్న సౌందర్య దృష్టి అవ్యక్తమయింది. వాటి అసలు ఉద్దేశ్యం దుష్ట శక్తులను దూరంగా ఉంచడం. అలాగే పచ్చలు పొడిపించుకోవడంతో వాళ్ళ అసలు ఉద్దేశం చనిపోయిన తరువాత దయ్యాలు తినకుండా శరీరాన్ని కాపాడుకోవడం మరి వీటిలో కళ లేదా, సృజనాత్మకమయిన ఆనందం ఉన్నాయి. కాని ఆ కళ, ఆ నందం వాళ్ళ విశ్వాసాల పరిభాషలోనేరూపం తీసు కుంటాయి. గిరిజనుల ఆలోచనలలో వాళ్ళ విశ్వాసాలు ఎంత బలంగా అల్లుకుపోయి ఉంటాయంటే వాళ్ళ శ్రమను, కళాకాంక్షను సృజనాత్మకతను, విశ్వాసాలను వేరు చేయడం సాధ్యంకాదు. కళను నిజంగా శ్రమ యొక్క ప్రత్యక్ష వ్యవస్థీకరణగా ఒక గిరిజనుడు సృష్టించదల్చుకొన్న అది అతని విశ్వాసాల నుడికారంలోనే రూపం తీసు కుంటుంది. అంతిమంగా ఆ నుడికారంలోనే అతనికి అది అర్థవంతమవుతుంది.

ఆధార గ్రంథాలు

1) కె.బాలగోపాల్ - ఆదివాసులు, వైద్యం సంస్కృతి అణచివేత - చరిత ఇంప్రెషన్స్, హైద్రాబాద్.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రేచర్ల సర్వజ్ఞ సింగభూపాలుడు (ద్వితీయ) - సాహిత్య సేవ

- డా॥. ఇడికోజు శ్రీనివాసాచారి, తెలుగు ఉపన్యాసకులు, నల్లగొండ.

రాచకొండ రాజైన ఒకటవ అనపోతనాయకుని కొడుకు ఇతడు కృష్ణదేవరాయలవలె బహుముఖ ప్రజ్ఞాశాలి. సంగీత నాట్య మర్మజ్ఞుడు, కవి, నాటకకారుడు, అనేక మంది కవి పండితులను పోషించాడు. ఒకవైపు రాచకొండ పరిపాలన మరోవైపు సాహిత్యపాలన గావించాడు. ప్రముఖ లాక్షణికుడు విశ్వేశ్వరుడు, బొమ్మకంటి అప్పయాచార్య, నాగనాథుడు, శాకల్యమల్లభట్టు, శాకల్య అయ్యలార్యుడు ఇతని ఆస్థానంలోని వారే. ముఖ్యంగా విశ్వేశ్వరకవి ఇతని సాహిత్యవైభవంను చాటుటకే అన్నట్లు 'చమత్కారచంద్రిక' అనే అలంకారశాస్త్రగ్రంథాన్ని రచించి, సింగభూపాలుని ఆ మహాప్రబంధసామ్రాజ్యానికి అధిపతిని గావించి బహుధా అతని సౌజన్యశీలాన్ని కిందివిధంగా కొనియాడెను.

"రూపకం దశధాప్రోక్తం నాటకాది విభేదితః
మహాప్రబంధ సామ్రాజ్య మధికర్తుమిదం క్షమం
సింగభూపాలరచితే రసార్ణవ సుధాకరే
అస్యప్రపంచో విజ్ఞేయః కేతధా వక్తుమీశతే"

సింగభూపాలుడు సంస్కృతంలో 'రసార్ణవ సుధాకరం' అనే అలంకార శాస్త్ర గ్రంథం, సంగీత సుధాకరం అనే నాట్యగ్రంథం, కందర్పసంభవం అనే బాణం, కువలయావళి (రత్నపాంచాలిక) అనే నాటిక రాశాడు. ఇతని గురించి అనేకచాటు పద్యాలు కలవు.

రసార్ణవ సుధాకరం :

సంస్కృత వాఙ్మయంలో గల అలంకార గ్రంథాలలో రసార్ణవ సుధాకరం ఒకటి. దీనినే సింగభూపాలీయం అనికూడా అంటారు. ఇందులో ఎన్నో పూర్వకావ్యనాటకాల నుంచి, సమకాలికుల రచనల నుంచి, తన రచనల నుంచి సందర్భోచితంగా విస్తృతంగా ఉదహరించినాడు. ఇప్పుడు లభించని అనేక గ్రంథాల గురించి ఈ పుస్తకం వల్ల తెలుస్తుంది. లక్షణోదాహరణలతో సహా వివరించ బడింది. ఏ ఇతర అలంకారశాస్త్ర గ్రంథం రూపకాల గురించి ఈ గ్రంథమంత విపులంగా చెప్పలేదని అంటారు. మల్లినాథసూరి, కుమారస్వామి, ధర్మసూరి, రూప గోస్వామి, రాఘవభట్టు, వాసుదేవుడు వంటి ప్రసిద్ధ వ్యాఖ్యాతలు దీనిని ప్రామాణిక గ్రంథంగా పేర్కొన్నారు. నాట్యశాస్త్రం, దశరూపకం, భావప్రకాశం దీనికి ఆదర్శమైన గ్రంథాలు.

ఈ గ్రంథంలో రంజకోల్లాసం, రసికోల్లాసర, భావ కోల్లాసం (రూపకోల్లాసం) అనే మూడు ఉల్లాసాలు గలవు.

1. రంజకోల్లాసం :

దీనిలో నాయికా, నాయకుల స్వరూపం, భావాది చేష్టలు, విభావ, సాత్త్విక, రీతి, వృత్తి, ప్రవృత్తి, గుణాలు, శృంగారరస విభావాలు లక్షణ ఉదాహరణలతో వివరించ బడినవి.

2. రసికోల్లాసం :

దీనిలో వ్యభిచారీ భావాలు, స్థాయీభావాలు, రసాశ్రయ వివేకం, సంభోగం, విప్రలంభ శృంగార రసభేదాలు, రససంకరం విచారం జరుపబడినాయి.

3. భావకోల్లాసం (రూపకోల్లాసం) :

దీనిలో నాట్యస్వరూపం లాస్యాంగాలు, దశవిధ రూపకాలు వాటి అంగాలు, భాష, పరిభాష ఉదాహరణలతో చర్చించబడినవి.

రసార్ణవ సుధాకర అవతారికలో దుర్గుణాలగు కఠిన్యాదులను వర్ణించిన ఒక ఘట్టం.

"తస్మిన్ శాసతి సింగభూమిరమణే క్షామన్న పోతాత్మజే
కాఠిన్యం కుచమండలే తరులతా నేత్రాంచలే సుభ్రువామ్
వైషమ్యం త్రివలీషు మందపదతా లీలాల సాయంగతే
కౌటీల్యం చికురేషు కించ కృశతా మధ్యేపరం లభ్యతే"
(అవతారిక 43)

శాంతరసాన్ని కాదని ఇతర ఎనిమిది రసాలను మాత్రమే అంగీకరించిన సందర్భంలోనిది క్రింది శ్లోకం.

"అష్టతా సచ శృంగార హాస్యవీరాద్భుతా అపి
రౌద్రః కరుణ భీభత్స భయానక ఇతీరీతః
ఏ ఘూత్తరస్తు పూర్వ స్మాత్వం భూతో విషమాత్సమః"

కవులను చతుర్విధాలుగా పేర్కొని మనస్సులో గూఢమైన అభిమానం ఉన్నవాడు ఉదాత్తుడని, పరనిందతో స్వోత్కర్షను తెలిపేవాడు ఉద్ధతుడని, యధోచితంగా గొప్పతనాన్ని తెలుపుకొనేవాడు ప్రౌఢుడని, వినయంతో తన అవకర్షను తెలియచేసేవాడు వినీతుడని తెలిపిన సందర్భంలోనిది క్రింది శ్లోకం.

"కవయస్తు ప్రబంధారః తే భవేయశ్చతుర్విధాః
ఉదాత్త ఉద్ధతాః ప్రౌఢో వినీత ఇతి భేదతః"

శృంగారరసాన్ని దాని భేదాల్ని చెప్పిన సందర్భంలోనివి క్రింది శ్లోకాలు

విభావైరనుభావైశ్చ సాత్త్వికై వ్యభిచారిభిః
నీతాసదస్య రస్యత్వం రతిః శృంగార ఉచ్యతే
సవిప్రలంభ ః సంభోగ ఇతి ద్వేధా నిగద్యతే
ఆయుక్త యోస్తరుణ యోర్యోనురాగః పరస్పరమ్.
అభీష్టాలింగానా దీనా మనవాప్తౌ ప్రకృష్యతే
సవిప్రలంభో విజ్ఞేయః సచతుర్ధానిగద్యతే
నీతా సదస్య రదస్య రస్యత్వం రతిః శృంగార ఉ
చ్యతే.

అని శృంగార రసభేదాలు వివరించాడు.

రీతిః స్యాత్పద విన్యాసభంగీ సాతు త్రిధా మతా
కోమలా, కఠినా, మిశ్రా చేతి స్యాత్తత్ర కోమలా

(పదాలు కూర్చే పద్ధతి రీతి. అవి కోమల, కఠిన, మిశ్రమం అని 3 రకాలు)

'విచార సుందరో నైషమార్గః' స్వాదిత్యుదాస్మహే
కైశికీవృతి భేదానాం నర్మాదీనాం ప్రకల్పనమ్
యతః కరుణమాశ్రిత్య రసాభాసత్వ కారణమ్
రసాభాస ప్రకరణే వక్ష్యతే తదితం స్ఫుటమ్

తత్త్వ న్యాయ ప్రవీణేన న్యాయమార్గాను వర్తినా
దల్మీతం సింగభూపేన స్పష్టం వృత్తి చతుష్టయమ్.

రుద్రటుడు కైశికిని ననువృత్తిని చేసి శృంగార, హాస్య, కరుణముల పరిపోషణ సిద్ధికొరకు రసకోవిదులు ఈ వృత్తి (కైశికి)ని ప్రయత్నపూర్వకంగ ప్రయోగించాలని చెప్పిన విషయాన్ని సింగభూపాలుడు సరియైనది కాదని కైశికి వృత్తి భేదాలయిన నర్మాదులను నిరూపించుటవలన కరుణరసంలో చొప్పించినట్లయితే రసాభాసత్వం కలుగుతుందని అంటూ సింగభూపాలుడు ఆయా శాస్త్రాలను బాగుగా నెరిగినవాడననీ, న్యాయమార్గ ప్రవర్తనుడననీ తనకు తానే తెలుపుకున్న సందర్భంలోనిది.

వాగంగ సత్త్వయుక్తా యేజ్ఞేయాస్తే వ్యభిచారిణః
సంచారయన్తిభావస్య గతిం సంచారిణోపితే

అని సంచారి భావాలను నిర్వచిస్తూ, వ్యభిచారులు వాక్కు, అంగసత్వాలతో కూడినది. భావంయొక్క గమనాన్ని సంచరింపజేయడంవలన నివి సంచారులని పేర్కొన్న సందర్భంలోనిది.

విషయ వివేచనంలో గ్రంథకర్త భోజదేవుడు మున్నగు అలంకారికుల మతంను సంయుక్తకంగా నిరాకరిస్తూ, భరతముని మతంను అనేకసార్లు వివరిస్తూ కొన్ని సిద్ధాంతాలను ప్రతిపాదించాడు. సింగభూపాలుడు దృశ్యకావ్యోదహరణములకు వివిధ నాటకాలలోని ఉదాహరణలు ఇచ్చినను మిగతా రసభావాధికములకు మూడువంతుల ముప్పాతిక కావ్యాలనుండి గ్రహించిన వానినే ఉదహరించెను. రఘువంశం, కుమార సంభవం, శిశుపాలవధల నుండి చాలా గ్రహించెను. నాటకాలైన మాళవికాగ్నిమిత్ర, శాకుంతల, విక్రమోర్వశీయాలను చాలాచోట్ల ఉదహరించెను. ఇతరులవలె పద్యాలనేగాక, నాటక గద్యభాగాలను కూడ చదివేవారికి సులభంగా అవగాహన అయ్యేవిధంగా ఉదహరించెను. ఇది ఒక విశేషంగా చెప్పవచ్చును. ఈ రచనలోని ఉదాహరణలను బట్టి సింగభూపాలునికి కాళిదాసకవిపట్ల అమితగౌరవం కలదని తెలుస్తుంది.

సంగీత సుధాకరం :

శార్గదేవుడు 13వ శతాబ్దంలో 'సంగీత రత్నాకరం' అనే సంగీతశాస్త్ర గ్రంథాన్ని రచించాడు. దీనికి సింగభూపాలుడు 'సంగీత సుధాకరం' అనేపేరుతో వ్యాఖ్యాన గ్రంథాన్ని రచించాడు. సంగీత రత్నాకరానికి కేశవుడు మరియు కల్లినాథుడు, విఠలుడు కూడా వ్యాఖ్యానాలు రాశారు. ఈ అన్ని వ్యాఖ్యానాలలో సింగభూపాలుని సంగీత సుధాకర వ్యాఖ్య సులభంగాను అర్థవంతంగానూ ఉంది. నృత్త రత్నావళిని రచించిన జాయపసేనాని, గీతరత్నావళి పేరుతో మరియు వాద్యరత్నావళిపేరుతో వ్యాఖ్యాన గ్రంథాలు రచించానని తెలుపుకున్నాడు కాని ఆ గ్రంథాలు అలభ్యం.

సంగీత రత్నాకరంలో ఏడు అధ్యాయాలున్నాయి. అవి క్రమంగా స్వర, రాగ, ప్రకీర్ణ, ప్రబంధ, తాళ, వాద్య, నృత్య విభాగాలు. సింగభూపాలుడు మొదటి ఆరు అధ్యాయాలకు సంగీత సుధాకర వ్యాఖ్యను, ఏడవ అధ్యాయానికి సంస్కృత, కన్నడ భాషలలో 'లాస్యరంజనం' పేర వ్యాఖ్యానం రచించాడు.

సంగీతంలో క్లిష్టమైన విషయాలను తెలుసుకోవడానికి సింగభూపాలుని సంగీత సుధాకర వ్యాఖ్య ఎక్కువ ఉపయోగకారిగా ఉంది. గ్రామ రాగాలను వివరించే సందర్భంలో సింగభూపాలుడు. పార్శ్వదేవ, మాతంగ, భరతచార్యుల రచనలనుండి శ్లోకాలను ఉదహరించాడు. స్వరాధ్యాయం, రాగాధ్యాయం, ప్రకరణాధ్యాయాలలో 'పార్శ్వదేవుని' సంగీత సమయ' సారాన్ని అనుసరించి ఆయన శ్లోకాలను ఉదహరించాడు. కల్లినాథుడు తన వ్యాఖ్యానంలో త్రిస్థాయి, స్వరాలను సత్త్వ, రజ, తమో గుణ ప్రేరితాలుగా భావించి వ్యాఖ్యానించాడు. అందువల్ల "శరీరే ప్రతిస్థాన ముక్తా సంఖ్యాక నాఓ సన్నివేశ స్సతత్రశ్రుత్యు త్రాధ స్వచ" అని అంటాడు. నాద విద్యా ప్రశస్తిని గూర్చి తెలుపుతూ "పరమేశ్వరా రాధనార్థం గీయమానం గానం ధర్మహేతుః తస్మాత్ గాయంతం; స్త్రీయుః కాయయన్తే" అని అంటాడు. ఈ విషయాన్ని గూర్చి సింగ భూపాలుడు సంగీత సుధాకర వ్యాఖ్యలో "గీతోప జీవనమర్థసాధనం శృంగార స్రాద్ధీపన విభావ రూహ తృత్కామ సాధనం" అని అంటాడు. ధ్వని ఉత్పత్తిని గూర్చి సింగభూపాలుడు సంగీత సుధాకర వ్యాఖ్యతో తెలుపుతూ ఏదేని అది వస్తుస్పందన మూలకమని అనుకరణాత్మకమని" పేర్కొన్నాడు.

శార్గదేవుడు 12 వికృతి స్వరాలను గుర్తించి ద్వాదశ వికృతాల పేర్కొన్నాడు. అవి చ్యుత, షడ్జ, అచ్యుతషడ్జ, సాధారణ ఋషభ, సాధారణ గాంధార, అంతర గాంధార, చ్యుతమధ్యమ, అచ్యుత మధ్యమ, త్రిశృతి, పంచమ, కైశికీ పంచమ, చతుశృతి దైవత, కైశికేనిషాద, కాకలీ నిషాదములు. వీటిలో దోషాలను తెలుపుతూ సింగ భూపాలుడు సంగీత సుధాకర వ్యాఖ్యలో "తధాస్వరా అపిస్థాన విశేషణీత్యర్థః నను యధాషడ్జా దీనాం సప్తానాం స్వరాణాం స్థానవిశేషణవ బేస్తాత్వికః ప్రతీయుః" అంటూ వికృత స్వరాలు శృతిస్థాన విశేష సంజాతములంటారు. అచ్యుతస్వరాలు శుద్ధమునకు భిన్నముకావని అది ఒక స్థానంలోనే ఉన్నాయని అంటూ సింగభూపాలుడు "తేశు దా సప్తస్వర ఏవ వికృతావస్థావికారం ప్రాప్తా ద్వాదశ సంఖ్యాకా భవంతి" అని ప్రశ్నిస్తూ తానే "అచ్యుత స్తుత స్వామేవ శృతావ వస్థితః పూర్వశృతి విహీనేకయా వికృతోభవతి" యద్యపి పూర్వశృతి విహీనత్యేత స్థాన స్థిత తత్పాత్ ధ్వని వికారోనాస్తి" అంటూ సమాధానం చెప్తాడు.

ఈ దృష్టితో చూసి ఆధునిక సంగీతకారులు షోడశ స్వరాల పదహారింటిలో శుద్ధస్వరాలు 7 గాక మిగిలిన స్వరాలను వికృత స్వరాలని గుర్తించారు. ఒకస్థాయిలో గల 16 స్వరాలకు షోడశ స్వరాలని పేరు. అవి 12 స్వర స్థానాలలో పుడతాయి. సింగభూపాలుడు శార్గదేవుడి సంగీతరత్నాకరంలో ఏడవ అధ్యాయమైన నృత్యభాగానికి 'లాస్యరంజని' పేరుతో సంస్కృత కన్నడ భాషల్లో వ్యాఖ్యానం రచించాడు. కన్నడభాషలో నాట్యశాస్త్రంలో స్వతంత్రంగా రచించిన గ్రంథాలు లేవు అని చెప్పవచ్చు. లాస్యరంజనిలో గల 868 పద్యాల్లో 778 పద్యాలు కందంలో రచించబడ్డాయి. దీనిలో నృత్య లక్షణాలను

తెలుపుతూ సింగభూపాలుడు భావ, తాళ, లయ యుక్తమైన అభినయమే నృత్యం అని అంటాడు.

సంగీత సుధాకరంలోని కొన్ని శ్లోకాలు శైలికొరకు.....

సంగీత రత్నాకర నామధేయ గ్రంధస్యటికాం స్ఫుట దర్శితార్ధం
శ్రీ సింహభూపః స్వకుల ప్రదీపస్తనోతి సంగీత సుధాకరాఖ్యమ్ 7
దుర్బోధ భరతాదిభిర్విరచితం శాస్త్రం చిరాభ్యాసతః
సంగీతాగమ సార విద్భిరఖితాః సార్ధం విచార్య స్ఫుటమ్ 8
విద్యాజాత విశారదః సహృదయః శ్రీసింహపృథ్వీపతిః
లోకానుగ్రహ వాంఛయా వివృణుతే సంగీత రత్నా కరమ్ ॥ 9
అతిగంభీరే విషయే కలిపయవేద్యేత్విహ గ్రంథే
సమ్యగ్వా ఖ్యాన కుశలః సర్వజ్ఞః సింహ భూప ఏవైకః 11
ఇతి శ్రీమదంధ్ర మండలాధీశ్వర ప్రతిగండభైరవ శ్రీ అనపోత
నరేంద్ర నందన భుజబల భీమశ్రీ సింహ భూపాల విర
చితాయాం సంగీత రత్నాకర టీకాయాం సుధాకరాఖ్యా యామ్.

సంగీత రత్నాకరానికి 'సుధానిధి' అనే వ్యాఖ్య వ్రాసి దానిలో సింగభూపాలుడు స్వయంగా 'సమ్యగ్వ్యాఖా కుశలః సర్వజ్ఞ సింహభూప ఏవైకః" అని తెల్పుకున్నాడు.

కువలయావళి :

కువలయావళికే మరొకపేరు రత్నపాంచాలిక. ఈ నాటిక శ్రీహర్షుడు రచించిన 'రత్నావళి'కి కొంత పోలిక ఉన్నా ఇది స్వతంత్ర గ్రంథం. సంస్కృతభాషలోని కమ్మని పలుకులతో రసపేటిక అయిన 'రత్నపాంచాలిక'ను రచించానని తన గురించి తాను గ్రంధాంతంలో తెలుపు కున్నాడు.

"పూర్ణేయం సింగభూపేన గ్రధితా మధుజల్పితైః ।
రత్న పాంచాలకా నామ నాటికా రసపేటికా॥"

కువలయావళి నాలుగు అంకాల నాటిక. శ్రీకృష్ణుడు కువలయావళిగా అవతరించిన భూదేవిని పెళ్ళిచేసు కోవడం ఇందులో ఇతివృత్తం. ఇది స్వతంత్ర రచన. రాచకొండలోని ప్రసన్న గోపాలుని వసంతోత్సవ సమయంలో దీనిని ప్రదర్శించేవారు. ఈ నాటకంలో కథ, పాత్రచిత్రణ, రసపోషణ ఔచిత్యవంతంగా తీర్చిదిద్ద బడ్డాయి.

సింగభూపాలుడు వైదికమార్గం వృద్ధిపొందాలని అంటూ ముల్లోకాలు సుఖంగా ఉండాలని కవులు సరసమైన సాహిత్యాన్ని మాత్సర్యములో మునిగిన హృద యాలు గలవారు కళంకాలు పలుకకుండా ఉండే విధంగా రాయాలని కోరుతున్నాడు.

"కళ్యాణమస్తు జగతాం సతతం త్రయాణం
సంవర్ధితో భవతువైదిక ఏవ మార్గః
సారస్వతాని సరసాని కవీశ్వరాణాం
మత్సర్యదిగ్ధ హృదయా నకలంకయంతి"

ఈ రత్న పాంచాలికలో ఎన్నో చక్కని శ్లోకాలను సింగ భూపాలుడు రచించాడు. వాటికి ఉదాహరణ.

ఉత్ఫుల్ల గండయుగ ముద్గత మందహాస।
ముద్వేల రాగముర రీకృతి కామతంత్రమ్ ॥
హస్తేన హస్త మవలంబ్య కదాను సేవే
సల్లాప రూప మమృతం సరసీరు హాక్ష్యాः॥
రాజత్కోరక కంటకా మధుకరీ ఝంకార హుంకారిణీ
రాలోలన్తబ కస్త నీరవిరలా నున్న ప్రవాలాధరాः।
ఆలింగంతి లతౌ వధూరతి తరా మాన మ్రశాభాకరై
రత్యారూఢ రసా రసాల రసికాः కాంతా వసంతోత్సవే.

1. నాందీ శ్లోకాలు

శృంగార వీర సౌహార్ద, మౌగ్ధ్య వయ్యార్ధ్య సౌహృదమ్
లాస్యతాండవ సౌజన్యం దాంపత్యమ్ తద్భజామహే 1-1
బీజావాప ముపేయివాన్ స్మృతి వశాద్రాగోష్మణోద్భేదవాన్
అన్యోన్యస్య కరాంగుళీ ఘటనయా ప్రాప్తప్రవా

లోద్గమః
విశ్రంభేణ వికాసవాన్ సఫలతామైక్యేన సంభావయన్
కల్యాణం భవాతాం కరోతు శివమోరానంద
కల్పద్రుమః 1-2

2. ప్రస్తావన

అహాసాహిత్య సౌభాగ్యం శ్రీసింగధరణీపతేః
శ్లాఘాయై యస్య సన్నద్ధా విశ్వేశ్వర సరస్వతి 1-3
నేతామన్మథ కారణం యదుపతిః శ్రీయన్న పోతాత్మజో
నాట్యాలంకృత నిర్మితౌ పరిణతః శ్రీ సింగభూపక్కవిః
ఏషాపండిత మండలి రసకలా సామ్రాజ్య సంజీవని
పుణ్యేనద్యా పురాకృతేన ఫలితోమేనాట్య విద్యాశ్రమః
1-4

3. భరతవాక్యం

కల్యాణమస్తు జగతాం సతతం త్రయాణాం
సంవర్ధితో భవతు వైదిక ఏవమార్గః
సారస్వతాని సరసాని కవీశ్వరాణాం
మాత్సర్య దిగ్ధ హృదయాన కలంకయంతు

4.కందర్ప సంభవం

ఇది రూపక భేదాల్లో ఒకటైన భాణం. మన్మథుని జననం ఇందులోని ఇతివృత్తం. ఈ గ్రంథం అలభ్యం. 'రసార్ణవ సుధాకరం'లో స్నేహాన్ని వివరిస్తూ దీనిలోంచి ఉదహరించిన ఒక శ్లోకం మాత్రమే లభిస్తున్నది.

"ఉభే తదానీ ముభయోస్తుచిత్తే
కదుష్టని ఃశ్వాస చరిష్ణుకేన
యేకీ కరిష్యన్నను రాగశిల్పీ
రాగోష్మణైవ ఁదవతా మనైషీత్

సింగభూపాలునికి వివిధ శాస్త్రాలందు గల పాండిత్యం అపారమని చెప్పొచ్చు. అతనికి వ్యాకరణ శాస్త్రమందు, సంగీత శాస్త్రమందు, రసాలంకార నాట్యశాస్త్రంలో అసాధారణమైన ప్రజ్ఞగలదు అని అనుటకు ఈ కావ్యాలే ఉత్తమ ప్రమాణాలుగా చెప్పవచ్చు. సింగభూపాలుడు వసంతోత్సవాలను ఏర్పాటుచేసి రాజ్యంలో ఉన్న కవి పండిత, గాయకులను, శాస్త్రాచార్యులను దీవించి సన్మానాలు చేసేవాడు.

తెలుగు సాహిత్య చరిత్రలో రేచర్ల పద్మనాయక యుగం ముఖ్యఘట్టం. కాకతీయుల పతనాంతరం కోస్తాంధ్రలో ఆవిర్భవించిన రెడ్డి-రాజులతో, రాయలసీమ పరిసర ప్రాంతాలలో ఏర్పడిన విజయనగర రాజులతో సమ ఉజ్జీగా రాచకొండ రాజులు తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహించారు. కాని తెలుగు సాహిత్య చరిత్రలో రెడ్డి రాజులకు, విజయనగర రాజులకు దక్కిన కీర్తి రాచకొండ రాజులకుగాని, వారు ప్రోత్సహించిన కవులకుగాని దక్కలేదు.

రాచకొండ గొప్ప సాహిత్య సంపదకు, ఉద్దండ కవి పండితులకు, ప్రజాసాహిత్యానికి నిలయమని ఇట్టే తెలిసిపోతుంది. ఒక్కమాటలో చెప్పుకోవాలంటే రాచకొండ కవులు తెలుగు సాహిత్యానికి, తెలంగాణ సాహిత్యానికి చేసిన సేవ ఎనలేనిది.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కవితాలోకపు (కవి) విమర్శకుడు - ఎస్టీడీ

- కూకట్ల లోనుమంతరెడ్డి, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

ఏవాదం, ఏ ఇజం అన్నది ఎస్టీడీ చంద్రశేఖర్‌కు ముఖ్యంకాదు. అనలు కవి కావడమే ముఖ్యం. ఈ వస్తుమయ ప్రపంచాన్ని కవితా దృష్టితో చూడడం చెప్ప గలగడమే ముఖ్యం. చెప్పిన విషయంలోని వస్తువు ఏది అన్న విషయాన్ని సమాజమో, విమర్శకుడో నిర్ణ యించు కుని ఆస్వాదిస్తారు. కవి అన్నవాడు అన్ని గుణాలను, స్వభావాలను, లోతులను కనిపెట్టగలిగి ఏ విషయాన్నైనా పారదర్శకతతో, వాస్తవికతతో చెప్పే ప్రయత్నం చేయాలి. అందుకే ఎస్టీడీ చంద్రశేఖర్ కవిత్వంలో మార్మికత అన్నదే కనపడదు. వారి కవితలోని ప్రతి అక్షరం తననుతాను ప్రత్యక్షంగానే పరిచయం చేసుకుంటుంది తప్ప ఒక ఫజిల్‌గా పాఠకునికి అనిపించదు.

సహజమైన వస్తువులనుకూడా అతి సహజసుందరంగా చెప్పడం ఎస్టీడీ చంద్రశేఖర్‌కే సాధ్యపడింది. మనసులో మెదిలిన భావాలకు భాషతో రూపాన్ని తయారుచేయడం అన్న విద్యను ఎస్టీడీ చంద్రశేఖర్ శ్రీశ్రీ దగ్గరినుండే నేర్చు కున్నారని అనిపిస్తుంది. అంతగా కవితాశిల్పం కుదిరినకవి ఎస్టీడీ చంద్రశేఖర్. కవితావేశం ఎలా ఉన్నా కవిత నిర్మాణంలో శేషేంద్రజాలంకూడా మన కన్నులను మిరు మిట్లు గొలుపుతుంది. ఓ పట్టాన దేనికీ పట్టుపడక భావ, అభ్యుదయ కవిత్వ ధోరణులను అనుసరిస్తూ వాటిని కూడా తన కవిత్వంలో విడువక విమర్శించిన లోతైన విమర్శక కవి ఎస్టీడీ చంద్రశేఖర్.

"రిక్షావాడూ
భిక్షగాడూ మా కవితావస్తువులే
రిక్షాలో మూడు కిలోమీటర్లు
ప్రయాణం చేసి
వాడి కష్టానికి ప్రతిఫలంగా
వాడి చేతుల్లో పెడ్తాం ఒకటిన్నర
సానుభూతితో చూస్తాం
చెమటసు కక్కే వాడివైపు
వాడు గొణుక్కున్నా పట్టించుకోం
మేం అభ్యుదయ కవులం"

తన కవిత్వంలోను, తన కలంలోను అభ్యుదయాన్ని కోరుకునే కొంతమంది వ్యక్తులు వారి వ్యక్తిత్వంలో అభ్యుదయాన్ని చూపెట్టలేకపోతున్నారు. ఒక సానుభూతి చూపుచూసి తమ ఆత్మసాక్షిని సమాధాన పరుచుకుంటూ వెళ్ళిపోతున్నారు అంటూ అభ్యుదయ మాటల ముసు గుని లాగిపారేసి చేతలలోలేని అభ్యుదయాన్ని మాటలతో మాత్రమే అనుసరిస్తున్న అభ్యుదయ సమాజాన్ని మనకు పారదర్శకంగా పరిచయం చేశారు ఎస్టీడీ చంద్రశేఖర్. అంతేకాదు భావకవిత్వాన్ని ఈ సడించుకున్న అభ్యుదయ కవిత్వాన్ని వ్యంగ్యంగా తూర్పార బట్టారు.

"భావకవుల్ని సుతారం ఒప్పుకోం
ఛందస్సులంటే మాకు గిట్టవు
ప్రణయ నాయికలు
మా సరసన చేరలేరు
పెళ్లాన్ని ప్రేమిస్తాం
అంత మాత్రం చేత
ప్రేమ కవిత్వం వ్రాయం
ప్రకృతి మాకు కంటగింపు
ఊహల ఊడిగం మాకు కంపు
పలాయన వాదమంటే మాకసహ్యం
మానవతా వాదం మా సౌధం
సామాజిక స్పృహ మా సంజ్ఞల్లో
సమతా వాదం మా కను సన్నల్లో"

అంటూ భావకవితా వ్యతిరేక పునాదులపై నిలబడిన అభ్యుదయ కవుల మానసిక డొల్లతనాన్ని బయట పెట్టారు. దశాబ్దాలపైబడి సాగిన ఈ అభ్యుదయ భావాలు, అభ్యుదయ కవిత్వం ఏమీ సాధించలేక

పోవడాన్ని గమనించిన కొందరు దిగంబర కవుల పేర ముందుకు వచ్చారు. "అభ్యుదయ రచన సమకాలీన జీవిత పరిస్థితులకు, రాజకీయ వాతావరణానికి, ఆర్థిక సమస్యలకు, సమాజ సంఘర్షణకు, నైతిక సందర్భాలకు, ఐహికాముష్మిక సిద్ధాంతాలకు, వైజ్ఞానిక విశేషాలకు అనుగుణ్యంగా అనుకూలంగా తగిన మార్పులతో విలసిల్లవలెను" అన్న పి.వి.రాజమన్నారుగారి మాటలు ఈ సందర్భంగా గుర్తు చేసుకో దగినవి. అభ్యుదయ కవితాధోరణివల్ల అనుకున్న స్థాయిలో మార్పులు రాలేదని భావించిన నగ్నముని, నిఖిలేశ్వర్, చెరబండరాజు, మహా స్వప్న, జ్వాలాముఖి, భైరవయ్య ఈ ఆరుగురు కవులు తమను దింగంబర కవులుగా ప్రకటించుకున్నారు. వీరు వెలువరించిన కవిత్వమే దింగంబర కవిత్వం. అందుకే

"మేం దిగంబరులం
మేం వేమన సంతతి వాళ్ళం
పచ్చిపుళ్ళపై కారం చల్లటం
మాకు సరదా
కవిత్వంలో పరదాలంటే మాకు గిట్టవు
అశ్లీలమే మా ఆయుధం
జుగుప్సే మాకు కవచం
మేం ఆరుగురం
మాదంతా ఒకేదారి
మా వెనుక ఎవరూ రాకున్నా
మా సరదా మాది"

ఇలా దిగంబర కవుల కవిత్వంపై బాహాటంగానే తమ అభిప్రాయాన్ని ప్రకటించారు ఎస్వీడీ చంద్రశేఖర్. అశ్లీల పదజాలం, జుగుప్స, భాషలో స్వేచ్ఛ, కొంతఇబ్బంది కరమైన కవిత్వాన్ని వెలిబుచ్చిన ఈ కవులు, కవిత్వం ఎక్కువకాలం ఎక్కువమంది ఆదరణకు నోచుకోలేక పోయాయి. అందుకు కారణంగా సి. నారాయణరెడ్డిగారు చెప్పిన "సంప్రదాయ విచ్ఛేదం వీరి ధ్యేయం. కసి వీరి కవిత్వానికి ఊపిరి" అన్న మాటలను ఊహించవచ్చు.

"మేం విప్లవ కవులం
మా సంఘం విరసం
సరసమంటే మాకు పరమ అసహ్యం
చంపటం చావటం
మాకు తెలిసిన విద్యలు
ఈటెలు బాకులూ
కత్తులూ కటార్లూకాదు మా ఆయుధాలు
తుపాకులు బాంబులు మా సయిదోళ్ళు"

అంటూ విప్లవ కవిత్వాన్నికూడా విమర్శించారు ఆచార్య ఎస్వీడీ చంద్రశేఖర్. ఈ కవితా ధోరణులన్నీ కాలానుక్రమంగా ఒకదాని తరువాత ఒకటి వచ్చాయి. ఆ ధోరణులను అందులోని లోపాలను తన కవిత్వంలో కవిత్వీకరించారు ఎస్వీడి. ఎస్వీడీ చంద్రశేఖర్ రచించిన 'రణగొణధ్వనులు' దీర్ఘకావ్యంలో పై కవితాధోరణులపై కల విమర్శనాత్మక కవిత్వం పాఠకులకు కనిపిస్తుంది.

ఇలా భావ, అభ్యుదయ, దిగంబర, విప్లవ కవిత్వాలను విమర్శించిన ఎస్వీడీ చంద్రశేఖర్ ఆయా కవితా ధోరణుల వ్యతిరేకికాడు. అతని దృక్పథం తెలియాలంటే కవిత్వంపై అతని అభిప్రాయం ముందుగా తెలియాలి. 'కవిత్వం - మనిషి' అన్న కవితలో ఎస్వీడీ చంద్రశేఖర్ కవిత్వంపై తన అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా ప్రకటించారు.

"కవిత్వమే లేకపోతే
మనిషి జీవితం మృగతుల్యమే అవుతుంది
మనిషి ఒక కవిత్వపు జంతువు
మనిషిలోని భావోద్వేగాల అభివ్యక్తే కవిత్వం"

ఈ మాటలు ఇప్పటి వరకు మనం తెలుసుకున్న ఎస్వీడీ చంద్రశేఖర్‌ను మనకు మరోకోణంలో చూపుతాయి. కవిత్వమే లేని నాడు మనిషి జీవితం అగమ్యగోచరంగా మారుతుంది. కవిత్వమంటే మనిషే. మనిషి అభివ్యక్తే కవిత్వం. అందుకే

"కవిత్వం మనిషి ప్రధానం
అతని చుట్టూ ఉన్న ప్రపంచ ప్రధానం
రక్తీ, అనురక్తీ, భక్తీ, ముక్తీ
అన్నీ కవిత్వమే
బాధే కవిత్వం, సంతోషమే కవిత్వం

ఆశ్చర్యమూ కవిత్వమే
అసహ్యమూ కవిత్వమే
ఆశా కవిత్వమే
నిరాశా కవిత్వమే
నిస్పృహా కవిత్వమే
ఈర్ష్య, అసూయ, ద్వేషాలూ కవిత్వమే
ధిక్కారమూ కవిత్వమే
జాతి, దయా, ధర్మం కవిత్వమే
శాంతి అశాంతి కవిత్వమే"

అంటారు ఎస్వీడీ చంద్రశేఖర్. మనిషిలోని ప్రతి ఆలోచన, అనుభవం, అనుభూతి అన్నీ కవిత్వాలే. అయితే ఇది ఎవరికి అంటే జీవితాన్ని కవిత్వీకరించుకొని చూడ గలిగినవాడికి. కవి అన్న వాడికి సమస్త చారాచార ప్రపంచమూ వస్తువమయంగానే కనిపిస్తుంది. కవిత్వ మనేది చూడలేని గుణమో, లక్షణమో కాదు. ప్రతి మనిషిలోను ఈ కవిత్వమనే మంచి అణువు ఉంటుంది.

"కవిత్వం అనేది మనలో ఉన్న
ఒక మంచి అణువు
అది విస్తరించి వ్యాప్తి చెందుతుంది
అది అరుదైందిగా ఉంటుంది
అది మనల్ని ప్రక్షాళనం చేసేదిగానూ ఉంటుంది
అది మన సంపూర్ణ ఉనికినే
పైకెత్తి పైపైకెత్తి చూపిస్తూ ఉంటుంది"

విలియం హేజ్‌లిట్ కవిత్వానికి ఇచ్చిన విర్వచనాన్ని చదివిన ప్రేరణతో ఎస్వీడీ చంద్రశేఖర్ రచించారు. ఈ కవిత అసలు ఎస్వీడీ చంద్రశేఖర్ దృష్టిలో అనలు కవిత్వము అంటే ఏమిటో మనకు చెప్తుంది. రాశిలో తక్కువే అయినా వాసికెక్కిన కవిత్వాన్ని నిర్మించినవారు ఎస్వీడీ చంద్రశేఖర్. వారి జీవితాన్ని కవిత్వాన్ని వేరుచేసి చూడలేము. సూక్ష్మకవితలు, ఎస్వీడీలు, రణగొణధ్వనులు వంటి పేర్లతో కవిత్వాన్ని ప్రయోగాలకు గురిచేసి విజయాలను సాధించినా, భావకవితను వెదచల్లినా, అభ్యుదయ భావాలను విరజిమ్మినా అది ఎస్వీడీ చంద్ర శేఖర్ చేతిలో అద్భుత కవితాశిల్పంగా మారి పాఠకులను కవిత్వ తీరాలవెంట పరుగెత్తేలా చేస్తాయి అనడంలో ఎటు వంటి సందేహమూలేదు.

ఆధార గ్రంథాలు :

1. హేమంత హసంతిక (కవితా సంపుటి) - ఆచార్య ఎస్వీడీ చంద్రశేఖర్.
2. జీవిత రేఖలు (కవితా సంపుటి) - ఆచార్య ఎస్వీడీ చంద్రశేఖర్.
3. సౌందర్యం ఎక్కడ ఉంటుందో అక్కడ నేను (కవితా సంపుటి) - ఆచార్య ఎస్వీడీ చంద్రశేఖర్.
4. రణగొణధ్వనులు (దీర్ఘకవిత) - ఆచార్య ఎస్వీడీ చంద్రశేఖర్.
5. సూక్ష్మకవితలు (కవితా సంపుటి) - ఆచార్య ఎస్వీడీ చంద్రశేఖర్.
6. ఎస్వీడీలు (కవితా సంపుటి) - ఆచార్య ఎస్వీడీ చంద్రశేఖర్.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పాపసాబు మాట పైడిమూట - విశ్లేషణ

- డా॥. పఠాన్ ఖాసిం ఖాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మోడర్న్ ఇండియన్ లాంగ్వేజస్, అలిగర్ఫ్ ముస్లిం విశ్వవిద్యాలయం, అలిగర్ఫ్, ఉత్తర ప్రదేశ్.

ఆంధ్ర సాహిత్యములో శతకానికి ఒక విశిష్ట స్థాన మున్నది. సామిత్య చరిత్రకారులు, పండితులు కొందరు దీనికి ప్రముఖస్థానమును ఒసంగనప్పటికీ యిది మిక్కిలి ప్రజాదరణను పొందింది. శతకమనగానే అదికముగా గుర్తుకు వచ్చేది వేమనయే. స్వానుభవముతో ప్రజలకర్థ మయ్యే భాషలో సంఘములో జరిగే యదార్థ సంఘటన లను సునిశిత దృష్టితో విమర్శిస్తూ ప్రబోధిస్తూ వేమన శతకము సాగుతుంటుంది. అట్లే పాపా సాహెబ్ గారి శతకం సహితం విరచీతం. ఈ శతకము ఆటవెలది ఛందస్సులో నడయాడింది.

'పాపసాబు మాట పైడిమూట' అనే మకుటంతో ప్రకాశిస్తుంటుంది. ప్రజా బాహుళ్యానికి సుపరిచితమైన చక్కని నుడికారాలతో, జాతీయాలతో నిండి ఉండి. సాధారణంగా ఈ కవి పద్య పూర్వార్ధంలో విషయాన్ని వివరించి, మూడవపాదంలో దృష్టాంతాన్ని విరచించి చతుర్ధ పాదములో మకుటమును అలకరిస్తుంటారు. కొన్ని పద్యములలో తుదకు కేవలం 'సాబు' అనే పదన్నే మకుటంలోని మణిలా రాజిల్లచేస్తుంటారు. మరికొన్ని పద్యములు మకుట విరహితముగా ప్రకాశిస్తుంటాయి.

ఈ శతకమును శ్రీబ్రహ్మానందరెడ్డి గారికి యంకిత మిస్తూ కవి.. "మానవతా ప్రపుల్లాత్మోన్నత్య దేదీప్యమాన దివ్యస్ఫూర్తియు, కులమతాలకు, రాగద్వేషాలకతీతుడై అఖిలాంధ్ర ప్రదేశములో 'అజాత శత్రువు'గా పరిగణిం పబడు 'సౌజన్యమూర్తియు'నైన శ్రీ బ్రహ్మానందరెడ్డి గారి కంఠసీమలో యీ 'అనపద్య హృద్య శతపద్యశత పత్రమాలను' ఆదరమేదుర గౌరవ భావముతో అచంచల భక్తి విశ్వాసాలతో అలంకరిచుచున్నాడను" అని నుడి వినారు.

ఈ శతకారంభములో 'ఆవేదనా నివేదన' అనే శీర్షికతో కి తన జీవితంలోని చేదు అనుభవములను నివేదించారు. ఈ నివేదనలోని విషయాలు సహితం ప్రకృత శతకంలో ప్రతిబింబితం. ఇందు ప్రబోధాత్మకములు, ప్రస్తుత్యాత్మ కములు విమర్శానాత్మకములయిన పద్యాలు విర చితము.

ప్రస్తుత శతకారంభములో పాపా సాహెబ్...

మానవతాధర్మమిల - మానవ జాతిని చనిపోయి హిం
సానిరతోగ్రదానవత - స్వైరవిహారమొనప్పజొచ్చె, పా
షాణముగుండెలోనయిన సౌహృద సౌరభములో
గుబుల్కొనుం
గాని అవేమి కన్పడవు, క్రౌర్యము దప్పగ మాన
వాత్మలన్

అని విరచించారు. ఇంతటి భీకర పరిస్థితులలో జీవితంసాగించిన కవిచే ప్రణీతం ప్రస్తుత శతకం. సాధారణంగా శతకాలు 100 కంటే ఎక్కువ పద్యాలతో నిండి ఉంటాయి. అదేవిధంగా పాపా సాహెబు గారు సహితం శతాధికంగానే ఈ శతకంలో 105 పద్యాలు విరచించారు. ఈ శతక ముద్రణ సమయములోనే పాపా సాహెబ్ గారు పరమపదించారు. శతవత్సరాలు పూర్తగా జవించకపోయినా ఈ శతాధిక పద్యరచనతో వారి సాహిత్య సేవ వ్యాసంగము సంపూర్ణమయ్యింది.

శతకారంభముగావిస్తూ కవి...

ఆశలేని నరునకాశయమే సున్న
ఆశయమ్ము లేక అబ్బురుగుఱి
ససియు ఫలము విత్తు పసనెడుగువిధాన
పాపసాబు మాట పైడిమూట

అని మానవుడు ఆశాజీవిగా ఉండాలని ఉద్బోధి స్తుంటారు.

విత్తనాల నుండి పైరు, పైరు నుండి పంట వస్తుం టుంది. అట్లే ఆశ నుండి ఆశయము (ఆధారము),

ఆశయము నుండి లక్ష్యము చేకూరుతుంటుంది. మానవుని జీవితానికి లక్ష్యమొకటి ఉండాలి. లక్ష్యములేని జీవితం నిరర్థకం. కవి లక్ష్య సాధనకు మార్గం నిర్దేశిస్తున్నారు. ఆశ లక్ష్య సాధనకు మూలం. ఆశయే లేకపోతే నరుడేమీ సాధించలేడు. అందుకే కవి ఆశ లక్ష్యసాధనకు బీజమని వివరించారు. ఆశయం పైరు లాంటిది. లక్ష్యం పంటలాంటిది. ఆశ లేనిదే మానవుని ఆశయముండదు. ఆశయము లేకుండా లక్ష్యం చేకూరదు. బీజరహితంగా అంకురముండదు. అంకుర రహితంగా ఫలముండదు. ఈ ఉత్కృష్ట దృష్టాంతంలో పాపాసాహెబ్ పరమ సందేశము ప్రతిబింబితము.

ఎటువంటి దారిద్ర్యానైన్నానా భరించవ్చుగాని, ఆశా దారిద్ర్యమంటే మానవునికి మనుగడే ఉండదు. ఒకవేళ ఉన్నప్పటికీ నిష్ఫలమే. కొఆబట్టే విద్వాంసులు కామికాక మోక్షకామికాలేడని ప్రవచించారు. కోరిక లేకుండా మానవుడు ఉండడమసంభవము. సూక్ష్మంగా ఆలోచిస్తే ఏ కోరిక లేకుండా ఉండాలని అనుకోవడము కూడ ఒక కోరికే అవుతుంది కదా! కావున మానవులందరూ ఆశాజీవులే. ఆ ఆశలు సదాశలతే ఆశయాలు సదాశయాలవుతాయి.

సదాశయాలతో సులక్ష్యాలు సుసాధితం. అని కవి రపబోధము విదితం.

పేదల నోళ్ళుగొట్టి బ్రదికే ప్రభువును నిరసిస్తూ...

మృగచయమ్ముమెక్కు మృగపతిత్యము కంటె
చీమ బ్రతుకు మేలు స్వీయజనుల
పేదనోర్లుగొట్టి విభవమ్మునం గ్రాలు
సార్వభౌమకంటె సాధుమేలు

అని కవి ఈ పద్య రచన గావించారు.

పేదవాళ్ళను పీడించే ప్రభువు ఎంత క్రూరుడో క్రూరమృదుదృష్టాంతంలో ప్రస్ఫుటం. తనను విశ్వసించిన ప్రజానీకాన్ని తమ ప్రభువే వంచిస్తే ఇక వాళ్ళగతేమి కావాలి. అందుకే మంచిరాజు ప్రజాక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పరిపాలించాలనే పాపాసాహెబు గారి ప్రగాఢాభిలాష ఇందులో సువ్యక్తం.

దానం చేయని లోభి ధనాన్ని ఎవ్వరూ ఆశించరని దిగువ పద్యంలో కవి విస్పష్టంగా వివరించారు.

విడుపులేని లోభివిత్తము నాశింప
దుర్వినెవడు! గడలియుప్పనీరు
ఎవడు గోరు గ్రోలి నేటి జలము గాక
పాపసాబు మాట పైడిమూట

ధనమెంత సంపాదించినప్పటికీ అది మన అవసరాలను తీర్చటానికే కదా! కాని లోభితన అవసరాలేమానుకొని కూడబెడుతుంటాడు. అటువంటివాడు అన్యుల అవసరాలకు ఏమి దానం చేస్తాడు. కాబట్టి అతని డబ్బును ఆశించినా ఫలితముండదు. నిరుపేద అయినప్పటికీ పరోపకారి అయితే తన అవసరాలు మానుకొని అయినా ఇతరులకొసంగుతుంటాడు. అందుకే అవసరం వస్తే విత్తమున్నవానికంటే చిత్తమున్న వానిని అర్థించట ముత్తమము. అప్పుడు అవసరము తీరుతుంది.

లోభి ధనాన్ని సముద్రజలంతో పరోపకారి ధనాన్ని ఏటి నీటితో పోల్చారు. సాగరమపార గంభీర నిరతనీర పూరితము. నది సీమితాల్పగంభీరము. సర్వధున్నుల్లో సదాజలముండదు.

సముద్రంలో సదా జలమున్నా అవి త్రాగటానికి పనికిరావు. నదిలో ఒకప్పుడు నీళ్ళు లేకపోయినప్పటికీ ఇసుక తీసి చలం త్రవ్వుకొంటే త్రాగటానికి పనికివచ్చే మధురమైన మంచినీళ్ళు లభిస్తాయి.

లోభి ధనము అతని మరణానంతరము మన హస్తగతమవుతుందేమోగాని జీవించియుండగా కాదు. కడలినీరు కడలిలో నుండగా త్రాగలేము గాని ఆ నీరే ఆవిరై మేఘంగా పరిణమించి వర్షించినపుడు నదులు నిండి త్రాగటానికి ఉపకరిస్తుంటుంది.

అందాకే పాపాసాహెబు గారు లోభి ధనాన్ని అబ్ధివారితోను పరోపకారి ధనాన్ని ధునీ జలంతోను ఉపమించారు.

సుపరిచిత సందర్భోచిత సునిశితోపయుక్తోపనులు పాపాసాహెబ్ గారి గంభీరాలోచనలకు ప్రతిబింబములు.

మర్త్యుడనునిత్యము మృత్యువును స్మరించు కొంటుంటే సన్మార్గంలో పయనిస్తుంటాడు. దుర్మార్గుడుగా పరిణమించలేడు. ధనాది లౌకిక వాంఛలు తరిగిపో తుంటాయి. అందుకే ఇస్లాం మతం తఱుచూ శ్మశానాన్ని సందర్శిస్తుండాలని దానితో మృత్యువును స్మరిస్తుండాలని సందేశమిస్తుంటుంది. పాపాసాహెబ్ గారు సహితం దిగువ పద్యంలో ఎవ్వరూ కాదనలేని సత్యాన్ని పొందు పరుస్తున్నారు.

రాజ్యమేలు గొప్పరాజైన కూటికే
కారుపేదయైన గాని గొంచు
బోదువెంట గాని పాడె యొక్కటితప్ప
పాపసాబు మాట పైడిమూట

కట్టలు కట్టలు కూడబెట్టిననూ కట్టకడకు కట్టెలపైన కాల్చుతారు గాని కట్టలపైన కాదు కదా! లేదా పుడిమలో పూడ్చుతారు. కావున లోభిగా కాక దాతగా జీవిస్తూ ఎంతో కొంత పుణ్యాన్ని సముపార్జించాలి. కాని పరమపదిస్తే మానవుడు పరమసార్థకుడవుతాడని ఇందు ప్రబోధితము.

ఎదుటివాళ్ళు పరుషంగా మాట్లాడితే తనకెంత బాధ కలుగుతుందో అట్లే తానెదాటి వారితో పలికితే అంతే బాధ కలుగుతుందని గ్రహించాలని విదితపరుస్తుందీ దిగువ పద్యము.

పలుకనలుకఁ బరుడు పరుషాలు మరి నీవు
నొచ్చుకొన్నయటుల, నొచ్చుకొనును
నీవుపరుని తిట్టునిది యెరుగుటె గొప్ప 7

మహాభారతములో ఇలాంటి ఉపదేశమే విన్న తార్థంతో విరాజిల్లుతుంటుంది.

ఒరులేమేమి మొనర్చిన
నరవర యప్రియము తనమనంబునకునగుదా
నొరులకునవి చేయకునికి
పరాయణము పరమధర్ములకెల్లన్

తాను ఇష్టపడేవే ఎదుటివాళ్ళకు ఒసంగాలి, ఒన రించాలి. తనకయిష్టంగా ఉండేవి ఎదుటివాళ్ళకు ఇయ్య కూడదు. చెయ్యకూడదు అని ఇస్లాం ధర్మం సహితం ప్రబోధిస్తుంటుంది.

వాగ్ధానాల కంటే దానాలు ఆవశ్యకమని కవి అదః పద్యంలో బోధామృతం వర్షిస్తున్నాయి.

బువ్వముద్దగాక బోధ, క్షుదార్తుల
బాధతీరునట్టె వానఁగాక
ఎండిపోవుపైరు లెదుగునా ఉఱుముల

అన్న దానావశ్యకతా ప్రాధాన్యతలు పై పద్యములో ప్రకటితము. ఇస్లాంలోను అత్యధికొన్న దానావసరాన్ని ఉపదేశించటం జరిగింది. ఇక్కడ సుపరిచిత సుబోధక ప్రకరణానుగుణ దృష్టాంతముపయుక్తము. ఆకలి బాధ ఊహిస్తే అర్థమయ్యేదికాదు. అనుభవిస్తే అర్థమవు తుంటుంది. కవి స్వానుభవంతో ఇటువంటి సజీవ సాహిత్య రచనగావించారు.

ఆధార గ్రంథాలు :

1. పాపసాబు మాటపైడిమూట - అంకితం 1, 2 పుటలు
2. పాపసాబు మాటపైడిమూట - ప్రథమపుట
3. పాపసాబు మాటపైడిమూట - 1
4. పాపసాబు మాటపైడిమూట - 71
5. పాపసాబు మాటపైడిమూట - 74
6. పాపసాబు మాటపైడిమూట - 76
7. పాపసాబు మాటపైడిమూట - 78
8. తిక్కన ఆంధ్రమహాభారతం శాంతి - 5 - 220
9. పాపసాబు మాటపైడిమూట - 93

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జి.ఎస్.మోహన్ 'నిప్పుకణిక' కవితావిష్కరణ

- డా॥ కె. లక్ష్మణ్, అతిథి ఉపన్యాసకులు, తెలుగు శాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై, తమిళనాడు.

ప్రస్తావన :

ఆధునిక జానపద ఆచార్యత్రయం ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు, ఆచార్య ఆర్వీయస్ సుందరం, ఆచార్య జి.ఎస్.మోహన్. ఈ ముగ్గురు జానపద సాహిత్య వేత్తలు. జానపద సాహిత్యానికి వీరు చేసినటువంటి సేవ అపారమైనది, అనితరసాధ్యమైనది. ఆచార్య జి.ఎస్. మోహన్ గారు 1949 నవంబర్ 3వ తారీఖున అనంత పురంలో జన్మించారు. వీరి మాతామహులు డాక్టర్ చిలు కూరి నారాయణరావు గారు. వీరు తెలుగు, కన్నడ భాషల్లో మొట్టమొదట ఎం.ఎ.చేశారు. అంతేకాకుండా తెలుగులో మొట్టమొదటి పిహెచ్.డి. చేసినటువంటి వారు కూడా చిలుకూరి నారాయణరావుగారే. అలాంటి మాతామహుల వాతావరణంలో పెరగడం వల్ల సాహిత్యం మీద మక్కువతో జానపద సాహిత్యానికి అపారమైన సేవ చేయగలిగారు జి.ఎస్.మోహన్‌గారు. ఈయన "అనంత పురం జిల్లా స్త్రీలపాటలు" అన్న అంశం మీద పరిశోధన చేసి ఫిబ్రవరి 1979లో పిహెచ్.డి.పట్టాను పొందారు. ద్విభాషా రచయిత అయిన ఆచార్య జి.ఎస్.మోహన్‌గారు బెంగళూరు విశ్వవిద్యాలయం, తెలుగు శాఖలో ముప్పై ఏడు సంవత్సరాలుగా ఆచార్యులుగాను, అధ్యక్షులుగాను పనిచేసి డిసెంబర్ 2011వ సంవత్సరంలో పదవీ విరమణ పొందారు. అటు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు విశ్వ విద్యాలయంలో పనిచేయడమే కాకుండా ఇటు ఆంధ్ర ప్రదేశ్ చిత్తూరు జల్లాలోని ద్రావిడ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖలో ఎమెరిటస్ ప్రొఫెసరుగా 2016వ సంవ త్సరం నుండి 2018వ సంవత్సరం వరకు పనిచేశారు. జి.ఎస్.మోహన్‌గారి పర్యవేక్షణలో 11 మంది పిహెచ్.డీలు, 22 మంది ఎం.ఫిల్.లు పరిశోధనలు చేశారు. వీరు యుజిసి ప్రాజెక్టులు చేశారు. వివిధ సాహితీ సంస్థలనుండి పదిహేను పురస్కారాలను అందుకున్నారు. వీరి కలం నుండి దాదాపు డెబ్భై గ్రంథాలు వెలువడ్డాయి. 1.జానపద విజ్ఞానాధ్యయనం, 2.మాస్తిచిన్న కథలు (ఈ గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడెమీ వారు అనువాద పురస్కారాన్ని 2005 ప్రదానం చేశారు), 3.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు-ప్రధాన దేవాలయాలు 4.చిలుకూరి నారాయణరావు జీవితం-వాఙ్మయసేవ 5.పరిశోధన - సామగ్రి సేకరణ 6.కన్నడ స్వయం బోధిని 7.జానపదుల నమ్మకాలు 8.జానపదుల తిట్లు 9.అనుభవ మంటపం (అనువాదం) 10.సామెతలలో సాంఘిక జీవితం మొదలైన రచనలను ముద్రించారు. వీరి కలం నుండి జాలువారిన డెబ్భైవ గ్రంథమే 'నిప్పుకణిక' కవితా సంపుటి. ఈ కవితా సంపుటిలో మొత్తం ఇరవై అయిదు కవితలున్నాయి. ఈ ఇరవై అయిదు కవితల్లోని కవితా విశ్లేషణే ఈ వ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశం.

ఆకలి :

జి.ఎస్.మోహన్‌గారి 'ఆకలిమయం' అనే కవితలో-

"దేవుడు లేడంటాడు నాస్తికుడు / అంతా మిథ్య అంటాడు వేదాంతి
వట్టి భ్రమ అంటాడు మేథావి / శూన్యం అంటాడు విజ్ఞాని
మూఢవిశ్వాసం అంటాడు మరొకడు / సృష్టికర్త దేవుడంటాడు ఆస్తికుడు
ఎవ్వరేమన్ననేమి / సర్వం 'ఆకలి మయం' అంటాడు 'కటిక దరిద్రుడు"(నిప్పుకణిక, పుట.37)

పరలోకం లేదనేవాడు గురించి, అంతా మిథ్యని వెలిబుచ్చే వేదాంతి గురించి, ఇవన్నీ వట్టి భ్రమనే మేథావి గురించి, శూన్యంగా పరిగణించిన మేథావి గురించి, మూఢవిశ్వాసం అని తెలియజేసే మరొకర్ని గురించి, సృష్టించింది దేవుడని నమ్మేవారి గురించి, శ్రద్ధగలవాడు గురించి ఇలా ఎన్ని విధాలుగా ఎవరేమన్నకుంటున్నారనే

విషయానికి అర్థం సర్వం విశ్వవ్యాప్తి కావడానికి మాత్రం ఆకలి ఒకటే అని నిరూపించారు. అంటే ఈ ఆకలి బాధంతా కటిక ధరిద్రుడు గురించే అని కవి వాపోయాడు. మరో కవిత 'అవినీతి'లో

"లోకంలో అవినీతి / పెచ్చుపెరిగిందని గగ్గోలు పెడుతూ
అవినీతికి కారకులెవ్వరని / ప్రశ్నించుకుంటే సరిపోదు
కారకులు ఎవ్వరో కాదు / నువ్వు, నేను, మనమందర మూను"(నిప్పుకణిక, పుట.37)

నేడు సమాజంలో అవినీతికి అడ్డు లేకుండా పోయింది. ఈ అవినీతి అన్నిటికి కారకులెవ్వరని ప్రశ్నించు కుంటే నువ్వు, నేను మనమందరమూను అని రచయిత ప్రస్తావించారు. అంటే లోకంలో జరుగుతున్న వాటన్నిటికీ కూడా ఒక్కరే కారకులుకారు. ఎందుకంటే ఒకరితో మరొ కరు, మరొకరితో వేరొకరు ఉంటారు. ఇలా పెరుగుతూ పోతున్న మనుషులు లాగే అవినీతి కూడా లోకమంతా ప్రాకిపోయిందని కవి వెలిబుచ్చారు.

అన్వేషణ :

అవకాశం ఎలాంటిదో? వాటివల్ల జరిగే ప్రయోజనాన్ని, మార్పుల్ని గురించి రచయిత 'అవకాశం' అనే కవితలో-

"అవకాశాన్ని సృష్టించు లేదా / అవకాశాన్ని సృష్టించగల వ్యక్తుల్ని అన్వేషించు
లేదా / అవకాశాన్ని సృష్టించగల వ్యక్తుల్ని
అన్వేషించే వ్యక్తుల్ని వెదకు / ఇదొక నిరంతర ప్రక్రియ"(నిప్పుకణిక, పుట.38)

ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో అవకాశం కూడా ఒక ప్రక్రియ అంటున్నారు మోహన్‌గారు. ఎందుకంటే అవకాశాన్ని సృష్టించుకో, లేకపోతే వాటిని సృష్టించగల వ్యక్తుల కోసం అన్వేషించు అని చెబుతూనే ఇదొక నిరంతర ప్రవాహికమైన ప్రక్రియని చాటాడు."ఆ అవ కాశాన్ని సొమ్ముగా మార్చుకో / లేదా
అవకాశాన్ని సొమ్ముగా మార్చగల వ్యక్తుల్ని / అన్వేషించు
లేదా / అవకాశాన్ని సొమ్ముగా మార్చగల వ్యక్తుల్ని అన్వేషించే వ్యక్తుల్ని వెదకు / ఇదొక నిరంతర ప్రక్రియ ఇదే నేటి 'మాయాలోకం'"(నిప్పుకణిక, పుట.38)

ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో మోహన్‌గారిది ఒక వినూత్నమైన ప్రక్రియ. ఎందుకంటే అవకాశాన్ని సొమ్ముగా మార్చగల వ్యక్తుల్ని అన్వేషించడమే కాకుండా వాటిని ఒక సొమ్ముగా మార్చగల వ్యక్తుల్ని కూడా అన్వేషించు కోవాలన్నాడు. అంతేకాకుండా ఈ మాయాలోకంలో ఇదొక ప్రక్రియ అని భావించారు.

మరో కవిత 'విధి'లో

విధి విధించిన బంధమే వివాహబంధం / అనుబంధం దానికి ఆలంబనం
విధివక్రిస్తే కురుక్షేత్రం / అదే కరుణిస్తే గంధర్వలోకం"
(నిప్పుకణిక, పుట.39)

బ్రహ్మ రాసిన రాత ఎవరూ మార్చలేరంటారు. అలాగే విధిని కూడా మార్చలేం. అందుకు విధి విధించినటు వంటి బంధమే వివాహ బంధమంటున్నారు. అలాగే అనుబంధం కూడా వాటికి ఊతగా ఉంటుంది. విధి ఒకసారి వక్రిస్తే అది కురుక్షేత్రంగా మారిపోతుంది. కానీ అదే విధి కరుణించినట్లయితే గంధర్వలోకంగా ఉం టుందని తెలియజేశారు.

జీవితం :

జీవితం ప్రతి ఒక్కరికి జీవన ఆధారమే. అలాంటిది జీవితమే లేకపోతే మనిషి జీవించలేడు. జీవించి, మరణించి మరొక జీవిగా జన్మించలేడు. అందుకే మోహన్ గారు 'జీవితం' అనే కవితలో-

"జీవితం రంగులు మార్చే ఊసరవెల్లి
బాల్యం, కౌమారం, యవ్వనం, వార్ధక్యం-
ఇవి జీవితంలో మారే నాలుగు రంగులు
ఇవి జీవితాన్నే మార్చే మరఫిరంగులు"
(నిప్పుకణిక, పుట.40)

మనిషి జీవితం ఎలా మారిపోతుందనే విషయాన్ని పై నాలుగు కవితా పాదాల్లో రచయిత ప్రస్తావించారు.

అంటే జీవితం రంగులు రంగులు మార్చే ఊసరవెల్లి (మూడు వన్నెలు గల తొండ)గా తెలియజేశారు. అంటే బాల్యం, కౌమారం, యవ్వనం, వార్ధక్యం. బాల్యంలో ఒకలాగ, కౌమారంలో ఒకలాగ, యవ్వనంలో ఒకలాగ, వార్ధక్యంలో ఒకలాగ మనిషి జీవితం మారుతూ ఉంటుంది. అందుకే ఈ రోజు ఉన్న మనిషి రేపు ఉంటాడో లేడో అన్న సందేహం కూడా పుట్టుకొస్తున్నది. ఇలా జీవితంలో మార్పు వచ్చే దానిని గురించి నాలుగు రంగులు అంటూ వీటిని జీవితాన్నే మార్చగలిగే మర ఫిరంగులతో పోల్చారు. అందుకే 'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే' సామెత ఉండనే ఉంది.

ఇంతటితో ఆపకుండా 'ఎవరికోసమీ జీవితం' అనే కవితలో కూడా జీవితాన్ని గురించి-

ఏది జీవితం? / ఎమిటీ జీవితం?
ఎందుకీ జీవితం? / ఎవరి కోసమీ జీవితం? (నిప్పు కణిక, పుట.41)

ఇదొక జీవితమేనా? ఎందుకు ఈ జీవితం? ఎవరి కోసమీ జీవితం? అని కవి తన బాధను వ్యక్తపరిచాడు. అంటే మనిషి జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఉంటాయో అన్న మాటకు పై కవితా పాదాలే నిదర్శనాలు.

"మారిపోయింది కాలం / మరచి పోయింది సంఘం
దిగజారి పోతున్నాం మనం"(నిప్పుకణిక, పుట.41)

మనుషులు ఎలా దిగజారిపోతున్నారో అన్న విషయాన్ని రచయిత ప్రస్తావించారు. అంటే కాలం మారిపోయిందన్నారు. అలాగే సంఘం మనుషుల్ని మరచిపోయిందన్నారు. దీనిని బట్టి చూస్తే రచయితలోని సామాజిక దృక్పథం ఎటువంటిదో పై కవితా పాదాల్ని చదువుతుంటే మనకు ద్యోతకమవుతుంది. అందుకే కవి తన కవితా పాదాల్ని చిత్రీకరించినప్పుడు ఆయన మనస్సులో కలిగే ఆవేదన, ఆనందం మొదలైన విషయాలను కవితా పాదాలుగా కన్నీటితో వ్యక్తపరిచారు.

"ఈర్ష్య / ద్వేషం / అసూయ / హింస
వంచన / స్వార్థం / వీటితో నలిగింది
నేటి మన సమాజం"(నిప్పుకణిక, పుట.41)

ప్రాచీన యుగం నుండి ఆధునిక యుగం వరకు జరిగిన విషయాలు, జరుగుతున్న విషయాలు అన్ని కూడా ఈర్ష్య, ద్వేషం, అసూయ, హింస, వంచన, స్వార్థం వీటితో నేటి సమాజమంతా ముడిపడి ఉంది. ఎందుకో ఈర్ష్య, దేని కోసమో ద్వేషం, ఇకపోతే అసూయ మాత్రం ప్రతి మనిషిలో నిండుకుపోయింది. అలాగే హింస కూడా చేస్తూనే ఉన్నారు. వంచన జోలిగి వెళ్ళనివాడు పాపాత్ముడు. స్వార్థం ప్రతి ఒక్కరిలో ఉండే చెడ్డ గుణం. ఇలా వీటన్నిటిని ఒక చోటకు చేర్చి కవిత్వీకరించిన రచయితలోని కవితా ఆవేదన ఎంతటిదో ద్యోతకమవుతుంది.

"ఓట్లకోసం / పాట్లుపడుతూ / జీవితాలతో
ఆట్లాడుకొనే / రాజీపడలేని / రాజకీయవేత్తలు
నేటి మన ప్రజా నాయకులు"
(నిప్పుకణిక, పుటలు. 41, 42)

రాజకీయ నాయకులు ఎప్పుడూ గందరగోళ పరిస్థితులోనే ఉంటారు. ఓట్లు కోసం వచ్చినప్పుడు మాత్రం ప్రజల్ని మభ్యపెట్టించి ఏవేవో గొప్పలు చెప్పి వాళ్ళదగ్గర ఓట్లు వేసుకొంటారు. గెలిచిన తరువాత వాళ్ళ దారి వాళ్ళు వెళ్ళిపోతుంటారు. ప్రజల కష్టాల్ని, ఇష్టాల్ని పంచుకోవడానికి మాత్రం ముందుకు రారు. అందుకే నేటి మన ప్రజా నాయకులు రాజీపడలేని రాజకీయవేత్తలని రచయిత స్పష్టం చేశారు.

"లంచం / బంధుత్వం / రికమండేషన్
ఉద్యోగానికి / బ్లాక్ మార్కెట్టు
ఇదే నేటి నిరుద్యోగానికి / వెన్నుపోటు"
(నిప్పుకణిక, పుట.42)

ఉద్యోగం కావాలంటే లంచం ఇవ్వాలి. లంచం ఇవ్వకపోతే ఉద్యోగం లేదనే దృక్పథాన్ని కవిత్వీకరించారు రచయిత. అంటే సమాజం బ్లాక్ మార్కెట్టు అయిపోయిందన్నారు. వీటన్నిటికి కారణం మాత్రం ప్రజల మీద వెన్నుపోటు పొడవడమనే విషయాన్ని పై కవితా పాదాల్లో ఇమిడ్చారు.

"పెరిగిన గడ్డం / మురిగిన వస్త్రం
తరిగిన దేహం / విరిగిన హృదయం
ఇదేనేటి దీనులస్థితి / ఇదే బీదుల పరిస్థితి"

(నిప్పుకణిక, పుట.42)

పెరిగితే గడ్డం కూడా బాగుండదు. అలాగే మురికి ఉన్న వస్త్రాన్ని ధరిస్తే కంపు కొట్టుతుంది. తరిగి పోయినటు వంటి దేహం, విరిగిపోయినటువంటి హృదయం ఎలా ఉంటుందనే విషయాన్ని ప్రస్తావించారు. ఇవన్నీ నేటి దీనులస్థితిగా భావించారు. పేద ప్రజల పరిస్థితి కూడా ఇలాగే ఉందనే విషయాన్ని మరోసారి గుర్తుచేశారు రచయిత. ఈ విషయాలన్ని సామాన్య ప్రజలకు తెలిసినవే. అయినప్పటికి పదేపదే ప్రజలకు ఎందుకు గుర్తుచేస్తున్నా రనే విషయాన్ని మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే వివిధ కోణాల్లో ప్రక్రియలు మొలకెత్తి హితబోధ చేస్తున్నప్పటికి సమాజంలో మార్పు మాత్రం రాలేదని వాపోయారు.

"అతికీ అతకని జీవితాలతో / చాలీ చాలని జీతాలతో
అందీ అందని అభిమానాలతో / వీడీ వీడని అనుబంధాలతో
జీవన యాత్ర సాగిస్తున్నాం మనం"

(నిప్పుకణిక, పుట.44)

ఈ నాలుగింటిని వదులుకోలేనిది మానవుని జీవితం. అందువల్ల రచయిత ఈ నాలుగింటిలో కూడా ఒక వైరుధ్యమైనటువంటి విషయాల్ని తెలియజేశారు. అతికీ అతకకుండా జీవిస్తున్న జీవితాలను గురించి ప్రస్తావించారు. అంతటితో ఆపకుండా చాలీ చాలని జీతాలతో బ్రతుకుతున్న జీవితాల గురించి ఆవేదన చెందారు. అలాగే అందీ అందనటువంటి అభిమానాల గురించి కవిత్వీకరించారు. వీడీ వీడనటువంటి అనుబంధాలను గురించి వెలిబుచ్చారు. వీటన్నిటితో మానవుడు జీవన యాత్ర సాగిస్తున్నాడనే విషయాన్ని స్పష్టం చేశారు. అందుకే మనిషి జీవితం మరొకరితో ముడిపడి ఉంటుంది. మానవుడు జీతం లేకపోతే జీవించలేడు. అభిమానాలు లేకపోతే కూడా ఉండలేడు. అదేవిధంగా అనుబంధ, ఆప్యాయతలు కూడా ప్రతి మానవుడిలో ఉండాలి.

కార్మికులు-కర్షకులు :

మోహన్‌గారు ఈ కవితా సంపుటికి పెట్టిన శీర్షిక 'నిప్పు కణిక'. ఈ 'నిప్పుకణిక' అనే కవిత కూడా ఈ కవితా సంపుటిలో ఉంది. 'నిప్పుకణిక' కవితలో రగిలేమంటను గురించి-

"నా ఎదలో రగిలేమంట / నా మదిలో మండే జ్వాల
సమసమాజ పురోభివృద్ధికి చిహ్నం / ప్రగతిపూల రథానికి మార్గం
వీధినిబడ్డ మనరాజకీయం / అరాజకపుటంచుల శిఖరాన్నధిరోహిస్తుంటే
నిరుద్యోగుల నినాదాలు / ఎడారిలో ఒంటరిగా విలపించే
నిస్సహాయుని కుత్తుకలాగుంటుంటే / విద్యార్థుల ఆందోళనలు
కార్మికుల, కర్షకుల నినాదాలు / కార్ఖానాల్లో లాకౌట్లు"

(నిప్పుకణిక, పుట.20)

రచయిత తన మదిలో రగిలే మంటను వెలి బుచ్చారు. దీనన్నిటికి కారణం సమాజాన్ని పురోభివృద్ధిలోకి తీసుకోనిరావడానికి గుర్తుగా తెలిపారు. అంటే ప్రగతి రథానికి మార్గమన్నారు. కానీ వీధిన పడిపోయింది మన రాజకీయమని వాపోయారు. అలాగే ఉద్యోగం లేకుండా నిరుద్యోగుల నినాదాలను గురించి ప్రస్తావించారు. విద్యా ర్థులు చేస్తున్నటువంటి ఆందోళనల గురించి, కార్మికులు, కర్షకులు చేస్తున్న నినాదాలు గురించే కాకుండా కార్ఖానాల్లో లాకౌట్లు చేస్తున్నారనే విషయాన్ని స్పష్టం చేశారు. ఇన్ని అంశాలు తెలియజేయడానికి కారణం కూడా సమాజంలో మార్పు రావాలని, నిరుద్యోగులకు కూడా ఉద్యోగాలు లభించాలనే విషయాన్ని కార్మికులకు, కర్షకులకు కష్టానికి తగిన ఫలితం రావాలన్నదే రచయిత దృక్పథం. ఇంకా మరికొన్ని విషయాలను-

"నాలో రగిలిన మంట ఇక చల్లారుతుందా? / ఉప్పొంగిన రక్తం క్రుంగుతుందా?
విరిగిన హృదయం అతుకుందా? / పెరిగిన ద్వేషం తరుగుతుందా?

చిరిగిన మమత చిగురిస్తుందా? / పడగెత్తిన పాము బుసకొడ్తుంది
బుసకొట్టిన సర్పం తప్పక కాటేస్తుంది / అదే ఇప్పుడు జరుగుతోంది" (నిప్పుకణిక, పుట.20)

ఒకసారి విరిగిన మనస్సు అతుకుందా? అతకదు. అలాంటిది నాలో రగులుతున్న, రగిలిన మంట ఇక మీదట చల్లారుతుందా? అనే విషయాన్ని ప్రశ్నించు కున్నారు. ఆ ప్రశ్న అలాగే వదిలివేయకుండా ఉప్పొం గుతున్న రక్తం క్రుంగిపోతుందా? అనే అంశాన్ని కూడా ప్రస్తావించారు. విరిగినటువంటి నా హృదయం అతు కుందా? అతకదనే దృక్పథాన్ని కూడా తెలియజేశారు. చిరిగిపోయినటువంటి మమత చిగురిస్తుందా? చిగిరించ దన్నారు. పడగెత్తినటువంటి పాము బుసకొట్టకుండా ఎలా ఉంటుంది. బుసకొట్టిన పాము తప్పకుండా కాటేస్తుందనే విషయాన్ని మరొసారి హితబోధ చేశారు.

ఆలోచనతో కూడిన ఆవేదన

మోహన్ గారి 'ఆలోచన-ఆవేదన' అనే కవితలో మనిషి ఆలోచనలకు అంతులేదనే దృక్పథాన్ని-

"ఆలోచిస్తున్నకొద్దీ ఆలోచనా పరంపరలు
నా మస్తిష్కంలో భీకర తుఫానును రేకెత్తిస్తుంటాయి
నిరాశా నిస్పృహల తుంపరలు వేడిగా, వాడిగా
నా సున్నిత హృదయంలో శూలంలా చొచ్చుకు పోతుంటే
ఒకసారి ప్రకృతిమీద మరోసారి
మానవుని వింతప్రవృత్తిమీద ఏవో ఆలోచనలు.."
(నిప్పుకణిక, పుట.10)

మానవుని మెదడులో ఒక సెకండ్‌కు కొన్ని వేల ఆలోచనలు వచ్చిపోతుంటాయి. అలాంటిది మనిషి మెదడులో భీకరమైనటువంటి తుఫానులు వస్తున్నాయి. నిరాశ, నిస్పృహలు తుంపరలుగా, వేడిగా, వాడిగా నా సున్నితమయిన హృదయంలో శూలంలాగా చొచ్చుకుని పోతున్నాయనే విషయాన్ని ప్రస్తావించారు. అంటే ఈ ఆలోచన కూడా ఒకసారి ప్రకృతిమీద మరొక సారి మాన వుని వింతైన ప్రవృత్తిమీద అన్నారు. మానవునికి కలిగేటటు వంటి ఆలోచన సమాజంలో జరుగుతున్న అన్ని విషయా లకు పరిమితమై ఉండాలి.

"అసలీ చెట్టూచేమా ఎందుకు పుట్టాయనీ? / గొడ్డూ గోదె ఎలా జీవిస్తున్నాయనీ?
మనిషికి మాత్రమే మాటలెందుకనీ? / పుట్టినవాడే నాటికైనా గిట్టడమెందుకనీ?
సృష్టికర్త అనేవాడెవడైనా ఉన్నాడా అనీ / ఉంటే ఎందుకు అగుపించడనీ
ఏవేవో పిచ్చి పిచ్చి ఆలోచనలు..."
(నిప్పుకణిక, పుట.10)

మనిషికి ఎన్ని రకాలైన ఆలోచనలు వస్తున్నాయనే విషయాన్ని గురించి రచయిత తెలియజేశారు. ఈ ప్రకృతిలో చెట్లు మొదలైనవి ఎందుకు పుట్టాయనీ వాపోయారు. సమాజంలో గొడ్డూగోదె ఎలా జీవిస్తున్నాయ న్నారు. మనిషికి మాత్రమే మాటలెందుకనీ? స్పష్టం చేశారు. అంటే పక్షులకు, జంతువులకు మాటలు ఎందుకు రాలేదనే దృక్పథాన్ని కూడా తెలియజేశారు. అలాగే పుట్టిన వాడు చనిపోవడమెందుకనే విషయాన్ని కూడా పసి గట్టారు. సృష్టించిన వాడు ఉన్నాడా లేడా అనే అంశాన్ని గురించి ప్రస్తావించారు. సృష్టించిన వాడు ఉంటే ఎందుకు ఇలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనల్ని కలిగిస్తున్నారనే విషయాన్ని వెలిబుచ్చారు.

ఈ కవితలోని చివరి పాదాల్లో కవి మాటల్లో-

"పిచ్చి పిచ్చి ఆలోచనలు రాక మరేం వస్తాయ్ / నా ఆలోచనల పట్టిక నిక్కడ ప్రకటిస్తే
అదో ఉద్గ్రంథమే అవుతుంది / చెప్పకపోతే నా బుర్రవేడెక్కి పోతుంది
నా ఆలోచనలకు అంతులేదు / నా ఆవేదనకు అంతం కానరాదు" (నిప్పుకణిక, పుట.11)

ఆలోచనతో కూడిన ఆవేదనంటే ఇలాగే ఉంటుంది. పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తున్నాయి. ఎందుకంటే సమాజం బాగుపడ్డానికి. ఈ ఆలోచనల్ని ఒక పట్టిగా ప్రకటిస్తే ఇదొక ఉద్గ్రంథమే అవుతుందన్నారు. ఈ విషయాలన్నిటిని

చెప్పకపోతే నా బుర్రవేడెక్కి పోతుందన్నారు. అంటే నాలో కలిగిన ఆలోచనలకు అంతులేకుండాపోతున్నది. నా ఆవేదనకు అంతం కనిపించడంలేదన్నారు. కాబట్టి మనిషికి కలిగే ఆలోచనలు వివిధ రకాలుగా విభిన్న మైనటువంటి విషయాలను గురించి ఆలోచించే విధంగా ఉంటుందన్నారు.

మనిషిలో మార్పు రావాలి :

మరో కవిత 'మారాలి మనం'లో

"కలిగింది నాలో చైతన్యం / కదిపింది నాలో ఆవేశం
కనికరించింది నా హృదయం / కరిగించింది మమకారం" (నిప్పుకణిక, పుట.49)

పై కవితా పాదాలు చదువుతుంటే దాశరథి కృష్ణమాచార్య రచించిన 'జ్వాలా లేఖని'లోని 'కవితా నా సంపద' అనే కవిత గుర్తుకొస్తుంది.

"నా జాతిలో చైతన్యం కలిగించడానికి / నా జాతిని జాగృతితో వెలిగించడానికి
వ్రాస్తున్నాను కవిత్వాన్ని / వినిపిస్తున్నాను కవితా ధ్వనిని" (ప్రజాకవి దాశరథి సాహిత్యం-2,పుట.351)

అని తన కవితా వస్తువును తెలియజేశారు. తాను కవిత్వాన్ని వెలువరిస్తున్నది జాతిలో చైతన్యాన్ని కలిగించడానికి, జాతినే జాగృతి చేయడానికి అని వెలిబుచ్చారు. అంటే కవితా వస్తువు ప్రజల్లో చైతన్యాన్ని కలిగించేదిగా ఉండాలన్నదే ఆయన దృక్పథం. దాశరథి లాగే మోహన్ గారు కూడా కలిగింది నాలో చైతన్యమన్నారు. అలాగే కదిపింది కూడా నాలో ఆవేశమన్నారు. అంతే కాకుండా కనికరించింది నా హృదయమనే విషయాన్ని ప్రస్తావించారు. కనికరించడమే కాకుండా కరిగించింది మమకార మన్నారు. వీటన్నిటికి కారణం కూడా నేను కవిత్వం రాయాలనే తపనే అని వాపోయారు.

"నే కవిత రాయాలని కలలు గన్నాను / రాసింది వినిపించాలని ఆశపడ్డాను
నేటికి నా ధ్యేయం నెరవేరింది / ఈనాటికి నా కోరిక ఫలించింది" (నిప్పుకణిక, పుట.49)

రచయిత కోరిక నెరవేరిందన్నారు. అంటే నేను కవిత్వం రాయాలని కలలు కన్నానని వెలిబుచ్చారు. ఆ కవిత్వాన్ని పలువురికి వినిపించాలనే ఆశ కూడా ఉందన్నారు. ఇన్ని రోజులకీ నా ధ్యేయం నెరవేరిందనే విషయాన్ని తెలియజేశారు. నెరవేరడమే కాకుండా కోరిక కూడా ఫలించిందనే సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇక "వినిపిస్తున్నా నా కవిత / విమర్శించండి తరువాత"(నిప్పుకణిక, పుట.49) అని వెల్లడించారు.

పై కవితలోని చివర పాదాల్లో-

"పరస్పరకలహాలను విడనాడి / ఐకమత్యంతో మెలగమని
స్వార్థాన్ని వదలి సహాయకారిగా వుండమనీ / అహింసయే పరమధర్మంగా
సత్యమే జీవిత పరమావధిగా / శాంతిని పెంచి సఖ్యత చేకూర్చాలని
మంచి తనంతో మసలుకోవాలనీ / అలా మారినప్పుడు మనమెక్కడుంటామో చూద్దాం" (నిప్పుకణిక, పుట.51)

ఐక్యమతే మహాబలం! అన్న మాట అక్షర సత్యం చేశారు రచయిత. పరస్పరం కలహాలను విడిచి, ఐకమత్యంతో మెలగాలని, స్వార్థాన్ని వదలి, అందరికీ సహాయ సహకారాలందించాలని, అహింస ఒక్కటే పరమధర్మంగా సాగాలన్నారు. అంతే కాకుండా సత్యమే జీవితానికి పరమావధిగా ఉండాలన్నారు. శాంతిని పెంచుతూ సఖ్యతకు చేకూర్చాలనే దృక్పథాన్ని వెలిబుచ్చారు. ప్రతి ఒక్కరు మంచి తనంతో మెలిగితేనే, చివరకు మనం ఎక్కడ ఉంటామో చూద్దామన్నారు. మనం ఏమి సాధించామనడానికి కన్నా సమాజానికి ఏమి చేశామన్న అంశమే ప్రధానంగా తీసుకొని కవిత్వీకరించాలనే విషయాన్ని మరొకసారి వెలిబుచ్చారు.

ముగింపు :

ఆచార్య జి.ఎస్.మోహన్ గారు 'నిప్పుకణిక' కవితా సంపుటిలోని కవితలన్నీ కూడా ఈ మధ్య కాలంలో రాసింది కాదు. దాదాపు కొన్ని సంవత్సరాలు క్రితమే రాసిందే. అయినప్పటికీ సమాజంలో జరుగుతున్న

సంఘటనలు, సంఘర్షణలు, సన్నివేశాలు, రాజకీయాంశాలు ఇలా వివిధ కోణాల్లో వివిధ కవితలను కవిత్వీకరించారు. మోహన్‌గారు జానపద పరిశోధకుడు అయినప్పటికీ కవిత్వాన్ని రచించడానికి పూనుకొన్నారు. ఈయన డెబ్భై గ్రంథాలు వెలువరించారు. ఈ 'నిప్పుకణిక' కవితా సంపుటి డెబ్భైవ గ్రంథం. మోహన్‌గారి వయస్సు డెబ్భై సంవత్సరాలు కాబట్టి ఈ డెబ్భైవ సంవత్సరంలోనైనా కవిత్వానికి ప్రాణం పోశారంటే మహానందంగా ఉంది. అలా ప్రాణం పోసిన కవిత్వమే 'నిప్పుకణిక'. ఈ 'నిప్పు కణిక'లోని కవితా సంపుటిలో నాకు తోచిన కొన్ని కవితలను కవితావిష్కరణ చేశాను. ఈ కవితా సంపుటిని అందుకొన్న, అందుకోబోయే వాళ్ళు వీటిలో ఉన్న కవితలను చదివి వాళ్ళ వాళ్ళ కోణాల్లో ఆవిష్కరించుకుంటారని ఆశిస్తున్నాను. డెబ్భై సంవత్సరాలు కలిగిన ఒక మహామనిషి గురించి నేను మాట్లాడానికి నా వయస్సు సరిపోదు, నాకంత అనుభవం కూడా లేదు.

కాబట్టి ఆచార్య జి.ఎస్.మోహన్‌గారి గురించి మరో జానపద విజ్ఞాని అయిన ఆచార్య ఆర్వీయస్ సుందరం గారి మాటల్లో- "జానపద విజ్ఞానికి సంబంధించినంత వరకు మోహన్‌గారి పేరు తెలియని వారంటూ లేరు. జానపద సాహిత్యంలోనే పిహెచ్.డి.పట్టా పుచ్చుకొని అంతటితో ఆగకుండా నిరంతరంగా ఆ రంగంలో సాధన కొనసాగిస్తూనే ఉన్నారు మోహన్. ఆయన జానపద వాఙ్మయ సేవ బహుముఖీనం. విజ్ఞాన వ్యాసావళి విద్యార్థులకు సుపరిచితం. దానితోబాటు జానపద విజ్ఞానానికి సంబంధించిన అన్ని శాఖలనూ పరిచయం చేశారు మోహన్". (నిప్పుకణిక, జి.ఎస్.మోహన్,పుట.5)

విజ్ఞానికి సంబంధించిన అన్ని శాఖలను పరిచయం చేయడమే కాకుండా ఆయన ఎలాంటి కోవకు చెందిన వారో అన్న విషయాన్ని ఆచార్య ఆర్వీయస్ సుందరం గారి మాటాల్లో- "ఆచార్య జి.ఎస్.మోహన్ ఆదర్శ ఆచార్యులు, రచయిత, పరిశోధకుడు, జానపద విజ్ఞాన వేత్త, మార్గదర్శకుడు, అన్నిటికీ మించి స్నేహశీలి, సహృదయుడు, మోహన్‌గారిని చూస్తే నిత్యయవ్వనుడిగా, నిరంతర చైతన్యశీలిగా, ఉత్సాహవంతుడిగా కనిపిస్తారు. మోహన్‌గారికి ఏడుపదులు వచ్చిందంటే నమ్మశక్యం కాదు. విశ్రాంతాచార్యులుగా మోహన్‌గారిని ఊహించడమే కష్టం. ఆయనలోని ఉత్సాహం, సాహిత్యాభిరుచి, జానపద విజ్ఞానాసక్తి, పరిశోధన తత్పరత ఈనాటి విద్యార్థులకు ఆదర్శప్రాయాలు" (నిప్పుకణిక, జి.ఎస్.మోహన్,పుట.6)

ఆధార గ్రంథాలు :

1. నిప్పుకణిక (కవితా సంపుటి) - ఆచార్య జి.ఎస్.మోహన్, మొదటి ప్రచురణ : జనవరి 2020.
2. తెలుగు సాహిత్య చరిత్ర - డాక్టర్ ద్వా.నా.శాస్త్రి, ప్రగతి పబ్లిషర్స్, 3-11-275/1,శ్రీశంకర్ కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500 074, పరివర్ధిత చతుర్థ ముద్రణ : జూన్, 2008.
3. తెలుగు కవుల కవితా దృక్పథం - డాక్టర్ కె.లక్ష్మణ, ద్రావిడ విశ్వవిద్యాలయం, శ్రీనివాసవనం, కుప్పం, ప్రథమ ముద్రణ : 2016.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు సాహిత్యవనం - భావకవిత్వ పరిమళం

- డా॥ వి. శివనాగార్జున రెడ్డి, తెలుగు అధ్యాపకుడు, ఐఐఐటి, ఒంగోలు.

మనకు ఉన్న సాహిత్యభాషలో తెలుగు సాహిత్యంకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. తెలుగు అంటే తేనె తెలుగు అంటే వెలుగు. తెలుగు అంటే హాయి. "అమ్మ" అనే పిలుపులో ఎంత అనుభూతి ఉందో తెలుగు అనే మాటలో అంతే అమృతం దాగి ఉంది. ఈ తెలుగు సాహిత్యంలో అనేక రూపాల్లో కవిత్వ ఉద్యమాలు రావడం జరిగింది. అందులో ఆపాతమధురమైనది అజరామరమైనది భావకవిత్వం. ఆంగ్ల సాహిత్యంలో వెలువడిన రొమాంటిక్ పోయెట్రీని తెలుగులో కాల్పనిక కవిత్వం, భావకవిత్వం, లిరికల్ పోయెట్రిగా పిలిచారు. కాల్పని కోద్యమపితామహుడు రూసో "ప్రకృతిలోకి తిరిగి వెళ్దాం" అన్నాడు.

"సౌందర్యమే సత్యం, సత్యమే సౌందర్య"మని చాటిచెప్పిన సౌందర్యారాధకుడు "జాన్‌కీట్సు" భావకవల్లో ప్రముఖ స్థానాన్ని పొందినాడు.

నిర్వచనాలు :

కృష్ణశాస్త్రి మాటల్లో :

సాహిత్య రూపాలన్నింటిలో కవిత ఎక్కువగా ఆత్మాశ్రయం. భావకవిత మరీనూ. అది పద్యం లేదా వచనం అయి ఉండొచ్చు.

విశ్వనాథసత్యనారాయణ :

కవి యొక్క అవిస్పష్ట వాంచాంకురము. ఒక అంతర్నిగూఢ తాపము ఒక చిన్న కావ్యములో ఊద బడినచో అది భావకవిత్వం" అన్నారు.

కవికొండలరావు :

"భావము యొక్క కవితా స్వభావం భాకవిత్వం".

శ్రీశ్రీ :

"కవి హృదయంలో తటిల్లతలా అప్రయత్నంగా మెరిసిన భావాల అక్షరాకృతి భాకవిత.

భావకవిత్వ లక్షణాలు :

ఆత్మాశ్రయత, కవిస్వీయ సుఖదుఃఖాలను దాచ కుండా బహిర్గతం చేయడం, మనోనేత్రానికి అందిన ప్రకృతి సౌందర్యాన్ని అందించడం. ఆత్మార్పణ ఆరాధించే తత్వం. స్త్రీని ఉదాత్తంగా భావించడం భాహ్య సౌందర్యం కంటే ఆత్మ గుణ సౌందర్యాన్ని అభివర్ణించటం. దుఃఖంలో కూడా అలౌక ఆనందాన్ని పొందంటం. మానవతావాదం ఆత్మానుభూతి దార్శనిక దృక్పథం అలవరచుకోవడం భావనా లాలిత్యం. శైలి సౌకుమార్యం. ఈ భావకవి త్వంలో 1) ప్రకృతి కవిత్వం, 2) ప్రణయ కవిత్వం, 3) భక్తి కవిత్వం, 4) దేశభక్తి కవిత్వం, 5) సంఘసంస్కరణ కవిత్వం 6) స్మృతికవిత్వం. ఈ విధంగా భావకవిత్వం తెలుగులో 19వ శతాబ్దంలోనే ప్రారంభమై 20వ శతాబ్దంలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

కవిగా భావకవి నిరంకుశుడు. అతడు అనంత స్వేచ్ఛావాది. లేశమాత్రం సామాజిక నియంత్రణలను సాహిత్యనియమాలను ఇష్టపడడు. అందుకే తన మానసిక జగత్తులోని ఆనంద గవేషణకే ప్రాధాన్యత ఇస్తాడు. నిబిడీకృతమైన ఆవేశాలను రసోద్వేగాన్ని భావచిత్రాలుగా కాల్పనిక ప్రతీకలుగా మధురరస ప్లావిత పదజాలంతో అభివ్యక్తీకరించి ఆనందిస్తాడు. ఆత్మానందమే పరమ ధ్యేయం. తన పాట తనలోనే పాడుకుంటాడు. సామాజిక ఆమోద అసమ్మతులతో పనిలేదు. ఈ భావాన్ని "నవ్విపోదురుగాక నాకేమిసిగ్గు. నా ఇచ్చయే గాక నాకేటి వెరవు" అని కృష్ణశాస్త్రి వివరించారు.

ప్రకృతి కవిత్వం :

భాకవిత్వంలో తాను కర్తగా తాను కర్మగా కాలంలో రెండు రూపాయలలో కనిపిస్తాడు. అసలు ఇందులోనే ఉంది భావకవిత్వ వైఖరి. భావకవిత్వంలో కవి సామాన్య లౌకికుడు కాదు. అతడు తనకు తాను ఊహించుకొన్న

ఒక అసాధారణ వ్యక్తి. తన అంతరంగానికి తన అనుభూతికి అమితమైన ప్రాముఖ్యాన్నిస్తూ తనకు తాను మామూలు సమాజపు హద్దులకు అతీతుడుగా ప్రత్యక్షమౌతుంటాడు.

"ఎవ్వరని ఎంతురో నన్ను?
ఏ అనంత శోక భీకర తిమిరలోకైక పతిని"

అని భావిస్తాడు.

ఆత్మాశ్రయ రీతిలోని ఇంకొక అంశం కవి తాను పొందే అనుభూతులను ప్రణయ భావోద్రేకాలను సహజమైనవిగా చిత్రించడం కవి మానసిక జగత్తు అంతరాంతరాల నుండి పెల్లుబికే స్రోతస్విని ప్రణయమైనట్టు, ప్రేమించే వస్తువుకు ప్రేమికుడికి మధ్య కార్యకరణ సంబంధం లేనట్టు, ఎలాగైతే ప్రకృతి సమస్తం ప్రేమమయమైందో అలాగే కవికూడా ప్రేమమయుడై అంతరంగంలోని భావాలను ప్రేయసి పట్ల అభివ్యక్తీకరిస్తాడు. కృష్ణశాస్త్రి కృష్ణపక్షంలో ఇలా అన్నాడు.

"సౌరభము లేల చిమ్ము పుష్పవ్రజంబు
చంద్రికనేల వెదజల్లు చందమామ
ఏల సలిలంబు పారుగాడ్పేల విసరు
ఏల నాహృదయంబు ప్రేమించు నిన్ను"

ప్రకృతిని ప్రేమించడం. ప్రకృతి సౌందర్యాన్ని కన్నుల పండుగగా చిత్రించడం. ఆనందించడం. ప్రకృతిని అనంతశక్తిగా ఆరాధించడం. ప్రకృతిలో కవి తాదాత్మ్యాన్ని ప్రగాఢంగా వాంచించడం ఇనవ్నీ భావకవిత్వంలో కనిపించే విశిష్టమైన అంశాలు కృష్ణశాస్త్రి ఈ విధంగా ప్రకటించాడు.

"ఆకులో ఆకునై పువ్వులో పువ్వునై
కొమ్మలో కొమ్మనై నునులేత రెమ్మనై"

ఇందులో కవికి ప్రకృతి పట్లగల ప్రేమ ఆరాధన తాదాత్మ్యం మొదలైన భావాలన్నీ ప్రకటించబడ్డాయి.

గలగల వీచు చిరుగాలిలో కెరటమై
జలజలా పారు సెలయేటి పాటలో తేటై

ఇందులో ప్రకృతి పట్ల కృతజ్ఞతా ఆరాధన భావాన్ని ప్రకటించాడు. రాయప్రోలు సుబ్బారావు తన రమ్యా లోకంలో :-

"పృథ్వినే నవ్వులు సమాశ్రయించు భక్తి తల్లిగా ధాత్రిగగా దేవతామతల్లిగా అంటూ ప్రకృతి శక్తి స్వరూపిణిగా భావిస్తూ ఆరాధించారు.

"పక్షినయ్యెదను చిన్ని వృక్షమయ్యెదను,
మేఘమయ్యెదను, చిగరాకు నయ్యెదను."

ప్రణయకవిత్వం :

ఇందులో సహజైన ప్రేమభావన. ప్రేయసి కోసం ఎదురుచూడడం, విరహం చెందటం. భావకవిత్వంలోని ఈ దశ చుంబనావస్థ దాటలేదు ప్రేయసి కోసం కలిగే వేదన ఇందులో కవులు వ్యక్తం చేస్తారు. ప్రేయసిని ప్రణయదేవతగా భావించారు.

వేదుల సత్యనారాయణ దీపావళిలో

"దారుణపు జీవితంపు ఎడారిలోన
తీరని పిపాసనే దారి తెన్నూ లేక
నేనే నా దుఃఖ భాషోపనితల హరల
నే విసుగు వేసతలు లేక త్రావినాను"

దేవులపల్లి కృష్ణశాస్త్రి "మనసారగా" అన్న కవిత్వంలో

"నన్ను మనసారగా ఏడవనారు
నన్ను విడునపుడు ఒకసారి
నన్ను విడిచినంత ఏకాంత
యవనికాభ్యర్థనమున
దుర్ధరశోక విషమ గేతికలు మేడ్చివైత"

అని వాపోయాడు.

నండూరి సుబ్బారావు :

ఈయన చూపుతో మాట్లాడి ఊపిరితో తెనిగించిన కవి. నండూరి జానపద ముగ్ధ ప్రణయ గీతాలకు చిరునామా

"ఎంకి వంటి పిల్లలేదోయి, లేదోయి
ఎంకినా వంకింక రాదోయి రాదోయి
మెళ్ళో పూసలపేరు తల్లో పువ్వుల పేరు
కళ్ళెత్తితే సాలు కనకాభిషేకాలు

రాసోరింటికైనా రంగు తెచ్చే పిల్ల
నా సొమ్ము నాగుండె నమిలి మింగిన పిల్ల''

ఎందరో ఎంకి పాటలు అనుకరించిన ఎవరూ ఆయన్నూ అందుకోలేకపోయారు. ఎంకి నాయుడు బావలు శృంగార రసాదిదేవతలైన మన్మథులు.

అడవి బాపిరాజు ఊహా ప్రేయసి శశికళ

''చంద్రలోకం తూర్పు దెసలో చంద్రలోకం పశ్చిమంలో
చిన్నిలోకం ఒకటి ఉన్నాదే ఓ నా వెన్నెల చిన్నారి పడుచా
ఆలోకమేలే కన్నె రాణివి నువ్వే నువ్వేనే''

భక్తి కవిత్వం :

ఇందులో కవులు భగవంతుడిని ప్రేయసిగా భక్తుడిని ప్రియుడుగా. మధిరను అనంత ప్రేమతత్వంగా భావిస్తారు. ప్రేయసి ప్రియులు. ఆత్మ పరమాత్మల మధ్య ఉండే మాయాతెరను నఖి మునుగుగా సంకేతిస్తారు. తెరతొలగి సఖి ముఖం అంటే భగవంతుడి ముఖం కనపడాలంటే మది నిండా ప్రేమతత్వం నింపు కోవాలనే భక్తి తత్వంను తెల్పుతుంది. వేంకటపార్వతీశ కవులు పరమేశ్వరుని గురించి ఆలపించిన మధురగీతికా సంపుటి ''ఏకాంతసేవ'' ''విచారలహరి'' వంటివి, విశ్వనాథ సత్యనారాయణ ''శృంగారవీధి'' ''కృష్ణసంగీతం''. దువ్వూర రామిరెడ్డి మృత్యును పిచ్చి బికారి లాంటి కవితలు తాత్విక చింతనలో ఉన్నాయి. ''పానశాల'' వీరిదే రాయప్రోలు వారి ''మధుకలశం'', దేవులపల్లి వారి ''అతిథి శాల'' మొదలైన రచనలు భక్తిని తెల్పుతున్నాయి.

దేశభక్తి కవిత్వం :

భారత జాతీయోద్యమ ప్రభావం భావకవిత్వంలో స్పష్టంగా కన్పిస్తుంది. వీరు తమ వంతు దేశభక్తిని తమ కవితారూపంలో చాటారు.

గురజాడ అప్పారావు ''దేశభక్తి'' గేయంలో

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
ఒట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేలు తలపెట్టవోవ్
దేశమంటే వట్టి మట్టి కాదేయ్
దేశమంటే మనుషులోయ్'' అన్నాడు.

రాయప్రోలు సుబ్బారావు ప్రఖ్యాతి దేశభక్తి గీతాలు రాశారు.

''జన్మభూమి'' గేయంలో రాయప్రోలు వారు

''సూర్యుని వెలుతురులు సోకనందాక.... ఓడలు జండాలు ఆడునందాక....
''ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీతల్లి భూమి భారరతిని''
''చావలేదు చావలేదు ఆంధ్రుల మహోజ్జ్వలచరిత్ర''
''శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలువారిన భాగ్య సీమయి
వ్రాలినది ఈ భరతఖండము
భక్తి పాడరా తమ్ముడా'' అని పాడారు.

దేవులపల్లి - జయ జయ జయ ప్రియ భాత జనయిత్రీ దివ్యధాత్రి చిలకమర్తి - అంగ్లేయులకు వ్యతిరేకంగా తొలిగేయం రాశారు.

''భరత ఖండంబు చక్కని పాడి ఆవు''
బసవరాజు అప్పారావు ''కొల్లాయి గట్టితేనేమి - మా గాంధి కోమటై పుట్టితేనేవి''

సంఘసంస్కరణ కవిత్వం :

భావికవిత్వంలో సాంఘిక దురాచారాల నిరసించే భాడకావ్యాలు, గేయాలు, కవితలు వెలువడ్డాయి.

గురజాడ :

కన్యాశుల్కానికి వ్యతిరేకంగా ''పూర్ణమ్మ'' అధికార మదాన్ని ఎదిరించే ''కన్యక'' హరిజనోద్ధరణకోసం ''లవణరాజుకల'' అనే ఖండకావ్యాలు రాశారు.

''మలిన దేహుల మాలలనుచు మలిన చిత్తుల కధిక కులముల
నెల వాసిన్ కనిన వర్ణధర్మ మధర్మ ధర్మంబే

మతమములన్నీ మానిపోవును జ్ఞానమొకటి నిలిచిపోవును''

సంఘసంస్కరణ ఉద్యమ ప్రభావంతో రచనలు చేసిన సాహిత్యవేత్త కందుకూరి వీరేశలింగం సంస్కరణ భాగం గానే రాయప్రోలు అమలిన శృంగా భావన ప్రతిపాదించారు.

స్మృతి కవిత్వం :

ఆప్తుల మరణం వలన కలిగిన వేదనతో రాసిన భావ కవిత్వాన్ని స్మృతి అంటారు శోకం నుండి శ్లోకం ఉద్భవిస్తుంది అనేది స్మృతి కావ్యాలలో కనబడుతుంది నాయని సుబ్బారావు మాతృగీతాలు, విషాదమోహనం, గుర్రం జాషువా ''బాపూజీ'' స్మృతికావ్యం, విశ్వనాథ ''వరలక్ష్మీ త్రిశతి'' కావ్య, దేవులపల్లి ఏమి మిగిలేనన్న, విరులతోట, మానవోత్తమా - గాంధీజిపై ఎలిజీ కావ్యరచనలు చేసాడు.

బసవరాజు అప్పారావు :

''వేదాద్రి శిఖరాన వెలుగొన్న జ్యోతి
మినుకు మినుకు మనికాసేపు కునికిపోయింది
కాపురమ్మొచ్చిన కన్నెపాపాయి
ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు''

ముగింపు :

భావకవిత్వం అస్పష్టతతో కూడుకున్నదనే విమర్శ ఒకటుంది. ఇది పాఠకుల ధ్వన్యాదుల అవగాహన శక్తి మీద, సాహిత్య సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. కవి తనలోని ఒకానొక సౌందర్య బావనకు శబ్దసహాయంతో రూపకల్పన చెఎయ్యడానికి ప్రయత్నించడం భావకవిత్వ ప్రధాన లక్షణం. సౌందర్యమనేది అనిర్వచనీయమైనది. దాన్ని భావకవుఉలు అన్ని కోణాల్లో రచించి నిరూపించారరు.

ఆధార గ్రంథాలు :

1. తెలుగులో కవిత్వోద్యమాలు - తెలుగు అకాడమి
2. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న దోరణులు - కె.కె. రంగనాథాచార్యులు
3. తెలుగు భాషా సాహిత్యం - తెలుగు అకాడమి
4. తెలుగు సాహిత్య సమీక్ష - జి. నాగయ్య
5. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వా.నా. శాస్త్రి

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భాషలో అన్యదేశ్యములు - ఆవశ్యకత

- కోట కామేశ్వరరావు, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కృష్ణా యునివర్సిటీ, మచిలీపట్టణం.

ఇతర భాషా పదములను మాతృ భాషలో కలిపి వ్యవహరించుటను 'ఆదానము' అందురు. ఈ విధానములో తెలుగు భాష అనేక అన్య దేశ్యాపదాలను ఆదానముగా స్వీకరించినది. భావ వ్యక్తీకరణకు ఒక వ్యక్తి తనకు గల భాషా సామర్థ్యము ననుసరించి పదప్రయోగము చేయును. సాధారణముగా సంభాషించునపుడు అన్య భాషను పరిహరించు యావ ఉండదు. ఆలోచనకు తగిన సమయం ఉండదు. సీసాలో ఇరుక్కున్న ఈగ ఏ విధంగా బయటకు రావలెనని గింజుకొనునో, భావము కూడా స్వరపేటిక నుండి వెలువడుటకు గింజుకొనును. భావ అభివ్యక్తీకరణే సంభాషణలో తక్షణ లక్ష్యము. అందు మూలముగా వక్త తన భావవ్యక్తీకరణకు ఇది తన భాష లేదా పరభాష అను బేధమును గమనించక దేశ్య అన్యదేశ్యములను నిస్సంకోచముగా ప్రయోగించును.

అన్య దేశ్యాముల ఆదానమునకు గల కారణాలు:

ఆచార్య పి.యస్.సుబ్రహమణ్యం గారు తను ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలలో మానవ భాషకు గల ఈ క్రింది ముఖ్య లక్షణాలను వివరించారు.


1) నిర్మాణద్వైవిధ్యం (Duality)
2) ఉత్పాదనశక్తి (Productivity)
3) శబ్దార్థ సంబంధ కృత్రిమత (Arbitrarariness)
4) వక్తృశ్రోతృ విపరిణామం (Interchangeability)
5) ప్రత్యేకత (Specialization)
6) ప్రేరణ దూరత (Displacements)
7) సాంస్కృతిక ప్రసరణ (Cultural Transmission)

అలాగే వారు 16వ అధ్యాయములో ఆదానమునకు గల కారణాలు 1) ఆవశ్యకతా పూరణం (Need - Filling Motive) 2) ప్రతిష్ఠాపాదనం (Prestige Motive) అని తెలియపరిచారు.

ఒక భాష వ్యవహర్త, అన్యభాష లేక అన్య భాషా పదముల ప్రయోగమునకు పైన తెలిపిన కొద్ది కారణములు మాత్రమే గాక ఇంకా అనేక అంశములు కలవు. వీటిని సామాజిక, ఆర్థిక, మానసిక, సాంస్కృతిక ప్రాదేశిక కారణములని గ్రహించవలయును. ఇవి ఏ ఒక కారణము గాక రెండు, మూడు కారణములు ఏక కాలంలో వ్యావహర్తపై ప్రభావము చూపించును. వీటిలో చాలా అంశములను అబ్రహమ్ మాస్లో అను శాస్త్రవేత్త అవసరాల సిద్ధాంతములో గల నమునా చట్రము ఆధారంగా వివరించటమైనది. ప్రవర్తనకు గల ప్రేరణ కారణములు ఏమిటి అన్న అంశము మీద అనేక శాస్త్రజ్ఞులు అనేక రకములుగా వివరించియున్నారు. అందులో అబ్రహం మాస్లో అగ్రగణ్యుడు. ఆయన విధానాన్ని అనుసరించాము గాని, వారి సిద్ధాంతాన్ని పూర్తిగా అనుసరించలేదు. మానవుడు అవసరాల సాధనకై పని చేస్తాడు. అనే సిద్ధాంతంపై ఆధారపడి, ఈ మాస్లో చట్రం ద్వారా వివరించటానికి ప్రయత్నం చేశాము. భావి పరిశోధకులు దీనిని సవరించవచ్చు. అభివృద్ధి చేయవచ్చు. భిన్న అంశముల ప్రేరణ వలన మానవుడు పనిచేస్తాడు అనేది ఇందుమూల సూత్రము. ఒక వక్త తాను ఏమి సంభాషించినను తన అవసరమునకు తగినట్లుగా తన లక్ష్యమును చేరుటకు మాటలాడును. లక్ష్య రహిత సంభాషణ వుండదు. కాలక్షేపమునకు సంభాషించిననూ ఆ కాలక్షేపమే సంభాషణా లక్ష్యమగును. ఒక భాషలోనికి అన్య దేశ్యపదములు ఆదానముగా చేరుటకు అనేక కారణములుండును. అంతేగాక సామాజికులు అన్య దేశ్యములను ప్రయోగించుటకు సంసిద్ధులై ఉండవలెను. వారు సంసిద్ధులైనను కాకపోయినను వారి అవసరములు పూర్తి అగుటకు వారి ఇష్టాయిష్టములను ప్రక్కన పెట్టి అన్యదేశ్యాపదములను ప్రయోగించవలసి

వుండును. పి.యస్. సుబ్రహ్మణ్యంగారి అవశ్యకతా పురణం, ప్రతిష్టాపారనంలు ఇతర అవసరములతో పాటు మాస్లో అవసరాల సిద్ధాంతములో ఇమిడిపోవును.

మాస్లో ప్రతిపాదించిన అంశములను పేర్చితే ఒక పిరమిడ్ ఆకారంలో ఉండును. పిరమిడ్ భూమికి దగ్గర గల అంశాలు ఎక్కువ మందిపై ప్రభావం చూపిస్తాయి.



మాస్లో అవసరాల సిద్ధాంత చట్రము

భౌతికార్ధిక అవసరాలు :

భౌతిక అవసరములు అనగా తనకు అవసరమైన అపరిచితములైన నూతన ఆహారపదార్ధములు, నూతన వస్తుజాలమునకు, తన మాతృభాషలో సరియైన పదములు లేనందువలన అతడు ఆయా వస్తువులకు అన్యదేశ్య పదములను స్వీకరించును. అటులనే వైజ్ఞానిక నూతన ఆవిష్కరణలకు కూడా ఈ విధానము అను సంధానము చేయుదురు.

ఉదాహరణ: Bread, Cake, Biscuit, Chocolate, etc, Radio, Television, Rocket

ఆర్ధిక అవసరములు :

జంతువులకు తిన్నది పుష్టి, మానవులకు వున్నది పుష్టి. లోగడ మానవుడు తన దేహదారుఢ్యమునకు తగిన ప్రాముఖ్యత ఇచ్చేవాడు. శారీరక ఆరోగ్యము, దేహ దారుఢ్యములు వానికి తృప్తినిచ్చేది. రక్షణను యిచ్చేది. కాని దేహదారుఢ్య స్థానములో ఆస్తి రక్షణ ఇవ్వగలదు అనే భావన కలిగినది. కాలక్రమంలో ఆస్తితో పాటు ద్రవ్య చలామణి జరిగింది కార్ల్‌మార్క్స్ సామాజిక సంబంధా పైకి పోతున్నకోలది ప్రేరణ పొందేవారు క్రమంగా తగ్గు తారు. అందరికి అన్ని అంశములు ప్రేరణకలిగించవు. ఒక భాషా వ్యవహర్త అన్య భాష లేక అన్యదేశ్యములను ప్రయోగము చేయుటకు పైన తెలిపిన కారణములను అబ్రహం మాస్లో సూచించిన అవసరాల సిద్ధాంత చట్రము ద్వారా క్రింద వివరించబడినది.

1 - భౌతికార్ధిక అవసరాలు

2 - రాజకీయ సామాజిక అవసరాలు

3 - అన్యభాషతోతాదాత్మ్యత

4 - స్వీయ సామర్థ్య అంచనా

5 - తాత్విక అవసరాలు

లన్నియు ఆర్ధిక సంబంధాలే అని చెప్పెను. అందువలన మానవుడు తన శక్తి మేరకు ఆస్తి, ద్రవ్యములును పోగుచేయుచున్నాడు. లోగడ శారీరక బలము ద్వారా తన భౌతిక అవసరములను తీర్చుకునే మానవుడు నేడు ఆస్తి, డబ్బును వినియోగించి తన అవసరములను తీర్చుకుంటున్నాడు. ఇంతేగాక ఆస్తి, ద్రవ్యములు గల వారికి సామాజిక గౌరవమును కూడా పొందుచున్నారు. ఇది చారిత్రక సత్యం. ఈ భౌతికార్ధిక అవసరములను పూరించుకునుటకై అతి ముఖ్య సాధనము భావ ప్రసారమగు 'భాష' కార్ల్‌మార్క్సును అనుసరించి ఉత్పత్తి సాధనములు ఎవరి వద్ద ఉండునో అతడు సమాజమును నియంత్రించగలుగుతాడు. అతడిని ప్రసన్నత చేసుకుని తన భౌతికార్ధిక అంశముల ప్రయోజనము నేరవేర్చు కొనుటకు ప్రజలు అతడిని, అతడి భాషని, అతడి భావాన్ని అనుసరిస్తారు, అవలంభిస్తారు. ఈ కారణముగా ప్రజలకు అన్య భాషలను, అన్యదేశ్య పదాలను ఆదరించ వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రాజు అన్య దేశీయుడైతే ప్రజలు ఆ అన్యభాషను నేర్చుకుంటారు. ప్రజలలో ఈ వర్గము వారు చాలా మంది వుంటారు.

ఉదాహరణ : రాజాశ్రయమునకై వెంపర్లాడిన ప్రతిభావంతులైన కవులు పండితులు, ఉద్యోగులు.

రాజకీయ సామాజిక అవసరములు :

రాజకీయ స్థిరత్వము ఇప్పుడునట్లుగా పూర్వము ఉండేది కాదు. నిరంతర యుద్ధాలతో సమాజము కల్లోల భరితముగా ఉండేది, పాలకులు తరుచు మారుతు ఉండేవారు, ఇందులకు సాక్ష్యము తెలుగు నేల. శాత వాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, శాలంకాయనులు, విష్ణు కుండినులు, రాష్ట్రకుటులు, చాళుక్యులు, కాకతీయులు, ముసునూరి నాయకులు, రెడ్డిరాజులు, వెలమనాయకులు, విజయనగరరాజులు, గజపతులు, బహమనీ సుల్తానులు, గోల్కొండ నవాబులు, మొగ లాయిలు, నైజామ్ ప్రభువులు, ఫ్రెంచి ఇంగ్లీషు వారలు. చిల్లర మల్లర సంస్థానాధిసులు, వీరిలో ముస్లిం పాల కులు, గజపతులు, ఫ్రెంచి ఇంగ్లీషు వారలు తెలుగు వారు కాదు. చాళుక్యులు కన్నడీయులైనా తెలుగును మాతృ భాషగా చేసుకున్నారు. అటులనే విజయనగర రాజులు కూడా. ఆయా రాజుల కాలంలో వారి మాతృ భాషే పాలనా భాష అయింది. పూర్వ కాలంలో అందరికి విద్య ఉండేది కాదు. వారి నిత్యకృత్యములలో తెలుగు భాషే వాడుక భాషగా ఉండేది. కాని పరాయిభాషలు పాలనా భాష ఐతే అందుకు సంబంధించిన కొన్ని సాంకే తిక పదములు వాడుక భాషలో చోటు చేసుకునేవి. ముఖ్యంగా రెవిన్యూ మిలటరి పదములు.

ఉదాహరణ : సిస్తు, కిస్తి, ఫసల్, ఫౌజ్, సిపాయి.

మానవుడు సంఘజీవి తను జీవిస్తున్న సంఘంతో మమేకం అవుతాడు. అంతేగాక మానవుడు కొత్త విషయా లను తెలుసుకోవాలని, కొత్త ప్రదేశాలు చూడాలని వాంఛి స్తాడు. ముఖ్యంగా సంచార జీవనము చేసేవారు, సంచార వ్యాపారము చేసేవారు, తీర్థయాత్రికులు ఒక చోట ఉం డక అటు ఇటు తిరుగుతారు. కొత్త ప్రజలతో పరిచయం ఏర్పరుచుకుంటారు. అనగా కొన్ని అన్య భాషల పదాలను నేర్చుకుంటారు. అందువలన వీరి ద్వారా భాషలోకి అన్యదేశ్యాలు అదనముగా చేరతాయి. రెండు భాషల సంసర్గ ప్రదేశములోని ప్రజలకు ఆ రెండు భాషలతో పరిచయం అవుతుంది. వారు ఆ రెండవ భాషను తమకు అనుకూలంగా మార్చుకుని మాట్లాడుతారు.

ఉదాహరణ: స్కూల్ - ఇస్కూల్, బుక్స్ - బొక్కులు / బుక్కులు

పైన తెలియపరిచిన భౌగోళిక కారణము మాత్రమే గాక నూతన ఆవిష్కరణలకు ప్రత్యామ్నాయము లేక ప్రరాయి భాష పదములను వాడుక చేస్తారు.

ఉదాహరణ : Rickshaw - రిక్షా (Japan పదము)
Pappai - బొప్పాయి (Portugese)

కొన్ని వృత్తి పదములకు, సాంకేతిక పదములకు తెలుగులో అన్యదేశ్యముల పదములను ఉపయోగించు చున్నాము. మొదటి వర్గము వారి కన్నా ఈ వర్గములో తక్కువ మంది ఉంటారు.

అన్య భాషతో తాదాత్మ్యత :

పరాయి భాషతో గల సాహిత్యము, కళల పట్ల అభి ష్టము ఏర్పడి ఆయా భాషలతో తాదాత్మ్యత చెందుట. ఇట్టి అవసరము సమాజములోని వారందరికి ఉండదు, ఆ విషయపై ఆసక్తిగల వారికి మాత్రమే ఉండును. మానవుడు అనుకరణ జీవి. లలిత కళలు కూడా మాన వుల అనుకరణ నైపుణ్యంతో ఉద్భవించినవి. తన నైపుణ్య మునకు తానే మురిసిపోవును. అటులనే యితరుల అనుకరణకు స్పందించి ఆనందించును. ఈ ఆనందము తనను తాను మరిచిపోవునట్లు చేయును. అదే రసా నందము.

ఉదాహరణలు :త్యాగయ్య గారి కీర్తనలు తెలుగులో ఉన్ననూ ఇతర భాషలవారు భాష అర్థం కాకపోయినను వాటి రాగసరళికి రసానందము పొందుతున్నారు.

మనకు ఇంగ్లీషు భాషపై గట్టి పట్టు లేక పోయినను షేక్స్పియర్ నాటకములను, మిల్టన్ కవిత్వమును, బేకన్ వ్యాసములను చదివి రసానందమును పొందుతున్నాము. అటులనే మన కాళిదాసుని అభిజ్ఞానశాకుంతలమును చదివి ఆంగ్లేయులు అబ్బురపడి ఆనందించారు.

భారతీయ అలంకారీకులు రసానందము బ్రహ్మానంద సహోదరము అన్నారు. ఒక సారి తదానందము పొందితే మరల మరల అనుభవించవలెనని వాంఛకలుగును. ఇట్టి అవసరమునే తాదాత్మ్యతావసరము లేక కళాపిపాసావసరము అని అందురు. అందులకై ఆసక్తి గల వారు ఎంతో శ్రమకోర్చి అన్యభాషలను నేర్చుకుంటారు.

స్వీయ సామర్థ్య అంచనా :

మానవుడు నిత్యనూతన విషయప్రియుడు జిజ్ఞాసి. ఇట్లా కొత్త విషయములను తెలుసుకోవాలనే తపనతో అతడు ఏంత కష్టమైనను భరించటానికి సిద్ధపడతాడు. ఇంతేగాక తన స్వీయ సామర్థ్యమును వెల్లడి చేయుటకు ఉత్సాహపడుతాడు. దీని మూలంగా తనకు ఆత్మానందము, సమాజము నుండి మెప్పును పొందుతాడు. మనిషి ఒక విషయమును సాధించి, స్వీయ సమ్మతిని, ఇతరుల సమ్మతిని పొందినప్పుడు మాత్రమే అతడు నిజముగా ఆనందిస్తాడు. అట్టి మెప్పును పొందుట వలన, వానికి తన సామర్థ్యంపై నమ్మకం కలుగును. తనపై తనకు గల సామర్థ్యము అంచనా వేసుకోగలుగుతాడు. దీని మూలముగా తాను అనుకున్న పనులను సాధించుటకు నంసిద్ధడవుతాడు. ఇదే స్వీయ సామర్థ్య అంచనావసరము.

ఉదాహరణ : మానవుడు ఎవరెష్ట శిఖరమును ఎక్కినను, చంద్రుడుపై కాలు పెట్టిననూ ప్రకృతిపై తన ఆధిపత్యమును చూపించాలనే ప్రయత్నమే అదే విధముగా ఇతర భాషలపై తగిన సాధికారత కోరే వ్యక్తులుంటారు అందుమూలంగా వారు ఆ భాషను కూలంకషంగా ఔపోసన పడతారు. సంస్కృత భాష మన మాతృ భాషకాకపోయినను మన పూర్వీకులు సంస్కృత భాషలో పాండిత్యం సాధించారు.

సి.పి.బ్రౌనుకు తెలుగు మాతృభాష కాకపోయినా తదేక ధ్యాసతో తెలుగు భాషను నేర్చుకున్నారు. పి.వి.నరసింహారావు గారు అనేక భాషలలో పాండిత్యమును సంపాదించారు. వారు ఇట్టి స్వీయ సామర్థ్య అంచనావసరముతో పరాయి భాషలను నేర్చుకున్నారు.

తాత్విక అవసరము :

తత్వవేత్తలు, దార్శనీకులు, సంఘసంస్కర్తలు ఈ కోవకు చెందినవారు. వీరు తమ తమ మాతృ భాషలో గల ఆధ్యాత్మిక చింతనాపరిధి దాటి అన్య భాషలలోని తాత్విక విజ్ఞానమును గ్రహించుయే వీరి పరమార్థము. ఇందులకు ఉదాహరణముగా వివేకానందుడు, జిడ్డు కృష్ణమూర్తి, యు.కృష్ణమూర్తి, సర్వేపల్లి రాధాకృష్ణ పండితులు మొదలగువారు. కేవలము ఆధ్యాత్మిక చింతనాపరులైన పై వారు మాత్రమే గాక, ప్రకృతి రహస్యములను అన్వేషించి సత్యశోధనను గావించు వారు కూడా ఈ వర్గమునకు చెందుతాయి.

ఉదాహరణ : ఐనిష్టీను, స్టీఫెన్‌హాకింగ్, బద్రిరాజు కృష్ణమూర్తి వంటి మేధావంతులు తమ పరిధిని దాటి అన్య భాషలను నేర్చుకుని సత్యములను ఆవిష్కరించిరి. అయితే ఇట్టి సత్యావిష్కరణ అవసరము అందరికి కలుగదు. కొద్దిమంది మాత్రమే ఈ అవసరములకు తమ శక్తియుక్తులను ధారపోయిదురు. ఫ్రాన్సిస్ బేకన్ లాంటి వారు సత్యము కొరకు తమ జీవితమునే ధారపోసిరి. మహాత్మాగాంధి గారు చెప్పిన ప్రకారముగా సత్యమే దైవము (Truth is God) అని నమ్మి ఆచరించిన మహనీయులు వీరందరు.

మానవుడు తాను చేయు పనులకు 'అవసరము' అనే అంశముతోనే ప్రేరణ పొందుతున్నాడని అబ్రహమ్ మాస్లో అవసరాల సిద్ధాంతము (Theory of Needs) యొక్క సారాంశము. ఆయన అవసరాల సిద్ధాంతము క్రమశ్రేణి పద్ధతిలో వివరించాడు. కాని దానిని అనుసరించి చెప్పిన క్రమగతానువిధానం వదిలివేయటమైనది. ఎందుకనగా ఒకరు తన భౌతిక ఆర్థిక అవసరములే గాక తాదాత్మ్యత అవసరము కూడా ఏక కాలములో కలుగవచ్చును లేదా పైన తెలిపిన 5 రకముల అవసరములు ఒక దానితో ఒకటి సంబంధము లేకుండా భిన్న సమయములో ఏర్పడవచ్చును. పైన చెప్పిన చట్రమును అదే విధముగా కాక మరికొన్ని అవసరములను, కూడా చేర్చవచ్చును మార్చవచ్చును. అది మన నిశిత వర్గీకరణ పై ఆధార పడును.

పైన తెలిపిన తాత్వికత అవసరము మూలంగా మన దేశములో గల బౌద్ధమత ఆచార్యులు తూర్పు దేశములకు వలస వెళ్ళి వారి భాషలను నేర్చుకుని బౌద్ధమత ప్రచారము గావించిరి. ఇందులకు ఉదాహరణ అశోకుని కుమారుడు, కుమార్తెలు అటులనే తూర్పు దేశముల నుండి అనేక బౌద్ధమత అభిమానులు భారతదేశమును సందర్శించి వారికి అన్యభాష అగు పాళిభాషను నేర్చుకుని బౌద్ధమత సిద్ధాంతాన్ని అవగతము చేసుకున్నారు. ఈ

విధానమును ఆధునిక కాలములో క్రైస్తవ మతాచార్యులు పాటించిరి. ఇటీవల కాలంలో రాహుల్ సంకృత్యాయన్ ప్రముఖుడు.

తెలుగులో అన్యదేశ్యములు :

విట్జెన్ స్టీన్ అను తత్వవేత్త భావవ్యక్తీకరణ యందు ప్రయోగించు భాష సులువుగా సూటిగా స్పష్టంగా వుండవలెనని నొక్కి వక్కాణించాడు. బెర్ట్రాండురసెల్, నాటి వియన్నా పండితవర్గము వారు, విట్జెన్‌స్టీన్ ప్రతిపాదనను ముక్తకంఠముతో ఆమోదించిరి. ఈ ప్రతిపాదన తాత్విక భాషయందు మాత్రమేగాక వ్యావహారిక భాష యందును అనువర్తన చెందును. ఎందుకనగా భాష ప్రాథమిక వ్యాపారము భావ అభివ్యక్తీకరణము. శ్రోతకు భావగ్రహణములు ముఖ్యము. వాడుక భాష యందు సాహితీ సౌరభములు, ఛందోలంకార ప్రభావము వంటి సాహిత్య ఉత్కర్షలు ఉండవు. సంభాషణా ప్రక్రియలో భావ అభివ్యక్తీకరణకు వక్త భాషను పనిముట్టుగా ఉపయోగించుకుంటాడు. అట్టి సమయములో వక్త తన భాషా ప్రయోగమందు తత్సమములు, తద్భవములు, దేశ్యములు, అన్యదేశ్యములను కలిపి వ్యవహరిస్తాడు. సాధారణ సంభాషణ యందు శిష్ట, గ్రామ్య వ్యత్యాసములను పాటించడు. కాని ఈ రెండు తెరగులయందు అన్యదేశ్యములను అప్రయత్నముగా ప్రయోగించును. అతడు ఆ పదములను అన్య దేశ్య పదములుగా భావించడు. ఇందులకు మన తెలుగు భాష చక్కని ఉదాహరణ. మన తెలుగు భాషయందు ద్రవిడ, దేశ్యపదములకన్నా ప్రాకృత, సంస్కృత, పారశీక, పాశ్చాత్య పదముల వంటి అన్యదేశ్యములే ఎక్కువ. ఈ అన్యదేశ్యములను తొలగించి సంభాషణను నడుపుట సామాన్యులకు అసాధారణ కార్యము. కనుక మన తెలుగు భాష యందు దేశ్య అన్యదేశ్యములు పడుగుపేకల వలే కలిసిపోయినవి.

క్రీ.పూ నుండి తెలుగు భాషలో ఆదానములు ఎక్కువ చరిత్రకు అందినంత వరకు గౌతమబుద్ధుని కాలము నుండే తెలుగులో ప్రాకృత పదములు చేరినవి. ఆచార్య డి.కృష్ణ డిటెక్టివ్ గారు తమ "తెలుగులో అన్యదేశ్యములు" వ్యాసములో చెప్పిన ప్రకారముగా ఈ అన్యదేశ్యములు రెండు రకములు (1) సజాతీయములు (జశీస్త్రఅఖ్‌వ) పదములు (తమిళ, కన్నడములు) (2) విజాతీయములు పదములు. మాగధి, ఒరియా, రాజస్థాని, హింది వగైరా భాషలు. ఈ విజాతీయ పదములు ఇండోయురోపియన్ భాష నుంచి వచ్చిన పదములు, సర్బొఅరబిక్ భాషల నుండి వచ్చిన పదములు, గ్రీకు, ల్యాటిన్ ట్యూటానిక్ భాషా పదములు ఇంగ్లీషు ద్వారా తెలుగులో ప్రవేశించినవి.

పైన పెర్కొన్న భాషల నుండి తెలుగులో ప్రవేశించిన అన్యదేశ్య పదములలో సంస్కృత, ఇంగ్లీషు భాషల పదములు హెచ్చుగానున్నవి. ఇందులకు గల కారణములు పైన వివరించుటమైనది. తెలుగు బాషలో గల అన్ని రకాల అన్యదేశ్యములు "తెలుగు భాష" అనే ప్రవాహములో కలసి ప్రవహించి వాడుకలోనున్నాయి.

ముగింపు :

వ్యాకరణ వేత్తలు దేశీప్రవాహినీ అని అన్నారు అనగా భాష ఒక ప్రవాహము వంటిదని అర్థము. ఈ సూత్రము ఏ జీవ భాషకైనను వర్తించును. ఈ కారణము చేత జీవ భాషలు సమయ సందర్భమునానుసరించి విస్తరించును. ఆ విస్తరణకుగల కారణములు, (అవసరములు), విస్తరణ విధానము పైన పరిశీలించటమైనది.

సంప్రదించిన గ్రంథాలు :

1. పి.యస్. సుబ్రహ్మణ్యం ఆధునిక భాషా సిద్ధాంతములు.
2. యస్.కె. మంగళ్ జనరల్ సైకాలజీ, స్టెర్లింగ్ పబ్లిషర్స్, 2017 గ్రేటర్ నోయిడా.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

స్త్రీ విద్యవికాసంలో సవాళ్ళు మరియు పరిష్కారాలు

– డా॥. వై. లలిత కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డి.బి.హెచ్.పి.ఎస్. ప్రచారక్ విద్యాలయ (బి.ఇడి) కళాశాల, విజయవాడ.

భారత రాజ్యాంగం వర్గ, మత మరియు లింగ వివక్షత లేకుండా రూపుమాపి ప్రతి ఒక్కరికీ విద్యను పొందే హక్కును ఇచ్చింది. దేశ పురోగతికి పురుషులు మరియు మహిళలు ఇద్దరూ ముఖ్యమైనవారే. ప్రజాస్వామ్యం యొక్క విజయం విద్యపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల దేశంలో స్త్రీ, పురుషులందరూ చదువుకోవాలి.

తల్లి పిల్లల మొదటి గురువు. తల్లి పిల్లలకి ఏ విధమైన విద్యను ఇస్తుందో, అవి పిల్లల్లో మంచి సంస్కారాలుగా ఆ పిల్లల జీవితాంతం ఉంటాయి. కాబట్టి ఉత్తమ పౌరులను తయారుచెయ్యాలంటే స్త్రీ విద్య తప్పనిసరిగా కావాలి అని మదన్‌మోహన్ మాలవ్యా గారు చెప్పారు.

అబ్బాయికి విద్యను అందిస్తే అది కేవలం ఒక వ్యక్తికి విద్యను అందించినట్లు, కానీ ఒక ఆడపిల్లకి విద్యను అందిస్తే అది పూర్తి కుటుంబానికి విద్యను అందించినట్లు అవుతుందని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చెప్పారు.

- స్త్రీ యొక్క స్త్రీత్వం విద్యతో ఇనుమడిస్తుంది.
- విద్యావంతురాలు తన గౌరవప్రదమైన అస్తిత్వాన్ని అర్థం చేసుకోగలదు.
- విద్యావంతులైన మహిళలు కుటుంబానికి ఉపయోగపడతారని నిరూపించబడ్డారు.
- చదువుకున్న మహిళ కుటుంబ అభివృద్ధిలో విజయం సాధించగలదు.
- తన సంతానానికి మంచి విద్య మరియు మంచి నడవడికను ఇవ్వగలదు.
- తన మరియు తన తరువాతి తరాల వారి భవిష్యత్తుని ప్రకాశవంతంగా చేయటంలో సఫలీకృతురాలు అవుతుంది.
- తన స్వీయాభివృద్ధికి విద్యావంతురాలు ప్రయత్నిస్తుంది.
- సహనం, ధైర్యం, విధేయత, ఓర్పు, ఆత్మరక్షణ, మర్యాద మరియు సౌమ్యత వంటి గుణాలు వ్యక్తిత్వంలో చేర్చడానికి విద్య అవసరం.
- కుటుంబ, సామాజిక మరియు జాతీయ విధులు నిర్వహణల అవగాహన కొరకు విద్య అవసరం.
- శారీరక, మానసకి మరియు ఆత్మీయ శక్తుల అభివృద్ధికి విద్య అవసరం.
- విద్యావంతులైన స్త్రీలో, తెలివితేటలు మరియు జ్ఞానం అను వైఖరులు సహజంగానే ఉద్భవిస్తాయి.

తల్లిదండ్రుల సంకుచిత మనస్తత్వం :

భారతదేశ జనాభాలో ఎక్కువమంది నిరక్షరాస్యులు అవ్వటం వల్ల తల్లిదండ్రులలో స్త్రీ విద్య పట్ల ఒక సంకుచిత భావం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఇంకా ఎక్కువగా ఉంది. సంకుచి దృక్పథాలతో ఉన్న తల్లి దండ్రులు విద్య అమ్మాయిల స్వభావాన్ని పాడు చేస్తుందని, చదువుకున్న అమ్మాయిలు ఉత్తమ గృహిణిగా తయారుకాలేరని భావిస్తారు.

భారతీయులు అమ్మాయిలను పరాయి సంపదగా భావిస్తారు. కాబట్టి వారిని చదివించటం వల్ల ఏ విధమైన ప్రయోజనం చేకూరదని భావిస్తారు. ఈ కారణాల వల్ల వారు తమ బాలికలను పాఠశాలకు చదువుకొనుటకు పంపరు.

పరిష్కారం : తల్లిదండ్రుల ఆలోచనా ధోరణిలో మార్పు రావాలి. మారుతున్న పరిస్థితులకనుగుణంగా వారు గూడా వారిని మార్చుకోవాలి.

మత ఛాందసవాదం :

నిరక్షరాస్యతతో విశ్వవ్యాప్త సమాజం మూఢనమ్మకాలతో విరాజిల్లుతుంది. ఈ కారణంగా చిన్న వయసులోనే వివాహం, కొన్ని మతాలలో మేలి ముసుగు వ్యవస్థ

ఉండటం వల్ల బాలికలు విద్యకు దూరంగా ఉండవలసి వస్తోంది.

పరిష్కారం : భారతీయుల మత ఛాందసత్వాన్ని సమూలంగా మార్చివేయటానికి ఉపన్యాసాలు, ప్రదర్శనలు మరియు సామాజిక సమావేశాలను నిర్వహించాలి. భారతీయుల బాల్య వివాహాలు, వివాహం పట్ల అసమంజసమైన ఆలోచనలలో మార్పు తేవటానికి సినిమాలను ప్రదర్శించాలి.

పేదరికం :

బాలికల విద్యావ్యాప్తికి ఆర్థిక కష్టాలు కూడా ఒక ఆటంకమే. మన సమాజంలో పెరుగుతున్న వరకట్న విధానం వల్ల, మధ్య తరగతి ప్రజలు కట్నం కోసం ఆడపిల్లలను చదివించటం కంటే వారి చదవుకు వెచ్చించే మొత్తాన్ని కట్నం కోసం దాచిపెట్టడం సముచితమని భావిస్తారు. విద్య ఖరీదైనదని, సాధారణ ప్రజలు తమ బాలికలకు మాధ్యమిక విద్యను పొందడానికి కూడా ఆలోచించలేరు.

పరిష్కారం : ప్రభుత్వం తన బడ్జెట్‌లో మహిళా విద్యకు విడిగా నిధులు ఉంచుకోవాలి. పేద బాలికలకు పుస్తకాలు, వస్త్రధారణ, రవాణా సదుపాయాలు కల్పించాలి.

బాలికల పాఠశాలలు లేకపోవడం :

బాలికల పాఠశాలలు అన్ని స్థాయిలలో విద్య డిమాండ్‌కు అనుగుణంగా లేవు. గ్రామీణ ప్రాంతాలలో బాలికల పాఠశాలలు అరుదుగా కనిపిస్తాయి. గ్రామీణ ప్రాంత ప్రజలు చాలామంది కో-ఎడ్యుకేషన్‌కు వ్యతిరేకం కావడం వల్ల, బాలికలు 5వ తరగతి తరువాత చదువు ముగించాల్సి వస్తోంది.

పరిష్కారం : డిమాండ్‌కు అనుగుణంగా నగరాలు, గ్రామాల్లో బాలికల పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

ఉపాధ్యాయుల కొరత :

చాలామంది మహిళలు విద్యావంతులవుతున్నప్పటికీ తల్లిదండ్రులు లేదా భర్త అసమ్మతి కారణంగా ఉద్యోగం చేయరు. కొన్ని కుటుంబాల్లో, మహిళలతో ఉద్యోగం చేయించడం కుటుంబ మర్యాదకు భంగం పరిగణించ బడుతుంది. గ్రామాల్లో సౌకర్యాల లేమి కారణంగా మహిళలు అక్కడ పనిచేయడానికి ఇష్టపడరు.

పరిష్కారం : గ్రామీణ ప్రాంతాల్లో బోధించే మహిళలకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలి. వారికోసం సౌకర్యాలు కల్పించాలి. తగిన సంఖ్యలో శిక్షణ పొందిన లేడీ టీచర్ల లభ్యం అయ్యేలా చూసుకోవాలి.

విద్యా సాధనాల కొరత :

పాఠశాలల్లో హాస్టళ్ళ కొరత, సక్రమంగా లేని పాఠశాల భవనం, తగినంత ఫర్నీచర్ లేకపోవడం వల్ల కూడా బాలికల అడ్మిషన్ల తల్లిదండ్రులు చేయలేకపోతున్నారు.

పరిష్కారం : బాలికల కోసం పాఠశాలల్లో ప్రత్యేక హాస్టళ్ళు నిర్మించాలి, విద్యాలయ భవనం పరిస్థితి సరిగ్గా లేకపోతే మరమ్మత్తులు చేయించాలి. తగినంత ఫర్నీచర్ సదుపాయం కల్పించాలి.

సరిపడని పాఠ్య ప్రణాళిక :

స్త్రీల విద్యకు అనువైన పాఠ్యప్రణాళిక ఇప్పటివరకు రూపొందించబడలేదు. బాలురు మరియు బాలికలు అన్ని స్థాయిల్లో ఒకే పాఠ్య ప్రణాళిక చదువుకోవాలి. కేవలం సంగీతం మరియు హోమ్‌సైన్స్‌ను ఐచ్ఛిక సబ్జెక్టులుగా అధ్యయనం చేసే సదుపాయం ఉంది. వాటిని కూడా సిద్ధాంతీయజ్ఞానం ఎక్కువగా ఇవ్వబడుతుంది. ఆచరణాత్మకత బలహీనంగా ఉంటుంది.

పరిష్కారం : సంగీతం, చిత్రలేఖనం, కట్టు, కటింగ్, హోమ్‌సైన్స్, వంటలు, బాలల సంరక్షణ మొదలైన సబ్జెక్టులను స్త్రీల పాఠ్యాంశాల్లో చేర్చాలి.

విద్యలో వృథా మరియు స్తబ్ధత :

బురఖా వ్యవస్థ మరియు బాల్య వివాహాల ప్రాబల్యం ఎక్కువగా ఉండడం వల్ల, ప్రాచీన భావాలు, సంప్రదా

యాల పట్ల విశ్వాసం కారణంగా, మత సిద్ధాంతాలు, మూఢ నమ్మకాల పట్ల విశ్వాసం కారణంగా మరియు బాలికల విద్య పట్ల సంకుచిత వైఖరి కారణంగా బాలికలు, బాలురు కంటే చాలా ఎక్కువ వృథా మరియు స్తబద్ధత కలిగి ఉంటారు.

పరిష్కారం : సినిమాలు, ప్రసార సాధనాల ద్వారా ఈ సమస్యలను పరిష్కరించవచ్చు.

కో - ఎడ్యుకేషన్ సమస్య :

ఇప్పటికీ చాలామంది తల్లిదండ్రులు కో-ఎడ్యుకేషన్‌కు వ్యతిరేకంగా ఉన్నారు. ప్రతి విద్యాస్థాయిలో బాలికలకు ప్రత్యేక పాఠశాలల కొరత ఉంది. గ్రామాల్లో ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది.

పరిష్కారం : ప్రతి స్థాయిలోనూ ప్రత్యేక బాలికా విద్యాలయాలు ఏర్పాటు చేయాలి.

దోషపూరితమైన అడ్మినిస్ట్రేషన్ :

పలు జిల్లాల్లో, గ్రామాల్లో మరియు రాష్ట్ర స్థాయిలో స్త్రీ విద్య యొక్క పరిపాలన ప్రధానంగా పురుషుల చేతుల్లోనే ఉంది. పురుష అధికారులు తమ సబార్డినేట్ మహిళలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తారు.

పరిష్కారం : ప్రతి రాష్ట్రంలో స్త్రీ విద్యకు విడిగా ఒక డైరెక్టరేట్ ఉండాలి. బాలికల విద్యాలయాల పరిపాలనలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా స్త్రీ విద్యను ప్రోత్సహించవచ్చు.

విద్య పట్ల అసంబద్ధమైన భావన :

చాలామంది మహిళలు తామే చదవు పట్ల ఉదాసీనంగా ఉంటారు. చదువుని కేవలం మొక్కుబడిగా పూర్తిచేస్తారు. ప్రస్తుత విద్య బాలికలకు వివాహానికి పాస్‌పోర్ట్‌లా ఉంది.

పరిష్కారం : విద్య పట్ల స్త్రీల వైఖరిలో మార్పు రావాలి. విద్య అంటే ఆత్మ విశ్వాసం, వివాహ పాస్‌పోర్ట్ కాదు. విద్య యొక్క మానసిక, సాంస్కృతిక మరియు నైతిక ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజానీకం కృషి చేయాలి. విద్య అనేది కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే కాదు, విద్య ద్వారా ఒక వ్యక్తి నాగరికంగా మరియు సంస్కారవంతంగా మారతాడు అని బాలికలకు తెలియచెప్పాలి.

ముగింపు :

ఆధునిక సమాజంలో మహిళలు నవ సమాజాన్ని నిర్మించే కృతనిశ్చయంతో ఉన్నారు. మూఢనమ్మకాలు, హోదా తేడాలు, బీద ధనిక తేడాలు, మత వివక్ష, కులం లేదా తరగతి సంకుచితాలను తొలగించాలని కోరుకుంటారు. ఆకలి, నిరక్షరాస్యత, అజ్ఞానం, పేదరికం మొదలైన పోరాటాలలో మహిళలు పురుషులకు మద్దతు ఇస్తారు. ఇవన్నీ సాధ్యపడాలంటే మహిళలు విద్యావంతులు, జ్ఞానవంతులు మరియు వివేకవంతులు కావాలి. కాబట్టి స్త్రీలకు విద్య ఎంతో అవసరం.

ఆధార గ్రంథాలు :

1. భారతీయ విద్య మరియు దాని సమస్యలు - పి.డి. పాఠక్, అగర్వాల్ పబ్లికేషన్స్, ఆగ్రా.
2. విద్యాలయ పాలన, దినేష్ చంద్ర భరద్వాజ్, అగర్వాల్ పబ్లికేషన్స్, ఆగ్రామ.
3. సమకాలీన భారతదేశం మరియు విద్య, పూనమ్ మదన్, రాంశకల్ పాండే పబ్లికేషన్స్, ఆగ్రామ.
4. Education of Women in India - Bhattacharya.S, Kanishka Publisher, New Delhi.
5. The Education and Advancement of Women - Chaband - Paris : UNESCO.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

చేతనావర్త కవిత్వం

– డా॥. పంతంగి వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాయం, వరంగల్.

ఆధునిక తెలుగు కవిత్వంలో ఒక ముఖ్యమైన మలుపును, పరిణామాన్ని సూచించే నలుగురు కవుల ప్రయత్నమే "చేతనావర్త కవిత్వం" చేతనావర్త కవులు ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య, ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య, ఆచార్య పేర్వారం జగన్నాథం, డా॥ వేణుముద్దల నర్సింహారెడ్డి. ఈ నలుగురు కవులు వరంగల్ వాళ్ళే. ఈ నలుగురూ అధ్యాపక వృత్తిని స్వీకరించిన వాళ్ళే. ఈ నలుగురిలో ముగ్గురు కవులు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ఆచార్యులుగా పనిచేశారు.

చేతనావర్త కవులు ఉమ్మడిగా మొదటి సంకలనం ప్రకటించే నాటికి దిగంబర కవుల ప్రభంజనం నడుస్తుంది. చేతనావర్తం ప్రస్తావన వచ్చిన ప్రతిసారి దిగంబర కవుల ప్రస్తావన కూడా అనివార్యమవుతూ ఉంటుంది. దిగంబర కవులను వ్యతిరేకించడానికి వచ్చిన కవులుగానే చాలా మంది చేతనావర్త కవులను భావిస్తూ ఉంటారు. అందులో వాస్తవం ఉన్నప్పటికి "చేతనావర్తం" పుట్టడానికి కొంత చారిత్రక నేపథ్యం ఉంది. 20వ శతాబ్దం ప్రారంభంలో వచ్చిన భావకవితా ఉద్యమానికి ముందు ఇక్కడి కవిత్వానికి ప్రేరణ భారతీయ సాహిత్యమైతే భావకవిత్వానికి ప్రేరణ ఇతర దేశాల నుంచి ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యం నుంచి వచ్చిందన్న విషయం అందరికి తెలిసిందే.

వెనుకటి రోజుల్లో మనసులో మాత్రమే పదిలంగా దాచుకున్న దేశాభిమానం సమకాలీన స్వాతంత్ర్య ఉద్యమం వల్ల పెల్లుబికింది. ఈ దేశం నాది. ఈ మట్టి నాకు ప్రాణ ప్రదమైంది అన్న భావన భావకవుల్లో పెరిగింది. స్త్రీ పట్ల వీరికి ఉన్న గౌరవ భావం వీరిని ప్రబంధ కవులనుంచి వేరుచేసింది. వీరు స్వీకరించిన వస్తువు లన్నింటిని ఆత్మాశ్రయంగా మలచేవారు. వస్తువు ఎటు వంటిదైనా దానితో తాదాత్మ్యాన్ని అనుభవించి, స్వీయ మైన అనుభవాన్నే కవిత్వీకరించేవారు. వస్తువు ఆత్మా శ్రయమై ఉండాలని భావకవులు అంటే, తరువాత వచ్చిన అభ్యుదయ కవులు సామాజికాశ్రయమై ఉండాలన్నారు. ఈ భావన కొత్తది కాకపోయినా దాన్ని స్థిరపరచగలగడంలో, ప్రచారం చేయడంలో సఫలీకృతులయ్యారు. అభ్యుదయ కవులు కవిత్వపు విలువలను అలక్ష్యం చేయడంవల్ల 1962-63 నాటికి అభుద్యయ కవిత్వంలో స్తబ్ధత ఏర్పడింది. ఈ నేపథ్యంలో దిగంబర కవిత్వం వచ్చింది.

స్తబ్ధమైన సమాజాన్ని కుంభకర్ణ నిద్ర నుంచి చెవులలో శూలాలనైనా గుచ్చి మేల్కొల్పాలన్న తీవ్రమైన ఆవేశంతో ఈ కవిత్వం వచ్చింది.

సంప్రదాయ సాహిత్యం మీద తీవ్రమైన తిరుగు బాటుతో పాటు వీళ్ళు కవిత్వ అభివ్యక్తిని మార్చుకున్నారు. అంతకు ముందున్న కవిత్వానికి ఔచిత్యం ప్రధానం కాగా, ఇక్కడ దాని స్థానంలో జుగుప్సా వచ్చి చేరింది. భావ కవిత్వంలోని స్త్రీ ఉన్నత స్థానంలో ఉండగా ఇక్కడ స్త్రీ జుగుప్సాకరమైన వర్ణనలను పాత్రమైంది. తెలుగు సమాజానికి, సాహిత్యానికి మధ్యతరగతి ప్రజలకు ఒక షాక్ ట్రీట్‌మెంట్‌ను ఇవ్వాలన్నది దిగంబర కవుల లక్ష్యం. 1970లో విరసం ఏర్పడడంతో దిగంబర కవిత్వానికి తెరపడింది.

దిగంబర కవుల మొదటి సంపుటి వెలువడిన వెంటనే స్పందించే "యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత" అనే ఖండికను చేతనవర్త కవుల్లో ఒకరైన ఆచార్య పేర్వారం జగన్నాథం రాశారు. అందులో

"అందుకే మార్చేస్తున్నాం
మా కాలమానం వేరు
మా రుతువులు వేరు
మా తిథి వార నక్షత్రాలు వేరు

మా చేష్టలు వేరు
మా పేరులే వేరు
చివరికి మేం తినే తిండేవేరు
మేం, 'నన్‌అయ్య'కు కానేకాం వారసులం
ఆకాశం నుండి ఊడిపడ్డ బేవారసులం
కలం బడితి మా కానేకాం, మనుషులం''

అంటూ దిగంబరుల మాటల్లోనే ఘాటూగా ఆయన వెక్కిరించారు.

''ఈ దిగంబరులకు ఒక తాత్వికతలేదు. వాళ్ళ రాత లకు సైద్ధాంతిక భూమిక లేదు. సమాజ అభ్యుదయాన్ని గూర్చిన ఒక అవగాహన లేదు. మానవ కళ్యాణాన్ని కాంక్షించే తాహదు లేదు. తపన అసలే లేదు. భవిష్య ద్దర్శనం అంతకంటే లేదు. కవులకు ఉండవలసిన ఆత్మ సంయమనం పిసరంత కూడ లేదు. నోటిశుద్ధిలేదు. భాషా సంస్కారం శూన్యం. సంకల్పశక్తి పూజ్యం' (చేతనావర్తం - మొదటి సంకలనం, పేర్వారం జగన్నాథం ముందుమాట).

''దిగంబరుల వికార ప్రవృత్తులనూ విడ్డూరపు చేష్ట లను ఖండించి కళల్నీ కవిత్వపు విలువలను సముద్ధరింప వలసిన అవసరం నాడు ఏర్పడింది. అందుకే ఆనాటి చారిత్రక సందర్భం, సామాజిక పరమైన వత్తిడి కారణంగా కటిక చీకట్లో నుంచి కారుమేఘాలనుంచి చీల్చుకొని వచ్చే కాంతిపుంజంలా చేతనావర్తం ఆవిర్భవించింది చేతనావర్తం - మొదటి సంకలనం, పేర్వారం జగన్నాథం ముందు మాట).

చేతనావర్త కవుల మొదటి ధ్యేయం కవిత్వానికి స్వాస్థ్యం కలిగించడం, భావకవుల లాగా మరీ ఆత్మా శ్రయంగా మలచుకోకుండా సామాజికంగా జరిగే అన్యాయాలకు, అవినీతికి స్పందించి కవిత్వం రాశారు. ''దిగంబర కవుల దృక్పథ అన్వేషణ వచన కవిత్వంలో విప్లవ దృక్పథంగా 1970లకు గాని ఫలించలేదు. చేతనా వర్తానిది కూడా దృక్పథ అన్వేషణే అని ఒక ఆలోచనను సాహితీ విమర్శకులు ముందు పెట్టారు'' (చేతనావర్తం - రజతోత్సవ ముద్రణ-వడలి మందేశ్వరరావు ముందు మాట).

ప్రతి కవి, ప్రతి కవితా ఉద్యమం తప్పకుండా తన దృక్పథాన్ని అన్వేషించుకుంటుంది. సమాజం పట్ల ప్రాపంచిక విషయాలపట్ల సమకాలీన సామాజిక రాజకీయాలపట్ల ఒక అవగాహనను తాత్విక భూమికతో అర్థం చేసుకొని తమ వైఖరిని ప్రకటించగలడమే దృక్పథం.

ఈ దృక్పథం వెనుక రాజకీయ సామాజిక సిద్ధాంతం ఉండవచ్చు లేదా దేశీయమైన విధానంలోంచి రూపు దిద్దుకున్న భావచైతన్యం ఉండవచ్చు. చేతనావర్త కవులు దృక్పథ అన్వేషణలో ఉన్నారనడానికి చేతనావర్త కవుల్లో ఒకరైన సుప్రసన్న గారు అన్న మాటలే నిదర్శనం.

''సమగ్రమైన మానవ వికాసానికి అన్ని రంగాల సమన్వితమైన వికాసం అవసరం. పాక్షిక దృష్టి అభివృద్ధి హేతుకం కాదు. ఈ సమన్వితి కోసం ఈ కవులు భావి దర్శనం చేస్తున్నారు'' (చేతనావర్తం - రజతోత్సవ ముద్రణ-సుప్రసన్న ముందుమాట) అంటా రాయన. ఇక్కడ దిగంబర కవులకు, చేతనావర్త కవులకు ఒక ముఖ్యమైన తేడాను మనం గమనించవచ్చు. వర్తమాన సమాజ విలువల రాహిత్యం పట్ల విస్మయానికి గురైన విచికిత్స దిగంబర కవులది. అదే వర్తమానాన్ని గురించి దానికి కావల్సిన జీవన విధాన భూమిక మూలాలు ఎక్కడున్నాయో తెలిసిన అవగాహనచేతనావర్త కవులది.

ఒక రకంగా దిగంబర కవుల ఉద్రేకం, ఆవేదన అసహనం, అసహ్యం చేతనావర్తకవులకు ఒక నిలకడను తెచ్చి పెట్టాయని చెప్పవచ్చు. దేశీయభావ చైతన్యం అనే మాట చేతనావర్త కవులకు ఇష్టమైన మాట. దిగంబర కవులు అన్వేషిస్తూ, సంశయిస్తూ దృక్పథ స్పష్టతలోకి వచ్చి 1970నాటికి విరసం కవులుగా పర్యవసిస్తే, చేతనావర్తం దేశీయమైన భావ భూమిక మీదనే చాలా స్థిరంగా నిలబడింది. చేతనావర్తకవులు నలుగురికి ఆమోద యోగ్యంగా ఉండే దృక్పథంగా దేనినైనా చెప్పవలసి వస్తే అది దేశీయత మాత్రమే. వర్తమానాన్ని పూర్తిగా కాదన్నవారు దిగంబర కవులైతే. భవిష్యత్తును సంప్రదాయ భూమిక లోంచి దర్శించాలని భావించినవారు ''చేతనావర్త కవులు''.

చేతనావర్త కవి వే.నర్సింహారెడ్డి ఇలా అంటాడు. "సమస్యల నుంచి పారిపోయే వానిని సమాజం క్షమించదు. ఒక విధంగా నేడు కవి అయిన వానికి సాంఘిక చైతన్యం, రాజకీయ చైతన్యం విధిగా ఉండవలసిన గుణాలు" అని (చేతనావర్తం రజతోత్సవ సంచిక) ఆచార్య పేర్వారం జగన్నాథం గారు "గతంలోంచి అనుభవాన్ని పిండి వర్తమాన విషవలయాలను ఛేదించి భవిష్యత్తువైపు చేతులు చాచి మనిషిలో నిగూఢంగా ఉన్న మానవతను జాగృతం చేసే ప్రయత్నమే ఈ కవిత" అని అంటారు (చేతనావర్తం రజతోత్సవ సంచిక).

కోవెల సంపత్కుమారా గారు ఇలా అంటారు.

"దేశకాల సమాజాల త్రిపుటి/ అన్నింటికి కేంద్రమైన వ్యక్తి/
అనంత వైవిధ్యం గల మన:ప్రవృత్తి
అన్ని దశల్లోనూ మానవ సమగ్ర వికాసం
ఆధునిక భావ చైతన్య విన్యాసం
నినాదాడంబరాలు లేని విధానం
ఇజాల విషవలయం చీల్చివచ్చే నిజం"

తన కవిత్వానికి ప్రేరణగా ఆచార్య సంపత్కుమారాచార్య భావిస్తే ఆచార్య సుప్రసన్న గారు...

"కవి వేదనానుభవం వైయక్తికం
సహృదయుని అనుభవం సామాజికం
శబ్దానికి నియతమైన అర్థం
కవిత్వానికి అర్థం అనంతముఖం" అంటారు.

వే.నర్సింహారెడ్డి సాంఘిక రాజకీయ చైతన్యాలను అభిలషిస్తూ వాస్తవిక దృష్టి కావాలంటే పేర్వారం జగన్నాథంగారు మానవతను జాగృతం చేయడమే ముఖ్యమన్నారు. సంపత్కుమారగారు మానవ సమగ్ర వికాసాన్ని, ఆధునిక భావచైతన్యాన్ని అభిలసిస్తే సుప్రసన్న వ్యక్తి సమాజంగా అతని మనస్సు సామాజిక చైతన్యంగా రూపొందుతుందంటారు.

ఈ నలుగురిలో జగన్నాథం గారి కవిత్వం హాస్యం, వ్యంగ్యంతో కూడిన అధిక్షేపధోరణిలో ఉంటుంది. చేతనావర్తం మొదటి సంపుటిలోని కవితా ఖండికలన్నీ స్వామీ! అన్న సంబోధనతోనే ప్రారంభం అయ్యాయి. "స్వయంవరం" అన్న కవితలో. . .

"స్వామి
ఈ మగడు నాకొద్దు
గడ్డం మీసాలకన్న
గడ్డపారలే నయం
భరించడం మహాకష్టం
వీడిపుట్టుకే దేశానికరిష్టం
బలవంతంగా తాళి కట్టించకు
ఇదే రాత్రి నా ప్రాణం గుటుక్కు
వీడివల్ల సంతానం పెంచకు
ఈ వంశాన్ని మరోతరం పొడిగించకు
. . . . . .
వీడు సత్యవంతుడు కాదు
అందుకే నేను సావిత్రివలే నటించలేను
యముడు మునపటంత
ధర్మరాజు కాడు
మగడి ప్రాణాలు మళ్ళీ ఇవ్వడానికి
తెగించి వెంటబడితినా
యమునితో లేచిపోయిందంటుంది లోకం"

ది గ్రేట్ ఇండియన్ సర్కస్, దయ్యాలకొంప, పట్టాలు తప్పినబండి, కాలాంతకుడు, కాలజ్ఞాన తత్వం, వృషభ పురాణం లాంటి కవితల్లో హాస్యం, వ్యంగ్యం ముప్పిరి గొన్నట్లు కొనసాగుతాయి.

నర్సింహారెడ్డిగారు ప్రతి సంఘటనకు ప్రతిస్పందించే కవి. సున్నితమైన మనస్తత్వం, ఆవేశం ఎక్కువ. ఏది చెప్పినా బరువుగా, బాధగా చెప్పడం నర్సింహారెడ్డిగారి ధోరణి.

"మాకు వెన్నలేదు
మాకు వెన్నెల లేదు"

"ఇవాళ అష్టమి
కష్టాలు ఎనిమిది
ఏ దిక్కూతోచడం లేదు"

"నిషాద విషాద యోగం" అన్న కవితలో

"ఓయి నుపు నవ్వకు
చిరునవ్వుల చురకత్తులచే
గుండెలు త్రవ్వకు"

ఇట్లా విషాదం ఎక్కువగా ఆయన కవిత్వంలో కన్పిస్తుంది.

నర్సింహారెడ్డిగారు ఈ దేశాన్ని అఖండంగానే చూడ మంటాడు. కాశ్మీరయినా, పంజాబ్ అయినా, మరే ప్రాంతం అయినా దేశం నుండి విడదీసి చూడడాన్ని ఆయన భరించలేడు. దేశం ఎలా ఒక్కటో కాలం కూడా అఖండమైనదిగానే నర్సింహారెడ్డి గారికి కనబడుతుంది.

"కాలాన్ని కత్తిరించి చూడకు
భూత భవిష్యత్తు వర్తమానాలన్నీ
అనంత చైతన్యకాలపు తత్కాల రూపాలే"

అంటాడు. నిన్నటి ఆచారాలు, నేటికి పనికి రాకపోతే వాటిని తొలగించాలి అంటాడు. నేటి ఆలోచనల మీదనే రేపటి వ్యవస్థ నిర్మించబడుతుందనేది ఆయన నమ్మకం.

నువ్వు నిన్న తిన్న అన్నం
నేడు రక్తంగా, శక్తిగా మారాలి
వక్రించి వ్రణంగా మారిందా
అవశ్యం దాన్ని తొలగించాలి" అంటాడు ఆయన.

కాలం విషయం వచ్చేసరికి సంపత్కుమార కూడా ఎంతో ఆవేశంతో ఉద్విగ్నమనస్కుడై ఇలా అంటాడు.

"అనాద్యనంతోహా సంకలితమైన ఈ కాలం
ఉన్మత్తోద్విగ్నంగా ప్రవహిస్తున్న మహానది" అంటాడు.

సంపత్కుమారగారు వర్తమానంలో బ్రతకాలంటాడు. భవిష్యత్తు వర్తమానం అవుతుంది గాని వర్తమానం ఎప్పటికీ భవిష్యత్తుకాదు. వర్తమానంలో నమకాలీన సమస్యలను అవగాహన చేసుకుంటూ వాటికి ప్రతిస్పందిస్తూ బ్రతకాలంటాడు. సుప్రసన్న వస్తువు మౌలిక తత్వాన్ని బోధించాలంటాడు.

"స్మశానంలోంచే రానక్కరలేదు మార్పు
సౌందర్య నిరంతరాన్వేషణలోంచి రావచ్చు
పరిపూర్ణత కోసం సమగ్రత కోసం మనం చేసే
తపస్సులోంచి రావచ్చు రమణీయ పల నిశ్చాయ కంగా"

మనిషి వికాసం భౌతిక స్థితినుండి, ఆధ్యాత్మిక అంతస్తూ వరకు ఉండాలంటాడు.

"ఈ నలుగురిలోనూ ప్రకాశించే అంతశ్చైతన్య భావ దీపిక ఒక్కటి, దేశీయ సంస్కారజన్యమైన సమాజ సందర్శన సూత్రం ఒక్కటి. దేశం గూర్చి, దేశప్రజల జీవనమార్గం గూర్చి, వాళ్ళ హృదయ తంత్ర ప్రకంపనల కేంద్ర బిందువు ఒక్కటి. ఐతే కవితాభివ్యక్తిలో, కావ్యనిర్మాణ శక్తిలో, శిల్ప విన్యాసంలో, వస్తు వరణంలో, భాషా ప్రయోగంలో, ఛందస్సు సంవిధానంలో ఎవరి మార్గం వారిది, ఎవరి కల్పనా దక్షత వారిది. ఎవరి భావనా విధానం వారిది". (చేతనావర్తం మొదటి సంకలనం పేర్వారం ముందుమాట). పేర్వారం "ఈ ప్రయత్నం ఒక ఉద్యమస్థాయిని అందుకునే తరుణంలోనే 1970లో విరసం ఆవిర్భవించింది. ఒక మహోజ్వల కవితా ప్రస్థానంలో ఇది మరొక విఘాతకం" (పేర్వారం ముందు మాట) అని చెప్పుకున్నారు. దిగంబరులలో లేని సైద్ధాంతిక విరసానికి ఉండడం వల్ల కొంతలో కొంతైనా మేలు జరిగిందన్నది చేతనావర్తకవుల అభిప్రాయం.

అటు విరసం ఏర్పడడం, ఇటు చేతనావర్త కవుల్లో ఒకరైన వే. నర్సింహారెడ్డి 1973లో మరణించడంతో చేతనావర్తకవులు ఇంకా ముందుకు వెళ్ళలేకపోయారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో చేతనావర్తానికి ఒక మలుపు కాదు మేలు కొలుపు అని ఈ కవులు చెప్పుకున్నారు.

వర్తమాన నిరాకరణ, తిరస్కరణ దిగంబర కవుల లక్ష్యమైతే చేనతావర్త కవులు వర్తమానంలోని అసహజ అంశాలను అవ్యవస్థలను పరిహరించి భవిష్యత్తువైపు సాగిపోవాలని ఆశించారు. ప్రస్తుతం ఈ రెండు ఉద్యమాలను బేరీజువేసి చూస్తే యూరప్ పరిణామాల అనంతరం మార్క్సిస్టు భావధారను ఆయా దేశాలు వదిలి పెట్టాయి. అవి పెట్టుబడిదారి దేశాల ప్రభావాలలోంచి

ఆలోచిస్తూ ఉన్నాయి. దేశీయ మూలాలను అన్వేషించు కుంటూ ఉన్నాయి. అంటే 40 ఏళ్ళనాడే చేతనావర్తం దేశీయతను ఆహ్వానించింది అనుకోవచ్చు. అయితే ప్రపంచీకరణ నేపథ్యంలో అటు మార్క్సిస్టు చింతన, ఇటు దేశీయత ఏకముఖంగా ప్రయాణించ వలసిన అవసరం ఉంది. అట్లా ప్రయాణించలేకపోయినా చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ చీలికే దిగంబరకవులు, చేతనావర్త కవులు.

ఆధార గ్రంథాలు :

1. చేతనావర్తం -రజతోత్సవ ముద్రణ.
2. సాహితీ నీరాజనం- పేర్వారం జగన్నాథం అభినందన సంచిక.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సినిమా కథ !

– ఆబోతుల శ్రీనివాసరావు, పరిశోధక విద్యార్థి, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

సామాన్యుడికి సహితం అతితక్కువ(నేటికికూడా)ధరకే వినోదాన్ని ఇచ్చే ఏకైక సాధనం.. ఏదైనా ఉంటే అది.. చలనచిత్రమే అని చెప్పడం సమంజసం. అంతేకాదు సినిమా నేడు చాలామంది ప్రభావితం చేస్తోంది. రాజకీయ చరిత్ర గతిని సహితం గొప్పగా మార్చుతోంది!

నోబుల్ బహుమతి గ్రహీత 'జార్జ్ బెర్నాడ్‌షా' ఏకారణం వల్ల ఈ మానవజాతిని శాసించే శాసనకర్తలుసినిమా వాళ్ళవుతారని ఊహించి చెప్పాడు?''రంగస్థలంపై తైతక్కలాడినవారే గద్దెనెక్కి పాలించేరాయా'' అంటూ పోతులూరివీరబ్రహ్మం జోస్యం చెప్పినట్టే 'రోనాల్డ్ రీగన్' అటు వెండితెరపై తిరుగులేని కళాకారుడిగా ఇటు అమెరికా శ్వేతసౌదంలో అధ్యక్ష పీఠంపై కూర్చోగా, భారతావనిలో తమిళనాట అన్నాదురై, కరుణానిధి, యం.జి.ఆర్, జయలలిత, తెలుగునాట యన్టీయార్ ఒక వెలుగు ముఖ్యమంత్రివదవులు అలంకరిండం జగద్విదితం!ఇకపోతే అమితాబ్, హేమామాలిని, గోవింద, శతృఘ్నసిన్హా మొదలైన వారు ఉత్తరాదిలోనూ., కృష్ణ, కృష్ణంరాజు సత్యనారాయణ, చిరంజీవి, బాలకృష్ణ, జయప్రద,జయసుధ, మోహన్‌బాబు, బాబూమోహన్, కోటశ్రీనివాసరావు, డి.రామానాయుడు, ఇలా చెప్పుకుపోతే రాజ్యసభలకేగినవారు, ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు, ఇంకా రకరకాల మినిస్టరీ పదవులకు వన్నెతెచ్చి, సినీపరిమళాలు వెదజల్లిన మహనీయులు ఎంతోమంది ఉన్నారు. కర్నూలు బాలయోగి కేవలం నాగయ్యగారి 'భక్తపోతన, యోగివేమన' చలనచిత్రాలు చూసి ప్రభావితుడై బాలయోగిగా మారాడని చెప్పుకు ఉంటారు. మరి అంతటి మహత్తర శక్తి ఉన్న సినిమా కథ., ముఖ్యంగా తెలుగు సినిమా కథను గురించి తెలుసుకునే ప్రయత్నమే నా ఈ పరిచయవాక్యాలు!

సినిమాపుట్టుక – శాస్త్రీయపరిశీలన :

సినిమా పుట్టుపూర్వోత్తరాలను కనుక పరిశీలిస్తే.. ఒక వ్యక్తివలన గానీ ఒక రాత్రికి రాత్రి కనిపెట్టిన ప్రక్రియ కాదనేది అర్థమవుతుంది. అది ఎలా అంటే ఈ రూపకానికి తల్లి వంటిది రంగస్థలనాటకం. సమాహారకళ నాటకం నుంచే రూపాంతరత చెంది.. సినిమా ఉద్భవించినప్పటికీ సినిమా ప్రేక్షకుల మధ్యకు వెళ్ళడానికి కారకులు ఇదిమిత్తంగా ఒకరని చెప్ప వీలులేదు. ఒక విధంగాచూస్తే నాటకం కూడా అంతే! నాటకం అనే రూపకం ఆది మానవుడు తన వేటని ఆటరూపంలో తోటి ఆది మానవులకు నృత్యంద్వారా హావభావాలద్వారా అరుపుల ద్వారా చెప్పడంఅనే ప్రయత్నాలనుంచే నటన..తద్వారా క్రమేణా నాటకం పుట్టిందనే సిద్ధాంతాన్ని మనకు మనం ప్రతిపాదించుకున్నాం కాబట్టి..నాటకానికి , చలన చిత్రానికి ఫలానావారు ఆద్యులు అని చెప్ప వీలులేనిది. పోతే ఫలానా చోట మొదటిసారిగా నాటకం ఉనికి ఉంది. అని మాత్రమే చెప్పుకోవలసి వస్తుంది. కాబట్టి ఆది మానవుడి వేట నుంచి,జనపదుల ఆటపాటలనుంచి రూపాంతరత చెంది ఏర్పడినదృశ్యకావ్యమే చలనచిత్రము కూడా! అని చెప్పడం సముచితం!

సినిమా :

సినిమా, మూవీ, ఫిల్మ్, చలనచిత్రం, ఈ పదాల అర్థం గమనిస్తే.. 'సినిమా ' అనే పదానికిమూలాధారం ప్రాచీన గ్రీకు పదం 'కినిమా'! మూమెంట్ మరియు గ్రాఫైన్ ల కలయికతో 'సినిమా' అనేపదం పుట్టింది. కినిమా అనగా ప్రాచీనగ్రీకులో మూమెంట్ లేదా కదలిక అని అర్థం. మరియు గ్రాఫైన్ అనగా ''రచన'!. అంటే 'నట, మాట, ఆటాది కదలికల సమాహారాన్ని రచించి ముందుంచేదే సినిమా!'' అనే భావం నుంచి ఈ పదం పుట్టింది. ఐతే 'కినిమా' అనే పదానికి నేపాల్‌లో ఫెర్మెంటెడ్ ప్లేవర్ అనగా 'సుంగధ ద్రవ్య కలయిక' అనే అర్థం ఉంది. అది మనకిపుడు అప్రస్తుతం.

"ఈ 'కినిమా' అనే తెలుగు సినిమా పత్రిక ఒకటి 1960ల్లో మెడ్రాస్‌నుంచి వెలువడేద"ని ప్రముఖ సాహితీవేత్త, రచయిత కె.వి.యస్.కె.వర్మ ను ఈ విషయమై పరిశోధకుడినైన నేను చేసిన ఇంటర్వ్యూలో చెప్పడం జరిగింది. దానివల్ల సినిమా-కినిమా ఒకటే అని చెప్పవీలుంది. కినిమా మూమెంట్ అనే అర్ధంలోంచి వచ్చింది కాబట్టి 'మూమెంట్' నుంచి 'మూవీ'గా రూపాంతరత చెందిందనీ, ఆ మూవీ రూపకల్పనకు వాడే ముడిసరుకు 'ఫిల్మ్' కాబట్టి 'ఫిల్మ్' కూడా సినిమాకు పర్యాయపదమైంది. మూమెంట్ అంటే కదలిక., లేదా చలనం! ఆ 'చలన''చిత్రాల' కలయికే 'చలనచిత్రం' గా పేర్పొందింది మూవీ అనే పదం అమెరికాపదం. బ్రిటన్‌లో మరియు ఫ్రెంచ్‌లో సినిమా అంటారు. ఫ్రెంచివారి చలనచిత్రచిత్రీకరణ ప్రక్రియకు సినిమాటోగ్రఫీనుంచి 'సినిమా' అనే పదం పుట్టింది. దాన్ని యధాతధంగా బ్రిటన్‌వారు పిలిచేవారు. మూవీ అని అమెరికన్ల నోళ్ళలో నానింది. ఆలంఆరా చిత్రాన్ని మొదటిసారిగా ఆంధ్ర దేశంలో గోడమీద ప్రదర్శించడంతో గోడమీదబొమ్మగా ప్రసిద్ధిచెందింది.

నేడు సుమారు ఏడువందల అరవైరెండు కోట్లమందికి వినోదాన్ని పంచి ఇస్తున సినిమా రకరకాల పేర్లతో థియేటర్లలోనూ దూరదర్శన్‌ఛానెళ్ళలోనూ సామాజిక మాధ్యమాలలోనూ తన ఉనికిని చాటుతూ వినోదాన్ని అందిస్తూ ఉంది.

సినిమా రూప(క)కర్తలు - రూపశిల్పులు :

ప్రపంచంలో చలన చిత్ర చరిత్రను చెప్పవలసి వస్తే.. ఎడ్వర్డ్ మై బ్రిడ్జ్ (1877) అనే శాస్త్రవేత్త తొలిసారిగా తను తీసిన ఛాయాచిత్రాలన్నింటినీ జోడించి చలన చిత్ర ప్రక్రియకు శ్రీకారం చుట్టాడు. అంటే 'కొద్దిసమయంలోనే తను తీసిన ఛాయాచిత్రాలను విరామం లేకుండా త్వరితంగా చూడడం వల్ల చలించే వస్తువు లేదా ప్రాణిలో చలనాన్ని ఈ ఛాయా చిత్రాల వలన తిరిగి చూడవచ్చ'నే సిద్ధాంతాన్ని భవితముందుంచాడన్న మాట! ఈ సిద్ధాంతాన్ని లేదా సూత్రాననుసరించి ఇంగ్లాండుకు చెందిన 'ఫ్రీజ్‌గ్రీక్' అతి వేగంగా తీయగలిగే కెమరాను కనిపెట్టాడు. అంటే తొలి మూవీ కెమరా రూపశిల్పి ఫ్రీజ్‌గ్రీక్ అన్నమాట! 1887లో ఫ్రీజ్‌గ్రీక్ కనిపెట్టిన నాటి తొలి మూవీ కెమరా ఆ తరువాత తరువాత మిడ్చెల్ , యారో, టూసీ తదితర కెమారా ఆతరువాత వీడియో కేమరాలు హైబ్యాండ్, లోబ్యాండ్ వంటి అనేక డిజిటల్ కెమారాలు అందుబాటులోనకివచ్చాయి.ఇలా సినిమా రక రకాల కెమారాల్లోంచి రూపొందుతూ రూపాతరంత చెందుతూ వచ్చాయి.ప్రీజ్‌గ్రీన్ అతి వేగంగా తీయగలిగే చలనచిత్రాలనుబంధించే కెమారాను కనిపెట్టాడు సరే మరి వాటిని ప్రదర్శించే యంత్రం ఒకటి కావాలిగా ? దానిని రూపొందించిన మరో ఇద్దరు రూపశిల్పులు.. ధామస్ అల్వా ఎడిసన్, ఎమిలీరేనాల్డ్‌లు!! ధామస్ అల్వాఎడిసన్ 1891లో ఎమిలీరేనాల్డ్ 1892లో ఈ ప్రొజెక్టర్లను కనిపెట్టగా, 1996లో ఉడ్‌విల్ ధామస్ అనే వ్యక్తి వీటిని మరింత మెరుగుపరచడంలో తన సేవలనందించాడు.

తొలినిర్మాత :

ఈ విధంగా రూపాంతరత చెందిన ఈ కళా (ఖండాన్ని) రూపాన్ని క్యాష్‌చేసుకోవచ్చుననే ఆలోచన ఫ్రెంచ్ సోదరులైన లూమియర్ బ్రదర్స్ 1894-95 సంవత్సరాలలో చలన చిత్రనిర్మాణ బాధ్యతలు చేపట్టారు.

తొలిప్రేక్షకులు ఎవరు?

కళాకారుడ్ని లేదా కళని ఆదరించాలంటే కళా పోషకులు కావాలి. ఐతే వ్యయ ప్రయాసలతో తయార యిన ఈ సినిమాని వీక్షించే స్తోమత అప్పట్లో అందరికీ లేదు. దాంతో ఈ లూమియర్ సోదరులు ధనికవర్గాలకు సినిమాను ప్రదర్శించి, వారినుంచి సుంకం వసూలు చేసేవారు.అంటే తొలిసారిగా టికెట్ కట్టి, చూసిన ప్రేక్షకులు.. నాటి ఫ్రెంచ్ జమిందారీప్రేక్షకులన్నమాట! ఈ విధంగా ఫిబ్రవరి21 శుక్రవారం 1896న లండన్‌లో రీబెంట్‌వీధిలో, గ్రేట్ హాల్ ఆఫ్ పాలిటెక్నిక్ ఇనిస్టి ఇట్యూట్‌లో 'లీవింగ్ దఫ్యాక్టరీ' అనే చిత్ర ప్రదర్శన జరిగినట్టు చారిత్రక ఆధారాలు నిరూపిస్తున్నవి.

1896 ఫిబ్రవరి 21 శుక్రవారం నాడు మొదలైన సినిమా నేటికీ ప్రతి శుక్రవారంనాడు తను ప్రపంచ వ్యాప్తంగా నేనున్నానని పలకరిస్తూ తన ఉనికిని చాటుతోంది. ఐతే తొలిప్రదర్శన 1890లో ప్రారంభ మయ్యిందనే ఇంకో వాదనావుంది. ఏది ఏవైనా పద్దె నిమిదివందల తొంభైల్లో ఒక్క ఆటతో మొదలైన ఈ సినిమా ప్రదర్శన నేడు ప్రతిరోజూ ప్రపంచ వ్యాప్తంగాకొన్ని లక్షల ఆటలు ప్రదర్శింపబడడం ఎంత చిత్రం..విచిత్రం!!

తొలిటాకీ మూవీ :

నూటా ఇరవై సంవత్సరాల క్రితం ఇంగ్లాండులో పుట్టిన చిత్రం అమెరికా దేశంలో అభివృద్ధిచెంది, తొలి టాకీ మూవీ ప్రదర్శించిన దేశంగా చరిత్రకెక్కింది.1927లో వార్నర్‌బ్రదర్స్ జాజ్‌సింగర్ అనే తొలి టాకీని రూపొందిం చారు. ఐతే ఈ చిత్రంలో సగం (కన్నా కొద్దిగా తక్కువ) మేరకే శబ్దాన్ని కలిగి ఉండి, మిగతా భాగం మూకీగా ప్రదర్శితంకావడంగమనార్హం!!

ఆ తరువాత షోబోట్ పూర్తి శబ్దం కలిగిన చిత్రం ఆతరువాత తరువాత మెలోడీ ఆఫ్‌లవ్ చిత్రములు పూర్తిశబ్దచిత్రాలుగా పేర్కొంచాయి. పై మూడు చిత్రాలు భారతదేశంలోపలుచోట్ల ప్రదర్శితమయిప్రేక్షకులను పరవశింపచేసాయి. ఒక్క భారతదేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా ఈ హాలీవుడ్ చిత్రాల పలకరింపులు ఉదృతంకావడంతో ప్రపంచవ్యాప్తంగా హాలీవుడ్ అంటే ప్రతిష్టాత్మక చలనచిత్రాలకు చిరునామా!' అన్నంత పేరుపొందింది.

భారతీయ సినిమా!

1896 జూలై 7తేదీన లూమియమ్ సోదరులు బొంబాయిలో వాట్సన్‌హాటల్‌లో ఎంట్రీ ఆఫ్ సినిమాటో గ్రఫీ, ఎరైవల్ ఆఫ్ ఎ ట్రైన్, ది సీ బాత్, ఎ డిమాలిషన్, లివింగ్ ద ఫ్యాక్టరీ, లేడీస్ అండ్ ఆన్ వీల్స్ అనే లఘుచిత్రాలను రోజుకు నాలుగు ఆటలు చొప్పున ప్రదర్శించారు.

అంటే 1896 ఫిభ్రవరి 21న లండన్‌లో తొలి చలన చిత్ర ప్రదర్శన జరిగితే నాలుగైదు నెలలు తిరగకముందే భారతదేశంలో చలనచిత్రం తన ఉనికిని చాటి పలక రించిందంటే.. ఎంత త్వరిత గతిన సినిమా మనమధ్యన వచ్చి చేరిందో అర్థం చేసుకోవచ్చు.

కొత్తొకవింత! అనే సామెత ప్రకారం ఈ వింత వినోదాన్ని అదరించడానికి జనం ఉవ్వీళ్ళూరారంటే అతిశయోక్తికాదు.అందుకేనేమో నాటి ప్రదర్శనలకు ప్రచారంలో భాగంగా "వింత శతాబ్ధపు మహాద్భతం !" అనే పేరుతో ప్రచారం(పబ్లిసిటీ)మొదలెట్టారు.అంటే భారతీయతొలి చలనచిత్రం మొదలుకాకముందే భారతీయభాషలో పరాయి చలనచిత్రానికి లభించిన తొలి పబ్లిసిటీ ఆవిధంగా నమోదయ్యిందని చెప్పాలి. హరి శ్చంద్ర భట్‌వడేకర్ ది రిజలర్స్ అనే లఘు చిత్రంలో భారతదేశంలో తొలిసారిగా తొలి భారతీయుడు హరి శ్చంద్ర భట్ వడేకర్ (15.03.186కొ 20.02.1958) చిత్రీ కరించిన చిత్రంగా చరిత్రకెక్కారు.. ఈ రెజిలర్స్ నాటి బొంబాయిలో జరిగిన కుస్తీపోటీ సందర్భంగా చిత్రీకరించ బడింది. హరిశ్చంద్ర భట్‌వడేకర్‌ను తొలిడాక్యుమెంటరీ చిత్రనిర్మాతగా పరిగణించవచ్చు.అలాగే తనే వాస్తవిక చిత్రాల రూపకల్పనతో భారతదేశంయొక్క తొలిన్యూస్ రీల్స్‌నిర్మాతగా కూడా వీరినే పరిగణించడం ఎంతైనా సముచితం. 1899లొ ఇంగ్లీషువారి సహకారంతో బొంబాయిలో హరిశ్చంద్ర భట్‌వడేకర్ రెండు చిన్న చిత్రాలను నిర్మించినట్టు ప్రదర్శించినట్టు చారిత్రక ఆధారాలున్నాయి.

'హరిశ్చంద్ర'పేరుకూ తొలి భారతీయ చిత్రానికి ఏదో అనినాభావ సంబంధం ఉందేమో అన్పిస్తుంది. ఎందుకంటే భారతీయ తొలి మూకీ చిత్రం దాదాసాహెబ్ ఫాల్కే తీసిన ' రాజాహరిశ్చంద్ర ' అయితే., ఇంగ్లీషువారి సహకారంతో చిత్రాలను నిర్మించడం వలన తొలి భార తీయ చలన చిత్ర పితామహుడి స్థానాన్ని పదిలపరుచు కోలేకపోయినా ఆ స్థానాన్ని అందుకున్న దాదా సాహెబ్ ఫాల్కేకు ఏమాత్రం తీసిపోని వ్యక్తిగా అదే వరసక్రమంలో చూడదగ్గ,కీర్తించదగ్గా వ్యక్తిగా పేర్కొంచిన 'హరిశ్చంద్ర

భట్ వడే కర్'లో పేరులో కూడా హరిశ్చంద్ర ఉండడం కాకతాళీయమే అయినా, ఒక విశేషంగా అనిపిస్తుంది.

దాదాసాహెబ్‌ఫాల్కే :

దాదాసాహెబ్‌ఫాల్కే (30.04.1870 - 16.02.1944)!, పూర్తిపేరు దుండిరాజ్ గోవింద్ ఫాల్కే! నాసిక్‌పట్టణానికి ఇరవై కిలోమీటర్ల దూరంలో త్రయంబకేశ్వర్‌లో జన్మించాడు. బొంబాయిలో జె.జె.స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ మరియు బరోడాలోని కళాభవన్‌లో ఆయన విద్యాభ్యాసం చేసారు.1896లో అదే బొంబాయిలో అదే వాట్సన్‌హాలులో హరిశ్చంద్ర భట్‌వడేకర్‌తో బాటు, దాదా సాహెబ్ ఫాల్కే కూడా లూమియర్‌బ్రదర్స్ ప్రదర్శించిన చిత్రాలను వీక్షించడం జరిగింది. ముఖ్యంగా వాటిలో ఏసుక్రీస్తు చరిత్రపై ప్రదర్శించబడిన చిత్రం ఆయనలోని సృజనని తట్టిలేపించి ఆ చిత్రప్రభావంతో తను హైందవ దేవతల కథలతో చిత్రాన్ని ఎందుకు తీయకూడదన్న ఆలోచనకు తెరతీసింది. ఆగట్టిసంకల్పం కార్యరూపం దాల్చింది..1913 సంవత్సరం మే 3న తొలిసారిగా పాశ్చాత్యుల సహకారం లేకుండా రాజాహరిశ్చంద్ర అనే చిత్రాన్ని స్వదేశీ మేధస్సుతో నిర్మించాడు.

రాజాహరిశ్చంద్ర :

భారతీయ కథతో భారతీయ సంస్కృతితో తొలి భారతీయ, తొలిమూకీ సినిమాగా ఖ్యాతికెక్కిన చిత్రం రాజాహరిశ్చంద్ర. ఈ చిత్రం 1913 మే 3వ తేదీన బొంబాయిలోని కారొనేషన్ సినిమాటోగ్రాఫ్ దియేటర్‌లో విడుదలైంది. భారతీయ సినిమాకు ఉనికిని,ఖ్యాతిని తెచ్చిపెట్టిన మహనీయుడు దాదాసాహెబ్ ఫాల్కే.. ఆవిధంగా ఫాల్కే భారతదేశ చలన చిత్రపితామహుడిగా కీర్తిబావుటా ఎగరవేశాడు. దాదా సాహెబ్ ఫాల్కే కంటే ముందు 1912 మే నెలలో ఆర్.జే.టోర్నే అనే మహా శయుడు అమెచ్యూర్ నాటకసంస్థ ప్రదర్శించిన మరాఠీనాటకం 'పుండలీక్'ను యధా తధంగా నాటకం ప్రదర్శనా సమయంలో తీయడం అదికూడా చలన చిత్రఛాయలైన కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్, సినిమా టిక్ వంటి పదాలు దీనికి అంతగా కుదరక పోవడంతో తొలిచలనచిత్ర నిర్మాత బరిలో నిలవలేక పోయాడు. అయితేనేం నాటి చలనచిత్ర నిర్మాణ తపస్సులో కొద్దిపాటి లోపాలతో తొలి నిర్మాతగా చరిత్ర కెక్కలేకపోయినా ఆయన కృషిని ఎనలేనిది.

1913లో మొదలైన మూకీ చలన చిత్ర జైత్రయాత్ర 1930 వరకూ అలుపెరుగని మార్పూ చేర్పులతో కొనసాగిపోయింది. ఫిబ్రవరి 4, 1931లో బొంబాయి, ఎంపరీస్ ధియేటర్‌లోనూ, కలకత్తాలోనూ రెండు తక్కువ నిడివి టాకీ చిత్రాలు 'మదన్స్' అనే ఆయన విడుదల చేసారు.

ఆ మరుసటిరోజు రియాల్టో టాకీస్‌లో కూడా ఈ టాకీలను ప్రదర్శించారు. ఐతే వారీ చలన చిత్ర నిర్మాణాన్ని గోప్యంగా ఉంచారు. దాన్తో 14మార్చి 1931లో బాహాటంగా బొంబాయికి చెందిన అర్దెషీర్ ఎమ్.ఇరానీ తన ఆలం అరా చిత్రాన్ని ప్రదర్శించడంతో భారతీయచరిత్ర పుటల్లో తొలి శబ్ద(టాకీ) చిత్రంగా శాశ్వతంగా లిఖించుకుంది. ప్రపంచ మూకీ సినిమా 1896లో మొదలైతే భారతీయ మూకీ1899లో నిర్మించబడింది.

ప్రపంచ తొలి శబ్ద చలనచిత్రం అక్టోబర్ 6న 1927లో వార్నర్‌బ్రదర్స్ వారిచే దర్శకత్వంలో విడుదల చేయ బడింది. ప్రపంచసినిమా మాట్లాడిన 4 సంవత్సరాలకు భారతీయ చలనచిత్రం మాటను, భారతీయ మూకీవచ్చిన 35సంవత్సరాలకు భారతీయచలనచిత్రం ఆట, మాట, పాట నేర్చిందన్నమాట!

ఈ విధంగా ప్రారంభమయిన బారతీయ చలన చిత్ర పరిశ్రమ నేడు అన్నిభాషలలో కలిపి 1931 నుంచి 2020 వరకు దాదాపు 17,000 చిత్రాల వరకు నిర్మించడం జరిగింది.

రఘుపతి వెంకయ్యనాయుడు :

తెలుగుచలనచిత్ర పితామహుడు రఘుపతి వెంకయ్య. తెలుగునాట చలనచిత్రాలు అడుగు పెట్టడానికి, అవి ఎదిగి, తెలుగు చలనచిత్రాలుగా రూపుదిద్దుకోడానికి బాటలు వేసింది.. రఘుపతి వెంకయ్యనాయుడు!

1909 ప్రాంతంలో మద్రాసు మౌంట్ రోడ్డులోని 161 నంబరు ఇంటిలో రఘుపతివెంకయ్య నాయుడుఒక ఫోటోస్టూడియో నడుపుతూ ఉండేవాడు. ఒకనాడు అలవాటుగా వార్తాపత్రిక తిరగేస్తూ ఉండే అందులోని ప్రకటన ఆయన్ని ఆకర్షించింది. అది ఏమంటే లండన్ లోని గేమౌంట్ అనే సినిమా ప్రదర్శనయంత్రం కొత్తగా కనిపెట్టారని.. అది కదిలే బొమ్మలతోపాటు, ధ్వనులను కూడా వినపడేట్టు చేస్తుందని ఆప్రకటన సారాంశం. అది చదివి వెంటనే మద్రాసులోని జాన్ డికెన్ సన్ అండ్ కంపెని వారి ద్వారా అప్పట్లో 30 వేలు రూపాయలు విలువైన ఈ పరికరం కొనడానికి తన జీవనాధారమైన స్టూడియోను తాకట్టుపెట్టారు వెంకయ్యనాయుడు. అంతేకాక ఆ యంత్రంతో బాటు మూడు నాలుగువందల నిడివికల పాజిటీవ్ షార్ట్‌కూడా తెప్పించారు. మద్రాసు లోని విక్టోరియా హాలులో తొలిప్రదర్శన నిర్వహించారు. మొదటి ప్రదర్శనకు సంతృప్తికరమైన వసూళ్లు రానప్పటికీ చలనచిత్రంతో బాటు దానంతట అదే శబ్దాలను విని పించడం ఒక వింతయింది. డారాలు వేసి సినిమా ప్రదర్శనలివ్వడం, ప్రారంభించారు. తరువాత ఈ డేరా సినిమాలతో ఆయన ఆంధ్రప్రదేశ్, బెంగుళురుల్లో పర్యటించారు. శ్రీలంక, బర్మా, రంగూన్‌లో కూడా ఆయన డేరా సినిమాలు వేశారు. ఎక్కడా ఆయనకి ఈ ప్రదర్శన లకు పెద్దగా లాభాలు వచ్చినదాఖలాలులేవు.అయినా ఆయన నిరాశచెందలేదు. ఇంకా రెట్టింపు ఉత్సాహంతో సినిమా పట్ల ప్రజలకు పెరుగుతున్న అభిమానం ఆయనను ముందుకు నడిపింది. 1912లో రఘుపతి వెంకయ్య తన విదేశీ పర్యటనలు ముగించి మద్రాసు తిరిగొచ్చారు. డేరాలకి స్వస్తి చెప్పి తొలి శాశ్వత చలన చిత్ర ప్రదర్శనశాల గెయిటీ థియేటర్‌ని నిర్మించారు. తరువాత మింట్ స్ట్రీట్‌లో 'క్రౌన్' పరుశువాకంలో 'గ్లోబ్'థియేటర్లుకట్టారు. ఆ సమయంలోనే 1913లో గ్లోబ్ థియోటర్, దాని తరువాత సంవత్సరం గ్యాప్‌తో 'స్టార్ ఆఫ్ ఈస్ట్ ఫిలిమ్స్ దాని యాజమాన్యం 'గ్లాన్ స్టూడియోస్‌కు అంకురార్పణ చేసారు దీంతో రఘుపతి కెంకయ్యకి సినిమా నిర్మాణం పట్ల ఆసక్తికలిగింది. స్వయంగా చిత్రాలునిర్మించడంకోసం సినిమాటోగ్రఫీ నేర్చుకురమ్మని కుమారుడు ప్రకాష్‌నులండన్ పంపాడు. 1916లో ఆర్.నటరాజ్ మొదిలియార్ అనే కార్లవ్యాపారి తన భాగస్వామి ఎస్.ఎం. ధర్మలింగ మొదలియార్‌తో కలిసి 'ఇండియన్ ఫిలిమ్' కంపెనీ మద్రాసు సరసు వాక్కం మిల్లన్స్ రోడ్‌లో దక్షిణభారతదేశంలో ప్రప్రధమంగా స్టూడియో నెలబెట్టారు. అంతేకాక బేంగ్లూర్‌లో ఒక లేబరెటరీనిఏర్పాటు చేసి మద్రాసు స్టూడియోలో షూటింగ్ చేసి, బేంగ్లూరుకు నెగిటీవ్‌లు పంపించి ప్రింట్లు తీసుకునేవారు.

తొలి దక్షిణభారత చలనచిత్రం :

రఘుపతి వెంకయ్యనాయుడు గారి పుత్రుడు ఆర్.ఆర్.ప్రకాష్ తొలి దక్షిణ భారతచలన చరిత్రలో మిగిలిపోయిన తొలిమూకీని నిర్మించారు. కేవలం 35రోజుల్లో రఘుపతి వెంకయ్య నాయుడు 'కీచక వధ' నిర్మించి అదే దక్షిణభారతదేశంలో మొట్టమొదటి చిత్రంగా చరిత్రకెక్కింది.

తొలి తెలుగు మూకీసినిమా :

మిన్ నెగీకెల్లో ఆంగ్లయువతి కథానాయికగా 'భీష్మప్రతిజ్ఞ' 1921 ప్రకాష్ దర్శకత్వంలో 1921లో స్టార్ ఆఫ్ ది ఈస్ట్ ఫిలింస్ పతాకంపై భీష్మప్రతిజ్ఞ నిర్మించారు. దీన్లో కథానాయకుడి పాత్రను ప్రకాశ్ స్వయంగా తనే పోషించాడు. ఈ చిత్రానికి సబ్‌టైటల్స్ వంటివి ముద్రించి భారతఉపఖండం అంతా దీన్నిపంపిణీ చేసారు.

గోడమీదబొమ్మ :

తెలుగుగడ్డపై నిర్మించిన తొలితెలుగుచిత్రం భక్త మార్కండేయ 1926లో సి.పుల్లయ్య కాకినాడలో తెలుగడ్డపై భక్తమార్కండేయ చిత్రాన్ని నిర్మించారు. ఆచిత్ర ప్రదర్శన తెరపై కాకుండా గోడమీద జరగడంతో గోడమీద బొమ్మగా పేరుతెచ్చుకుంది.

తొలితెలుగు టాకీ :

1931లో సెప్టెంబర్15న హెచ్.ఎం.రెడ్డి బొంబాయిలో

భక్తప్రహ్లాద నిర్మించారు. ఈచిత్రం తొలి తెలుగు టాకీ చిత్రంగా తన పేరును నమోదు చేసుకుంది. ఐతే మళ్ళీ అదే సంవత్సరంలోనే హెచ్.ఎం.రెడ్డిస్వయంగా,నిర్మించి దర్శకత్వం వహించినతమిళచిత్రం కాళిదాసు వచ్చింది. పోతే విచిత్రం ఏంటంటే ఆ చిత్రంలోని సంభాషణలు తమిళంలోనూ పాటలు తెలుగులోనూ వినిపిస్తాయి. దాంతో వీరు నిర్మించిన రెండు చిత్రాలలో భక్తప్రహ్లాద నే తొలి తెలుగు టాకీ రికార్డు వరించింది.

ముగింపు :

ఇరవ శతాబ్ధంలో సాంస్కృతిక విప్లవం సాధించిన ఒక ప్రక్రియ సినిమా అని పేర్కొనబడింది. ఈరోజు మనల్ని వినోదప్రపంచంలో తేలియాడించే ప్రపంచ సినిమా.., భారతీయసినిమా.. మరియు తెలుగు సినిమా పుట్టు పూర్వోత్తరాల వెనక ఎందరో మహనీయుల విశేషమైక కృషి, శ్రమదానమూ ఉంది! అందుకే ఎందరో మహాను భావులు.. అందరికీ వందనాలు!!

ఆధార గ్రందాలు :

1) తెలుగు చలన చిత్ర నిర్మాతల చరిత్ర ..సంపాదకుడు: కాట్రగడ్డ మురారి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి,

2) పరుచూరి గోపాలకృష్ణ సినిమా సాహిత్యం, కథ - కథనం - శిల్పం.

3) వర్మ కె.వి.యస్.కె(సీనియర్ జర్నలిస్ట్,వనితా టీవి, రచనా టెలివిజన్స్ ప్రై.లి.) గారితో ఈ వ్యాసకర్త జరిపిన ఇంటర్వ్యూ నుంచి..

4) Jean Coctean , The Art of Cinema Marion Boyars. London, New York.

5) Shoma. A.Chatterji, Subject: Cinema , Object: in Indian Cinema, Parimita Publications, Calcutta.

6) తెలుగు చలన చిత్ర నిర్మాతల చరిత్ర ..సంపాదకుడు: కాట్రగడ్డ మురారి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి.

❁❁❁

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగులో శిష్ట, జానపద సాహిత్యాలు - జానపద సాహిత్య అధ్యయనావశ్యకత

- డా॥. కె.ఐ.యస్.డి. వరప్రసాద్, సహాయ ఆచార్యులు, తెలుగు శాఖ,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం.

వెయ్యేళ్ళుగా తెలుగులో శిష్ట సాహిత్యం వర్ధిల్లుతూ వస్తుంది. నన్నయ చేత శ్రీకారం చుట్టబడిన శ్రీమదాంధ్ర మహాభారతం తెలుగులో తొలి కావ్యం. నాటి నుండి నేటి వరకు ఎందరో లబ్ధప్రతిష్టులైన కవులు, రచయితలు, నాటకకర్తలు ఈ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. కావ్యం, పురాణం, ప్రబంధం, శతకం, యక్షగానాలు మొదలైన ప్రక్రియల్లో అపారమైన సాహిత్యం వచ్చింది. ఇతర భాషల సాంకర్యంవల్ల ఆధునిక యుగంలో ఎన్నెన్నో వినూత్నమైన ధోరణులు, ప్రక్రియలు తెలుగు సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేశాయి. పదకొండవ శతాబ్దం నుండి నేటి వరకూ అవిచ్ఛిన్నంగా సాగుతున్న సాహిత్యమే కాకుండా తెలుగులో నన్నయకు పూర్వం నుండే మాటల, పాటల రూపంలో మరో సాహిత్యం తన ఉనికిని చాటుకుంటూ వస్తుంది. దానిని నన్నెచోడుడు వంటి సాహితీవేత్తలు గమనించి 'దేశి' అని పేర్కొన్నారు. అంటే తెలుగు ప్రాంతంలో ప్రాదేశికంగా మాటలరూపం (వాగ్రూపం)లో వచ్చిన సాహిత్యంగా దీనిని మనం గమనించవచ్చు. ఈ సాహిత్యాన్నే ఆధునిక కాలంలో పరిశోధకులు జానపద సాహిత్యంగా పరిగణిస్తున్నారు.

నన్నయాదుల ద్వారా వర్ధిల్లుతూ వచ్చిన సాహిత్యాన్ని మార్గ సాహిత్యమని అన్నారు. మార్గ సాహిత్య ప్రభావంతో దేశి సాహిత్యం తన ప్రాభవాన్ని కోల్పోయింది. మార్గ సాహిత్యానికి రాజాదరణ లభించింది. మహారాజ సంస్థానాలలో మార్గ సాహిత్యం బాగా పోషించబడింది. మహారాజ పోషణ వల్ల మార్గ సాహిత్యం మరింత విస్తరిల్లింది. దీని వల్ల సంస్కృతాంధ్రాలలో చక్కటి పాండిత్యాన్ని సంపాదించి తద్వారా కవిత్వ కళను అభ్యసించి చక్కటి కావ్యాలను రాసి మహారాజులకు అంకితం ఇవ్వడం అనే ఒక ఆచారం తెలుగునాట నెలకొని వేళ్ళూనింది. ఈ మార్గ కవిత్వంలో గ్రంథ రచనవల్ల ఆయా కవులూ, పండితులూ లబ్ధిని పొందడం, ధనం సంపాదించడం, అగ్రహారాలను బహుమానాలుగా పొందడం రాజుగారితో నేరుగా సంభాషించే అవకాశం రావడంతో పాటు సమున్నతంగా జీవించే అవకాశం, అలాగే అందరిచేత గౌరవింపబడే స్థితి ఈ మార్గకవులకు కలిగింది. అయితే మార్గ కవిత ప్రభవించే నాటికే ఆంధ్ర దేశం నాలుగు చెరగులా పలెట్లాళ్ళు పట్టుకొమ్మలుగా ప్రభవించి ప్రజల నాల్కలపై నర్తిస్తూ సజీవంగా ఉన్న జానపద సాహిత్యం, రాజాదరణకు నోచుకోలేకపోయినా ప్రజాదరణకు మాత్రం సంపూర్ణంగా నోచుకుంది.

20వ శతాబ్దంలో విశ్వవిద్యాలయాలలో తెలుగు సాహిత్యంపై జరిగిన పరిశోధనలో భాగంగా జానపద సాహిత్య ఉనికిని, విస్తృతిని అధ్యయనం చేయడం మొదలుపెట్టారు. దానితో జానపద సాహిత్యంలోని ఎన్నో అమూల్యమైన విషయాలు వెలుగుచూశాయి. అప్పటికే విదేశీ విశ్వవిద్యాలయల్లో కూడా జానపద సాహిత్యంపై జరుగుతున్న పరిశోధనలను తెలుగు పరిశోధకులు కూడా అందిపుచ్చు కోవడంతో జానపద సాహిత్యంపై కూడా వివిధ కోణాలలో పరిశోధనలు ప్రారంభమయ్యాయి. ఆధునిక కాలంలో మార్గ కవిత్వాన్ని శిష్ట సాహిత్యమని, దేశి సాహిత్యాన్ని జానపద సాహిత్యమని పిలవడం రూఢికెక్కింది. వస్తువు విషయంలో శిష్ట సాహిత్యంతో జానపద సాహిత్యం పోటీపడుతున్నా కథనమూ, పద జాలమూ, భాషాశైలి వంటి విషయాలలో శిష్ట సాహిత్యం

ధాటికి జానపద సాహిత్యం ఒక అడుగు వెనకకు తగ్గవలసి వస్తుంది. రాజాదరణ నేడు శిష్ట సాహిత్యానికి లేకపోయినా ఆ స్థానంలో ప్రభుత్వాలు, అకాడమీలు, సాహిత్య సంస్థలు వచ్చి చేరాయి. ఈ విధమైన సహకారంవల్ల శిష్ట సాహిత్యం యాథాతథంగానే విరాజిల్లుతుంది. దీని వల్ల ఆధునిక కాలంలో కూడా జానపద సాహిత్యానికి రెండవ స్థానమే దక్కుతుంది. కాని నేటికీ జనపదాలలో జానపద సాహిత్యం తన ఉనికిని చాటుకుంటూనే ఉంది.

నిరుష్టమైన గ్రంథరచనా ప్రణాళిక, రాజాదరణ, ప్రత్యేక అధ్యయన విధానం, పండిత పరిషత్తుల్లో గ్రంథాలను సమీక్షించడం, ప్రత్యేకంగా పండితులు గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ, పూరాణ ప్రవచనాలు గావించడం, కావ్య గానాదులు చేయడంవల్ల శిష్ట సాహిత్యం ప్రజల్లోకి బాగా చొచ్చుకుపోయింది. పైవాటి కంటే భిన్నంగా అజ్ఞాత కర్తృకమై కేవలం జానపదుల ఆదరణతోనే జానపద సాహిత్యం నేటికీ సజీవంగా నిలుస్తూ వచ్చింది.

మానవ జీవితంలోని సర్వవిధ అనుభూతులకు అన్నివిధాలైన మానవ దశలకు అనగా బాల్య, కౌమార, యౌవన, వార్ధ్యకాది దశలకు వివిధ విధాలైన పండుగలు, పబ్బాలు మొదలైన సందర్భాలలో జానపద సాహిత్యం దర్శనమిస్తుంది. అలాగే జానపద సాహిత్యం యొక్క ప్రత్యేకత అనేక రూపాలలో కనిపిస్తుంది. జానపద సాహిత్యానికి ప్రారంభంగా భావిస్తున్న గేయాల్లో అనేక రకాలు కూడా మనకు కనిపిస్తున్నాయి. వాటిలో పురాణ సంబంధమైన గేయాలు, మతసంబంధమైన గేయాలు, చారిత్రాత్మకమైన గేయాలు, శ్రామిక గేయాలు, శృంగారరస గేయాలు లాంటివెన్నో కోకొల్లలుగా ఉన్నాయి. శిష్ట సాహిత్యం ద్వారా లభించని ఎన్నో విషయాలు జాన పద సాహిత్యం అందిస్తూ ఉంటుంది. జానపద సాహిత్యం లోని గేయాలే కాకుండా సామెతలు, దంపుళ్ళ పాటలు మొదలైనవి విజ్ఞానదాయకంగానూ, విషయ అవగాహన పరంగానూ ఉపయోగపడుతూ ఉంటాయి. అలాగే పొడుపుకథలు ఆలోచింపచేస్తూ మెదడుకు మంచి మేతను అందిస్తాయి. శిష్ట సాహిత్యానికి ఉన్నట్లే జానపద సాహిత్యంలో కూడా అనేక ప్రక్రియాభేదాలున్నాయని జానపద శాస్త్రజ్ఞులు చెప్పారు. వాటిలో 1. పాటలు, 2. కథలు, 3. సామెతలు, 4. పొడుపు కథలు, 5. ఐతిహ్యాలు మొదలైన విభాగాలను ప్రధానంగా చెప్పు కోవచ్చు. జానపద సాహిత్యంలోని ఈ వింగడింపును, శిష్ట సాహిత్యంలోని వింగడింపును తులనాత్మకంగా పరిశీలిస్తే జానపద సాహిత్యం యొక్క ప్రత్యేకతతోపాటు శిష్ట సాహిత్యంలో జానపద సాహిత్యం యొక్క స్థానం కూడా అవగతమౌతుంది. శిష్ట సాహిత్యంలోని ప్రక్రియలన్నీ ఏదో ఒక భాష నుంచి దిగుమతి చేసుకున్నవే, కాని జానపద సాహిత్యంలోని ప్రక్రియలన్నీ దేశీయములైనవే. ఆ దేశీయతయే జానపద సాహిత్యం యొక్క ఔన్యత్యాన్ని చెప్పక చెబుతోంది. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన, సహజ సిద్ధములైన ప్రక్రియలతో జనరంజకంగా ప్రజా హృదయా లలో తిష్టవేసి జానపదుల నాల్కలపై నిత్యనివాసం చేయడమే జానపద సాహిత్యం యొక్క ప్రత్యేకత.

శిష్ట కవిత్వంలో కవిసమయాలు మనసుకు ఎంతో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయి. అయితే కొన్ని కొన్ని విషయాలలో శిష్ట సాహిత్యం అందించని అంశాలను, ఉపమానాలను జానపద సాహిత్యం అందిస్తుంది. భారతం లోని ''గంగా వివాహం'' కథతో పోలిస్తే జానపద సాహిత్యంలో కనిపించే "గంగా వివాహం" గేయాన్ని దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. జానపద గేయంలోని "గంగా వివాహం''లో గంగాదేవి తల్లి అయిన శక్రమ్మను వర్ణిస్తూ సర్వావయవ సౌందర్యాన్ని చెప్పడం జరిగింది. ఆ సంద ర్భంలో ఆమె వీపుకు సరిపడు ఉపమానం కనిపిస్తుంది. దీనిని ''వీపు కదళికా పత్రం'' అని వర్ణించడం జరిగింది. ఇలాంటి ఉపమానం శిష్ట కావ్యాలలో మృగ్యం. ఈ ఉప మానం హృదయంగమం. అలానే బాలనాగమ్మ కథ అనే అద్భుత రస గేయంలో మాయల పకీరును వర్ణిస్తూ "వాడి గడ్డమున్నదే గడ్డిమోపులాగ'' అని వర్ణించడం జరుగు తుంది. ఇలాంటి ఉదాహరణలను ఎన్నైనా జానపద సాహిత్యం నుంచి చెప్పుకోవచ్చు. ఇది శిష్ట సాహిత్యం కంటే భిన్నమైన చూపును, ఆలోచనను ప్రసాదిస్తుంది.

జానపద సాహిత్యంలో మౌఖిక ప్రచారంలో ఉన్న ఎన్నో కథలు కనిపిస్తాయి. వీటిలో విజ్ఞాన దాయకమైనవి, వినోదభరితమైనవి, జ్ఞాపక శక్తిని పెంపొందించేవి ఉన్నాయి. వైజ్ఞానిక సాంకేతిక యుగమైన నేటి కాలంలో కూడా జ్ఞాపకశక్తికి ఉన్న ప్రాధాన్యం అనంతం. చదువు జ్ఞాపకశక్తి మీదే ఆధారపడి ఉంది. కాబట్టి జ్ఞాపకశక్తిని పెంచే జానపద కథలకు మనం ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. ఈ కథలతో పాటు సజీవమైన తెలుగు భాషా అధ్య యనమూ, తెలుగు పలుకు బళ్ళు, ఉచ్చారణ, విద్యార్థు లను మెరుగుపరుస్తాయి. ఉదాహరణకు తెలుగునాట బహుళ ప్రాచుర్యంలో ఉన్న ఈగ కథను తీసుకుందాం. ఆ కథ ప్రారంభంలోనే ఈగ తన పేరు మరిచిపోయిం దంటూ మొదలవుతుంది.ఈ కథలో తన పేరును అడుగుతూ ఒక్కొక్కరి దగ్గరకూ వెళ్ళుతుంది. వెళ్ళిన ప్రతి ఒక్కరి దగ్గర అంతకు ముందు తాను వెళ్ళిన వాళ్ళందరి పేర్లను ప్రస్తావిస్తుంది. అంటే ఈ కథ యొక్క ప్రాముఖ్యత అంతా జ్ఞాపకశక్తి గురించే అని మనం గుర్తించాలి.

ఇలాంటి ఎన్నో కథలను తనలో నిక్షిప్తంచేసుకున్న జానపద సాహిత్య అధ్యయనాన్ని విద్యార్థులకు చిన్నతనం నుంచే తప్పనిసరి చేయాలి. ఇలాగే మెదడుకు మేతగా పనిచేసేవి పొడుపు కథలు. మెదడుకు చురుకుదనాన్నే కాకుండా పొడుపు కథలోని సమస్యకు పరిష్కారం తెలిసినప్పుడు మనం ఎంతగానో ఆనందిస్తాం. ఆ ఆనందం కావ్యానందం కంటే తక్కువ ఏమీ కాదు. ఉదాహరణకు....

తండ్రి గరగర; తల్లి పీచుపీచు; బిడ్డలు రత్న మాణిక్యాలు; మనుమలు బొమ్మరాళ్ళు. ఈ పొడుపు కథ పైకి ఎంత తమాషాగా ఉందో చూడండి. చిక్కుముడి విడిపోతే పొందే ఆనందం ఇంతా అంతా కాదు. దీనికి సమాధానం పనసకాయ అని అనేసి ఊరుకుంటే సరిపోదు. వివరణలో ఆ సొగసు అంతా కనబడుతుంది. పనసపండు పైన పట్టుకోగానే చేతులకు గుచ్చుకొని గరగరలాడుతుంది. ఈ గరగరను కుటుంబానికి రక్ష కుడిగా ఉన్న తండ్రితోను, లోపలి పీచును కుటుంబం లోని బిడ్డలను కంటికిరెప్పగా కాపాడే తల్లితోను, అలాగే తినదగిన చక్కటి తొనలను రత్నమాణిక్యాల్లాంటి పిల్లలు గాను, తొనలలో ఉండే పనసగింజలను బొమ్మరాళ్ళ లాంటి మనుమలతో పోల్చడం జరిగింది. ఇలా కుటుంబ వ్యవస్థను సన్నిహితంగా పరిచయంచేస్తూ ఒక పొడుపు కథను రూపొందించడం జానపదుల ఆలోచనా ధోరణిని, తెలివి తేటల్ని మనకు తెలుపుతుంది. ఇలా వివరించు కుంటే ప్రతీ పొడుపు కథలోని సొరస్యం మనకు తెలుస్తుంది. సంస్కృతంలో ప్రహేళికలు వంటివే తెలుగు లోని పొడుపు కథలని చెప్పుకోవచ్చు. అలాగే సామెతలలో కానవచ్చే విజ్ఞానదాయకమైన విషయాలు కూడా నేటి విద్యార్థులకు అందించవలసిన బాధ్యత ఉంది. శిష్ట సాహిత్యానికి ఏ మాత్రమూ తగ్గకుండా, విలువలతో కూడిన జానపద సాహిత్యాన్ని నేడు తరగతి గదులలో మన పిల్లలతో అధ్యయనం చేయించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ప్రపంచంలో ఏ దేశ సంస్కృతిని పరిశీలించినా దానికి మూలాలు ఆ దేశ జానపద సాహిత్యం లోనే కనిపిస్తాయి. అలాగే తెలుగు సంస్కృతికి మూలాలు కూడా మన జానపద సాహిత్య సంస్కృతుల్లోనే కానవస్తాయి. తెలుగు భాషకు సంబంధించిన ఎన్నో పదాలు జానపద సాహిత్యంలో నేటికీ సజీవంగా ఉన్నాయి. ఇంకా నిఘంటువులకెక్కని జానపద తెలుగు పలుకుబళ్ళు కోకొల్లలుగా ఉన్నాయి. తెలుగు సాహిత్యాన్ని పాఠ్యాంశంగా అధ్యయనం చేస్తున్న తెలుగు విద్యార్థులకు జానపద సాహిత్యాన్ని కూడా పరిచయం చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. అప్పుడే తెలుగు సాహిత్య అధ్యయనం అనే అంశానికి పరిపూర్ణత్వం లభిస్తుంది. వివిధ స్థాయిలలో జానపద సాహిత్యం పైన, సంస్కృతి పైన, కళల పైన విస్తృతంగా అధ్యయనం జరిగినా పాఠ్యాంశాల విషయంలో ఇది పెద్దగా కనిపించకపోవడం శోచనీయ మైన విషయం. ఆరవ తరగతి నుండి డిగ్రీ, పి.జీ. స్థాయి వరకు కూడా జానపద అంశాలను ఆయా స్థాయిలకు తగినట్టుగా విద్యార్థులకు పరిచయం చేయాలి. అందు

వల్ల జానపద సాహిత్యాన్ని కూడా అధ్యయనం చేసినట్లు అవుతుంది. దీని ద్వారా మన సమాజానికి ఎంతో మేలు కలగుతుంది. జానపద సాహిత్యంలో తెలుగు సాహిత్యం అంతర్భాగమేనని విషయం విజ్ఞులు గమనించి, అంగీకరించి, అందుకు తగిన కృషిని చేయాలి. ఈ విధంగా చేస్తే వెయ్యేళ్ళుగా వర్ధిల్లుతున్న తెలుగు శిష్ట సాహిత్యంతో పాటే వేల సంవత్సరాలుగా అజ్ఞాత కర్తృత్వంగా ఉండి పోయి, జానపదుల ఆచార వ్యవహా రాలకు అలంబనగా నిలిచి, వాటిని ప్రతిబింబింప చేస్తూ, మన సంస్కృతీ నంప్రదాయాలకు ఆధారంగా నిలిచిన జానవద సాహిత్యాన్ని పరిరక్షించుకొని తరువాత తరాలకు అందించడానికి మనవంతు కృషి చేసినట్టు అవుతుంది.

ఆధార గ్రంథాలు :

1. ఆంధ్రుల జానపద విజ్ఞానం - ఆర్వీయస్ సుందరం.



BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

స్త్రీ జనాభ్యుదయం వీరేశలింగం కృషి

- ఆచార్య రంకిరెడ్డి రామమోహనరెడ్డి, విశ్రాంత తెలుగుశాఖాధ్యక్షులు, ఎస్.వి.కె.పి. & డా॥కె.ఎస్.రాజు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, పెనుగొండ, ప॥గో॥ జిల్లా.

వీరేశలింగంగారి కాలంనాటికి మనదేశంలో స్త్రీల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. బాల్య వివాహాలు, సతీసహగమనం, కన్యాశుల్కం వంటి పద్ధతులవల్ల స్త్రీ జనాభ్యుదయం లేకుండాపోయింది. ఉత్తర భారత దేశంలో రాజారామోహనరాయ్ సతీసహగమనాన్ని అరికట్టడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తే దక్షిణభారత రాజా రామోహనరాయ్‌లగా ప్రసిద్ధికెక్కిన వీరేశలింగంగారు వింతంతు పునర్వివాహాలను ప్రోత్సహించి స్త్రీ జనాభ్యుదయానికి ఎంతగానో కృషిచేశారు. ఆయన సవ్యసాచిగా సామాజికరంగంలో ఉన్న దురాచారాలను రూపుమాపారు. ఎన్నో స్త్రీపునర్వివాహాలను చేయించారు. స్త్రీల అభ్యుదయాన్ని కోరుతూ చాలా రచనలు చేశారు. ఆయన రచనలన్నీ స్త్రీల అభ్యుదయాన్ని కోరేవిగా ఉండేవి.

మనదేశంలోని ధర్మశాస్త్రాలన్నీ పురుషాధిక్యతను సమర్థించేవిగా ఉండేవి. స్త్రీలను కట్టు బానిసలుగా అత్త అడుగుజాడలలో నడిచే నీడలుగా, వంట ఇంటి కుందేళ్ళుగా ఉంచేవి. కావ్యాలైనా, కథలైనా పురుషాధిక్యతను ప్రోత్సహించేవిగా ఉండేవి. తనకాలంనాటికి సామాజికంగా ఉన్న ఆచారాలు కట్టుబాట్ల ద్వారాను, స్మృతులలో రాయబడిన పురుషాహంకారపు నిబంధనలను అవగతం చేసుకున్న పంతులుగారు వాటిపై తిరుగుబాటు చేస్తూ మహిళాధిక్య సమాజాన్ని ఊహిస్తూ తొమ్మిది పద్యాలు గల ఒక రచనను లోకానికి అందించారు. స్త్రీలు పాటించవలసిన ప్రతివ్రతా ధర్మాలులాంటివే పురుషులకు కూడా వర్తిస్తాయి అంటూ కొన్ని నిబంధనలను తన రచనల ద్వారా చెబుతూ స్త్రీలు ప్రతివ్రతా ధర్మాలు పాటించినట్లే పురుషులు కూడా పరమపత్నీవ్రతాన్ని పాటించాలని చెప్పడం నాటి సమాజంలో విప్లవాత్మకమైన ఆలోచన. ఈ రచనకు ఆయన ''శ్రీసత్యరాజాచార్య కృతాంధ్రీకృత నవరత్నమంజరి'' అని పేరుపెట్టారు. సంస్కృతంలో శ్రీసత్యరాజాచార్యులువారు రాసిన నవరత్న మంజరిని ఇది వీరేశలింగంగారు తర్జుమాగా మనకందించిన రచన ఇది. ఇందులో దేవభాషలో ఉన్న పురుష ధర్మాలను తెలుగులోకి అనువదించినట్టుగా ఆయన చెప్పడం ఒక తమాషా. రెండవది దీనికి ప్రామాణికతను సమకూర్చడానికి ఆయన చేసిన ఒక పన్నాగం. ఇది వారి అధిక్షేపరచనలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ ఖండికలో తొమ్మిది పద్యాలు ఉన్నాయి.

ఈ భూమిపై పురుషులకు తమ పత్నియే అనగా భార్యయే పరమ దైవము. పత్నికి నిరంతరము సేవ చేసే పురుషులు ఇహపరాలలో సుఖాన్ని పొందుతారు. ఈ భావాలను తెలియచేసే పంతులుగారి పద్యాన్ని చూద్దాం.

క. పురుషునకిమ్మహి బత్నియె
పరమంబగుదైవతంబు పత్నీసేవన్
నిరతముచేసెడి పురుషుడె
పరమున నిహమున సుఖముం బడయుంజుమ్మీ

పురుషుడు ప్రతి దినము తన భార్యకంటే ముందుగా నిద్రలేచి నదికి వెళ్ళి స్నానము చేసి ఒక బిందెడు నదీ జలము తెచ్చి భార్య పాదాలను కడిగి ఆ తీర్థజాలాన్ని కళ్ళకద్దుకుని తాగాలి. ఈ విధంగా పురుషుడైతే ఎన్ని సంవత్సరాలు చేస్తాడో ఆ పురుషుడు అన్ని యుగాలు స్వర్గంలో నివసిస్తాడు. ఈ భావాలు పంతులుగారి పద్యాల్లో ఎలా తొంగి చూస్తున్నాయో చూడండి.

గీ. ప్రతి దినంబును బురుషుండుపత్ని కంటె
ముందుగాలేచి నదిలోనమునిగి జలము
కలశమునదెచ్చి నిజపత్నికాళ్ళుకడిగి
తాను శ్రీపాదతీర్థంబు తాగవలయు

క. స్త్రీపాద తీర్థ సేవన
మే పురుషుడు చేయు నెన్నియేడులు ధరలో
నాపురుషు డన్నియుగములు
పాపములంబాసి మోక్షపదవి సుఖించున్

తన పత్ని కుష్ఠిరోగిణి అయినా, గుడ్డిదయినా, వికలాంగురాలైనా, చివరకు ముసలది అయినా భార్య యొక్క ఎంగిలిని భర్త నిత్యమూ తింటూ ఉండాలి. అలా తిన్నందువల్ల పురుషునకు పుణ్యలోకాలు కలుగుతాయి. ఈ భావాలు పంతులుగారి పద్యంలో ఎలా ప్రతిబింబిస్తున్నాయో చూడండి.

గీ. కుష్ఠురోగిణియైనను గ్రుడ్డిదైన
భూరివికలాంగియైనను ముసలిదైన
బత్నియెంగిలి భుజియింప వలయు సతము
పుణ్యలోకంబు గాంక్షించు పురుష వరుడు

ఏ పురుషుడైనా తన భార్య ఎంగిలిని ఎవగింపుతో తినడానికి ఇష్టపడకపోతే ఆ పురుషుడు కోటియుగాలు నరకకూపంలో ఉండవలసి వస్తుంది.

క. ఏపురుషుడతివ యెంగిలి
పాపపుమతినేవగించి భక్షింపండో
యాపాపాత్ముడు నారక
కూపంబున గూలుజూవె కోటియుగంబుల్

తన భార్య ఏదైనా పనిమీద బయటకు వెళ్ళి వచ్చిన సందర్భంలో ఆమె రాకను గమనించి ఆమె దూరంగా ఉండగానే గౌరవంతో లేచి ఒంటికాలుమీద నిలబడి కొంచంగా వంగి భార్య గౌరవార్ధం నిలబడి ఉండాలి. పొరపాటున కూడా భార్య ముందు నిటారుగా నిలబడ కూడదు. ఈ నియమావళిని పంతులుగారి పద్యంలో చూద్దాం.

క. దూరమున జూచి పత్నిని
గారవమునలేచి యొంటి కాలువబురుషుం
డోరక పంగగ వలయును
గూరిమి గూర్చుండ నిల్వగూడదుసుమ్మీ

మగవాడనే గాడిదలను నిత్యమూ దండిస్తూ అనగా కొడుతూ క్రమశిక్షణలో ఉంచాలి. లేకపోతే మగవారనే గాడిదలు చెడిపోయే అవకాశం ఉంది. వాటిపై ఎట్టి పరిస్థితులలోనూ జాలిచూపవలసిన పనిలేదు. పురుషులను పద్ధతిగా ఉంచడానికి పత్ని నెలకు ఒకసారైనా కొడుతూ ఉండాలి. అంతేకాకుండా భార్య కొట్టినా, తిట్టినా, బాధలు పెట్టినా భోగపురుషులను పొంది వచ్చినా ఏమాత్రమూ భర్త ఈర్ష్య పొందకూడదు. అంతేకాకుండా స్త్రీయే పురుషునకు దైవమని భావిస్తూ భక్తితో నిరంతరమూ భార్యను సేవిస్తూ ఉండాలి. ఈ భావాలు కింది పద్యంలో చూద్దాం.

క. పురుషుడునుగార్ధభమున్
స్థిరముగ దండనము లేక చెడిపోదు రిలన్
గరుణయు దలపక నెలకొక
పరియైనన్ గొట్టవలయు బత్నిపురుషుకిన్

గీ. పత్నిగొట్టినదిట్టిన బాధయిడిన
భోగపురుషుల బొందిన బొదవకీర్త్య
దరుణియే పురుషునకును దైవయనుచు
భక్తి ననయంబు సేవింప వలయుజమ్ము

స్త్రీలకు స్వేచ్ఛయే ఆభరణమైనట్లు మగవారికి సిగ్గుపడుటయే గొప్ప ఆభరణము. కాబట్టి పురుషుడు నిత్యమూ సిగ్గుపడుతూ ఉండాలి. సూర్యచంద్రులను చూడకుండా ఇంటిపట్టునే ఉంటూ భార్యసేవను పరమార్ధమని భావించే పరమపత్నీవ్రతుడైన భర్త ఉత్తమ గతులను పొందుతాడు. ఈ కింది పద్యాన్ని అవలోకించండి.

గీ. అతివలకు స్వేచ్ఛ భూషణమైన యట్లు
పురుషులకు లజ్జయే మహాభూషణంబు
సూర్యచంద్రులు మొగమైన జూడుకుండు
పరమపత్నీవ్రతుడె పొందు పరమ గతులు

ఈ రచన ఒక విధంగా స్త్రీవాదానికి శ్రీకారం చుట్టిన రచనగా చెప్పుకోవచ్చు. ఆధునిక కాలంలో స్త్రీలను ఆకాశంలో సగంగా భావిస్తున్నారు. కాని వీరేశలింగంగారి

దృష్టిలో ఆకాశమంతా ఆడువారిదే. లింగవివక్ష ఉన్న సమాజంలో ఈ రచన విప్లవాత్మకమైందని చెప్పవచ్చు. మనదేశంలో స్త్రీలపట్ల జరుగుతున్న అన్యాయాలు, చూపుతున్న వివక్ష, వారు రాసిన ఆడుమాళయాళం గ్రంథంలో పురుషుల పట్ల జరుగుతున్నట్లుగా పంతులు గారు కల్పన చేశారు. మన సమాజంలో పసితనం నుండి ఆడ పిల్లలకు పతివ్రతాధర్మాలను భోదిస్తున్నట్లుగా ఆడుమాళయాళంలో మగపిల్లలందరికి అతి చిన్న వయస్సు నుంచే పత్నీవ్రతాన్ని భోదిస్తున్నట్లు పంతులుగారి కల్పన. మన సమాజంలో వితంతువులకు కేశఖండన పాటిస్తే, ఆడుమాళయాళంలో భార్యలు లేనివారందరికీ ముక్కులు కోసివేస్తారు. ఇక్కడ మన సమాజంలో భోగస్త్రీలు ఉన్నట్లే, ఆడుమాళయాళంలో భోగపురుషులు ఉంటారు. ఇక్కడ బాలికలు బడికిపోనట్లే, అక్కడ మగపిల్లలు పాఠశాలలకు పోరు. సమస్త నీతిశాస్త్రాలు, కావ్యాలు ఆడు మాళయాళం వారికి పత్నీవ్రతాన్ని బోధిస్తాయి. భారతదేశంలో మహిళలు ఆచరించే వత్రాలు, నోములు ఆడుమాళయాళంలో మగవారు ఆచరిస్తారు. మొత్తం మీద ఈ రచనను పరిశీలిస్తే ఆడుమాళయాళంలో పురుషులు స్త్రీలుగా వ్యవహారించే విధంగా రాస్తూ స్త్రీలు పడుతున్న కష్టాలను మనకు విశదీకరించే ప్రయత్నం చేసినట్లుగా కనిపిస్తుంది.

స్త్రీజనాభ్యుదయాన్ని దృష్టిలో పెట్టుకొని వీరేశలింగం పంతులుగారు పురుష సమాజంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నో విషయాలలో ఆద్యులుగా చెప్పబడే వీరేశలింగంగారు తెలుగులో మొదటిసారిగా స్త్రీవాదాన్ని లేవనెత్తి సమర్థిస్తూ రాసిన సాహిత్యంగా పైన ప్రస్తావించిన సాహిత్యాన్ని చెప్పుకోవచ్చు.

ఆధార గ్రంథాలు :

1. కందుకూరి అధిక్షేప రచనలు - తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ.

❁❁❁

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భండారు అచ్చమాంబ కథలు : చారిత్రక నేపథ్యం

- *Dr. Shaik Mahaboob Basha,* Asst. Professor, Dept. of History, Moulana Azad National Urdu University, Hyderabad.

వలసాంధ్రలో మహిళోద్యమాన్ని నిర్మించిన క్రియాశీలక మహిళా మేధావుల్లో ఒకరైన భండారు అచ్చమాంబను (క్రీ.శ.1874-1905) తెలుగు కథాసాహిత్యానికి ఆద్యురాలుగా కొంతమంది గుర్తిస్తున్నారు. ఇప్పటిదాకా లభిస్తున్న ఆధారాలను బట్టి 'ప్రేమా పరీక్షణము' ('తెలుగు జనానా పత్రిక', జులై1898) 'ఎఱుపుల సొమ్ము బఱుపుల చేటు', 'ధనత్రయోదశి', 'భార్యాభర్తల సంవాదము : స్త్రీ విద్య' మొదలైన 11 కథల్ని ఆమె రాశారు.[1] ప్రత్యేకంగా స్త్రీలకోసం ప్రచురించబడ్డ తెలుగు జనానా, హిందూ సుందరి, సావిత్రి, పత్రికలలో ఈ కథలు ప్రచురితమవడం విశేషం. అచ్చమాంబ కథల వెనుకనున్న చారిత్రక సందర్భాన్ని స్థూలంగా వివరించడమే ఈ వ్యాసం ఉద్దేశం.

అచ్చమాంబ కథల్లో ప్రధానమైన వస్తువు 'గృహ సంస్కరణ'. అన్యోన్యత, అనురాగం ప్రాతిపదికగా భార్యా భర్తల మధ్య ఉండాల్సిన స్నేహసంబంధాలు, ఇంటి పనులు చక్కదిద్దడంలో భార్యలకుండాల్సిన మెలకువలు, ఆర్థిక విషయాల్లో భార్యలు పాటించాల్సిన జాగ్రత్తలు, భర్తల అవసరాలూ ఆకాంక్షలకనుగుణంగా నడుచుకుంటూ వారికెట్లాంటి కష్టమూ కలగకుండా చూసుకోవడం, ముఖ్యంగా తమ ఆర్థిక పరిస్థితులనెరిగి చీరల కోసం, నగలకోసం ప్రాకులాడి భర్తలను సతాయించక సంసారాన్ని గుంభనంగా నడుపుకోవడం, ఇంట్లో శుచీ శుభ్రతా పాటిస్తూ పిల్లలకు మంచి అలవాట్లని నేర్పడం, కష్టపడి పనిచేయడం, ఇరుగుపొరుగు అమ్మలక్కలతో ఉబుసుపోక కబుర్లు చెప్పుకుంటూ తరచూ కొట్లాటలు తెచ్చుకోకుండా ఖాళీ సమయాన్ని ప్రయోజనకరంగా వినియోగించుకోవడం, అన్ని విషయాల్లోనూ, మరీ ముఖ్యంగా కష్ట సమయాల్లో భర్తలకు చేదోడువాదోడుగా ఉండటంలాంటి ఉన్నత విలువల్నీ, నుగుణాల్నీ పెంపొందించుకోవడానికీ, భర్తల అడుగుజాడల్లో నడుచుకోవడానికీ స్త్రీలు విద్య నేర్చుకోవాల్సిన అవసరం మొదలైన విషయాల చుట్టే తిరుగుతాయి అచ్చమాంబ కథల్లో అనేకం.

సమకాలీన చారిత్రక సందర్భానికి చక్కటి ప్రతిస్పందనగా వచ్చిన అచ్చమాంబ కథల్లో 'జటిలమైన సమస్యలు' లేవని మనకివాళ అన్పించొచ్చుగానీ పందొమ్మిదవ శతాబ్దంలోనూ, ఇరవయ్యవ శతాబ్దం ప్రథమార్ధంలోనూ జీవించినవారికి భార్యాభర్తల సంబంధం, గృహ నిర్వాహకత్వం అత్యంత జటిలమైన సమస్యలుగా ఉండినాయని చెప్పడానికి అనేక చారిత్రక ఆధారాలున్నాయి. అనాసక్తిదాయకమూ, అనారోగ్యకరమూ అయిన కౌటుంబికత్వ సమస్య అంత జటిలంగానూ, దు:ఖదాయకంగానూ ఉండేది కాబట్టే కుటుంబ సంస్కరణను గూర్చి పురుష సంస్కర్తలూ స్త్రీ సంస్కర్తలూ అత్యంత శ్రద్ధతో పుంఖానుపుంఖాలుగా వాటి గురించి వివిధ భారతీయ భాషల్లో రాశారు. సమకాలీన పత్రికలు - ముఖ్యంగా స్త్రీలకోసం వెలువడినవి, అందునా మరీ ముఖ్యంగా పురుషుల సంపాదకత్వంలో వెలువడినవి - గృహ నిర్వాహకత్వాన్ని [home management] విస్తారంగా చర్చించాయి. కందుకూరి వీరేశలింగం స్త్రీలకోసం ప్రత్యేకంగా సతీహితబోధిని అనే పత్రికను ప్రారంభించారు. సతీధర్మములు, సతీసుబోధిని, సతీధర్మసంగ్రహము, స్త్రీ నీతిదీపిక, స్త్రీ నీతిరత్నావళి, మానినీశతకము, మొదలైన పుస్తకాలూ వెలువడ్డాయి. గృహ నిర్వహణా విషయం ఎంతగా ప్రాధాన్యత సంతరించుకున్నదంటే తెలుగు జనానా సంపాదకుడైన రాయసం వెంకటశివుడు రాసిన గృహ నిర్వాహకత్వము అనే పుస్తకం మొదటి ముద్రణ 300 ప్రతులు త్వరత్వరగా అమ్ముడైపోగా పునర్ముద్రణకు సిద్ధమయ్యాడాయన మిక్కిల ఆనందంతో! బెంగాలీ, ఉర్దూ, హిందీ, మరాఠీ, ఒరియా, తమిళం మొదలైన

భారతీయ భాషలన్నింట్లోనూ ఈ విషయంపై ఆ కాలంలో అనేక పుస్తకాలు వెలువడ్డాయి. 'కౌటుంబిక జీవన సంస్కరణ' అనేది ఆంగ్లేయ వలసవాద సంస్కృతితో ప్రభావితులైన మధ్య, ఉన్నత మధ్య తరగతులవారికి ఊపిరి సలపనివ్వని సమస్యగా నాడు ఉండేది. అందుకే ఈ విషయం గూర్చి సమకాలీన పత్రికలలో విస్తృతంగా చర్చించారు.

అత్యంత "హీన" స్థితిలో ఉండిన భారతీయ స్త్రీల స్థితిని తమ వలసవాద రాజకీయాలకు ఆంగ్ల సామ్రాజ్య వాదులు చక్కగా వాడుకున్నారు. సరియైన గాలీ, వెలుతురూ లేకుండా ఎలుకల కన్నాల్లా కన్పించిన ఇక్కడి ఇళ్లూ, వాటిలో నివసించే భార్యాభర్తల మధ్య ఉన్న యజమానీ బానిసల్లాంటి సంబంధాలూ, సతీ దురాచారమూ, బాల్య వివాహాలూ, విధవా వివాహ నిషేధాలూ, స్త్రీలకు విద్య నిరాకరణా- మొదలైనవాటిని వేలెత్తి చూపి భారతీయులను (ముఖ్యంగా "హిందువులను") పరమ మూర్ఖ కిరాతకులూ, అనాగరికులుగా చిత్రీకరించి తమ నైతిక అధిక్యాన్నీ, తద్వారా పాలనార్హతనూ అత్యంత వ్యూహాత్మకంగా ఆంగ్ల సామ్రాజ్యవాదులు ప్రచారంలో పెట్టారు. మూర్ఖ భారతీయుల్ని నాగరికతా రహదారిపైకి తేవడానికి దేవుడే తమని ఎంపిక చేసి పాలకులుగా పంపాడనీ (devine dispensation), మూర్ఖుల్ని సంస్కారవంతులుగా చేసే బరువుని తమ భుజాలపై కెత్తుకుంటున్నామనీ (white man's burden), కాబట్టి కిక్కురుమనకుండా తమ పాలననంగీకరించి ఆంగ్లేయ ప్రభుత్వం ద్వారా తమకు కలిగే ప్రయోజనాల్ని గుర్తించి ఆనందించాలని ఎంతో పకడ్బందీగా భారతీయుల బుఱ్ఱల్ని వలసీకరించారు. ఒక ఉదాహరణ తీసుకుందాం. ప్రయోజనవాద సామ్రాజ్యవాద చరిత్రకారుడైన జేమ్స్ మిల్ తన History of British India(1818)ýË "The condition of the women is one of the most remarkable circumastances in the manners of nations. Among rude people, the women are generally degraded; among civilised people they are exalted... A state of dependence more strict and humiliating than that which is ordained for the weaker sex among the Hindus cannot easily be conceived.... Nothing can exceed the habitual contempt which the Hindus entertain for their women... Hardly ae they ever mentioned in their laws, or other books, but as wretches of the most base and vicious inclinations, on whose nature no virtuous or useful qualities can be ingrafted.... They are held, accordingly, in extreme degradation. They are, by system, deprived of education. That remarkable barbarity, the wife held unworthy to eat with her husband, is prevalant in Hinduism" అని హిందూ సంస్కృతిని-ముఖ్యంగా కౌటుంబిక జీవన సంస్కృతిని- తూట్లు పొడిచాడు.

వలసవాదుల తీవ్రమైన సాంస్కృతిక దాడి తమలో కలుగజేసిన ఆత్మన్యూనతాభావం నుండి బయటపడి భారత జాతీయతను కాపాడడానికి 'మా తాతలు నేతులు తాగారు..' అంటూ బయల్దేరి సంఘ సంస్కరణోద్యమాన్ని ప్రారంభించారు పురుష సంస్కర్తలు. వాళ్ల అడుగుజాడల్లో నడిచారు పలుమంది మహిళా మేధావులూ, సంస్కర్తలూ. ఈ కారణంతోపాటుగా వలసపాలన, ముఖ్యంగా ఆంగ్ల విద్య, సంస్కృతి ప్రభావాల కారణంగా తమ వైయక్తిక జీవితాల్లో చోటుచేసుకున్న మార్పుల కనుగుణంగా తమ ఇళ్లలో కూడా మార్పుని ప్రవేశపెట్టాల్సిన అవసరం పురుషులకు కలిగింది. ఆంగ్లేయుల సంసార పద్ధతుల పట్ల విపరీతంగా ఆకర్షితులైన ఆంగ్ల విద్యావంతులైన లేదా ఆంగ్లేయ సంస్కృతితో ప్రభావితులైన పురుషులు (కొన్ని మార్పులు చేర్పులతో) వాటిని తమ సొంత జీవితాల్లో అనుకరించాలని ఉవ్విళ్లూరారు. ఒక దశలో సంఘ సంస్కరణ అంటే గృహసంస్కరణే అన్పించేంతగా ఇంటి సంస్కృతి పునర్నిర్మాణోద్యమం ముందుకొచ్చింది. ఇంగ్లీషు పాఠశాలలూ కళాశాలల్లో ఆంగ్ల సాహిత్యాన్ని - ముఖ్యంగా రొమాంటిక్ లిటరేచర్‌ని-అధ్యయనం చేసిన పురుషులు తమ వాస్తవిక వ్యక్తిగత జీవితాల్లో 'మూర్ఖులూ', 'అనాగరికులూ', 'అవిద్యావంతులు' అయిన బాల భార్యల కారణంగా తాము తహతహలాడుతున్న రొమాన్స్ లోపించడంతో లబలబలాడారు.

ఆంగ్ల సంస్కృతి ప్రభావం కారణంగా స్త్రీ-పురుష సంబంధాల విషయంలోనూ, సాంసారిక జీవితానికి సంబంధించీ పురుషులకు కొన్ని ఆకాంక్షలూ, ఆదర్శాలూ ఏర్పడ్డాయి. భార్యలు విద్యావంతులు, సంస్కార వంతులయి ఉండాలనీ, ఇళ్లలో ఒక పద్ధతీ, క్రమమూ పాటించబడాలనీ - అంటే వస్తు సామాగ్రి ఏది ఎక్కడ ఉండాలో అదక్కడ ఉండాలి. (a place for everything and everything in its place) - భార్యాభర్తలు యజమానీ బానిసల్లా కాకుండా స్నేహితుల్లాగా అన్యోన్యంగా ఉండాలనీ, భార్య సహచరిగానూ, సహాయురాలిగానూ (companion and helpmate) ఉండాలనీ, భార్యాభర్తలు పరస్పరం పేర్లతో సంబోధించుకోవాలనీ, ఆంగ్ల దొరలూ, దొరసానుల్లాగా సాయంత్రాలు పక్కపక్కన నడుచుకుంటూ వ్యాహ్యాళికీ, మీటింగులకూ, నాటకాలు చూడ్డానికీ వెళ్లాలనీ, భర్తలు ఇంట్లో లేనపుడు వారి పరిచయస్తులో, మిత్రులో అయిన అతిథులు వస్తే వాళ్ల మంచీ మర్యాదా చూసి తమ గౌరవం కాపాడాలనీ అభిలషించేవారు.

ఈ నూతన "సంస్కారాన్ని" సాధించాలంటే స్త్రీలను విద్యావంతుల్ని చేసి, తమకవసరమైన 'సంస్కరణ'ను వాళ్ల ద్వారా అమోదింపజేసి వాళ్లే స్వచ్ఛందంగా ఈ 'సంస్కరణ'కు పాటుపడేలా చూడాలి : లేకపోతే తాము సంసార సాగరంలో నిండా మునిగిపోయే ప్రమాదముంది! అజ్ఞానులైన భార్యలతో సంసారం ఎంత దుర్భరంగా ఉండిందో, వారి కారణంగా నూతన సంస్కారవాదులైన పురుషుల ఆదర్శాలు ఎలా మట్టికొట్టుకుపోయేవో చక్కగా, చిక్కగా వివరించారు తెలుగుజనానా సంపాదకుడైన రాయసం వెంకటశివుడు, భార్య రత్నమ్మతో తన తొలినాటి సంసారజీవితం సాగిన తీరుని గూర్చి రాస్తూ. పద మూడేండ్ల వయసులో కాపురానికొచ్చిన 'బాలసతి' అయిన రత్నమ్మ "సంస్కర్త" అయిన భర్త కారణంగా తీవ్రమైన 'అలజడి'కి గురయ్యేది. 'అజ్ఞానియై యటవీ మృగము వలె' పెరగడం వల్ల 'యాతని సందేశముల చొప్పున నడువనొల్లని యొకయంగన కాతడు గట్టబడుట యెంతటి కాలవైపరీత్యము!' అనీ 'ఒడ్డుపొడుగులందు హనుమంతునికిని వాలఖిల్యులకును గల భేదము "ఈ సంస్కర్త"కును అతని సతీమణికిని గలదు. గృహ జీవితమును గురించి యున్నతాశయములును, భార్య విద్యాభ్యున్నతి విషయమై యుత్కృష్ట భావములును గల ఈ 'సంస్కర్త' జీవితమున పరాజయమందెనే!...' అంటూ గుండెలు బాదుకున్నాడు. ఇరుగుపొరుగు ముసలమ్మల మాటలు విని, భర్తల 'నూతన సంస్కరణ భావాలను' 'వైపరీత్యములు'గా భావించి గృహకల్లోలానికి కారణమై 'సంసారసాగరం దు:ఖం' అని తలపింపజేసేవారట అవిద్యావంతులూ, తద్వారా అనాగరికులూ అయిన భార్యలు. 'భర్తకు భార్య యర్ధాంగియు సహధర్మ చారిణియును గావున, సంస్కరణమే జీవిత వ్రతమైన పతికి, సంసారయాత్రయందు సతి చేయూతయై నిలువ నిశ్చయింపవలయును: లేదా గృహస్థాశ్రమారంభమే, ఏ తదాశ్రమ విచ్ఛేదక దశా ప్రారంభమని యా గృహిణి పరిగణించవలయును!" ఇలాంటి పరిస్థితి దాపురించ కుండా నివారించడానికే స్త్రీ విద్యావశ్యకతను నొక్కి వక్కాణించారు పురుష సంస్కర్తలు. అందుకే అచ్చమాంబ కథ 'భార్యాభర్తల సంవాదము : స్త్రీ విద్య'లో పతికి 'సహాయురాలు'గా మారడానికి భార్య విద్య నేర్చుకుంటా నంటుంది. స్త్రీ విద్యావశ్యకతను గూర్చి భర్త భార్యకిలా బోధిస్తాడు : '... ప్రపంచమునందెల్లప్పుడును పత్ని పతికి సహాయురాలై యుండవలయును. గాన భర్తకు సహాయు రాలగు పత్ని విద్య నేర్చినంగాని తన కర్తవ్యమును బూర్తిగా నిర్వహింపజాలదు. పెనిమిటి దినమంతయు శ్రమపడి ఇంటికి వచ్చిన పిదప నింటియందలి యనేక లెక్కలను నాతడు వ్రాయనక్కరలేకయే విద్యావతియగు సతి తానే వ్రాయును. అందువలన భర్తకు గొంతయైనను విశ్రాంతి కలుగును. ఆ కాలంలో 'విద్యావంతుడగు భర్తకును విద్యావిహీనయగు భార్యకును గల యంతరమధి కముగనుండెను. కాబట్టి భార్యాభర్తల సంబంధానికి తీవ్ర విఘాతం కలిగి తీవ్ర గృహకల్లోలానికి దారి తీసేది : కొన్ని సంసారాలు కూలిపోయేవి. తను చేసిన మొట్టమొదటి

వితంతు వివాహం ఘోరంగా విఫలమై పోవడానికి కారణాన్ని ఆ భార్య అవిద్యావంతురాలు కావడంలో చూపించారు కందుకూరి వీరేశలింగం. అచ్చమాంబ కథల్లో భార్యాభర్తల మధ్య సరియైన పొత్తు యేర్పరచడంలో, వారి మధ్య మానసిక ఐక్యతను సాధించడంలో స్త్రీ విద్య ప్రధానపాత్ర పోషిస్తుందనే విషయాన్ని మనం గమనిస్తాం.

వలస ప్రభుత్వం కల్పించిన ఉద్యోగావకాశాల వలన సమిష్టి కుటుంబాల నుండి విడివిడి వ్యష్టి కుటుంబాల నేర్పరచి అరకొర జీతాలతో బతుకులు వెళ్లదీసిన అనేక మంది పురుషులు గృహకృత్య నిర్వహణలో తగిన ప్రావీణ్యం లేని బాలభార్యల కారణంగా పలు తంటాలు పడేవారు. వలస సంస్కృతి కారణంగా తమ ఇళ్లలో ప్రవేశించిన వస్తు సామాగ్రి, అలవాట్లూ, పింగాణీ పాత్రలు, కాఫీ సేవనం - మొదలైనవాటి వాడకం విషయంలో భార్యాభర్తలకు పొత్తు కలిసేది కాదు. చీరలు, నగలపట్ల యావ కలిగిన భార్యల డిమాండ్లను తట్టుకోలేకపోయేవారు చిరుద్యోగులైన పురుషులు. అందుకే వీటిపట్ల విముఖత్వం కలిగేలాగా భార్యలకు బోధించే వారు. అందుకే అచ్చమాంబ కథ 'భార్యాభర్తల సంవాదము : (నగలను గూర్చి)'లో బంగారు ఆభరణాలతో స్త్రీలకు నంతరించే అందం క్షణికమైనది మాత్రమేననీ 'వినయము, నమ్రత, లజ్జ, సుశీలత, శాంతము, సత్యము, దయాళుత్వము, పరోపకారచింత' మొదలై లక్షణాలను మించిన అమూల్యాభరణాలు ఈ ప్రపంచంలో ఉండవనీ, 'ఏ స్త్రీ ప్రాతివ్రత్యమను నమూల్యాంబరమును గట్టి దయా, క్షమా, వినయము, మొదలగు' అలంకారాలను ధరిస్తుందో ఆ స్త్రీ సౌందర్య మెన్నటికిని దరగదు' అని బోధిస్తాడు భర్త తన భార్యకు. 'ఇకనైనను మన దేశపు స్త్రీలు ఈ మాయా నగలకై పరితపించక స్వప్రయత్నమున దొరకు సుగుణా లంకారములనే వడయనపేక్షించినచో మనదేశమన్ని దేశములలో నెన్నికకెక్కుట కెంతమాత్రము సందియము లేదు' అని ఆశిస్తాడు.

గృహకృత్య నిర్వహణలో, ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాల విషయంలో భార్య ఆరితేరి ఉండాలని వాంఛించారు పురుషులు. అలా కాకుండా భార్య దుబారా ఖర్చులు చేసేదైతే భర్తకు కలిగే కష్టాన్ని గృహలక్ష్మి పత్రికా వ్యవస్థాపకుడూ, సంపాదకుడూ అయిన డాక్టర్ కె.యన్.కేసరి నిస్సంకోచంగా బయటపెట్టాడు. కేసరి తన భార్యతో కలిసి మద్రాసులో నివసించేవాడు. తన మొదటి భార్య కనకమ్మ (అసలు పేరు 'రేపల్లె')కూ, పక్కింటి వెంకటేశయ్యరు భార్య మంగళాంబకూ గృహకార్య నిర్వహణలోని మెలకువల విషయంలో ఉన్న తేడాను కళ్లకు కట్టేట్లు వర్ణించాడు. తనకూ, వెంకటేశయ్యరుకూ నెలసరి ఆదాయం 20 రూపాయలే. అయినప్పటికీ అయ్యరు భార్య పొదుపరీ, గృహకార్య నిర్వహణలో నేర్పరీ కావడం వల్ల వాళ్లు సంవత్సరానికి 20 రూపాయలు కూడబెట్టుకోగలిగేవారనీ, తన భార్య అజాగ్రత్త, అజ్ఞానాల కారణంగా తాము ఇబ్బందులకు గురయ్యేవాళ్లమనీ వాపోయాడు. అరవామె తన గుడ్డల్ని తానే ఉతుక్కునేది కాబట్టి అవి చిరగకుండ ఎప్పుడూ 'అప్పుడే అంగడినుంచి తెచ్చినట్లు' కనబడేవనీ 'తెలుగుతల్లి'కి(కనకమ్మ) తన చీరలను తాను వుతుక్కొని ఆరవేసుకొను అలవాటు లేదు గనుక పని మనిషి వద్ద యిచ్చి వుతకమను చుండినది. ఆ చీరెలను పనిమనిషి పేడలోను మట్టిలోను పొర్లించి రాతిమీద వుతుకునపుడు రాతికి బొక్కెనకు తగులుకొని చీరెలు చినుగుచుండినవి. పట్టుచీరెలను కట్టుకొని విందు భోజనములకు పోయి నేతి చేతులను కట్టుకొన్న చీరకు తుడుచుకొని యింటికి వచ్చి ఆ చీరను మడచి యొకమూలను పెట్టుచుండినది. చేతులు తుడిచిన నేతి వాసనకు రాత్రిళ్లు యెలుకలు వచ్చి ఆ చీరను వెయిగండ్ల చీరను చేసి పోవుచుండెడివి... ఇందువలన తెలుగుతల్లికి యెప్పుడు గుడ్డలకు కఱువుగనేయుండెను... తెలుగుతల్లికి అరవతల్లికి వలె (ప్రక్కింటి అయ్యరు భార్య మంగళాంబ) క్లుప్తముగ వంట చేసుకొనుటకు తెలియదు. మాకు వండిన వంటకములు మరి ముగ్గురకు కూడా సరి పోవుచుండెను. మిగిలిన అన్నముతో పనిమనిషి సంసారమును, వందికొక్కుల సంసారమును కాపాడు

చుండెను... మా వంగవోలాబిడకు శితన భార్యరి చదువు సున్న. కుట్టుపనిరాదు. అప్పడములొత్తుట అసలే తెలి యదు. కనుక ఈమె భోజనానంతరము కొంగు పరచుకొని సుఖనిద్రననుభవించుచుండెను'. కానీ 'ఈ అరవతల్లికి శిమంగళాంబరి భోజనానంతరము నిదురబోవు దురల వాటు లేదు. కుట్టుపనిని గాని, చదువుకొనుటగాని, అప్పడాలు వత్తుటగాని ఆమె చేయుచుండును.' అయ్యరు భార్య శుచీశుభ్రతా పాటిస్తూ వంటింటిని అద్దంలా మెరిసే విధంగా చేసేదనీ, తన భార్య మట్టీ పేడతో అలికి గలీజుగా చేసేదనీ, నోములు, వ్రతాల పేరుతో, దానధర్మాల పేరుతో, మూఢనమ్మకాలకొద్దీ దుబారాచేసి సంసారం గుల్లచేసేదనీ దీనంగా మొత్తు కున్నాడు డాక్టర్ కేసరి. మొదటి భార్యతో తన సంసార యాత్ర సాగిన తీరును ఆయన ఈ విధంగా ముగించాడు : 'ఈ విధముగ తెనుగుతల్లి శిదండగమారిరి సంసా రమును సాగించుచుండెను. అయితే ఈ పట్టణములో నాకు వచ్చు స్వల్ప వరుంబడిలో ఈ దుబారా సంసా రమును నేనెట్లు గడవగలిగితినాయని గృహలక్ష్మి పాఠకులు సందేహపడవచ్చును. ఆ కాలమున మద్రాసులో ఇస్తిరి చొక్కాలు, తలగుడ్డ ధరించుకొనిన వానికి అంగళ్లలో అప్పుపుట్టుచుండినది..'

ఈ విధంగా భర్తలు అప్పులపాలై కష్టపడకుండా వుండాలంటే భార్యలు గృహకార్య నిర్వహణలో మిక్కిలి జాగరూకులుగా వుండాలనీ, అనవసర భేషజాలకెళ్లకుండా ఇంటిపనుల్ని సొంతంగా చేసుకోవాలనీ 'ఎఱువుల సొమ్ము బఱువుల చేటు' మొదలైన కథల్లో భార్యలకు బోధిస్తుంది భండారు అచ్చమాంబ. 'గుణవతియగు స్త్రీ' కథలో 'సంసారము పాదుపుగా జేయనేర్చిన సతియే గుణవతి యనంబరగు' అని తేల్చిన అచ్చమాంబ 'దశకుమార చరితము'లోని కథను చెబుతుంది. ఈ కథలోని బాలిక గృహకార్య నిర్వహణలో తనకున్న అద్భుతమైన నైపుణ్యంకొద్దీ తవ్వెడు వడ్లతోనే మంచి భోజనాన్నేర్పాటు చేస్తుంది శక్తి కుమారునికి తద్వారా అతడామెను పెళ్లి చేసుకుంటాడు.

పురుష సంస్కర్తలు స్త్రీలలో/భార్యల్లో ఏయే లక్షణాలుండాలని ఆకాంక్షించారో ఆ లక్షణాలనన్నింటినీ తన కథల ద్వారా ప్రచారం చేసింది భండారు అచ్చమాంబ. పురుష సంస్కర్తలు కోరుకున్న ఆదర్శ భార్యా లక్షణాలన్నీ కందుకూరి రాజ్యలక్ష్మమ్మలో మూర్తికట్టాయి. అచ్చమాంబ కథల్లోని ఆదర్శ భార్యల లక్షణాలూ రాజ్యలక్ష్మమ్మ వాస్తవ జీవిత లక్షణాలూ సరిగ్గా సరిపోతు న్నాయి. రాజ్యలక్ష్మమ్మ లక్షణాల్ని వీరేశలింగం ఈ క్రింది విధంగా వర్ణించారు :

'ఆమెకు సోమరితనమన్న తలకంటగించును. ఆమె సదా యేదో యుపయుక్తమయిన పనిని చేయుచు కాలము నించుకేనియు వ్యర్థముగా పోనీయక సత్కాల క్షేపమున సార్థకపఱుచుచుండెను. ఆమెకు గృహకృత్య నిర్వహణమునందును పాకరచనమునందును నిరుప మానమైన సామర్థ్యముండెను. పరులకు పెట్టుటయన్న నామెకు పరమ సంతోషమేయయినను రాగి కానైనను వ్యర్థముగా పోవుటకు మాత్రమిష్టము లేనిదయి యుండెను. ఆమె తెల్లవారుజామున లేచినది మొదలు కొని గృహకృత్య నిర్వహణాదులయందు విరామములేక పాటుపడుచు తీఱికయైనప్పుడెల్ల నేదో వ్రాయుచుండుట లోను, చదువుచుండుటలోను కాలము గడుపుచుండెను. తాను చేయవలసిన కృత్యములలోనెల్ల నా సంరక్షణము తనకు ప్రథమ కర్తవ్యముగా భావించి నన్ను పసిబిడ్డను పెంచినట్లు పెంచుచుండెడిది. నేనే మంచి పనికి బూనినను నాకు సహాయురాలై యుండి సమస్త విషయ ములలోను ఛాయవలె నన్ననుసరించుచు సహధర్మచారిణి యని పిలువబడుటకు సర్వ విధముల నర్హురాలయి యుండెను... శిఈ విధముగారి పదమూడవయేట కాపురమునకు వచ్చినది మొదలుకొని యంతకంతకు మాయిరువురకును పరస్పరానురాగము ప్రబలి యిద్దఱము నేకాభిప్రాయులము కాజొచ్చితిమి. ఆమెకు నాయందు గుదిరిన యవ్యాజప్రేమనుబట్టి నా యెడల పరమ విశ్వాసము కలదయి నాతోడిదే లోకమని మంచి కయినను చెడ్డకయినను సర్వమునందు నన్ను

సరించుచు భ్రమరకీటకన్యాయమున నామె నావలె మాఱిపోయెను...'

పైన మనం వివరించుకుంటూ వచ్చిన విషయాలు అచ్చమాంబ కథావస్తువుల స్వభావాన్నీ అవి అలాగే ఎందుకుండినాయన్న విషయాన్నీ స్పష్టపరుస్తున్నాయి. ఆంగ్ల వలసవాద సంస్కృతీ నేపథ్యంలో తమకేర్పడిన అవసరాలూ ఆకాంక్షలకనుగుణంగా స్త్రీలను మలచడం - అంటే ఆంగ్ల విద్యావంతులూ లేదా ఆంగ్ల సంస్కృతీ ప్రభావితులూ అయిన పురుష సంస్కర్తల దృష్టికోణ చట్రంలో స్త్రీలను పోతపోయడం - పురుష సంస్కర్తల లక్ష్యం. ఉదారవాద పితృస్వాములైన సంస్కర్తల చట్రంలో తమని తాము అందంగా యిమిడ్చికొన్న తొలితరం ఆంధ్ర స్త్రీల సాంఘిక, సాంసారిక చరిత్రలకు అద్దం పడతాయి అచ్చమాంబ కథలు. ఆధునిక భారత మహిళోద్యమ చరిత్ర రాసిన GERALDINE FORBES సూత్రీకరణ అయిన SOCIAL FEMINISM (Socialist feminismకాదు)కు చక్కటి ఉదాహరణగా తీసుకోవచ్చు అచ్చమాంబ కథల్ని. Social feminism అంటే స్త్రీలు తాము కోరుకుంటున్న హక్కులు సాంప్రదాయకంగా తమకు విధించబడిన విధులను నిర్వర్తించడానికీ కుటుంబ క్షేమం కోసమూ అడుగుతున్నట్లు వాదించిన విధానం. సాహితీవ్యాసంగంతో పాటుగా క్షేత్రస్థాయిలో కూడా పనిచేసి వలసాంధ్రలో మహిళోద్యమం స్థిరీకృతం కావడానికి శాయశక్తులా కృషిచేసిన భండారు అచ్చమాంబ, సరళాదేవీ చౌధురాణి, రొఖయా షెఖావత్ హుస్సేన్ లాంటి తొలితరం భారతీయ స్త్రీవాదుల సరసన సగర్వంగా నిలబడుతుంది.

అంత్య సూచికలు :

1. అచ్చమాంబ రాసిన పది కథల్ని సంగిశెట్టి శ్రీనివాస్ సంపాదించి ప్రచురించారు. భండారు అచ్చమాంబ తొలి తెలుగు కథలు, కవిలె : తెలంగాణ రీసెర్చ్ అండ్ రెఫరాల్ సెంటర్, హైదరాబాద్, 2010. అచ్చమాంబ తొలి రెండు కథల్ని షేఖ్ మహబూబ్ బాషా వెలుగులోకి తెచ్చారు. 'అచ్చ'మైన మరో రెండు తొలి కథలు', ఆంధ్రజ్యోతి, 19 ఆగష్టు 2013. శ్రీనివాస్ ప్రచురించిన కథల్లో 'జానకమ్మ' అనే కథ అచ్చమాంబ రాయలేదు. ఆ కథను రాసింది రాయసం వెంకట్రామయ్య. ఈ విషయాన్ని షేఖ్ మహబూబ్ బాషా నిరూపించారు. చూడండి : "జానకమ్మ' కథ అచ్చమాంబదేనా?' ఆంధ్రజ్యోతి, వివిధ, 15.4.2019. తన పొరపాటును సంగిశెట్టి శ్రీనివాస్ పత్రికాముఖంగా ఒప్పుకున్నారు. చూడండి : 'నాదే పొరపాటు', ఆంధ్రజ్యోతి, వివిధ, 29.4.2019.
2. రాయసం వెంకటశివుడు, ఆత్మ చరిత్రము, ఆంధ్ర పత్రికా ముద్రాలయము, మద్రాసు, 1933, పు.263-264 మరియు 362. రెండవ ముద్రణ కూడా బాగా అమ్ముడైంది.
3. ఉదాహరణకు బెంగాళీలో వెలువడ్డ రచనలకై చూడండి : Judith E. Walsh, Domesticity in Colonial India : What Women Learned When Men Gave Them Advice, Oxford University Press, New Delhi, 2004.
4. Book - II, Chapter -7, పు. 445-452.
5. రాజమండ్రి వితంతు పునర్వివాహ సంఘం తరపున సెప్టెంబరు 1879లో కందుకూరి వీరేశలింగం చేసిన ప్రసంగాన్ని దీనికి చక్కటి ఉదాహరణగా తీసుకోవచ్చు. చూడండి : 'స్త్రీ పునర్వివాహ ప్రవర్తక సమాజమువారు హిందూ దేశ మహాజనులకు చేయు విజ్ఞాపనము', అక్కిరాజు రమాపతిరావు (సంపా.), వీరేశలింగం రచనలు : ఉపన్యాసాలు, వ్యాసాలు, జీవిత చరిత్రలు, సంపుటి.ఐ., విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, పు.17-26.
6. దీనికి మంచి ఉదాహరణ భండారు అచ్చమాంబ రాసిన అబలా సచ్చరిత్ర రత్నమాల(1901). చీకటిగా అన్పించిన వర్తమానంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి గతకాలపు ఘనకీర్తిని తలచుకోవడం దాదాపు అన్ని రకాల ఉద్యమాల్లోనూ కన్పించే విశేషమే. సంఘసంస్కర్తలు కూడా ప్రాచీన భారత ఔన్నత్యాన్ని విపరీతంగా తలచుకొని ప్రచారం

చేశారు. ప్రాచీన భారతదేశంలో ''స్వర్ణయుగాన్ని'' సృష్టించారు.

7. ఇందులో భాగంగానే 'కొంతకాలము మైసూరు మహారాణీ బాలికా పాఠశాలధిపురాలు'గా పనిచేసిన ఇ.యం.యం. హుడ్ దొరసాని రచించిన English Home-Life అనే గ్రంథాన్ని ఇంగ్లీషువారి సంసార పద్ధతులు పేరిట తెలుగులోకి అనువదించారు రాయసం వెంకటశివుడు ('అవసరమగు మార్పులు కొన్ని చేసి'). వెంకటరాం అండ్ కో, బెజవాడ, 1925 (రెండవకూర్పు). ఈ పుస్తకం మొదటి కూర్పు వెంకటశివుడు స్త్రీల కోసం ప్రచురించిన తెలుగు జనానా మాసపత్రికలో 1900-1901 సంవత్సరాల్లో ధారావాహికగా వెలుడింది. 122 పుటలున్న ఈ పుస్తకంలో 'కాపురము చేయుట', 'పాఠశాలలో బాలికలుండెడి రీతి', 'బాలికల గుఱించిన యాచారములు', 'గృహస్థాశ్రమము', 'సాంఘిక నీతి', 'ఇంగ్లీషు మతము' మొదలైన పదమూడు అధ్యాయాలున్నాయి. ఈ పుస్తకం లభ్యమయ్యే ప్రదేశాన్ని నాకు తెలియబరచిన శ్రీ రామినేని భాస్కరేంద్రరావుగారికి కృతజ్ఞతలు.
8. అందుకే అచ్చమాంబ కథ 'ధనత్రయోదశి'లో పని ప్రదేశం నుండి ఇంటికొచ్చిన భర్తకు 'దుస్తులు విడుచుట'లో తోడ్పడిన భార్య ఆ 'దుస్తులను నియమిత స్థలముల నుంచి' వచ్చి భర్త దగ్గర కూర్చుంటుంది. హిందూ సుందరి, నవంబరు 1902, పు.8.
9. 'దంపతుల ప్రథమ కలహం' కథలో తనతోపాటు నాటకం చూడ్డానికి రానని భార్య తిరస్కరించడం కారణంగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధ లేర్పడతాయి. వినోదార్థమే కాకుండా సాంఘిక ప్రయోజనం కోసం కూడా భర్తలు భార్యల్ని సమావేశాలకు తీసుకెళ్లాలని బలంగా భావించేవారు. భార్యాసమేతంగా బహిరంగ సమావేశాలకెళ్లాలన్న కోరిక సంఘసంస్కర్తలకు ఎంత బలంగా ఉండేదంటే 1897 జూన్9వ తేదీన ఏలూరులో జరిగిన గోదావరి జిల్లా సాంఘికసభకు ఆరోజే ''బహిష్మ'' అయినప్పటికీ భార్యను తీసుకెళ్లారు సంస్కరణాభిలాషి అయిన దాసు శ్రీరాములు. 'సంబంధము వదలుకొనెదమని యన్నలు బెదిరించినను లక్ష్యము చేయక' భార్యా సమేతుడై వచ్చాడు సత్తిరాజు కామేశ్వరరావు. కందుకూరి వీరేశలింగం, స్వీయ చరిత్రము, రెండవ భాగము, పు.86-87. తన 'తల్లికి సమ్మతముగ' లేకపోయినప్పటికీ భార్య రత్నమ్మను తీసుకెళ్లారు రాయసం వెంకటశివుడు. వీరేశలింగం రాజ్యలక్ష్మమ్మతో కలిసి వెళ్లారు. ఇంకా కొంతమంది పురుషులు తమ భార్యల్ని తీసుకొచ్చారు ఆ బహిరంగ సాంఘిక సమావేశానికి. రాయసము వెంకటశివుడు, ఆత్మచరిత్రము, పు.293-294. విజయవాడలో కాపురం వుంటున్నప్పుడు (1893 ప్రాంతంలో) సాయంత్రాలు 'షికారు పోవుచుండునప్పుడు' తనతో రమ్మని భార్యను పిలిచేవాడు వెంకటశివుడు. కానీ 'ఆమె యట్లు చేయనొల్లకుండెడిది'. దీంతో వారికి గొడవలయ్యేవట! పైదే., పు.233.
10. దర్శి చెంచయ్య మొదటి భార్య అన్నపూర్ణమ్మ మృతిచెందినప్పుడు చెంచయ్యకు పంపిన సానుభూతి లేఖలో కె.నరసింహం (నరసరావుపేట నుండి రాసినదిబీ 1.12.1931) ఆమె అతిధి సత్కారాన్ని మెచ్చుకుంటూ యిలా రాశారు : '... she was a very good lady. when I went once to your house in your absence, she received me well and very kindly...'.
11. రాయసం వెంకటశివుడు, ఆత్మ చరిత్రము, పు.148.
12. పైదే., పు.367-369.
13. పైదే., పు.150.
14. హిందూసుందరి, డిసెంబరు 1902, పు.4. భర్తల సౌఖ్యం కోసం, కుటుంబ శ్రేయస్సు కోసం స్త్రీ విద్య అనే భావజాలం యివ్వాల్టికీ ఉంది. ''ఇల్లాలి

చదువు-ఇంటికి వెలుగు'' లాంటి నినాదాల భావజాలం యిదే!

15. రాయసం వెంకటశివుడు, ఆత్మచరిత్రము, పు.148.
16. 11.12.1881న జరిగిన మొట్టమొదటి వితంతు వివాహ దంపతులు గోగులపాటి శ్రీరాములు, గవ రమ్మలు (నియోగి బ్రాహ్మణులు). భార్యాభర్తలకు పొత్తు కుదరదని కారణంగా విడిపోయారు. దీనికి కారణాన్ని ఈ విధంగా విశ్లేషించారు వీరేశలింగం : 'వరుడు మొదటి నుండియు పట్టణములో నుండి నాచేత శిక్షితుడయి యింగ్లీషు విద్యాభ్యాసము చేసిన నవ నాగరికుడుబీ వధువు మొదటి నుండియు పల్లెలలో గ్రామ్యజనులలో నుండి విద్యాగంధము లేక మోటు దేశములో పెరిగిన మృగప్రాయురాలు. ఇట్టి యీ యుభయులకును ప్రతి విషయములోను భిన్నాభిప్రాయము కలిగి యైకమత్యము లేకపోవుచుండగా... తగవు లంతకంతకు హెచ్చి కాపురము చెడిపోవునంతటి దుస్థితికి వచ్చెను...' కందుకూరి వీరేశలింగం, స్వీయ చరిత్రము, మొదటి భాగము, పు.250-251. తను స్వయంగానూ, స్నేహితుల ద్వారానూ పొత్తు కుద ర్చాలని ఎంతగా ప్రయత్నించినప్పటికీ 'తుదకీ దాంపత్యము పొసగుపాటునకు రాలేదు'. 1884వ సంవత్సరములో భార్యాభర్తలు శాశ్వతంగా విడిపోగా శ్రీరాములు 'బహుసంవత్సరములొంటిగా కష్టపడి కడపట 1888వ సంవత్సరమునందు క్రైస్తవమత ప్రవిష్టుడయ్యెను'. పైదే., పు. 387-388. గవరమ్మ ఏమైందో వీరేశలింగం తెలుపలేదు.
17. దాదాపుగా అచ్చమాంబ కథలన్నింటిలోనూ మనకు వ్యష్టి కుటుంబాలే కన్పిస్తాయి. భర్తలు చిరు ద్యోగులుగా ఉంటారు. భార్యలకు ''నూతన సంస్కారం'' నేర్పించడానికి భార్యాభర్తలు మాత్రమే కలిసుండే ''వ్యష్టి కుటుంబాలు'' అనుకూలమైన వనీ, సమష్టి కుటుంబాలు పూర్వాచార పరాయణ త్వానికీ, తద్వారా సంస్కరణ వ్యతిరేకతకూ కారణ మవుతున్నాయని రాయసం వెంకటశివుడు అభి ప్రాయపడ్డారు.
18. పింగాణీ పాత్రల వాడకం భార్యాభర్తల మధ్య జగడానికెలా దారితీసేదో రాయసం వెంకటశివుడి మాటల్లో చూద్దాం. హిందూ మతాచారాలను, ముఖ్యంగా విగ్రహారాధనను, ఈసడించుకున్న వెంకటశివుడికి శివరాత్రి సందర్భంగా కృష్ణానదిలో తన భార్య స్నానానికెళ్ళడం నచ్చలేదు. 'గృహిణి మీద గసి తీర్చుకొనుటకె యామధ్యాహ్నము నేను పింగాళీ కంచమున నన్నము తింటిని! నదీ స్నానము చేసివచ్చిన తానీ గాజు చిప్పలు కడిగి మైలపడి నదిగావున, నా భార్యయానాడు భుజింపనని చెప్పివేసెను. దీనితో నాయాగ్రహము ప్రజ్వరిల్లెను... ఈ పుణ్యదివసము మా యింట గేకలతోను రోద నముతోను జరిగిపోవుటచేత, దీనికి నా చిన్ని తమ్ముడు నూర్యనారాయణ ''చివ్వల శివ రాత్రి''యని నవ్వులాటకు బేరుపెట్టెను!' రాయసం వెంకటశివుడు, ఆత్మచరిత్రము, పు.313. 1901వ సంవత్సరం డిసెంబరు 8న తనకతిథిగా ఉండిన బిపిన్ చంద్రపాల్ కాఫీ అడిగితే వెంకటశివుడు ఏర్పాటు చేయలేకపోయారు.'కాఫీ చేయనేరని కుటుంబపు జీవితము వ్యర్థమని' చెప్పాడట ఆ మహాశయుడు! మరేముంది; ముక్కోపి అయిన శివుడు తన భార్యమీద శివమెత్తి ఉంటాడు! పైదే., పు.419.
19. హిందూ సుందరి, ఆగష్టు 1903, పు.6-11.
20. కె.యన్.కేసరి, నా చిన్ననాటి ముచ్చట్లు, వావిళ్ళప్రెస్, మద్రాసు, 1953, పు.33-45.
21. తెలుగు జనానా, సెప్టెంబరు 1898, పు.89-96.
22. తెలుగు జనానా, మే1901, పు. 344-347.
23. కందుకూరి వీరేశలింగం, స్వీయచరిత్రము, రెండవభాగం, పు.435-436 మరియు 425-426.
24. Women in Modern India, Cambridge

University Press, New Delhi, 1999 (reprint), P. 7.

25. సరళాదేవి, రొఖయాల జీవిత చరిత్రలూ, కృషికై చూడండి : Bharati Ray, Sarala Devi Chaudhurani and Rokeya Sakhawat Hossain : Early Feminists of Colonal India, Oxford University Press, New Delhi, 2012 (first published in 2002).

Acknowledgements :

I sincerely thank Professor Indivar Kamtekar and Professor R.Mahalakshmi (CHS, JNU, New Delhi), my Ph.D. Supervisors, for supporting me in various ways. I also thank our director Prof. Abul Kalam for his encouragement. I especially thank Dr. Khanday Pervaiz Ahmad for his brotherly affection.



BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నన్నెచోడుని కుమారసంభవము - కావ్య నిర్మాణదక్షత

- డా॥. ఏటూరు జ్యోతి, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాయం, వరంగల్.

నన్నెచోడుని కుమారసంభవ కావ్యము పన్నెండు ఆశ్వాసముల కావ్యము. ప్రబంధ లక్షణాలతో, జాను తెనుగు, వస్తుకవితలను ప్రవేశపెడుతూ, తెలుగు కవులు పాటించవలసిన కావ్య నిర్మాణ సాధనా సామాగ్రి గురించి చర్చిస్తాడు నన్నెచోడుడు. గురుప్రశంస, పూర్వ కవిస్తుతితో పాటు కవి కావ్యానికి ఉండే కావ్యలక్షణాలను తనదైన రీతిలో సూచిస్తాడు. రాబోయే తరానికి, తన తర్వాత కావ్య నిర్మాణం చేసే కవులను మార్గ దర్శకమైన అంశాలను విశ్లేషించడం కుమారసంభవ కావ్యంలో చూస్తాం. కవికి వివిధ శాస్త్ర పరిజ్ఞానము అవసరం అని చెస్తాడు. కవిత్వంతోపాటు, చిత్రలేఖనం, సంగీతం, నాట్యం వంటి వివిధ లలితకళల కళానైపుణ్యంను ప్రదర్శిస్తాడు. అశ్వ శాస్త్రం, గజశాస్త్రం వంటి శాస్త్రములలో, యుద్ధ విష యాలు, రాజనీతి విషయాలలో విశేష పరిజ్ఞానము కలవాడుగా నన్నెచోడ కవిని విశ్లేషించుకోవాలి.

సత్కవులైన కాళిదాసు, వాల్మీకి, వ్యాసులను స్మరిం చిన తరువాత, భారవి, ఉద్భటుడు, బాణుడు వంటి మహాకవులను చేతులు జోడించి నమస్కరిస్తాడు.

మును మార్గకవిత లోకం
బున వెలయగ దేశికవిత బుట్టించి తెను
గున నిలిపి రంధ్రవిషయం
బున జన చాళుక్యరాజు మొదలుగ పలువుర్

పూర్వం లోకంలో మార్గ కవిత్వంను అనుసరిస్తుండగ ఆంధ్రదేశంలో చాళుక్యరాజులు మొదలుకొని కొంత మంది దేశికవిత్వంను పుట్టించి తెలుగు బాషయందు నిలిపారు అని నన్నెచోడుడి అభిప్రాయం. మార్గకవిత అంటే సంస్కృత కవిత, వ్యాసుడు, వాల్మీకి, కాళిదాసుల కవిత్వం అని, నన్నయ వంటి ఆధ్ర కవుల కవిత్వం దేశికవిత్వం అని అభిప్రాయం. చాళుక్యులు ఆంధ్ర దేశంను పరిపాలించినపుడు తెలుగు భాషలో మహా భారతం రాయబడింది., కావున వారు నిలిపినదే దేశి కవిత్వము అని తెలుస్తుంది.

మార్గకుమార్గము దేశి య
మార్గము వగవంగ దమకు మదుది వదలకదు
ర్మార్గ పదవర్తులనదగు
మార్గవులం దలంప నలతి మహి సుకవులకున్

సంస్కృతంలో రచన చేయాలంటే ముందుగా దేశి రచనలో పట్టుసాధించాలి. అవిధంగా దేశీమార్గంలో వెళ్ళ డానికి మనసు ఒప్పక వంకర మార్గంలో వెళ్ళడానికి ఇష్టపడుతూ దుర్మార్గమైన పదములు ప్రయోగించబోవు వారు కుకవులు కాబట్టి వారిని స్మరించవద్దు అంటారు.

చెనసి గుణమైన దోషంబు చేయనేర్చు
గుకవి కృతులందు దోషంబు గుణము సేయ
నేరడది యట్ల దొంతులు నేరి నాయి
దోర్ప నేర్పుగా కవి యేమి నేర్ప నేర్చు?

కవులు కావ్యంలోని గుణంలను దోషములుగా చేయగలడు కాని దోషములను గుణముగా జేయలేదు. ఈగలగుంపు చెఱుకు పిప్పిపై మూగుతాయి. కాని వాని రసాన్ని ఆస్వాదించలేవు. అల్పులు అయినవాళ్ళు రసవంతంలైన కావ్యములను ఆస్వాదించక, నీరసంగా ఉన్న కావ్యములను ఆస్వాదించడానికి మొగ్గు చూపు తారు.

సరముగాగ భావములు జానుతెనుంగున నింపు పెంపుతో
పిరిగొన, వర్ణనల్ ఫణితి పేర్కొన, అర్థము లొత్తగిల్ల బం
ధురముగ ప్రాణముల్ మధు మృదుత్వరసంబున గందళింపన
క్షరములు సూక్తులార్యులకు కర్ణరసాయన లీల గ్రాలగాన్

భావము చాలా సహజంగా, స్పష్టంగా అందరికి అర్థమయ్యే విధంగా ఉండాలి. ఈ స్పష్టతను జానుతెనుగు అంటాడు. మరి వర్ణనలు ప్రసిద్ధములైన వాక్కులతో ఉండాలి, అది అర్థమును అంటి ఉండాలి అని, కావ్య జీవములు మృదు మధురమైన అంటే తేనె యొక్క మృదుత్వంను కూడి ఉండాలి. అక్షరములు, సూక్తులు, మంచి మాటలు పండితులకు చెవులకు ఇంపును కలిగించేవిధంగా ఉండాలి అని కావ్యము యొక్క గొప్పతనాన్ని విశ్లేషిస్తాడు.

సీ. మృదురీతి సూక్తులింపొదవింప మేలల్లు
భావమ్ము నెలిమి బ్రీత్యావహముగ
మెఱుగుల నక్నులు మిణుమిట్లు వోవంగ
కాంతి సుధాసూతి కాంతి జెనయ
వర్ణనలెల్లచో వర్ణన కెక్కంగ
రసములు దళుకొత్తి రాలువాఱ
దేశి మార్గంబులు దేశీయములుగా న
లంకా రములం దా నలంకరింప
నాదరించి విని సదర్థాతిశయమున
బుధులు నెమ్మనమున నిధులు నిలుప
వలవదే సమస్త వస్తుకవీశ్వర
నూత్న రుచిర కావ్య రత్నవీధి

ఇక్కడ కావ్యాన్ని రత్నాలవీధితో పోల్చుతున్నాడు. రత్నవీధిలోని వస్తువులు చూసేవారికి ఇంపుగొల్పాలి అంటాడు. రత్నములను జూపించువారు చాలా మృదువుగా, మర్యాదతో మాట్లాడవలెను. అట్లే కావ్య భాష కూడ మృదు, మధురమైన శైలితో ఉండాలి. భాషయే కాకుండా భావము వికాసాన్ని, ఆనందంను కల్గించేదిగా ఉండాలి అంటాడు. మంచిమాటలు హృదయానికి ఆహ్లాదము కలిగించేదిగా ఉండాలి. కాంతియనే గుణము కన్నులు మిఱుమిట్లు కమ్ముకొనగా, చంద్రుని యొక్క కాంతినిపోలే విధంగా ఉండాలి. ప్రసిద్ధమైన వర్ణనలు ఉండాలి. శృంగారరసంతో పాటు నవరసములు విశిష్టంగా ప్రవహించాలి అని, దేశి, మార్గ రీతులు, ఉపమాది అలంకారములుండాలి. ఈ కావ్యగుణములను పండితులు నిండుమనస్సుతో ఆదరించవలెను అని కావ్యలక్షణాలను నన్నెచోడుడు పేర్కొంటాడు.

చతురోక్తుల నుతపద బహు
గతుల నలంకార భావ కాంతిరసార్థో
న్నతి కృతి నతిరసికులు వర
సతిగతి నెఱిగింప వలదె సౌభాగ్యమునన్?

సౌభాగ్యవతి వంటి ఉత్తమ ఇల్లాలు వలె కావ్యము ఉండాలి అంటాడు.

సరసులైన కవులు నైపుణ్యముతో, అలంకారములు, భావములు, కాంతి, రసములు, చతురమైన మాటలతో పదాల వివిధములైన అందమైన నడవడికతో కావ్యమును నిర్మిస్తారు అంటాడు.

పదబంధంబుల నగ్గలించి, బుధ శబ్దభ్రాజియై, సద్గుణా
స్పదమైన, దుష్కవి హృత్సరోజ వనముల్ భంజించు చున్, భూరిస
మ్మద లీలన్ విలసిల్లి నత్కృతి జగన్మాన్య ప్రభావంబునన్
మదనాగంబును బోలెగ్రాలవలదా మాఱెందు లేకున్నతిన్

సత్కావ్యమును మదగజముతో పోల్చుతున్నాడు. శబ్దముల కూర్పులతో, అడుగుల బంధనములతో, అతిశయించి, పండితుల శబ్దములతో ప్రకాశిస్తూ కాంతి, ఓజస్సు, మాధుర్యమనే గుణములకు స్థానమయి కుకవుల యొక్క హృదయములను నాశనము చేస్తూ, అధిక సంతోషముతో నిండినదయి లోకంలో గౌరవింప దగిన స్థానములో ఒప్పవలయును.

ముదమున కవికృతకావ్యము
నదరున విలుకాని పట్టిసమ్మును పర హృ
ద్భిదమై తలయూపును, పెఱ
యది కావ్యమె చెప్ప? పట్ట నదియున్ శరమే?

సత్కవి కావ్యము సంతోషమును ఇచ్చునదై, విలుకాడు చేతిలో బాణము ఇతరుల హృదయమును

భయము కల్పించునదైనట్లు హృదయ కంపనము కావించని కావ్యము ఒక కావ్యమేనా? విలుకాడి చేతి భాణము భాణమేనా? అంటాడు. కాబట్టి కవిచేత కావ్యము నిర్మింపబడాలి అంటే అన్ని కళలయందు మంచి పరిజ్ఞానము, నైపుణ్యము వుండాలి. ప్రతిభ ఉండాలి. నైపుణ్యం లేని వారికి కావ్యంను నిర్మించే శక్తి ఉండదు అంటాడు.

వన జలకేళీ రవి శశి
తనయోదయ మంత్ర గతిరత క్షితిపరణాం
బునిధి మధు ఋతు పురోద్యా
హనగ విరహదూత్య వర్ణనాష్టాదశమున్

పై అష్టాదశవర్ణనలు కావ్యములో ఉండాలి అని నన్నెచోడుడు సూచిస్తాడు. సప్తసంతానాలలో 'కావ్యమే' ఉత్కృష్టమైనదని అంటాడు

నన్నెచోడుడు తన కుమారసంభవాన్ని ప్రబంధంగా పేర్కొన్నాడు. దాదాపు పదహారు పద్యాలలో కావ్యచర్చ చేస్తాడు.

ఆధార గ్రంథాలు :

1. కుమార సంభవము-నన్నెచోడుడు.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

బంజారా సమాజం, వివాహ వ్యవస్థ - ఒక పరిశీలన

- డా॥. నెహ్రూనాయక్, పి.డి.ఎఫ్ స్కాలర్, ఉస్మానియా యూనివర్సిటి, హైదరాబాద్.

భారతదేశంలో నివిసిస్తున్న అనేక ఆదిమ జాతులలో "బంజారా" ఒక విశిష్టమైన గిరిజన తెగ. భారతదేశంలో బంజారాలను గోర్ లేదా గోర్ బంజారా అని అంటారు. గోర్ లేదా గోర్యా అనే పదాలు "గవారా" అనే హిందీ పదం నుండి పరిణామం చెందినట్లు చరిత్రకారులు, భాషా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. హిందీలో "గవారా" అనగా గ్రామగ్రామాల తిరిగేవారని అర్థం. గోసంరక్షణం చేసేవారు కావున బంజారాలను గోర్ బంజారాలని పిలుస్తున్నారు. బంజారాలను గోవులతో అనుబంధం చాలాకాలం నుండి ఉంది. గోవుల మోపులపై ఉప్పు, సుగంధ ద్రవ్యాలు ఇతర వస్తువులు రవాణా చేసేవారు కనుక వీరికి "గోర్ బంజార" అని పేరు వచ్చినట్లు చరిత్రకారుల అభిప్రాయం.

బంజారాలను లంబాడీలని కూడా పిలుస్తారు. బంజారాలకు ఒక భాష కూడా ఉంది. కాని, లిపి లేదు. కాబట్టి బంజారా సాహిత్యం మీద పరిశోధన జరగలేదు. బంజారా సాహిత్యం జానపద సాహిత్యంలో భాగమే. అయినా లిపిలేని కారణంగా ఇతరులకు బంజారా సాహిత్యంలోని అందచందాలు తెలియని పరిస్థితి ఏర్పడింది. కాని బంజారా సాహిత్యం అధ్యయనం, పరిశోధనలు పూర్తిగా ఆగిపోలేదు. ఈ మధ్యకాలంలో కొందరు బంజారా చరిత్ర, సంస్కృతి ప్రగతిపై పరిశోధనలు జరిపారు. కాని బంజారా సాహిత్యంపై సమగ్రమైన పరిశోధనలు జరగలేదనే చెప్పాలి. బంజారా సాహిత్యాన్ని సమగ్రంగా అధ్యయనం చేసినట్లయితే బంజారాలు జీవనాన్ని గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు.

ప్రపంచ దేశంలో అనేక జాతులు, సంస్కృతులు విరాజిల్లాయి. ప్రసిద్ధమైన సింధూ, ఈజిప్టు, ఇరాన్, ఇరాక్ నాగరికతలు నేడు అంతరించినా, భారతీయ సంస్కృతి మాత్రం అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ ఉంది. భారత దేశంలో అనేక జాతులు, కులాలు, మతాలు, భిన్న ఆచారాలు ఉన్నాయి. భిన్నంలో ఏకత్వం. భారతదేశంలో ఇతర దేశాలవలే ఆదిమ మానవ జాతులు నివసించిన ఆనవాళ్ళు ఉన్నాయి. ఆదిమ తెగలు నేటికీ తమ ప్రాచీన ఆచారాలను, సంప్రదాయాలను, జీవన విధానాలను నాగరిక సమాజంలో భాగంగా ఆచరిస్తూ జీవిస్తున్నాయి. ప్రతి ఒక మానవ సముదాయం ఒక ప్రత్యేకమైన భాషను, జీవన విధానాన్ని కలిగి ఉంటుంది. ఉదాహరణకు, తెలుగుజాతి తెలుగు భాషను మాట్లాడే జన సమూహాన్ని, తమిళ జాతి తమిళాన్ని మట్లాడే జన సమూహాన్ని, అలాగే లంబాడీ జాతి లంబాడీ భాష మాట్లాడే జన సమూహాన్నీ కలిగి జీవిస్తున్నాయి. వీరి ఆచార వ్యవహారాలలో బిన్నత్వం కూడా కనిపిస్తుంది.

బంజారా శబ్ద ఆవిర్భావాన్ని గురించి చరిత్రకారులు వివిధ రకాలుగా పేర్కొంటున్నారు. వాణిజ్యం అనే సంస్కృతి పదం నుండి బనజ్ అనే హిందీ శబ్దం బనజ్ నుండి బంజారా రూపొందింది. ఒక స్థిర నివాసం లేక వనాలలో సంచరించే వారిని సంస్కృతంలో వనచరులని అంటారు. కాలక్రమేణా వనచర శబ్దం వంజరిగానూ వంజర బంజర గాను పరిణామం చెంది ఉండవచ్చని ఒక అభిప్రాయం ఉంది.

బంజారాలు స్వాతంత్ర్యం రాకముందు ఒక సంచార తెగగా జీవిస్తూ ఉండేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వీరు ఎక్కడివారక్కడ స్థిర నివాసాన్ని ఏర్పర్చుకొని తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. బంజారాలను భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో పిలుస్తున్నారు. లంబాడీలను రాజస్తాన్‌లో గవారియా లేదా గమాలియా, ఢిల్లీ, హర్యానాలలో సిరికిబండ్, పంజాబ్‌లో సిరికవాలా మగతా రాష్ట్రాలలో బంజారా, బంజర, వనజార, బ్రంజరి, బ్రజ్వాసి, లభాన్, బిళరియా, కర్నాటకలో లమాన, మహారాష్ట్రలో కంగసీయ లేదా బంజారా అని పిలుస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో బంజారాలను లంబాడి లేదా లంబాడా, గోర్‌మాటి, గోర్‌బోలి అని పిలుస్తారు.

బంజారులు భారతదేశంలోని రాజస్థాన్ ప్రాంతానికి చెందినవారు. రాణాప్రతాప్ సింగ్ మరణానంతరం వారు నిరాశ్రయులైనారు. బతుకు కష్టమై జీవనోపాధి కోసం అడవుల్లోకి రావడం జరిగింది. చాలా కాలం అడవుల్లోనే నివసించారు. పొట్టకూటి కోసం పశువులను పెంచు కున్నారు. ప్రతి బంజారా కుటుంబానికి చాలినంత పశు సంపద పెరిగింది. వీరు తమ పశుసంపదతో పాటుగా తమ మాతృభూమి అయిన రాజస్థాన్‌లోని 'పహాడ్' అనే ప్రదేశాన్ని వదిలి "మాళ్వ" వైపు పయనించారు. ఆ సమయంలో వీరు తప్పని పరిస్థితిలో మొగలులుకు సేవలు చేయవలసి వచ్చింది. "వీరు మొగులులకు, వారి సైన్యానికి ఆహార ధాన్యాలను, యుద్ధ సామాగ్రిని సరఫరా చేసేవా"రని 'షేర్ సింగ్ షేర్' అనే ఆంగ్ల కవి పేర్కొన్నారు.

బంజారా వివాహ పద్ధతి :

హిందూ వివాహం లాగే తాండ సంస్కృతిలో బంజారాల వివాహ సంప్రదాయం చాల ముఖ్యమైనది. వీరు కొన్ని శతాబ్దాల కాలం నుండి తమ ఆచారాలను రక్షించుకుంటూ వస్తున్నారు. పూర్వం సంచారా జీవులైన వీరు సంవత్సరంలో నాలుగు/ఐదు నెలల కాలం పాటు వ్యాపారం కోసం వివిధ ప్రాంతాల్లో ఉండేవారు. ఈ కారణం మూలంగానే అనేక తాండాలు నిర్దిష్టమైన స్థలాల్లో నిర్మింపబడి స్థిరంగా ఉండేవి కావు. స్థిరంగా ఉండక పోయినా వీరు తండా వారితో వివాహ సంబంధాలు ఏర్పాటు చేసుకునేవారు. వీరి వివాహాల్లో కొన్ని ప్రత్యేకత లుంటాయి. ఇవి సాధారణంగా ఈనాడు కన్పించే ఒక రోజు పెళ్ళిళ్ళు కావు. పూర్వం నెలల కొద్ది ఈ సంబరాలు జరిగేవి. ఇప్పుడు పది పదిహేను రోజుల వరకు అక్కడక్కడ జరుగుతున్నాయి. అందలో ప్రధానంగా ఏడు (7) రోజుల పెళ్ళి (సాత్ దాడేర్ నొక్తా), మూడు రోజుల పెళ్ళి (తీన్ దాడేర్ నొక్తా). వీరు వివాహంలో కనిపిస్తాయి. ఈ సంబ రాలు రాత్రి వేళ 8-00 గంటలకు ప్రారంభమై, తెల్లవారు జామున 3.00 గంటల వరకు జరుగుతాయి. వీరి పెళ్లిళ్లలో అడుగడుగునా పాటుల కనిపిస్తాయి. వీటిలో కొన్ని నృత్య ప్రాధాన్యం కలిగి ఉంటాయి. మరికొన్ని కార్యకలాపాలతో ముడిపడినవిగా ఉంటాయి.

ఒక రకంగా చెప్పాలంటే హిందూ వివాహాల్లోని వేద మంత్రాల స్థానాన్ని వీరి పాటలు ఆక్రమించాయని చెప్ప వచ్చు. బంజారాలు పార్వతీ పరమేశ్వరుల్ని, సీతారాములుల్ని ఆదర్శంగా భావిస్తారు. కాని మారుతున్న నేటి ప్రపంచీ కరణలో వీరి పెళ్లి పద్ధతిలో కూడా మార్పులు వచ్చాయి. తాండా నాయకుని ఆధ్వర్యంలో జరిగే వీరి పెళ్ళిళ్ళు నేడు హిందూ సంప్రదాయం ప్రకారమే బ్రాహ్మణుడి ఆధ్వర్యంలో వేద మంత్రాల సాక్షిగా జరుగుతున్నాయి. వీరి వివాహ పద్ధతుల్ని కింది విధంగా తెలుసుకోవచ్చు.

బంజారా వివాహ వ్యవస్థ - సంబంధాలు :

ఏ వివామ వ్యవస్థలోనైన నిశ్చితార్థం ముఖ్యం. అలాగే బంజారాల వివాహాల్లో మొట్టమొదటి ఘట్టం సంబంధాల ఏర్పాటు. వీరిలో ప్రధానంగా నాలుగు గోత్రనామా లున్నాయి. వారు పమార్, రాతోడ్, చౌహాన్, జాదవ్/ వడిత్యా అనేవి ప్రధాన గోత్రాలు. వీరు సగోత్రికులను కాకుండా వేరే గోత్రికులను పెళ్లి చేసుకుంటారు. మిత్రుల సహాయ సహకారాలతో సంబంధాలు ఏర్పాటు చేసు కుంటారు. మంచి రోజు చూసి అమ్మాయి, అబ్బాయిల తరఫ/న ఉన్న పెద్దలు మాట్లాడుకుని తండా నాయకుని ఆధ్వర్యంలో పప్పన్నం తింటారు. దీనినే బంజారాలు బెల్లం తినడం అంటారు. ఈ సందర్భంలో ఇరు పక్షాల వారు సంబంధానికి గుర్తుగా ఒక రూపాయి బిళ్లను, అద్దాన్ని తీసుకొని సాక్ష్యంగా వాటిని అందరికీ చూపిస్తూ తాండా నాయకునికి అందిస్తారు. ఆ తర్వాత నూనెలో కుంకుమ, పసుపును కలిపి గుర్తుగా అక్కడికి వచ్చిన వారి బట్టలకు పూస్తారు. ఇరు పక్షాలవారు హాస్యంగా ఛలోక్తులు విసురుకుంటారు. ఒకవేళ ఏ కారణం చేతనైనా సంబంధం నచ్చకపోతే అబ్బాయివారు, అమ్మాయివారు, ఇరువురు నాయకుల సమక్షంలో సాక్ష్యంగా ఇచ్చి పుచ్చుకున్న రూపాయి బిళ్లను మంగలి వానితో పంపిస్తారు. జరిమానాగా ఒక రూపాయికి 25 నుండి 60 రూపా యలుగా విధిస్తారు. దీనినే బంజారాలు ఘంటేర్ పచ్చిన్, సాక్యార్ సాట్ గా వ్యవహరిస్తారు. ఇరు పక్షాల్లో ఎవరిది తప్పు అయితే వారు ఈ జరిమానాను చెల్లిస్తారు. దీనితో

సంబంధం రద్దు అవుతుంది. ఒకవేళ సంబంధం రద్దు కాకుంటే వేరే సంబంధం చూడడానికి వీలులేదు. ఈ విధంగా బంజారాల వివాహ పద్ధతి ఉంటుంది. దీనినే వారు 'సగాయి' అంటారు.

పురోహితుడు లేకపోవుట :

బంజారాల వివాహ వ్యవస్థలో పెళ్ళిళ్లు జరుపడానికి పురోహితుడు అంటూ ప్రత్యేకంగా ఉండరు. వీరిలోనే 'భగత్' అనే ఒక పూజారి ఉంటాడు. అతని ఆధ్వర్యంలో గాని లేక తాండా నాయకుని సమక్షంలోనే పెళ్లి సంబంధాలు ఏర్పాటు చేసుకుంటారు. నాయకుడు చెప్పిన విధంగానే ఇరు పక్షాల వారు నడుచుకుంటారు. వివాహ కార్యక్రమంతా నాయకుడే జరిపిస్తాడు. నాయకుడు లేకుండా ఏ పని కూడ జరుగదు.

అలంకరణ :

బంజారాలు పెళ్లి కుమారునికి చొక్కా, ధోవతి, ఎర్రని రుమాలు (పాగా), 'ఖోళ్' అనే ఎర్రని పెద్దదుప్పటి కప్పుతారు. భుజం మీద కఠారి (కత్తి), భుజానికి అంటే సంకలో సంచిని (కోతలో), దానికి అద్దాలు పూసలు, రెండు చేతులకు వెండి కడియాలు, చెవులకు వెండి/బంగారు కమ్మలు (మర్కి), కొణదరో అనే మోలతాడు, భుజంపై ఎర్రని శాలువాను కప్పుతారు.

దీనిని బంజారా భాషలో 'ఖోళ్ ఓడేరో నోక్తా' అని అంటారు. అంటే దుప్పటి కప్పుకోవడం. ఇది వరుని ఇంట్లో జరిగే కార్యక్రమం. దీనికి 'వదాయి' అని, 'సాడితాణేర్' అని కూడా అంటారు. అంటే విందు భోజన కార్యం. ఆ రోజున పెళ్లి కొడుకుకి 20 మూరలు కలిగిన దుప్పటిని కప్పుతారు. తాండా నాయకులు, పెద్దలు కలిసి ఈ కార్యం చేస్తారు. ఎర్రని వస్త్రంతో తలపాగాను, శాలువాను, సంకలో సంచినీ, ఖడ్గాన్ని ధరింపజేస్తారు. ఆ దుప్పటిని కప్పేటప్పుడు దానిని నాలుగు మూలలను నలుగురు పట్టుకుని భూమిపై విశాలంగా పరిచి, అందులో ఒక రూపాయి బిళ్లను వేస్తారు. ఆ దుప్పటిని మడతపెడుతూ వస్తారు. ఆ రూపాయి బిళ్ల దొర్లుతూ చివరికి బొమ్మ బొరుసును చూసి, వరున్ని అత్తవారింటికి పంపిస్తారు. ఆ దుప్పటి వెనకవైపు స్వస్తిక్ అనే గుర్తును వేస్తారు. ఇది శుభానికి సంకేతంగా భావిస్తారు. వరుడు అత్తగారి తాండాలో ప్రవేశించే ముందు ఆ తాండా నాయకుని అనుమతి తీసుకోవాలి. మొట్టమొదటగా అతని ఇంటికి చేరి 'రాం! రాం! అని శ్రీరాముని పేరు మీదుగా పలకరించాలి. ఆ తర్వాత తాండా నాయకుని అనుమతితో అత్తగారింటికి వెళ్ళుతాడు.

తోడి పెళ్లికొడుకు :

వరుణ్ణి అత్తవారింటికి పంపేటప్పుడు అతనితోపాటు ఒక సమర్థుడైన దూతను పంపుతారు. అతను పెళ్లి అయ్యేంత వరకు వరునితో పాటు ఉంటాడు. ఆడపెళ్లి వారు సరదాగా ఎంత ఆట పట్టించినా వాటన్నింటిని సమర్థంగా ఎదుర్కొంటాడు. పెళ్ళి ప్రారంభం నుండి చివరి వరకు వరునికి తోడుగా ఉంటాడు. వేరే వివాహాల్లో తోడి పెళ్లికొడుకును వరుని పక్కన కూర్చోబెట్టి లేపేస్తారు. కాని బంజారా వివాహంలో చివరివరకూ ఉంటాడు.

బెల్లం పానకం కార్యం (ఘోటార్ నొక్తా) :

ఈ కార్యం రోజున వధూవరులిద్దరూ వేరువేరుగా తాండాలోని ప్రతి ఇంటికెళ్లి అందరిని ఆహ్వానిస్తారు తాండానాయకుని సమక్షంలో ప్రజలందరూ ఈ కార్యంలో పాల్గొంటారు. బెల్లం తెచ్చి కొత్తకుండలో వేసి పానకం తయారు చేసి అక్కడికి వచ్చిన వారందరికి మర్యాదగా అందిస్తారు.

అమ్మాయి వారింట్లో పెళ్లికార్యం (వాయర్ నొక్తా) :

ఈ కార్యం రోజున పెళ్లికొడుకు అతని దూత ఇద్దరూ కలిసి తాండా ప్రజలందరికి ఆహ్వానిస్తాడు. కుమ్మరి వాని ఇంటికెళ్లి కొత్తకుండలు, జిల్లేడు కట్టెలు, పాడవైన కర్రలు, తాడు మొదలైనవి తెచ్చి అమ్మాయి వారింటిముందు వాటిని నాల్గు మూలలకు అమర్చిపచేస్తారు. ఈ కుండల్ని రంగరించి ఒక దానిపై ఒకటి ఏడుగా పెడతారు.

ఈ విధంగా బంజా వ్యవస్థలో వారి సంస్కృతి, సాంప్రదాయంలో భాగంగానే వారి వివాహ వ్యవస్థ కూడా ఎంతో నియమ నిష్ఠలతోటి చూసేవారికి కనువిందుగా ఉంటుంది.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అస్తిత్వాన్ని గొంతుక చేసుకున్న 'బల్దేర్‌బండి'

– డా॥. జరుక్పుల రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖాధిపతి, ఎస్.ఆర్. & బి.జి.యన్.ఆర్.
ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి), ఖమ్మం.

కవిత్వమంటే ఉద్విగ్న మానసిక స్థితికి అక్షరరూపం, భావోద్వేగాలకు అభివ్యక్తిరూపం మాత్రమే కాదు. అది ఒక ప్రత్యేక జీవితానుభవ పరిణామం. ఒక నిర్దిష్ట సందర్భం. ఒక చరిత్ర కూడా. అవి కవిత్వానికి లోతును, పదునును, దృక్పథాన్ని ఇస్తాయి. రమేష్ కార్తీక్ నాయక్ కవిత్వంలో మానసిక స్థితి, భావోద్వేగాలు, లోతు, దృక్పథ బలం ఉన్నాయి.

"రమేష్ కార్తీక్ ఇరవై ఏళ్ళు దాటని కుర్రాడు. అతని చిరునవ్వులో, ఆత్మీయతలో స్వచ్ఛత వుంది. నిష్కల్మషత్వం ఉంది. అదంతా అతని కవిత్వంలోనూ వుంది. ప్రపంచంలోని ప్రతిభావంతులైనవాళ్ళ కవిత్వాన్ని, ఇతర రచనల్ని అతను ఆస్వాదించాడు. ఈ క్రమంలో అతని రూపకాలు, ఉపమానాలు, వాక్యవిన్యాసాలు వింత సోయగాల్తో మనల్ని తాకుతాయి. ఒక్కోసారి సరళంగా, ఒక్కోసారి సంక్లిష్టంగా అతని పదచిత్రాలు, భావచిత్రాలు వుంటాయి. అంతర్గత సంగీతం అలరించినా అన్వయ క్లిష్టత కొన్నిసార్లు కనిపిస్తుంద"ని సౌభాగ్య అభిప్రాయ పడ్డారు.

"నిజానికి గిరిజనుల గురించి రాయవలసింది కవులూ, రచయితలూను. కాని దాదాపుగా వాళ్ళంతా గిరిజనేతర సమాజాల నుంచే వచ్చినందువల్లా, వారికి గిరిజన ప్రాంతాల గురించి ఏమీ తెలియనందువల్లా సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావనగానీ, గిరిజన జీవితచిత్రణ గానీ చెప్పుకోవలసినంత స్థాయిలో కనిపించవు. గత అర్ధశతాబ్దం పాటు గిరిజన ప్రాంతాల్లో వేళ్ళూనుకున్న విప్లవోద్యమం నుంచి వచ్చిన సాహిత్యంలో కూడా గిరిజనుల గురించి కొత్తగా తెలుసుకోవలసిందీ, నేర్చుకోవలసిందీ నాకైతే ఏమీకనిపించలేద" ని వాడ్రేవు చినవీరభద్రుడు ఒక సందర్భంలో అభిప్రాయపడ్డాడు.

రమేష్ కార్తీక్ గిరిజన కుటుంబంలో పుట్టిన వ్యక్తి. వయసు చిన్నదే అయినా, చూసిన జీవితాలు ఎన్నో. నిత్యం తండాలలో జరిగే వాటిని, పూర్వం తాతలు జీవించిన జీవితాలను, తాను జీవిస్తున్న జీవితానికి మధ్య వారిధిని పరిశీలించి వాటిని బల్దేర్ బండి పేరుతో కవిత్వ పుస్తకాన్ని తీసుకోరావడం జరిగింది. వాటిని ఈ ప్రపంచీకరణ ప్రభావంలో 'నిన్న నేడు రేపు' అనే కోణంలో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

చదువు సంధ్యలకు దీర్ఘకాలం దూరంగా ఉండి తమ పూర్వీకులు ఇచ్చిన సాహిత్య సంస్కృతిక కళారూపాలను వారసత్వ సంపదగా స్వీకరించి వాటిని నిలుపుకోలేక కోల్పోయిన పరిస్థితే గిరిజన జీవితాల్లో కనిపిస్తుంది.

ప్రపంచంలో ఆఫ్రికా, ఇరాక్, కొరియా, శ్రీలంక మొదలైన దేశాలలో గిరిజనులు జీవితాల గురించి కొంత పరిశోధన విసృతస్థాయిలో జరుగుతుంది. ఇటీవల కాలంలో యునెస్కో వారి అభిప్రాయం ప్రకారం గిరిజన భాషలు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించింది. వాటిని రక్షించుకోవల్సిన అవసరం ఉందని, సమాజం వారిని ప్రమాదపుఅంచులో నుండి బయటకి తీసుకోరావల్సిన అవసరం ఉందని అనేక సర్వేలు తెలుపుతున్నాయి. వీటి మధ్య 'బల్దేర్‌బండి' కవిత సంకలనం యొక్క ప్రయాణం జరుగుతోంది.

"గిరిజన సమాజాన్ని అర్థం చేసుకుంటే కేవలం గిరిజనులు మాత్రమే అర్థం కారు. ఒక విధంగా చెప్పాలంటే, గిరిజన సమాజం సూక్ష్మ భారతదేశం. సమకాలిక గిరిజన సామాజిక పరివర్తనను అర్థం చేసుకుంటే సమకాలిక భారతసామాజిక పరివర్తన కూడా అర్థమవుతుందని" వాడ్రేవు చినవీరభద్రుడు అభిప్రాయం. కాబట్టి ఈ కోణంలో బంజారాల పై రాసిన ఈ కవిత సంకలం గురించి చూద్దాం.

"మా తండా" కవితలో "మా తండా ఓ పిట్టగూడు/ మా ఇళ్ళు పగిలిన గుడ్లు/ మా బతుకులు/ గాలిలో తేలుతున్న ఈకలు/ సూర్య చంద్రులు/ పొదిగినంత సేపు పొదిగి/ కాలం పెదాల పై మడతల్ని రాజేసి/ ఎగిరి పోతారు/ అద్దాల ఆశల్ని రేకెత్తించి/ మా ముఖాల్ని మాకే చూపిస్తూ/ నడి లేకుండా చేతిబొక్కల్ని విరిచేసి/ రవ్వలా పగిలి గుండెకు గుచ్చుకుంటాయి/ మేకలు ఆవులు/ బర్రెలు గొర్రెలు/ మనసులు/ అన్నీ ఆశలతో/ నదులు అడవుల్ని తవ్వుకుంటాయి/ పోరగాళ్ళంతా/ ఆకాశంలోని సంత్రా గోలికోసమో/రాత్రి సెక్కర మిఠాయి గోలికోసమో/ రెక్కల్ని గుర్రాల్ని గాలి మీద/ గీస్తుంటారు/ యాడిలంతా/ ఇంటికి కాపులా/ ఓ కన్ను ఇంట్లో/ ఇంకో కన్ను పొలంలో/ తలను ఇంటి బైట పెట్టి/ తమని తాము కాగడాల్లా వెలిగించుకుంటారు/ మా తండా కత వింటూ/ ఇప్ప పూలు మత్తుని కక్కుతూ/ దు:ఖిస్తాయి/ ఆ దు:ఖంలోంచి ఎగిరిన సూర్యుడు/ తండాలో ఓ తుఫాను రేపుతాడు/ తండా అవయవాలన్నీ చెల్లా చెదురైపోతాయి/ పిల్లలు వృద్ధులు తప్పించి ఎవ్వరు ఉండరు/ మళ్ళీ సాయం త్రానికి తండా తండాగా మారుతుంది" అంటూ (బల్దేర్ బండి పుట : 13, 14) తండా జీవితాన్ని చిత్రించాడు.

ఆధునిక కాలంలో మానవుడు వేగంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పరుగులు పెడుతుంటే, అడవుల్లో, అడవికి దగ్గరగా ఉన్న తండాలు మాత్రము అభివృద్ధి నోచుకోవడం లేదు. రమేష్ పై కవితలో మా తండా ఓ పిట్టగూడు అని ప్రారంభించడంలో అది ఎన్ని రోజులు ఉంటుందో ఎవరికి తెలియదు. కనీసం పిట్టకు కూడా తెలియదు. వాళ్ళు ఉండే ఇండ్లు ఎన్ని రోజులో ఉంటాయో, వారు ఆ ప్రదేశంలో ఎన్ని రోజులు ఉంటారో కూడా వారికి తెలియదు. మనిషి యొక్క అభివృద్ధి గృహాన్ని చూసి నేడు రాస్తున్నారు. కానీ వారికి కనీసం ఇండ్ల లేకపోయినా, వాళ్ళు చాలా అభివృద్ధి చెందారని, చెందుతున్నారని చెబుతున్నారు. ఇది నిజం కాదని 'మా తండా' కవిత ద్వారా నిరూపించాడు రమేష్ కార్తీక్.

ఆనాదిగా లంబాడీలు వారి జీవనోపాధి బల్దేర్‌బండినే. అంటే ఎడ్లబండి. వారు ఎన్నో లక్షల మైళ్ళ వాటి మీద ప్రమాణం చేసి ఉంటారు. ఈ పుస్తకాన్ని సూర్యధనంజయ్ గారు ముందుమాట రాస్తూ " బల్దేర్‌బండి' అంటే ఎడ్ల బండి అని అర్థం. ఈ బల్దేర్‌బండికి తండా జీవనంలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఎడ్ల బండ్లతో వారికి ఎంతగా అనుబంధం ఉందంటే, అది లేని వారి జీవితాలను ఊహించలేం.

పూర్వం వారు మొఘలుల పాలనలోనూ, బ్రిటీషు వారు పరిపాలనా కాలంలోనూ సైన్యాలకు ఎడ్లబండ్లలోనే సరుకులను చేరవేసేవారు. అంతేకాదు దక్షిణ భారతదేశంలోను స్వతంత్ర రాజ్యాలైన గజపతి, బహమనీ, విజయనగర రాజ్యాల పై మొఘలు సైన్యాలు దండెత్తినప్పుడు బంజారాలు కీలకపాత్ర పోషించారు. వారి ఎడ్ల మూపుల పై, ఎడ్ల పైన నిత్యావసరాలను తరలిస్తూ జీవనాన్ని సాగించారు. నాటి నుండి నేటి వరకు కూడా ఎడ్ల బండితో విడదీయరాని అనుబంధం ఉండటంలో ఏ మాత్రం సందేహం లేదు. గత చరిత్రనంతా ఈ బండి మోసుకొచ్చి నట్లుంది" (పుట:117) అంటూ అభిప్రాయపడ్డారు.

దేశంలో ఈ అనుభవం ఏవరికీ లేదని చెప్పుకోవచ్చు. సాధారణంగా వారు ఉప్పు వ్యాపారం లేదా ఉప్పుని ఒకప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చేరవేయడానికి వాటిని వాడుతుండేవారు. అదే వారి జీవనం బండి అయిపోయింది. అందుకే రమేష్ కార్తీక్ ఇలా అంటాడు.

"ఎన్నెన్ని మాంసపు తెరల్ని పరిచారో/ దారి పొడగునా/ ఎటు చూసిన/ దేహపు రంగుల్ని కప్పుకున్న మట్టి తివాచీలు/ తివాచీలపై వాలిన గాజు రంగులు/ ఎడారి నేలని కొలుస్తూ ఏమి పట్టనట్లుంటాయి/ కాసింత కను మరుగయ్యే దూరంలో/ వేపచెట్టు కింద/ ఓ చక్రాల బండి మూలుగుతూ/ వేపకాయల్ని లెక్కిస్తుంటుంది/రాలే ఆకుల్ని/ పిల్లల చలికాలపు మంట కోసం పోగుచేస్తూ" (పుట: 16) అంటూ వారి ప్రారంభ జీవితాన్ని వివరిస్తాడు. వయస్సు చాలా చిన్నది కవిత్వాన్ని చాలా బరువైన పదాలను వాడడంతో ఎంతో నేర్పుతో కూడిని పని. అది

ఈ కవిత్వంలో సాధించాడు.

'జారేర్ బాటి' కవిత్వంలో '' మీరు చెప్తే సమ్మరు గాని/ మా జొన్న రొట్టెలు/ తండాకు రానన్న ప్రతీవాడినీ/ గల్లాపట్టి లాక్కొస్తాయి/ మా రొట్టెదేహం నిండా/ కనబడని పచ్చిదనం/ జీబ్‌లోని తడిని పీల్చుకుని/ నమిలి తినేస్తుంది/ రొట్టెలు పురుడోసుకోవడానికి/ మా అమ్మ, నానమ్మ చేతివేళ్ళతో/ సహజీవనం చేస్తాయి/ వేళ్ళకు, పిండికి మధ్య జరిగే యుద్ధం/ కడుపులోని ఖాళీని వేలివేస్తుంది/ రొట్టెను తాకగానే/ బొగ్గుల దేహమంత బుగ్గలు బుగ్గలుగా చిగురిస్తుంది/ నిగ్గుతో ఎరెపెక్కుతుంది/ రొట్టెకి చుట్టూ నానమ్మ కాల్చి/ కొటుక పెట్టి దిష్టి తీసి/ మంటనోట్లో వేస్తుంది/ రొట్టెలన్నీ/ చాట ఒడిలో కూర్చుని/ కూర ఏంటని అడుగుతాయి/ పచ్చి మిరపకాయల్ని కరకర నములుతూ/ విశ్వమంత రొట్టెల పై సంచరిస్తూ మేము/ రొట్టెల కింద తండాలన్ని మొక్కజొన్న కాడల నీడలో మా జీవితాలు పచ్చగా పైరులైపోతాయి'' (పుట: 19) అంటూ తండా ఆహారంలో కీలక పాత్ర వహించిన, వహిస్తున్న రొట్టె గురించి వివరించాడు.

నందిని సిద్దారెడ్డి గారు '' కన్నీటిమయమైనప్పుడు ఒడ్డుకు చేర్చే నదిలాంటిది కవిత్వం' అన్నారు. అలానే 'కవిత్వం వేడుక కాదు గాయాల గొంతుక' అన్నారు. ఈ కాలంలో రొట్టెను ఇష్టపడుతున్న వారి సంఖ్య చాలా పెరిగిపోయింది. ఒకప్పుడు తండాకే పరిమితమైన జారెర్‌బాటి (జొన్నరొట్టె) నేడు ప్రపంచ మార్కెట్లో కీలక ఆహారం గా మారిపోయింది.

జొన్నరొట్టె పుట్టింది బంజారాల జీవితాల్లోంచి. అందుకే ఏవరైనా తండాకు వెళ్ళిన ముందుగా అడిగే ఆహారం జారెర్ బాటి (జొన్నరొట్టె) ఉందని. అందుకే జొన్నరొట్టె వారి జీవితంతో మూడివేసుకుంది. దాన్ని తయారు చేసే విధానాన్ని చాలా చక్కగా కవిత్వీకరించాడు రమేష్ కార్తీక్. ఈ కాలంలో వాటిని ప్లాస్టక్ కవర్ సహాయంతో చేస్తున్నారు. పూర్వం ఏ సహాయం లేకుండానే చేతి మీదనే చేసేవారు. అలా చేసే రొట్టె చాలా రుచికరంగా ఉంటుంది. ఈ కాలంలో సున్నితమైన జీవితాలు కాబట్టి అలా తయారుచేయడం కష్టమైన పని. కానీ, కొన్ని ప్రాంతాలలో చేతులో మీదనే చేస్తుంటారు.

'దళ్యార్ హాండి' కవితలో '' అప్పుడప్పుడంటాను/ ఎప్పుడూ అంటుంటాను/ హాండి కడుపులో ఉడుకుపాట/ పాడుతుంటుందని/ సముద్రమంత నోరుతో/ మనిషినికూడా అలవోకగా/ తనలోనికి జార్చుకుంటుంది హాండి/హాండిలోని దళ్యా/ తండా దారుల్ని అతిథులతో నింపేస్తుంది/ ఎడ్లబండికి కట్టేసిన ఎడ్లు/పొయ్యివైపు చూస్తూ ఉంటాయి/ కళ్ళ నిండా కోయిలలు/ పెదాల నిండా పండుగలు/ బీదరికం ఒడిలో సేద తీరుతున్న/ హృదయాలు తమ నరాల నిండా/ దళ్యా రుచిని నింపుకుంటాయి/ అప్పట్లో ఇంటికొకటి/ ఇప్పుడు తండాకొకటి/ మారిందేమి లేదు/ కుండలు పోయి బిందెలొచ్చాయి/ దళ్యా పోయి దబ్బోటి ఒచ్చింది/ మారిందేమి లేదు/దళ్యార్ హాండి తప్పా/ దళ్యాని నమ్మిన గోర్ తప్పా'' (పుట:38,39) అని అన్నారు.

పై కవితలో ఏమో జొన్న రొట్టె గురించి చిత్రీకరిస్తే, ఇప్పుడు 'దళ్యార్ హాండి' గురించి. దళ్యార్ హాండి అంటే 'గట్కు కుండ' అని అర్థం. దళ్యాను బంజారాలు కుండలో వండుకునేవారు. బంజారాలు పూర్వం ప్రతి ఇంట్లో ఆహారం దళ్యార్ హాండిలో తయారుచేసుకునేవారు. కాలానుక్రమంలో అది ప్రతి ఇల్లు పోయి ఇక్కడో అక్కడగా చందనంగా మారింది. దానికి కారణం ఆహారంలో వచ్చిన మార్పు. ఆహారంలో వచ్చిన విప్లవాల మార్పు వల్ల వాటిలో కూడా మార్పు వచ్చింది. అప్పట్లో పల్లెల్లో జొన్నలు, సజ్జలు విరివిగా పంటలు పండేవి. కానీ, నూతన పరిశోధన వల్ల వాటిలో మార్పు వచ్చింది. నూతన వంగడాలు వచ్చాయి. మార్పును రైతులు తొందరగా స్వీకరించడం వల్ల వాటి స్థానంలో ఇప్పుడు వరి పంటను ప్రధానంగా వేయడం, తద్వారా వరి అన్నాన్ని తినడం మొదలుపెట్టారు. వరి అన్నం వచ్చాక దళ్యార్ హాండి పోయి 'దానేర్ హాండి'(అన్నం పాత్ర) వచ్చింది. కానీ మారిందేమి లేదు. పాత సీసలో కొత్త

సారా అన్నట్లు దాని స్థానంలో మరొకటి వచ్చి చేరింది. అందుకే కవి " మారిందేమి లేదు, దళ్యార్ హాండి తప్పా, దళ్యాని నమ్మిన గోర్ తప్పా" అని తన బాధను వ్యక్తం చేశాడు.

మరొక కవిత "నింగి కన్నీళ్ళు కరిగినప్పుడు". ఈ కవితలో " ఎప్పటిలాగే ఆకాశం/ ఎండకి మాడి నల్లబడి నప్పుడు/ రేయి పిట్ట వాలిందనుకున్నాను/ కంటి రెప్ప ఉషోదయాన్ని దులుపుకుని/ చీకటి సర్పాన్ని చుట్టుకునే లోపే/ నింగి కరగడం/ నా ఖాల్డికి అర్థమైంది...అని అంటూనే ' అమ్మ అయ్యా తమ్ముళ్ళు నేను/ అందరం నాలుగు గోడల నడుమ/ మా ఝుక్డి అతికించుకున్న ఇంటి దుప్పటిని కప్పుకున్నాం/ గాలిని కూడా రానియ్య కుండా ఖాళీలను / మా బట్టలతో పూరించాం/ ఎవరో పిడుగు సుత్తెతో/ మా ఇంటి పై కొడుతున్నారు/ అమ్మ మమ్మల్ని తన కొంగులో కప్పేసింది/ ఇప్పుడు మా నాన్న కూడా మాలో ఒకడే/ మేమిప్పుడు మా అమ్మకు నలుగురం పిల్లలం/ ఏంటో! నింగి కన్నీళ్ళు కరిగినప్పుడు/ మా కన్నీళ్ళతో పాటు/ మా ఇంటోని ప్రతీది కరిగిపోవడం/ వణికిపోవడం ఆకాశాన్ని తిట్టుకోవడం/ జరుగుతూ ఉం టుంది" అని తండా ప్రజల యొక్క వాస్తవిక స్థితిని చెప్పాడు.

నిజానికి తండాల ఉండే లంబాడీల పరిస్థితి పై కవితలో చిత్రీకరించినట్టే ఉంటుంది. గట్టిగా ఈదురుగాలి వస్తే పై కప్పు పైకి ఆకాశంలో తేలియాడుతుటుంది. లోపల ఉన్న వాళ్ళ పరిస్థితి పుటకో గండంగా గడుపు తుంటారు. అందుకే అప్పట్లు ఇందరిమ్మ ఇండ్ల, ఇప్పుడేమో డబుల్ బెడ్‌రూం పేరుతో కొన్ని ఇండ్లు పేద ప్రజలకు అందిన ఇంకా పై కవితలో చెప్పిన ఛాయాలు మాత్రం మనకు కనిపిస్తునే ఉంటాయి. అవి మారేంత వరకు వారి జీవన విధనంలో మార్పు రాదనే భావించాలి.

జ్ఞానపీఠ అవార్డు గ్రహిత ఒక సందర్భంలో "ఎవడిక్కా వాలోయ్, ఓడిన వాడి సంజాయిషీ, వాలుకు కొట్టుకు పోయిన వాడికి లోకం జల సమాధి కడుతుంది. ఒడ్డుకు చేరిన వాడికి లోకం ఒంగి సలామ్ కొడుతుంది" అని అన్నారు. అందుకే వర్షానికో, గాలికో మొదలైన కారణంతో ఏమైనా కానీ వాటిని పట్టించుకునే వ్యక్తి కోసం ఈ బంబారా సమాజం ఎదురుచూస్తోందని కవి అభిప్రాయం.

ఇలా ఈ పుస్తకలో అనేక వైవిధ్యమైన తండా జీవితాన్ని చిత్రించిన కవిత్వంలు చాలానే ఉన్నాయి. అస్తిత్వాన్ని గొంతుక చేసుకొని రాశాడనిపిస్తుంది. మానవుడు తన అస్తిత్వాన్ని మరిచిపోతే జీవితానికే ప్రమాదం ఉంటుంది. వాటిని కాపాడుకోడంలో ప్రయత్నం చేస్తున్నాడని రమేష్ మరోసారి నిరూపించాడు. అందుకు 'బల్దేర్‌బండి' కవిత్వ పుస్తకం ఈ విషయంలో సఫలమైయిందని అనుకుంటు న్నాను. అందుకే జీవితం అన్నది బయట నుండి లోపలికి కాదు, లోపలి నుండి బయటకు వికసించేదిగా ఉండాలని భావించాల్సి అవరసం ఎంతైనా ఉంది.

ఉపయుక్త గ్రంథాలు :

1. అరుంధతీ రాయ్. 2011. ధ్వంసమైన స్వప్నం (మూడు వ్యాసాలు). మలుపు ప్రచురణ.
2. రమేష్ కార్తీక్ నాయక్. 2018. బల్దేర్‌బండి. మోబ్డా ప్రచురణ. జక్రాన్‌పల్లి తండా.
3. డా. సూర్యా ధనంజయ్. 2014. తాండ్రి (బంజారా సాహిత్య సమాలోచనం. శీతల్ పబ్లికేషన్స్.
4. డా. జరుపుల రమేష్. 2017. వెన్నెలసిరి (ఆదివాసి సాహిత్య వ్యాసాలు) ఆదిత్య ప్రచురణ. ఖమ్మం.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మైనాదేవి - కావ్య పరామర్శ

- *Dr. Donepudi Ramanjaneya Sarma,* Regional Director, IGNOU Regional Centre, Madhurai, Tamilnadu.

సంక్షిప్త పరిచయం :

శ్రీ అంబటిపూడి వెంకటరత్నం గారు అనేక కావ్యాలు, నాటకాలు, వ్యాసాలు, ఆధ్యాత్మిక గ్రంథాలు రాసిన కవి, రచయిత, విమర్శకుడు. వారు రచించిన పన్నెండు కావ్యాలలో ఒకటి అయిన మైనాదేవి కావ్యంలో వారు ప్రదర్శించిన శిల్ప వైభవాన్ని విశ్లేషించడం ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

భావ కవిత్వం ఉన్నతస్థితిలో వెలుగొందుతున్న కాలంలో తానూ చంద్రశాల వంటి భావకవితా ప్రధానమయిన కావ్యాన్ని రచించినా, స్వాతంత్ర్య పూర్వ పరిస్థితులలో వాటివల్ల ప్రభావితుడయిన శ్రీ అంబటి పూడి వెంకటరత్నం గారు తన సామాజిక బాధ్యతలను దృష్టిలో పెట్టుకొని ఈ 'మైనాదేవి' అనే కావ్యాన్ని చారిత్రక కథా వస్తువును స్వీకరించి, చారిత్రక తత్త్వ కావ్యంగా తీర్చిదిద్దటంలో ప్రదర్శించిన కావ్య కళా పరమర్శయే ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

కీలక పదాలు :

పద్యకావ్యం, చారిత్రక తత్త్వ కావ్యం, చారిత్రిక నేపథ్యం, తాత్త్విక నేపథ్యం, విషాదాంత కావ్యం.

కావ్య పరామర్శ :

'కవిరత్న' బిరుదాంకితులు, అంబటిపూడి వంశాబ్ధి చంద్రుడూ అయిన శ్రీ వేంకటరత్నం గారు 1943లో రచించి ప్రచురించిన (అక్టోబరు - 1943) పద్యకావ్యం "మైనాదేవి". వేంకటరత్నం గారి అనేక పద్యకావ్యాల్లో 'మైనాదేవి' ఒకటి; కాని వారి కావ్యరత్నాలన్నీ అనర్ఘమైనవే. దేనికదే సాటి.

ప్రస్తుత కావ్యం 'మైనాదేవి' పద్యకావ్యమని చెప్పుకున్నాం. దానిలోని వస్తువు చారిత్రకం. కనుక చారిత్రక పద్యకావ్యమని చెప్పాలి. ఈ కావ్య తత్త్వాన్ని మరింత లోతుగా పరిశీలిస్తే ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారు చారిత్రక పద్య కావ్యాల్లో చూపించిన మూడు రకాల వర్గీకరణలలో ఇది 'చారిత్రక తత్త్వ' కావ్య మౌతుందని డా॥. వారణాసి భిక్షమయ్యశర్మ గారు రత్నవేఖల (అంబటిపూడి వేంకటరత్నం గారి సంస్మరణ సంచిక 1994) లో పేర్కొన్నమాట వాస్తవం.

కవి తాను వర్ణించదలచిన అంశాల్ని ముందుగా భావన చేసి దానిని తన రచనలో రమణీయ శిల్పంగా తీర్చిదిద్దగల ప్రతిభాశీలి.

ఈ కావ్యంలో వస్తువు చారిత్రకం. భారత స్వాతంత్ర్య సంగ్రామం జరుగుతున్న రోజులలో 'దేశభక్తి' ప్రబోధాత్మకములైన రచనలు చేయని కవి లేడంటే అతిశయోక్తి కాదు. ఈ కావ్యంలోని కవి శుష్క ప్రబోధం చేయక ఒక చారిత్రక సన్నివేశాన్ని గ్రహించి 'కావ్యకళ' సంతరించి తాను ఎన్నుకున్న దేశభక్తి ప్రబోధానికి ఒక నిలువెత్తు నిదర్శనంగా, మైనా పాత్రను తీర్చిదిద్దిన వైఖరి అనితర సాధ్యం.

ఈ కావ్యంలోని తాత్త్విక అంశాల పరిశీలన చేసే ముందు నాటి చారిత్రక నేపథ్యాన్ని, సూక్ష్మంగా కథాంశాన్ని, యితివృత్తాన్ని పరిశీలిద్దాం.

అ) చారిత్రక నేపథ్యం :

ప్రథమ భారత సంగ్రామానికి 'పీష్వా బాజీరావు'ను దత్తు చేసుకున్నాడు. 'నానా' చిన్నతనం నుంచే ధైర్య సాహసాలు కలిగినట్టివాడు. బాజీరావు తదనంతరం మహారాష్ట్రలోని 'కాన్పూరు' సింహాసనాన్ని 'నానా' అధిరోహించాడు. అప్పుడు దేశమతా ఆంగ్లేయుల దౌష్యంతో - దమనకాండతో అట్టుడికి పోతూఉంది. వ్యాపారం పేరుతో వచ్చి దేశంలో తిష్టవేసిన తెల్లవాళ్లకు భరతఖండం 'వెలగల పాడియావు'గా కనిపించింది. భారతీయుల నోళ్లు కట్టి దోచుకోవాలన్న దుర్బుద్ధి పుట్టింది. తమ

సైన్యాలను దేశంలోకి దింపి స్థానికులైన రాజులతో సఖ్యం చేశారు. వారిలో వారికి భేదాభిప్రాయాలు కల్పించారు. దత్తస్వీకార పద్ధతిని రద్దు చేశారు. క్రమంగా దేశాన్ని హస్తగతం చేసుకొని, మన దేశ సంస్కృతీ సంప్రదాయాలను గూర్చి కు వ్యాఖ్యానాలు సృష్టించి, బలహీనమయిన మనస్తత్వం గల భారతీయుల్ని ఆకట్టుకున్నారు. ఏవో ఆశలు చూపి తమ సంస్కృతీ సంప్రదాయాలను వారాచరించేట్టు చేశారు. ఆశలకు లోబడని వాళ్ళను బెదరించి లొంగదీసుకున్నారు. ఎదురు తిరిగిన వాళ్లను సామ దాన భేద దండోపాయాలతో అణచివేశారు. ఈ పరిస్థితులను చూచిన తరువాతనే భారతీయుల్లో దేశభక్తి పెల్లుబికింది. నెత్తురుడుకెత్తింది. అసువులొడ్డయినా దేశాన్ని రక్షించుకోవాలనుకున్నారు. సైన్యాలను సమీకరించుకున్నారు. స్వాతంత్ర్య భావాల్ని దేశీయులలో ఉద్దీపింప చేయటం కోసం ఎన్నో ఉపన్యాసాలు చేశారు. దేశం కోసం ప్రాణాలైనా అర్పించాలని నినదించారు. భారత స్వాతంత్ర్య సముపార్జన కోసం ఒక మహోద్యమాన్నే నిర్మించారు. ఉత్తరాదిలో ఈ ఉద్యమానికి 'నానాసాహెబ్' సారథ్యం వహించారు. భారతదేశంలోని పాలకులైన ముస్లిములెందరో ఈ పోరాటంలో 'నానా'కు సహకరించారు. 'తాంతియా' సైన్యాధిపత్యంలో 'నానా' ఆంగ్లేయుల నెదుర్కొన్నాడు. సాహసాన్ని ప్రదర్శించి చాకచక్యంతో ఎన్నో విజయాలను సాధించాడు. కానీ అది తాత్కాలికమే అయింది. మహావీరుడు, దేశభక్తుడయిన 'నానా'ను పట్టి బంధించమని తెల్లదొరల ప్రభుత్వం తాఖీదు పంపింది. అధికారంలో ఉన్న తెల్లవారి తొత్తులంతా (భారతీయులే) 'నానా'ను పట్టి బంధించి దొరల కప్పజెప్పాలన్న ఆత్రంలో ఉన్నారు. 'నానా' అందరి కళ్ళూ గప్పి ఎక్కడికో వెళ్లి పోయాడు. అతని అన్వేషణలో తెల్లవాళ్లు తెల్లబోక తప్పలేదు. 'నానా' వాళ్ల కానాడు 'గుండెల్లో పడ్డ రాయి'. ఏ క్షణంలోనైనా కత్తి చేతబట్టుకొని వచ్చి వాళ్ల కుత్తుకల నుత్తరించవచ్చు. ఈ భయం ఆంగ్లేయుల్ని అప్రమత్తుల్ని చేసింది.

ఆ) కథా వస్తువు :

రామపాల సింహుడు అంగ్లేయుల గుప్తచరుడు. దేశద్రోహి. అతనిలో దేశాభిమానాన్ని కలిగించడం కోసం, ఆంగ్లేయులు గుర్తించకుండా సన్యాసి రూపంలో సంచరిస్తున్న 'నానా' పవిత్ర గంగా తీరంలో ప్రయత్నించాడు. అతని ప్రయత్నం రామపాలుణ్ని ఆలోచింప జేసింది.

తన ఉద్యోగ నిర్వహణలో భాగంగా రామపాలుగు 'కానింగ్' పంపిన లేఖను కాన్పూరులోని హేదొరకంద చేశాడు. 'నానా'కు సంబంధించిన దైన్నైనా వెంటనే నావనం చేయాలన్నదే ఈలేఖ సారాంశం. 'నానా' తన కోటను ప్రాణప్రదంగా భావిస్తాడు. ఆ కోటను శిథిలం చేస్తే 'నానా' వ్రేళ్లు తెగిన వృక్షమౌతాడని ఆంగ్లేయులు భావించారు. ఆ లేఖలోని సారాంశమిదే.

ఔట్రాము సైన్యాధిపత్యంలో 'నానా' కోటను నాశనం చేయాలన్న తలంపుతో హేదొర తన ప్రయతాన్ని ప్రారంభించాడు. 'నానా' కూతురు 'మైనా' ఆ భవనం పై అంతస్తులో నుండి ఆ కోట తమ దేవాలయమని, వైకుంఠమని, మాతృమందిరమని, దాన్ని నాశనం చేయవద్దని హే దొరతో ప్రాధేయపడింది. హే దొర కూతురు 'మేరి'తో తనకున్న స్నేహ సంబంధాన్ని గుర్తు చేస్తూ, ఆమె మరణిస్తూ కష్ట సమయంలో 'తన స్నేహితురాలు 'మైనా'కు సహాయపడవలసింద'ని తండ్రికి వ్రాసిన లేఖను హే దొరకు అందజేసింది. ఆయన ఆ లేఖ చదువుకుని, కూతురు గుర్తుకు వచ్చి కన్నీళ్లతో, కర్తవ్యాన్ని నిర్వహించలేక కలత చెందాడు. హే దొర బలహీనతను గుర్తించిన ఔట్రాము కర్తవ్య నిర్వహణలో భాగంగా 'నానా' భవనాన్ని శిథిలం జేయించాడు. భవనంలోని 'మైనా'కోసం వెదికించాడు. ఆశ్చర్యంగా 'మైనా' తప్పించుకుంది.

ఆ రాత్రి ఎవరో స్త్రీ ఆ శిథిల భవనాన్ని దేవాలయంగా, వైకుంఠంగా, మాతృమందిరంగా తలపోస్తూ ఎలుగెత్తి ఏడ్చినట్లనిపించి ఔట్రాము సైనికులందు ప్రవేశించారు. మందిరమంతా వెదకి 'మైనా'ను పట్టుకున్నారు. ఆమె యెంత విలపించినా వినకుండా కట్టివేసి, భవనంలోనే చితి పేర్చి నిప్పుపెట్టారు. ఆ మంటల కాతల్లి ఆహుతై

పోయింది. హే దొర నిస్సహాయుడై పోయాడు. తరువాత అచటికి వచ్చినా తాంతియా రామపలుని వలన జరిగిన విషయాన్ని తెలుసుకొని 'నానా' శిథిల భవనంలో ప్రవేశించి 'మైనా' ఆత్మార్పణం చేసుకొన్న స్థలాన్ని దర్శించి, ఆమె చితా భస్మాన్ని చేతిలోకి తీసుకొని 'మైనా' తనకిచ్చిన స్ఫూర్తితో - దేశాన్ని రక్షించుకుంటానని, అంతవరకూ విశ్రమించనని ప్రతిజ్ఞ చేస్తాడు. రామ భూపాలుడు కూడా - పశ్చాత్తాపంతో కుమిలిపోయి మాతృభూమి రక్షణ కోసం దీక్షబూని నిలుస్తాడు. ఆ స్ఫూర్తితో స్వాతంత్ర్య సమరం కొనసాగుతుంది. కావ్యం ముగుస్తుంది.

ఈ యితివృత్తం చారిత్రం గనుక దానికి ఆధారం ఎక్కడ? అని పరిశోధక మిత్రులడుగుతారని కవి గారు తన కావ్య పీఠికలో ఈ చారిత్రకాంశాలను ఎక్కడి నుండి గ్రహించినదీ - కావ్య రచనకు ప్రేరణ ఏమిటి? అనే అంశాల్ని వివరించారు.

అవి.....

1. సర్ థామస్ హే డైరీ
2. 06-09-1857 టైమ్స్ పత్రిక
3. 10-10-1857 నాటి 'హరకారా'

అయితే ఈ అంశాల్ని గ్రహించి కావ్యంగా వ్రాయటానికి దేశభక్తి ప్రబోదం లక్ష్యం కాగా ప్రేరణ మాత్రం 'సుజాత' పత్రికలో ఫిబ్రవరి 1927న ప్రచురింపబడిన 'కళంక'మనే కథ ప్రేరణగా నిల్చిందని కవిగారు స్వయంగా పేర్కొన్నారు.

కవి అసలు ఏ ఆధారమూ లేకుండా కల్పిత కథాంశాలతోను (ఈ కవిగారు రచించిన చంద్రశాల - త్రిభాషా పద్యకావ్యం) కావ్య రచన చేయగలడు. కాని ముందు పేర్కొన్నట్లు తాను చేయదలచిన 'దేశభక్తి ప్రబోధము' కేవల ప్రబోధంగా కాక ఒక చారిత్రక నేపథ్యం కలిగి ఉంటే - శ్రోతల / పాఠకుల హృదయాలపై మరింత ప్రభావవంతమయిన ముద్ర ఏర్పడుతుందని కవిగారు భావించి ఉంటారు. కనుకనే చారిత్రక నేపథ్యంలో ఈ పద్య కావ్య రచన చేపట్టారు.

నిజానికి చరిత్ర, కావ్యం రెండూ భిన్న ధృవాలు. ఒకటి వాస్తవాలపై నిల్చిన సౌధమయితే రెండవది సుందర కాల్పనిక జగత్తులో రాస పోషణ ధ్యేయంగా నడిచేది. ఆ రెండింటిని సవరించి, చారిత్రక సత్యాలకు వక్రీకరణ లేకుండా, రసోచితమైన పాత్ర చిత్రణతో కావ్య రచన కొనసాగించగల్గటం ఒక తపస్సు. అందులో రత్నకవి గారు సఫలీకృతులయ్యారు. గనుక 'మైనాదేవి' నేటికీ పాఠక హృదయాలలో అమృత రసమయ గంగా ఝరియై నిలిచింది.

ఈలాంటి కావ్యాలకు రెండు మూడు పుటలలో ముందుమాట రాసి చేతులు దులుపుకుంటే సరిపోదు. వాటిపై సమగ్ర పరిశోధన జరగాలి. విశ్వవిద్యాలయాలలో 'మైనాదేవి' కావ్య పరిశీలన ఎం.ఫిల్. పట్టాకు సరిపోతుంది. అంత నిడివిలో అయితే - అసలు కవి పేర్కొన్న చారిత్రక ఆధారాలేమిటి? ఆ 'కళంక'మనే కథలో ఏ అంశం కవికి ప్రేరణ నిచ్చింది? నాటి సాంఘిక రాజకీయ పరిస్థితులు కవికెలా ప్రేరణ నిచ్చాయి? కవి గారి యితర కావ్యాలలో ఈ 'మైనాదేవి' కావ్యానికి ఉన్న విశిష్టత ఏమిటి? తెలుగు సాహిత్యంలో వచ్చిన చారిత్రిక తత్త్వ కావ్యాలలో 'మైనాదేవి' స్థానం ఏమిటి? మొదలయిన అంశాల్ని కూలంకుషంగా చర్చింఏ అవకాశం ఉంటుంది.

సరే! ఆ రకమయిన విస్తృత పరిశీలన జరుగుతుందని ఆశిస్తూ - ప్రస్తుతం కవి లక్షించిన చారిత్రక తత్త్వ కావ్య నిర్మాణం ఎలా సాగిందో స్థాలీపులాక న్యాయంగా పరిశీలిద్దాం.

చారిత్రక తత్త్వ కావ్య తత్త్వాన్ని గూర్చి ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారు చెప్పిన రెండు వాక్యాలిక్కడ చెప్పుకోవడం అత్యవసరం -

"చారిత్రక తత్త్వ కావ్యం విశిష్టమైనది. ఇందులోని వస్తువు కథకోసం గానీ, రసం కోసం గానీ చెప్పబడదు. చారిత్రక సన్నివేశం వెనుక రచయిత దర్శించిన తాత్త్విక సిద్ధాంతం కావ్యార్థాలను గమ్యమానంగా నిలుస్తుంది. ఈ ప్రక్రియలో కవి కథనెలా చిత్రించాడన్నది ప్రధానం కాదు; కవి కథనెలా ఒక తత్త్వానికి వ్యాఖ్యగా నిబంధించాడన్నదే ప్రధానం." (సాహిత్యంలో చర్చనీయాంశాలు - పుట - 507).

కొందరీకావ్యంలో నాయక, ప్రతినాయకులు లేరంటారు; కానీ నాకిది సమ్మతం కాదు. నాయక పాత్రలో పురుషుడే ఉండాలన్న సిద్ధాంతమేమీ లేదు. నయతి వృత&ం ప్రాప్తోతిచ ఫలమితి నాయకః - అని అలంకార శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. స్వయంగా కవి గారే ఈ కావ్యానికి 'మైనాదేవి' అని నామకరణం చేసి ఆ పాత్ర ప్రాముఖ్యాన్ని నిరూపించారు.

అయితే ఈ కావ్యంలో మైనాదేవి మరణించింది కదా! ఆమె నాయక పాత్ర ఎలా కాగలుగుతుందని కొందరు ప్రశ్నించవచ్చు. వారికి నా సమాధానమిది -

ఇది మామూలు పద్యకావ్యం కాదు. చారిత్రక తత్త్వకావ్యమని ముందే విన్నవించాను. ఇందులో దేశభక్తి ప్రబోధం ప్రధాన లక్ష్యం. అందుకు ఆశ్రయంగా నిలిచేది మైనాదేవి. ఇక ప్రతినాయక పాత్ర పోషించేది ఆంగ్లేయులు. వారి ప్రతినిధులయిన కానింగ్, మంత్రివర్గం - బౌట్రాము. 'నాయక' స్థానంలో నిలిచిన మైనాకు సహాకులే తాంతియాతోపే, చివరకు పశ్చాత్తప్త హృదయుడయిన రామభూపాలుడు.

సర్వకాల సర్వావస్థలలో సుఖమే లభించదు. లక్ష్యసాధనకు అసువులను కూడ తృణప్రాయంగా వదలవసి ఉంటుంది. మైనా ఆ పని చేయగలిగింది కనుకనే

"ఇచట ప్రతిరేణువును ప్రాణమిచ్చి నన్ను
పెంచి పెద్దగ జేసిన వీరమాత
కృప వహించవొ ఆత్మ వెల్గించుకొనవొ
నా యెడలు కాల్చి నిలుపుమన్నా! గృహమ్ము" 36

ఆమె లక్ష్యమైన దేశభక్తి ప్రబోధం సఫలమయింది. ఆమె తను త్యాగానంతరం తాంతియా తోపే రోదనలో కవి సూచించినదిదే - రామ భూపాలుని వంటి ఎందరో దేశద్రోహులు పశ్చాత్తప్తులయి ఉంటారు. తాంతియా తోపే దేశ స్వాతంత్ర్య సాధనలో తాను మరణించినా తనవంటి వారు వందలు వేలుగా పుట్టుకు వస్తారని చెప్పిన దానిలో పరమార్థ మిదే -

"దేవీ! నీ చితిభూతిలో మొలిచి మా । తృ స్వేచ్ఛ సాధింప నె
న్నే వీరాత్మలు తొమ్మిలించుటకు నే । డే లేచి వచ్చు ర్ దివ
మ్మే వాంఛించి తదీయ కోపలయవ । హ్నిజ్వాల లిచ్చోటనే
ఆవిర్భూతము నొందగావలె రణ । వ్యగ్ర క్షుధా రంభముల్. 59

త్యాగాలు లేకుండా స్వాతంత్ర్యం సిద్ధించదనీ, ఈ మహా యజ్ఞంలో తానే మొదటి సమిధననీ మైనా ఆత్మార్పణ ప్రబోధ పతాకమై నిల్చింది. ఆ సుందర సుకుమార యువతీలలామ మాతృదేశ భక్తికి ప్రతీకగా నిల్చి దేశవాసుల గుండెలలో మాతృదేశ భక్తిని ప్రోది చేసింది గనుక ఆయమ కార్యసిద్ధి నొందినట్లే. కనుక కావ్యం నాయికా ప్రధానమైనది.

కవి ఆశించిన దేశభక్తి ప్రబోధము లెస్సగా జరిగినది. రామభూపాలుని పశ్చాత్తాపమే అందుకు నిలువెత్తు నిదర్శనం. మైనా శరీరం ఏమైనా - ఆమె ఆత్మ చావలేదు; అది నిత్య జాగృతమయి తన జాతినంతటినీ జాగరితం చేసింది.

కావ్యం ఖండకావ్యమయినా దేశభక్తి ప్రధానంగా సాగిన ఈ కావ్యంలో మైనా శరీర త్యాగం సమయంలో, తాంతియా దుఃఖంలో కరుణరసం బాగా పోషించబడింది; అటు తాంతియా భస్మమయిన చోట నిల్చి పల్కిన పలుకులు వీర రసోద్దీపకములయి ప్రతి భారతీయుని తనువు దేశభక్తిలో పులకించునట్లు చేసినవి. కనుక కవి గారి రసపోషణ సరసమై మైనా ఆత్మ..... సార్థకమయి దేశభక్తి ప్రబోధకంగా కావ్యం రూపుదిద్దుకున్నది.

'మైనాదేవి'ని భారతీయ స్వాతంత్రేచ్ఛకు ప్రతీకగా నిల్చి కవి చేసిన రచన అనిర్వచనీయం. ఈనాటికీ స్ఫూర్తి దాయకంగా నిలిచే ఈ కావ్యం, ప్రతి భారతీయుడు తప్పక పఠించి తీరాలి.

ముగింపు :

ఇందులో కవి ఒక చారిత్రక నేపథ్యాన్ని స్వీకరించి, వాస్తవాలను వక్రీకరించకుండా, కావ్యకళా కౌశలంతో నాయిక జీవితాన్ని ఒక విషాదాంతంగా తీర్చిదిద్దినా, ప్రజలలో స్వాతంత్ర్యచ్ఛేను ఉద్దీపింపజేసి, తన జీవిత త్యాగానికి సార్థకతను చేకూర్చుకున్న వైనం అత్యంత రమణీయమంగా తీర్చిదిద్దారు. ఈ కథను దేశభక్తులకు ఉద్దీపకంగా, దేశద్రోహులకు కనువిప్పుగా, పరాయి పాలకులకు ఒక బలమైన హెచ్చరికగా తీర్చిదిద్దిన కవిగారి కావ్యకళాశిల్పం చారిత్రక తత్త్వ కావ్య పరమ ప్రయోజనాన్ని చక్కగా నెరవేర్చింది.



BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దర్శకుడి పరిణామక్రమం – ఒక పరిశీలన

- ***Siva Prasad Thumu,*** Associate Professor, Dept. of Dramatics, University of Rajasthan, Rajasthan.

సంక్షిప్త పరిచయం :

రచయిత ఎవరైనా దర్శకుడిని బట్టి నాటకాన్ని చూడ టానికి ఈనాటి ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు. నాటక రచయిత అత్యంత ముఖ్యమైన వ్యక్తి అయినా, నాటకాన్ని ప్రదర్శనగా మలచటంల దర్శకుడే అతిముఖ్యమైన పాత్ర వహిస్తాడు. రచయిత వ్రాసిన నాటకాన్ని అందులోని కథాంశాల్ని సమర్ధవంతంగా నటుల చేత మరియు ఇతర సాంకేతిక విలువల ఆధారంగా ప్రభావవంతంగా ప్రేక్షకులకు చేర్చినప్పుడే ఆ నాటకం విజయవంతమవు తుంది. ఇరవయ్యో శతాబ్దంలో నాటకం దర్శకుడిని అగ్రభాగాన ఉంచింది. ఇంతటి ప్రాముఖ్యతను సంతరించుకున్న దర్శకుడి పాత్ర, గ్రీకు కాలం నుండి నేటి వరకు వివిధ పరిణామాలకు లోనై ఈనాటి దశకు చేరుకోవడానికి కొన్ని సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ పరిస్థితులు ప్రభావితం చేసాయి. నాటకంలో దర్శకుడి యొక్క పనితీరును విశ్లేషిస్తూనే, వివిధ కాలాల నుండి దర్శకుడి యొక్క పరిణామక్రమాన్ని ఒక పరిశీలనా దృక్పథంతో గమనించడం ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఆధునిక నాటకం, దర్శకుడు కేంద్రబిందువుగా రూపాంతరం చెందింది. ఆధునిక దర్శకుని యొక్క పని విధివిధానాలు, నాటకంలోని మిగతా కళాకారులకంటే చాలా భిన్నమైనది. ఒక రచయిత వ్రాసిన నాటకాన్ని ఎంపిక చేసుకున్న తరువాత నటుల మరియు ఇతర కళాకారుల యొక్క సృజనాత్మకతనూ వారి విధివిధానాల్ని దిశా నిర్దేశం చేసే వ్యక్తి దర్శకుడు. కళాకారుల నైపుణ్యాన్ని సమర్ధవంతంగా వినియోగించుకొని నాటకంలో, దర్శకుడి కోణాన్ని ఆవిష్కరించాలి. నాటకంలోని అన్ని విభాగాల (నటన, సెట్ డిజైన్, వస్త్రాలంకరణ, మేకప్, రంగా లంకరణ, సంగీతం మరియు నృత్యం) మధ్య సమన్వ యాన్ని మరియు ఏకత్వాన్ని సాధించడం దర్శకుడి పనులలో ముఖ్యమైనది. దీనిలో భాగంగా దర్శకుడు నాటకాన్ని అన్ని కోణాలలో విశ్లేషించి నటుల సహకారంతో పాత్రల తీరుతెన్నులు మరియు వారి వ్యవహారశైలిని నిర్దేశిస్తాడు. నాటక శైలిని దర్శకుడు నిర్దేశించడంతోపాటు, ఇతర సాంకేతిక విభాగాల విన్యాసకర్తలతో (Designers) చర్చించి అవసరమైన మార్పులు, చేర్పులు సూచిస్తాడు. రంగస్థలంపై నటుల కూర్పును మరియు వారి గత విధానా లను, పాత్రల మధ్యగల సంబంధాలకు అనుగుణంగా దర్శకుడు కూర్పు చేస్తాడు. వీటన్నింటిని ప్రేక్షకుడి కోనంలోంచి ఆలోచించి అర్థవంతంగా నాటకాన్ని రూప కల్పన చేయడంలో ఆధునిక దర్శకుడిది కీలకపాత్ర. సుమారు రెండు వేల సంవత్సరాలకు క్రితమే స్పష్టత ఏర్పడింది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఆధునిక దర్శకుని యొక్క పరిణామక్రమాన్ని గమనించటం అవసరం. ఈ పరిణామ క్రమం వివిధ దేశాలలో వివిధ కాలాలలో ఎటువంటి మార్పులకు లోనయిందో ఈ వ్యాసం ద్వారా గమనించవచ్చు.

పురాతన గ్రీకు కాలం :

పాశ్చాత్య నాటకం మూడు భిన్నమైన కాలాలలో వివిధ పరిణామాలకు లోనయింది. పురాతన గ్రీకు కాలంలో నాటకం ఆవిర్భవించి, వికసించింది. గ్రీకు నాటకాలు, వారి ఆరాధ్య దేవత "డయానసిస్" కోసం నిర్వహించే ఉత్సవాలలో భాగంగా ప్రదర్శించేవారు. సుమారు యాభై మంది గల గాయకుల మరియు నర్తకుల సమూహాన్ని "కోరస్"గా పిలుస్తారు. ఈ కోరస్ సమూహమే గ్రీకు నాటకానికి అతి ముఖ్యమైన అంగం. కోరస్ సమూహం ముఖతొడుగులు (Masks) మరియు పాదరక్షలు (Kothurni) ధరించి బృంద, నృత్య గానాలతో లయ బద్ధంగా కదులుతూ, అవసరమైన చోట పాత్రధారులతో

సంభాషిస్తూ నాటక ప్రదర్శన చేసేవారు. కోరస్, సగటు ప్రేక్షకుడిగా ప్రాతినిధ్యం వహిస్తూ నాటకంలో వివిధ పాత్రల్ని పోషిస్తూ, కథా గమనాన్ని ముందుకు నడిచే బాధ్యతను వహించేవారు. ఈ సమూహానికి నాయకుడైన "కోర్టియన్" నృత్యాలకు కూర్పు చేసేవాడు. దాదాపు పదిహేను వేల నుండి ఇరవై వేల మంది ప్రేక్షకులు ఈ ప్రదర్శనలను చూసేవారు. ఇంతమంది ప్రేక్షకులకోసం ప్రదర్శించటానికి మరియు అన్ని వైపులా ఉన్న ప్రేక్షకులకు, ప్రదర్శన కనిపించే విధంగా తగినన్ని జాగ్రత్తలు తీసుకొనే ఉంటారని స్పష్టమవుతుంది. ప్రేక్షకుడి కోణంలోంచి ప్రదర్శనను తీర్చిదిద్దడమనేది దర్శకత్వ లక్షణంగా మనం గమనించవచ్చు. కోరస్ సమూహం ఉపయోగించే ముఖ తొడుగులు, ధ్వనిని ఎక్కువ దూరం వరకు ప్రసారం చేయగలిగే సాధనాలుగా కూడా ఉపయోగపడ్డాయి. విభిన్న పాత్రలకు, విభిన్న ముఖ తొడుగులు ఉపయోగించడం బట్టి, నటుని హావభావాలకంటే శ్రవ్యపరమైన గీతం మరియు గానంపై ఎక్కువ శ్రద్ధ వహించారని తెలుస్తుంది. దీనివల్ల ప్రేక్షకుడు, ప్రేక్షాగృహంలో ఎక్కడ ఉన్నా కథా విశేషాన్ని కోల్పోకుండా, ప్రదర్శనని ఆస్వాదించే సౌలభ్యం దొరికింది. కవి (రచయిత) వ్రాసిన నాటకాన్ని యథాతథంగా ఆకర్షణీయమైన నృత్య, గీత, వస్త్రాలంకరణలతో చేరవేయడమే ప్రధానమైన ఉద్దేశ్యంగా గ్రీకు నాటకాలు కొనసాగాయి. ఆధునిక దర్శకుడు, దృవ్య, శ్రవ్య మాధ్యమాల మధ్యన ఒక సమన్వయం కుదిరేలా నాటకాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తాడు. గ్రీకు నాటకాలు దృశ్యం కంటే శ్రవ్య మాధ్యమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని తెలుస్తుంది. గ్రీకు కాలంలోని ప్రదర్శనా పద్ధతులపై మరియు ప్రయోగాలపై తగినంత సమాచారం లభ్యత లేకపోవడం వల్ల గ్రీకు నాటకాల ప్రదర్శనా ప్రక్రియలో సృజనాత్మక వ్యక్తుల క్రియాశీలక పాత్ర గురించి చెప్పటం కష్టం. కోర్టియన్, మరియు కోరస్ సమూహం ప్రదర్శనలో క్రియాశీలకంగా ఉంటూ, ప్రదర్శనపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటూ, దర్శకత్వ బాధ్యతలలో కొన్నింటిని వీరు నిర్వహించారని తెలుస్తుంది. అందువల్ల వీరినే గ్రీకు నాటక దర్శకులుగా మనం భావించవచ్చు.

గ్రీకు నాటకాలనే రోమన్‌లు అనుసరించినప్పటికీ తమ సాంస్కృతిక సాంఘిక పరిస్థితులకనుగుణంగా గ్రీకు నాటకాలను రోమన్‌లు మలుచుకున్నారు. రోమన్‌లు ఎక్కువగా వివిధ రాజ్యాలతో యుద్ధంలో పాల్గొనడం వల్ల, యుద్ధ కళా ప్రదర్శనలైన గుఱ్ఱం పందాలు, బానిసల మధ్య జరిగే యుద్ధ పోటీలు (Gladiatorial Combats) ఎక్కువ ప్రాచుర్యాన్ని, ఆదరణని పొందాయి. ధార్మిక ఉత్సవాలలో ప్రదర్శించే గ్రీకు నాటకాలలా కాకుండా బహుళ జనాదరణ పొందిన సాంస్కృతిక కళలుగా రోమన్ ప్రదర్శనలు గుర్తింపును పొందాయి. రోమన్ కాలంలో వీధి నాటక ప్రదర్శనలు ఆరు బయలు ప్రదేశాలలో, వీధి కూడలిలో విరివిగా జరిగేవి. వీటి ప్రభావం వల్ల లిఖిత రచనలకంటే ఆశు ప్రదర్శనలకు ప్రాముఖ్యత ఏర్పడింది. వీటిలో 'కమేడియా డెల్ అర్టే" లాంటి హాస్య ప్రదర్శనలు మరియు "పాంటమైమ్" వంటి మూఖాభినయ ప్రదర్శనలు ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందాయి. నటుడే ప్రధానంగా ఉన్న ఇటువంటి ప్రదర్శనలు వేరు వేరు ప్రాంతాల్లో సంచారం చేస్తూ ప్రదర్శనలిస్తుండడం వల్ల, ప్రద్మనా సమయంలో క్రియాశీలకంగా ఉండని దర్శకుడి లాంటి వ్యక్తి అవసరం లేకపోయిండొచ్చు. అందువల్ల ఆ నాటక సమూహంలో ప్రతిభావంతుడైన నటుడే ప్రదర్శనా నిర్వహణ బాధ్యతలతోపాటు, సృజనాత్మక బాధ్యతల్ని పోషించుండవచ్చు. ఈ కాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుడు "రోషియస్ గాలస్ క్వింటస్" (క్రీ॥శ॥ 126-62) ఇందుకు ఉదాహరణ. అందువల్ల రోమన్ నాటకాలలో నటుడే ప్రదర్శనా రూపకల్పన బాధ్యతల్ని నిర్వహించాడని భావించవచ్చు.

మధ్యయుగ కాలం :

దాదాపు ఆరు వందల సంవత్సరముల మధ్యయుగ కాలంలో నాటకం అనేక ఒడిదుడుకులకు లోనయింది. ఈ కాలంలో నాటకంపై విపరీతమైన నిషేధాజ్ఞల కారణంగా నాటక వికాసం ముందుకు సాగలేదు. నాటకం

క్రైస్తవ మత ప్రచారానికి ఒక సాధనంగా మాత్రం ఉప యోగపడింది. క్రైస్తవ మత ధర్మ ప్రవక్తలకు గల విశేషమైన నిర్ణయాధికారాల వల్ల నాటక ప్రదర్శనలు విరివిగా జరగలేదు. ఈ కాలంలో రచించిన రచనలను మూడు ముఖ్య వర్గాలుగా విభజించారు. అవి మిస్టరీ నాటకాలు, మిరాకల్ నాటకాలు మరియు మోరల్ నాటకాలు. ఇవన్నీ బైబిల్ మత గ్రంథ ఆధారంగా మరియు క్రైస్తవ మత విశ్వాసా కేంద్ర బిందువుగా రచింపబడినవి. ఈ నాటకాలను చర్చి పరిసర ప్రాంతా ల్లోనూ మరియు క్రీస్తు ఆరాధనా ఉత్సవాలలో ప్రదర్శించటం వల్ల వీటిని "ఆరాధనా ప్రదర్శనలుగా" (Liturgical Performance) పిలువబడ్డాయి. ఎప్పుడైతే ఈ ప్రదర్శనలను చర్చి వెలుపల ప్రదర్శించటం మొదలు పెట్టారో అప్పటి నుండి ఈ ప్రదర్శనలను పర్యవేక్షించ డానికి, సమన్వయ పరచడానికి ఒక ప్రత్యేక వ్యక్తి అవసరం ఏర్పడింది. ఈ ప్రదర్శనలో నాటకంలోని వేరు వేరు సన్నివేశాలను, నిశ్చలమైన భంగిమల్లో నటులను కూర్పు చేసి నగర వీధుల గుండా, గుఱ్ఱపు బళ్ళమీద, మరే ఇతర వాహనాల మీద ఒక ఊరేగింపుగా తీసుకొని వెళ్ళడం జరిగేది. నటులను అర్ధవంతంగా నిశ్చలస్థితిలో వివిధ సన్నివేశాల్ని ప్రతిబింబించే విధంగా కూర్పు చేయడంలో మరియు ప్రదర్శనలను వేరు వేరు ప్రదేశాలలో సమ న్వయం చేయటానికి ఒక ప్రత్యేక వ్యక్తి అవసరం ఏర్ప డింది. తరువాత కాలంలో ఆధునిక దర్శకుడిగా రూపాం తరం చెందడానికి ఆరంభం ఇక్కడినుండే మొదలైనదని భావించవచ్చు.

రచయిత - పర్యవేక్షకులు :

పునఃర్జీవన కాలంలో జరిగిన విప్లవాత్మకమైన సాంకేతిక ఆవిష్కరణల వల్ల రచయిత ప్రాధాన్యతగా ఉన్న నాట కానికి దృశ్య విన్యాస మెళకులు జోడించడంతో నాటకం కొత్తరూపును సంతరించుకొంది. రచయితలే నాటక రూపకల్పనలో ముఖ్య బాధ్యత వహిస్తూ నాటకాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దటంకోసం దృశ్య విన్యాసకర్తల సేవల్ని సమర్ధవంతంగా వినియోగించుకునే వారు. 1569 సంవత్సరంలో జార్జియో వసారి మొదటిసారి "Perspective scenery"ని వివిధ సన్నివేశాలకను గుణంగా క్షణంలో మార్చుకునే విధంగా తయారుచేశాడు. ఇతని సమకాలీకుడైన ఫిలిప్పో బ్రూనెలిచ్చి, నటులు ఎత్తు నుండి క్రిందకు దిగే విధంగా వివిధ యంత్ర పరికరాలను అభివృద్ధి చేశాడు. ఇటు వంటి సాంకేతిక ఆవిష్కరణలను దృష్టిలో ఉంచుకునే బెన్‌జాన్సన్ వంటి రచయితలు నాటక రచనలు చేసి ఉండవచ్చు. "కమేడియా దెట్ అర్టే" వంటి ఆశు ప్రదర్శనా పద్ధతిలో ఒక్కొక్కసారి నాటక విషయం, పాలకుల ఆమోదం యోగ్యం కాని విషయా లపై మళ్ళీ అవకాశం ఉంది. అందువల్లే పునఃర్జీవకాలంలో ఒక పర్యవేక్షకుడి అవసరం ఏర్పడి ఉండవచ్చు. లిఖిత పూర్వక నాటక ప్రదర్శనలో నాటకేతర విషయాలపై దృష్టి మళ్ళే అవకాశం లేకపోవడం వల్ల రచయిత ప్రాధాన్యం పెరిగింది. అంతేగాకుండ ఉన్నతాధికారులు ఈ ప్రద ర్శనలను వీక్షించేవారు. అందువల్ల రచయిత, నాటక రూపకల్పనలో ముఖ్య బాధ్యతను నిర్వహించడం వల్ల వీరిని రచయిత - పర్యవేక్షకులుగా (Play wright - Managers) పరిగణింపబడ్డారు. ఇందుకు ఉదాహరణలు షేక్‌స్పియర్ రచించిన 'హామ్లెట్' మరియు 'ఏ మిడ్ సమ్మర్ నైట్ డ్రీమ్స్' నాటకాలు. ఈ రెండు నాటకాలలో నాటక మండలి రిహార్సల్స్ సన్నివేశాలను బట్టి రచయితే నాటకాన్ని రూపకల్పన చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తాడని అర్ధమవుతుంది. షేక్ స్పియర్ తరువాత చెప్పుకోదగ్గ రచయితలలో విలియమ్ డేమంట్ మరియు మోలియర్ ముఖ్యులు. వీరు తమ తమ నాటకాల్లో నటిస్తూనే, నాటక రచన కూడా కొనసాగించారు. వీరిద్దరూ 'రచయితా - పర్యవేక్షణ' పద్ధతికి మంచి ఉదాహరణ.

నటుల - సమన్వయకర్తలు :

పద్దెనిమిదొవ మరియు పంతొమ్మిదవ శతాబ్దంలో నటులే నాటక రూపకల్పనలో బాధ్యత తీసుకునేవారు. అందువల్ల వీరిని నటుల సమన్వయకర్తలుగా (Actor Managers) పిలిచేవారు. ఈ కాలంలో ప్రఖ్యాత పొందిన నటులు, సీనియర్ నటులు నాటాకాల్ని రూపొందించే

వారు. ముఖ్యమైన పాత్రల్ని ప్రఖ్యాత నటులు పోషిస్తూనే మిగతా నటీ నటుల హావభావాల్ని నటించి చూపించే వారు. ఈ విధానం వల్ల మిగతా పాత్రలు ప్రాధాన్యం కోల్పోవడం జరిగింది. ఈ నటులు ఎక్కువగా రగస్థల మధ్యభాగాన్ని ఎక్కువగా ఉపయోగించేవారు. ప్రఖ్యాత నటుడు హాన్రీ ఇర్వింగ్‌ను "నటుల - సమన్వయ॥ పద్ధతిని మంచి ఉదాహరణగా చెబుతారు.

ఆధునిక దర్శకుడి ఆవిర్భావం :

ఇంగ్లాండు మరియు యూరప్‌లో "నటుల - సమన్వయ" పద్ధతీ ప్రాచుర్యంలో ఉన్న కాలంలో జన్మన్‌లో విభిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. జర్మన్ భౌగోళికంగా చిన్న చిన్న రాజ్యాలుగా (Duke doms) విభజింపబడి ఉంది. ఫ్రెంచ్ విప్లవంలో నాటకాన్ని సాధనంగా ఉప యోగించుకున్న తీరును గమనించిన జర్మన్ పాలకలు నాటక ప్రదర్శనలను పర్యవేక్షించడానికి ఒక అధికారిని (Intendant) నియమించేవారు. ప్రసిద్ధ నాటక రచయిత (Wdfgang von Goethe) గోతేనె 1791లో Weimer courtకు, మొట్టమొదటి అధికారిగా నియమించారు. 1815 తరువాత జర్మన్‌లోని అన్ని 'court theatre'లో ఇంటెన్‌డెంట్‌గా పిలవబడే అధికారుల్ని నియమించారు. ఈ తరహా పద్ధతిలో చెప్పుకోదగ్గ ముఖ్య వ్యక్తి జార్జి - 11 (Duke of sax Meiningen). జార్జ్ - 11 స్వయంగా ఇంటెండెంట్‌గా తన రాజ్యంలోని కోర్టు థియేటర్‌కి అధికారిగా పనిచేయబడం వల్ల కొత్త తరహా నాటకాలకు ఈయన ప్రాముఖ్యతనిచ్చాడు. జార్జ్ - 11ను అధికంగా మొట్టమొదటి ఆధునిక దర్శకుడిగా భావిస్తాయి. జార్జ్ - 11, తన నాటక ప్రదర్శన కోసం లోతైన విషయాధ్యయనం చేయడంతో పాటు, అతి చిన్న విషయాలపై కూడా అధిక శ్రద్ధ తీసుకునేవారు. అప్పటికే ప్రాచుర్యంలో ఉన్న "Star System"ని నిరాకరించి, చిన్న, పెద్ద నటుల మధ్య తార తమ్మం లేకుండా అందరూ అన్ని రకాల (చిన్న, పెద్ద) పాత్రల్ని ఆయా నాటకాల్లో పోషించేవారు. చిన్న పాత్ర ధారుడి యొక్క నటనపై కూడా, లోతైన వివరాలతో, పాత్ర పోషణపై పనిచేసేవారు. పాత్ర యొక్క స్వభావాన్ని, వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించే ప్రయత్నం జరిగేది. జార్జ్ - 11 తన నాటకాలలో ఘటనా స్థలాలను సూచనప్రాయంగా తెలిపే "Painted curtains"ని నిరాకరించి, "Three diminsional sels"ను వినియోగించేవాడు. ఈ ప్రయోగం వల్ల సంఘటనా స్థలం యొక్క లోతైన వివరాలు ప్రేక్ష కుడికి తెలియడంలోపాటు, నటుడు ఘటనాస్థలంలోని వివిధ వస్తువులును (కుర్చీ, బల్ల... మొ॥) అభినయానికి అనుగుణంగా ఉపయోగించుకునే అవకాశం ఏర్పడింది. రంగస్థలాన్ని సమతలంగా, సమముగా ఉంచకుండా, అసమమైన వివిధ స్థాయిల్ని (ఎత్తులను) ఉపయోగిం చాడు. దీనివల్ల రంగస్థలంపై ఒక లోతుని (depth) సృష్టించడంతోపాటు, ఎక్కువ పాత్రలున్న సన్నివేశాలను అందంగా, అర్థవంతంగా కూర్పుచేయడానికీ, అన్ని పాత్ర లపై సమానమైన ప్రాధాన్యత కలుగజేయడానికి ఉప యోగపడ్డాయి. నాటకంలోని అన్ని విభాగాల మధ్య ఏకత్వాన్ని, సారూప్యతను సాధించడానికి ఆయా పాత్రల సాంఘిక, భౌతిక, కాలామానాల కనుగుణంగా దృశ్య కల్పన చేసేవారు. నాటకంలోని వివిధ సాంకేతిక అంశాల మధ్య సమన్వయం కోసం సెట్, కాస్ట్యూమ్స్‌తో ఎక్కువ రోజులు నటులు సాధన చేసేవారు. పందొమ్మిదవ చివరి దశకంలో వివిధ దేశాలలో ప్రదర్శనలివ్వడం వల్ల జార్జి - 11, డ్యూక్ ఆఫ్ ఫాక్స్ మెయిన్‌డన్ ఫ్రాన్స్‌లో ఆండ్రే ఆంటోయిన్ మరియు రష్యాలో స్టానిస్‌లావిస్కినీలను ప్రభావితం చేశాడు. ఎడ్వర్డ్ గార్డెన్ క్రెయిగ్, బెలాస్కో, పిస్కేటర్, బ్రెహ్ట్ లాంటి దర్శకులు చేసిన వినూత్న ప్రయోగాల వల్ల నాటకానికి దర్శకుడు కేంద్రబిందువుగా మారాడు.

ముగింపు :

దర్శకుడి యొక్క పరిణామక్రమం వివిధ దేశ, కాలాల్లో సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, ధార్మిక ప్రభావాలకు లోనై ప్రస్తుత దశకు చేరుకుంది. ప్రస్తుత దశకు 'అవసరత' కూడా ఒక ప్రధాన కారణం. ఈ అవసరం కొన్నిసార్లు రాజకీయ కోణంలోంచి కొన్నిసార్లు ధార్మిక కోణంలోంచి వచ్చింది. సమకాలీన నాటకరంగంలో, దర్శకుడి యొక్క ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ, దర్శకుడి

అవనరత లేని నాటక ప్రయోగాలు జరిగాయి, జరుగుతున్నాయి. ఐతే ఇటువంటి ప్రదర్శనలు ఇంకా ఆవిర్భవ దశలో ఉండటం వల్లో, ప్రయోగ పద్ధతిపై నిశ్చితమైన అవగాహన లేక తగినంత ప్రాచుర్యాన్ని పొందలేదు. అందువల్ల దర్శకుడు, తన ప్రాధాన్యతను కోల్పోలేదు.

ఆధార గ్రంథాలు :

1. Wickham, Glynne, A history of the theatre, London : Phaidon Press Limited, 2007.
2. Cheney, Sheldon, The Thetre : Three thousand years of drama, Acting, Stage craft : Read Books, 2011.
3. Innes, christophers shertsora, Maria, Theatre Directing : Cambridge University Press, 2013.
4. Mitchell, Kalie, The Directur's craft : Routledge, 2009.
5. Dietrick, John E, Play Direction, Prentice Hall, 1964.

❁ ❁ ❁

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ ప్రత్యేక కళారూపం 'బుఱ్ఱకథ'

– డా॥. వెంకటరమిరెడ్డి, పి.డి.ఎఫ్. స్కాలర్, తెలుగు విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

జానపదుల జీవితాలతో పెనవేసుకొని వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకొని వారి సమస్త జీవనాన్ని ప్రస్ఫుటింపజేసేవి జానపద కళలు. జాతి నిర్మాణంలో జానపద కళల పాత్ర గర్వించదగింది. నాగరికత ప్రారంభం నుంచి నేటి వరకు మానవ పునర్వికాసంలో జానపద కళలు అడుగడుగున తట్టిలేపుతు సన్మార్గ పయనానికి మార్గం చూపినాయి. అలాంటి జానపద కళారూపాలు తెలంగాణలో ఎన్నో ఉన్నాయి. వాటిలో విశేష ఆకర్షణ శక్తి కలిగి నేటి తెలంగాణ ఉద్యమాన్ని వదిలిపెట్టనిది బుఱ్ఱకథ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజాచైతన్యానికి ఆయువుపట్టు అందించినవి బుఱ్ఱకథలు.

బుఱ్ఱకథకు వందేళ్ళపైబడి చారిత్రక నేపథ్యం ఉందని చెప్పవచ్చు. ఈ కథకు బుఱ్ఱల సహాయంతో చెప్పటం వల్ల బుఱ్ఱకథ అని పేరు వచ్చింది. ఈ కథను తంబుర, తందానపాట, శారదకాండ్ర పాట, గుమ్మెట్ల కథ, డింకీల కథ అని వివిధ పేర్లతో పిలుస్తారు. హరికథకు, బుఱ్ఱకథకు పునాది యక్షగానమే. యక్షగాన జానపద కళారూపతల్లి నుంచి పుట్టిన బిడ్డగా బుఱ్ఱకథను చెప్పుకోవచ్చును. రాగతాళ నృత్యాలతో బుఱ్ఱకథ సమస్త ప్రజలను ఆనందింపజేస్తుంది. ముగ్గురు వ్యక్తులు బుఱ్ఱకథను చెప్తారు. ప్రధాన కథకుడు తంబూర వాయిస్తూ కథను చెప్తాడు. తంబుర వాయిస్తూ కథను చెప్పడంవల్ల ఈ కథకు తంబురకథ అని పేరు వచ్చింది.

వీరగాథలు, త్యాగమూర్తుల కథలు బుఱ్ఱకథల ఇతివృత్తాలుగా బాగా పేరు గడించాయి. ఈ ప్రక్రియ ప్రచార సాధనంగా ఎక్కువగా ఉపయోగపడుతుంది. ప్రజా చైతన్యానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో బుఱ్ఱకథ పాత్ర విశిష్టమైంది. సామాజిక రుగ్మతలను పోగొట్టడం కోసం ప్రభుత్వం విరివిగా బుఱ్ఱకథుల ద్వారా ప్రయత్నిస్తోంది.

విషయం ఆధారంగా బుఱ్ఱకథలను చారిత్రకాలు, జానపదాలు, పౌరాణికాలు, దేవతాకథలు, రాజకీయాలు, ప్రబోధాత్మకాలు, వీరగాథ జన్యాలుగా విభజించవచ్చు. బుఱ్ఱకథ ప్రారంభంలో దేశభక్తికి సంబంధించినదైతే భారత మాత స్తుతి, పౌరాణిక కథ అయితే గణపతి ప్రార్థనగాని సామాన్యంగా ఉంటాయి. బుఱ్ఱకథ చెప్పడానికి ముగ్గురు స్త్రీలు గానీ, పురుషులు గానీ ఉండాలి. ప్రధాన కథకుడు కథను, వర్ణనలను, నీతి మాటలు, పాటలు, పద్యాలతో తాళానికి అనుగుణంగా చెబుతాడు. రెండవవాడి వంతు పాడటం, హాస్యం చెప్పించడం, రంగుల దుస్తులతో, విభూది రేఖలతో చేత డప్పుతో కథకునికి ఆటపాటలో తోడుండేవాడు. హాస్యాన్ని పంచుతు మధ్యమధ్యలో పిట్టకథలు చెప్తుంటాడు. మూడవవాడు హాస్యగానికి అతితెలివి అడ్డుకట్టవేస్తు అసలు కథరూపం మారకుండా చూస్తుంటాడు.

పూర్వ బుఱ్ఱకథ ప్రధాన కథకులుగా, వంతులుగా స్త్రీలు పనిచేసేవారు. కాని నేడు స్త్రీలు బుఱ్ఱకథను ఆలపించడం లేదు. వృత్తిగాయకులైన నారదకాండ్రు మాత్రం నేటికి వంతలుగా స్త్రీలు కనిపిస్తున్నారు. బుఱ్ఱకథను గానం చేసేటప్పుడు ఆయా సందర్భాలను బట్టి ఈ క్రింది రాగాలను ఆలపిస్తారు. అవి. 1. దేవ గాంధారి రాగం, 2. మోహనరాగం, 3. తోడిరాగం, 4. శ్రీరాగం, 5. ఫీలు రాగం, 6. శంకరాభరణం, 7. ఆనంద భైరవి కథాగానంలో, ప్రదర్శనలో వేర్వేరు ప్రాంతాల్లో వైవిధ్యం ఉన్న, భిన్న పరికరాలు వాడినా, తంబూర బుఱ్ఱలు, అందెలు, ఉచిత వేషధారణ ఇవే ముఖ్య వస్తువులు. తంబూరకు ముఖ్యంగా కొయ్య, తంతులు అనవసర వస్తువులు, బుఱ్ఱలు ఇత్తడితోగాని మట్టితోగాని చేస్తారు. శుభ్రపరచిన మేక చర్మంతో బుఱ్ఱలను మడుస్తారు. అందెలకు కంచు, రాతి లేక ఇనుప ముక్కలు వాడుతారు.

బుఱ్ఱకథ కథారంగంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారు. కథానంతరం కర్పూరం వెలిగించి మంగళం పాడుతారు. తెలంగాణలో సుద్దాల హనుమంతు బృందం సాయుధపోరాట కాలంలో విశేషంగా బుఱ్ఱకథలను ఆలపించేవారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ సుమారు రెండు దశకాలపాటు బుఱ్ఱకథను తెలుగునాట మొత్తం వినిపించాడు. నల్గొండ జిల్లా మఱ్ఱిగూడెంకు చెందిన బి.వి. రామ్మూర్తి 'చిత్రకళ తిలకం' బుఱ్ఱకథలో జానపద బాణీలను గూర్చి కథను పాడుతారు.

కథలో మధ్యమధ్యన పిట్టకథ, హాస్యకథ చెప్పడం వీరి ప్రత్యేకత.

సిబ్లిలేనింటికీ నా బిడ్డనిస్తే
దమ్మ దానియ్యలో!
సిబ్బిలే నెంకయ్య నాయల్లుడమ్మా
దమ్మ దానియ్యలో!
అప్పుడే తెలిస్తే గప్పన్నె తందూ
దమ్మ దానియ్యలో!

అని పిట్టకథను ఆధారంగా చేసి ప్రధాన కథకుడు గానం చేస్తుంటే, డింకీలు అంటే బుఱ్ఱలు ధింతక్క, ధింతక్క, ధింతక్కలలో రసికుల హృదయాలను ఆకర్షిస్తాయి. కథ మధ్యలో గొల్ల సుద్దులను జోడించడం సైతం వీరి ప్రత్యేకత. పూనకం వచ్చినట్లు వూగుతూ....

గొల్లోల్ల గోత్రాలు గొర్రెలకెరుకా
గొర్రెలకెరుకా
గొర్రెల గోత్రాలు
గొల్లోల్ల కెరుకా! గొల్లోల్ల కెరుకా!

వారివీరి గోత్రాలు రాత్రిపూట వొచ్చే తోడేలు మామ కెరుకో ఎరుకా అని వ్యంగ్య పూర్వక సందేశాలు ఇస్తారు.

'అది రాజకీయ సంబంధమైతే'

ఓటర్ల గోత్రాలు ఎమ్మెల్యే కెరుకా
ఎమ్మెల్యే గోత్రాలు ఓటర్ల కెరుకా!
వారివీరి గోత్రాలు ముఖ్యమంత్రి కెరుకో!
అని

అది 'విద్యార్థి సంబంధమైతే'
పిల్లల గోత్రాలు పంతుల్లకెరుకా
పంతుల్ల గోత్రాలు పిల్లలకెరుకా
వారివీరి గోత్రాలు... నాదర్‌సాపు కెరుకో!

అని నానావిధాలుగా సమయానుగుణంగా మలచుకొని సభను రంజింప చేయడం రాంమూర్తి ప్రత్యేకత.

జానపద వీరులు బుల్లోజు కొండయ్య, షాయ బుల్లాఖాన్, జుల్మెఖాసేంరజ్వీల బుఱ్ఱకథలను చెర్వీరాల లాగయ్య రాసి ప్రచారలో తెచ్చాడని ఆచార్య రుక్నుద్దీన్ అభిప్రాయం. బుల్లోజు కొండయ్య బుఱ్ఱకథలో కొండయ్య చార్మినార్ మినార్‌లకు తాళ్లుకట్టి ఆయాల తాగిన సాహసికుడని హైదరాబాద్‌లో ప్రచారంలో ఉంది. హైదరాబాద్‌కు చెందిన కిషన్ ప్రేమకథ, కులీకుతుబ్‌షా నిర్మాణ కౌతుహలం, మూసీనది హైదరాబాద్‌ను ముంచిన వైనం మొదలైన ఇతివృత్తాలు గల బుఱ్ఱకథలున్నట్లు సమాచారం ఉంది. వీటిని బెనర్జీ దళం ప్రదర్శించేవారు.

వంతలు :

ప్రధాన కథకుడు కథకు జీవం పోస్తూ పాడుతుంటాడు. వంతలు సవరింతలు చేస్తూ మెరుగులు దిద్దుతుంటారు. ప్రతి చరణానికి వంత పలుకుతుంటారు. అందులో కొన్ని వంతలు...

1. తందానే తాన తందనా...
2. తందాని తాందాని తందనా
3. భళానంటి భాయి తమ్ముడా! సై దేవ భళానోయి దాదానా!
4. వినరా భారత వీరకుమారా
   విజయం మనదేరా
5. ఓ భారతీయుడా! ఓ వీర యోధుడా
   లేవయ్య లేచి రావయ్యా
   లేవయ్య లేచి రావయ్యా.

ముక్తాయింపులు :

ఇంపు, సొంపు ముగింపు, ముక్తాయింపు వల్ల కల్గుతుంది. ముక్తియింపులు అనగా గానం చేసేటప్పుడు

గుమ్మెటపై పలికించేవి. మరికొందరు వీటిని నోటి ద్వారానే పలికిస్తారు. అవి...

1. తకిట తకిత తక దరికిట దరికిట
2. తరికిట ఝంతరిత
3. తదిమి దకి టతక ఝంతరికిటతకత
4. ధింత తదిమితక ధోంతక్కతక తక తకఝ&ఝంత ధింత
5. తఝణం తకత

బుఱ్ఱకథ కరణంతో ఆవిర్భవించిన నేడు అన్ని రంగాల్లో, అన్ని రసాలను పోషిస్తున్నది. ముఖ్యంగా ప్రభుత్వాలు సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో బుఱ్ఱకథను ప్రచార సాధనంగా వాడుతున్నారు. ఎన్నికల సమయాల్లో బుఱ్ఱకథ ప్రదర్శింపబడని నియోజక వర్గాలుండవు. మానవ పునర్వికాసంలో బుఱ్ఱకథల పాత్ర విస్మరించ లేనిది. ప్రభుత్వాలు బుఱ్ఱకథ కథాకారులను అన్ని విధాలుగా ఆదరిస్తేనే భావి తరాల వారికి సజీవ కళగా మిగులుతుంది. లేని పక్షంలో కనుమరుగై పోతుందని చెప్పవచ్చు.

BHAVAVEENA
Vol. 17, Issue. 4, April 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సంజీవ్ దేవ్ కవితలు

- కొమ్ము లలిత కుమారి, పరిశోధకురాలు, తెలుగు ప్రాచ్య భాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

